21-10Pg1exHMNWJQE:Layout 1 10/21/22 12:45 AM Page 1

సాహిత్యం
నవ నిర్మాణంలో హేతు వేదిక

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
21-10-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 261, పేజీలు : 10+6 వెల : 6.50

నేటి అర్ధరాత్రినుంచి జిఎస్‌ఎల్‌వి మార్క్-3కి కౌంట్‌డౌన్ 2లో

నేటి నుంచి దీపావళి ప్రత్యేక రైళ్లు 3లో



## 10 లక్షల కొత్త ఉద్యోగాలు

### రేపు రోజ్‌గార్ మేళాను ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** దేశంలో పదిలక్షలమందిని కొత్త ఉద్యోగాల్లో నియమించేందుకు ఉద్దేశించిన ప్రత్యేకప్రణాళిక రోజ్‌గార్‌మేళానుప్రధాని నరేంద్రమోడీ ఈనెల 22వ తేదీఉదయం 11 గంటలకు విడియోకాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభిస్తున్నారు. కొత్తగాచేర్చుకునే 75 వేలమందికి నియామక లేఖలు కూడా అందిస్తారు. యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడంతోపాటు పౌరుల సంక్షేమానికి పూచీపడాలన్న విషయంలోప్రధాని నిరంతర నిబద్ధతను నెరవేర్చేదిశలో ఉందని ప్రధాని కార్యాలయం ప్రకటన జారీచేసింది. ప్రధాని ఆదేశాలకు అనుగుణంగా మంజూరైన ఉద్యోగా లకు ప్రతిగా ఇప్పటికేఉన్న ఖాళీలను ఉద్యమంస్థాయిలో నింపేందుకు ≫2

## ◉ పేద రైతుల అభ్యున్నతే
# ప్రభుత్వ లక్ష్యం



గురువారం అవనిగడ్డలో రైతులకు భూమిపత్రాలు అందజేస్తున్న సిఎం జగన్

కొందరు నాయకులు ఏం చేస్తారో చెప్పలేక చెప్పులు చూపిస్తున్నారు..

మూడు రాజధానులని మేం అంటుంటే,వారు మూడు పెళ్లిళ్లు చేసుకోమంటున్నారు

అడనిగడ్డలో రైతులకు భూపత్రాలు అందజేసిన సిఎం వైఎస్ జగన్

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** నిరుపేద రైతాంగ అభ్యున్నతి తమ ప్రభుత్వ కీలక లక్ష్యాల్లో ఒక్కటిగాఉందని సిఎం జగన్మోహనరెడ్డి ఉద్ఘాటించారు. ప్రజలను మంచిచేయడమే తమకు తెలిసింద న్నారు. మూడున్నరేళ్లకుపైగా తమ ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకున్నా మన్నారు. తాము చేసిన దాని నిర్భయంగా చెప్పుకుంటున్నామన్నారు.ప్రజలకు ఏమీ చేయలేని శక్తులు ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారన్నారు. మనం చేస్తున్న మంచి పనులుచూసి వీధి రౌడీలు మాదిరిగా, వ్యవహరిస్తున్నారు. బజారు రౌడీలు కూడా అలా మాట్లాడతారోలేదో తనకు తెలియదని, నాయకులుగా చెప్పుకుంటున్నవారు టీవీల్లో చెప్పులు చూపిస్తూ దారుణమైన బూతులు మాట్లాడు ≫2



రాహుల్‌గాంధీని ఆశీర్వదిస్తున్న మంత్రాలయ పీఠాధిపతి

## మంత్రాలయంలో రాహుల్ గాంధీ

### రాఘవేంద్రస్వామికి ప్రత్యేక పూజలు

**మంత్రాలయం,అక్టోబరు 20,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామిని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ గురువారం దర్శించుకున్నారు. శ్రీమఠం అధికారులు రాహుల్‌గాంధీకి ఘనంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట కర్ణాటక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డికె శివకుమార్, మంత్రాలయం ఇంఛార్జ్ బాబురావు తదితరులు ఉన్నారు.

**ఎమ్మిగనూరులోజోడో యాత్ర**

**ఎమ్మిగనూరు, ప్రభాతవార్త:** దేశ సమగ్రత కోసం కాంగ్రెస్ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ నిర్వహించిన జోడో యాత్ర జన హోరుతో గురువారం ఎమ్మిగ నూరుకు చేరుకుంది. ఈ యాత్ర ఉదయం 6 గంటల నుండి ఎమ్మిగనూరు మండల పరిధిలోని బోడబండ గ్రామం నుంచి ప్రారంభమైంది. అక్కడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు రాహుల్ గాంధీనికలుసుకొని కాశ్మీర్‌నుంచి కన్యాకుమారివరకు జరగనున్న పాదయా ≫2

## సముద్రంలో నలుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు గల్లంతు

**గుంటూరు క్రైం, అక్టోబరు 20, ప్రభాతవార్త:** విహార యాత్రకు వెళ్లి సముద్రంలోకి దిగిన ఇంజనీరింగ్ విద్యార్థులు నలుగురు గల్లంతైనారు. వారిలో ఒకరు మృతి చెందగా, మరొక ముగ్గురి ఆచూకీ కోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. గుంటూరు నగర శివారు ప్రాంతానికి చెందిన ఒక కళాశాల విద్యార్థులు గురువారం ఇంటి నుంచి బయలుదేరారు. కళాశాలకు వెళ్లకుండా సరదాగా బాపట్ల జిల్లా వేటపాలెం మండలం రామాపురం బీచ్‌కు వెళ్లారు. స్నానం చేయడానికి ఏడుగురు విద్యార్థులు నీటిలోకి దిగారు. అలల తాకిడికి నలుగరు విద్యార్థులు గల్లంతైనారు. వారిలో మహాదేవ్(హైదరాబాద్) అనే యువకుడి మృతదేహం ఒడ్డుకు వచ్చింది. తెనాలికి చెందిన రమణ, గౌతమ్, గుంటూరుకు చెందిన రోహిత్‌ల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. వీరంతా ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. విద్యార్థుల పట్ల కళాశాల యాజమాన్యం విద్యార్థుల హాజరుపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈ దుర్ఘటన జరిగిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

## ఇతర ప్రాంతాలవారికి రాజధానిలో ఇళ్లస్థలాలు

### చట్టాల సవరణకు గవర్నర్ ఆమోదం

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదలకు రాజధాని అమరావతిలో ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయించేందుకు ఉద్దేశించిన చట్ట సవరణలకు గవర్నర్ బిశ్వభూషణ్ ఆమోదం తెలిపారు. సిఆర్‌డిఎ, ఎపి మెట్రోపాలిటన్ రీజియన్, అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ చట్టాల సవరణకు ఆమోద ముద్ర వేస్తున్నట్లు తెలుపుతూ గవర్నర్ పేరిట నోటిఫికేషన్ జారీ అయింది. ఇటీవల అసెంబ్లీ సమావేశంలో ఈ చట్టాలను సవరిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేసారు. ఈ తీర్మానాలకు అనుగుణంగా రూపొందించిన సవరణలను గవర్నర్ బిశ్వభూషణ్‌కు ప్రభుత్వ అధికార యంత్రాంగం పంపింది, వీటిని గవర్నర్ ఆమోదించారు. ≫2

## ఎస్టీల్లోకి వాల్మీకి బోయలు!

### ఏకసభ్య కమిషన్ ఏర్పాటు

**విజయవాడ.అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ బీసీ జాబితా నుంచి వాల్మీ,బోయలు, బెంతోరియా జాతులను ఎస్టీల్లో చేర్చాలనే డిమాండ్‌పై ఆ రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. ఆ సామాజిక వర్గాల స్థితిగతులపై అధ్యయానికి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శ్యామ్యూల్ నేతృత్వంలో ఏక సభ్య కమీషన్‌ను ఏర్పాటు చేసింది.ఈ కమిటీ ఈ కులాల స్థితి గతులపై వారి సామాజిక పరిస్థితులపై అధ్యయనం చేస్తోంది. మూడు నెలల్లోగా నివేదికను అందజేయాలని కమీషన్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఈ నివేదికను అనుసరించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. వాల్మీకి, బోయలను బీసీ జాబితా నుంచి ఎస్టీ జాబితా లోకి చేర్చాలన్న డిమాండ చాలా నుంచి విన్పిస్తోంది.ఈ క్రమంలో ఈ ≫2



## 45 రోజులకే బ్రిటన్ ప్రధాని రాజీనామా

### కింగ్ ఛార్లెస్‌కు పంపిన లిజ్ ట్రస్

### ఆర్థిక సంక్షోభంలో దేశం

### ముందే వైదొలగిన పలువురు మంత్రులు

**లండన్, అక్టోబరు 20:** బ్రిటన్‌లో మరోసారి రాజకీయ సంక్షోభం చోటుచేసుకుంది. కన్సర్వేటివ్‌పార్టీలో ప్రధాని అభ్యర్థిపై మరోసారి తీవ్రస్థాయి చర్చకు దారితీసింది. ఆర్థిక వ్యవస్థ సంక్షోభానికి కారకులయ్యారన్న విమర్శలతో ప్రస్తుత ప్రధాని లిజ్‌ట్రస్ రాజీనామాచేసారు. గతనెల ఏడవ తేదీ బ్రిటన్ ప్రధానిగా ప్రమాణ స్వీకారంచేసిన ఆమె 45 రోజులకే రాజీనామాచేయాల్సి వచ్చింది. బ్రిటన్‌చరిత్రలో అతితక్కువ కాలం పనిచేసిన ప్రధానిగా లిజ్‌ట్రస్ రికార్డులకెక్కారు. ఇప్పటివరకూ అతితక్కువ కాలం పనిచేసిన ప్రధానిగా జార్జ్ కానింగ్ మాత్రమే గుర్తించబడ్డారు. ఆయన కేవలం 119 రోజులు మాత్రమేపనిచేసారు. ప్రధానిగా బాధ్యతలుచేపట్టిన తర్వాత జార్జ్ కానింగ్ క్షయవ్యాధిబారిన పడి మృతిచెందారు. ఆయనకంటే తక్కువకాలం ఇపుడు లిజ్‌ట్రస్ ప్రధానిగా 45 రోజులు మాత్రమే పనిచేసారు. పార్టీగేట్ కుంభకోణంతో ప్రధాని పదవినుంచి బోరిస్‌జాన్సన్ వైదొలిగారు. అనంతరం కొత్తప్రధాని ఎంపికకోసం కన్సర్వేటివ్‌పార్టీలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో రిషి సునక్‌పై లిజ్‌ట్రస్ విజయం సాధించారు. అనేక సవాళ్లు యుకెప్రజల అచంచల విశ్వాసం మధ్య యుకెప్రధానిగా ట్రస్ బాధ్యతలుచేపట్టారు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఆమె సారథ్యంలోని ప్రభుత్వం బడ్జెట్‌ప్రవేశపెట్టింది. లిజ్‌ట్రస్ తీసుకున్న ఆర్థికపరమైన నిర్ణయాలపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఇటీవలప్రవేశపెట్టిన బడ్జెట్‌కారణంగానే ట్రస్ తీవ్రవిమర్శలను ఎదుర్కొన్నారు. రెండురోజుల క్రితమే లిజ్‌ట్రస్ స్పందిస్తూ పెద్ద తప్పు జరిగిపోయిందని, ఆ తప్పు చాలా దూరం వెళ్లిందనికూడా ఆమె విచారం వ్యక్తంచేసారు. జరిగిన పొరపాట్లకు క్షమించండి ఆర్థికంగా తీసుకున్న నిర్ణయాలు కొన్ని బెడిసి ≫15



2లో

గురువారం తిరుమలలో భక్తుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్. చిత్రంలో టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఉన్నారు.

## పోలీసుల ఎదుటే మహిళ ఆత్మహత్య

### విశాఖ ఎంవిపి పిఎస్‌లో విషాదం

### భార్యాభర్తలకు కౌన్సెలింగ్ చేస్తుండగా పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న భార్య

### మహిళను కాపాడబోయి ఎస్ఐ చేతికి తీవ్రగాయాలు



మృతురాలు శ్రావణి (ఫైల్)



గాయపడిన ఎస్ఐ

**విశాఖ క్రైమ్-ప్రభాతవార్త:** పోలీసుల ఎదుట అత్యంత విషాద సంఘటన చోటు చేసుకొంది. విశాఖ నగరంలోని ఎంవిపి పోలీస్ స్టేషన్లో భార్యా భర్తలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న సమయంలో భార్య పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొంది. ఈ సంఘటనలో ఆమె తీవ్రంగా గాయపడి మృతి చెందింది. ఈ విషాద సంఘటన నేపథ్యంలో ఒక్కసారిగా విశాఖ ఉలిక్కిపడింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. గుంటూరు జిల్లా, పిడుగురాళ్ల ప్రాంతానికి చెందిన ఎం.శ్రావణి (22)కి మద్దిలపాలెం చైతన్యనగర్‌లో గల వినయ్‌తో నాలుగు నెలల క్రితం వివాహమైంది. శ్రావణి బిఎ, బిఎల్‌ఎల్‌బి చదువుతుండగా అదే కళాశాలలో వినయ్ ఆమెకు సీనియర్.

ఇదిలా వుండగా గత ఐదు రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతుండడంతో శ్రావణి, భర్తపై స్థానిక ఎంవిపి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు ఇద్దరినీ గురువారం ఉదయం కౌన్సెలింగ్ నిమిత్తం స్టేషన్‌కు పిలిపించారు. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో భర్తకు పోలీసులు కౌన్సెలింగ్ చేస్తుండగా, అక్కడే ఉన్న భార్య శ్రావణి పోలీస్ స్టేషన్ సెల్లార్ కిందకి వెళ్లి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. ఈ హఠాత్‌పరిణామానికి విస్తుపోయిన పోలీసులు ఆమెను కాపాడడానికి ప్రయత్నించారు. వెంటనే మంటలను ఆర్పి అంబులెన్స్ ద్వారా శ్రావణిని స్థానిక ≫2



21-10Pg2exHMNWJQE:Layout 1 10/21/22 12:28 AM Page 1



# నేటి అర్ధరాత్రి నుంచే షార్‌లో జీఎస్‌ఎల్‌వి మార్క్-3కి కౌంట్‌డౌన్

## బాహుబలి సిరీస్‌లో ఇది 5వ రాకెట్

## నేడు షార్‌లో కీలక సమావేశాలు

## ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు





**శ్రీహరికోట (తడ), అక్టోబరు 20 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి నుంచి జీఎస్‌ఎల్‌వీ మార్క్3 రాకెట్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో ఈ భారీ రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ఉదయంనుంచి షార్‌లో కీలక సమావేశాలు నిర్వహించనున్నారు. ఎంఆర్ఆర్, ఎల్ఏబీ సమావేశాల తర్వాత స్వల్ప మార్పులు ఏమైనా ఉంటే సరి చూసుకొని ఖచ్చితమైన ప్రయోగ సమయాన్ని నిర్ధారిస్తారు. అయితే ఇప్పటిదాకా ఇస్రో వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు శుక్రవారం రాత్రి 12.07 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. సరిగ్గా 24 గంటల కౌంట్‌డౌన్‌లో రాకెట్‌లోని రెండవ ద్రవ ఇంధన దశను నింపి ఇతర సమాచార వ్యవస్థలను సరిచూసుకొని శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ రాకెట్‌ను ప్రయోగిస్తారు. అన్నీ అనుకూలిస్తే 23న తెల్లవారుజామున 12.07 గంటలకు రాకెట్ అంతరిక్షంలోకి ఎగరనుంది. 30 నిమిషాల వ్యవధిలోనే యూకేకి చెందిన 36 ఉపగ్రహాలను ఒక్కొక్కటిగా ఈ రాకెట్ లోఎర్త్ ఆర్బిట్‌లో ప్రవేశపెడుతుంది. ఈ లియో ఆర్బిట్‌లో జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్ ఉపగ్రహాలను విడిచిపెట్టడం ఇదే తొలిసారి. గతంలో ఏకంగా 36 వేల కిలోమీటర్ల అంతరిక్ష కక్ష్యలో ఉపగ్రహాలను విడిచిపెట్టిన ఈ అతి పెద్ద రాకెట్ ప్రస్తుతం కేవలం 1200 కిలోమీటర్ల లోపు కక్ష్యలోనే ఉపగ్రహాలను ప్రవేశపెడుతుంది. రాకెట్ క్షేమంగా 36 ఉపగ్రహాలను ప్రవేశపెట్టే లియో ఆర్బిట్‌కు దగ్గరలో గ్రౌండ్‌స్టేషన్ లేకపోవడంతో ఈ సారి సముద్రంలోనే షిప్పులలో గ్రౌండ్‌స్టేషన్‌లను శాస్త్రవేత్తలు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్నారు. అక్కడి నుంచి అంతరిక్షంలోని ఉపగ్రహాలను నియంత్రించే వ్యవస్థ కల్పించుకున్నారు. ఇస్రోఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో ఈరాకెట్ ప్రయోగ ఏర్పాట్లు జరుగుతుండగా, మన ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు యూకేకి చెందిన ఈసా శాస్త్రవేత్తలు, ప్రయోగాన్ని పర్యవేక్షిస్తున్న ఎన్ఎస్ఐఎల్ అధికారులు ఇప్పటికే షార్‌లో ఉండి రాకెట్ ప్రయోగంలో భాగం పంచుకుంటున్నారు. అత్యంత శీతల, విలువైన క్రయోజనిక్ ఇంధనాన్ని వాడుతున్న రాకెట్ కావడంతో షార్‌లో నిఘా వ్యవస్థను కూడా పటిష్టం చేశారు. శ్రీహరికోట దీవులలో ఇప్పటికే కూంబింగ్ నిర్వహించగా, సుమారు 1200 మందితో కూడిన సీఐఎస్ఎఫ్ దళాలు అణువణువు గాలింపు చర్యలు చేపట్టాయి. సమీప గ్రామాలకు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. పులికాట్ సరస్సు, బంగాళాఖాతంలో, షార్ సమీపాన చేపల వేటను నిషేధించారు. అర్ధరాత్రి ప్రయోగం కావడంతో ఈసారి ఈ అతిపెద్ద రాకెట్ వెలుగులు చాలాదూరం కనిపిస్తాయని సమీప గ్రామాల, పట్టణాల ప్రజలు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. దీనికితోడు ఇప్పటికే షార్‌లోని వీక్షకుల గ్యాలరీ నుంచి రాకెట్ ప్రయోగాన్ని దగ్గరగా తిలకించేందుకు ఔత్సాహికులను ఆన్‌లైన్ ద్వారా ఆహ్వానించారు.



ఎమ్మిగనూరు జోడో యాత్రలో ఒక రైతుతో రాహుల్

# రాహుల్ గాంధీ

>> త్రను ప్రారంభించారు. ఎమ్మిగనూరు సోమప్ప సర్కిల్ మీదుగా పాద యాత్ర బయలు దేరి మం త్రాలయం హైవే రోడ్డు నుంచి మంత్రాలయంకు పాద యాత్రను చేపట్టారు. అలాగే పాదయాత్రలో విద్యార్థి సంఘాల నాయకులు, రైతులు, కార్మికులతో కలసి వారి సమస్యలు తెలుసుకొని ఐక్యతను చాటారు. అమరావతి రాజధానిగా కట్టుబడి ఉన్నామని, అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విభజన హామీలు అమలు చేయడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని, రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. పార్టీ అధికారంలోకి రాగానే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కా ంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందన్నారు. అదేవిధంగా పాదయాత్రలో రైతులు తమ పంట పోలాలపై తమ సమస్యలపే విన్నవించుకున్నారు. అంతేకాకుండా విద్యార్థులు తమ సమస్యలపై రాహుల్ గాంధీకి విన్నవించగా అందుకు ఆయన అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత విద్యారంగ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మిగనూరు నుంచి చేపట్టిన పాదయాత్ర మంత్రాలయంకు చేరుకుంది. ఈ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దిగ్విజయ సింగ్, శైలజనాథ్, కనుమూరి భాగ్యరాజు, చింత మోహన్, కెవిపి రామ్‌చంద్ర రావ్, కెపిటిసి అధ్యక్షుడు శివ కుమార్,జయరాం రమేష్,తులసి రెడ్డి, జిల్లా నాయకులు, ఎమ్మిగనూరు నియోజక వర్గ ఇంచార్జీ లక్ష్మినారాయణ రెడ్డి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకన్న ఆలయంలో కేంద్రమంత్రి సీతారామన్

## ఆలయం వెలుపల భక్తులతో మమేకమై పలకరింపు

**తిరుమల,అక్టోబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ దర్శించుకున్నారు. ఉదయం ఆమె వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ నుంచి ఆలయ మహద్వారం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి అర్చకులు ఆలయ సాంప్రదాయంగా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న కేంద్రమంత్రి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనంద నిలయంలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి మూల విరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి ,ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. 2023 నూతన సంవత్సరం క్యాలండర్లు, డైరీలు, కాపీటేబుల్‌బుక్ బహుకరించారు. కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్‌తో బాటు ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాధరెడ్డి, తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి ఉన్నారు. ప్రభుత్వం తరపున ఆమెకు రాష్ట్రమంత్రి దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చూశారు. ఆద్యంతం భక్తిభావంతోనే ఆమె ఆలయంలోపల గడిపారు.

**ఆలయం వెలుపల భక్తులతో మమేకం:** గురువారం ఉదయం వెంకన్న దర్శనం చేసుకుని ఆశీస్సులందుకున్న కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఆలయం వెలుపలకు రాగానే పలువురు భక్తులు ఆమెతో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపారు. ఆమె కూడా భక్తులతో మమేకమై సరదాగా గడిపారు. తమిళనాడుకు చెందిన ఓ భక్తుల కుటుంబంలో చిన్నపాప ఫోటో అడగడంతో కేంద్రమంత్రి అదే ఉత్సాహంతో ఫోటో దిగారు. తన కారులో ఉన్న శ్రీవారి ప్రసాదాలు తెప్పించి స్వయంగా బాలుడికి ఇచ్చారు. ఇక్కడే ఉన్న పలువురు భక్తులతో ఆమె మాట్లాడి సౌకర్యాలపై ఆరా తీశారు. ఆలయ అర్చకులు నిర్మలా సీతారామన్‌ను కలిసి కొద్దిసేపు చర్చించారు.

# రాష్ట్రంలో భారీగా పోలీసు ఉద్యోగాల భర్తీ

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపీలో 6,511 పోలీసు ఉద్యోగాలను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలని సిఎం జగన్ ఆదేశించారు.సుదీర్ఘకాలం నుంచి పోలీసు శాఖలో ఉద్యోగాల భర్తీకి ఎదురు చూస్తున్నారు.ఈ క్రమంలో ఏపీఎస్పీలో 2,520 కానిస్టుబుల్,3,580 సివిల్ కానిస్టేబుల్,315 సివిల్ ఎస్ఐ,96 రిజర్వ్ ఎస్ఐల భర్తీకి సిఎం ఆమోద ముద్ర వేశారు.

# వాల్మీకి బోయలు!

>> డిమాండ్ సాధ్యాసాధ్యాలు,ఆయా సామాజిక వర్గాల స్థితిగతుల ఆధారంగా ఈ దిశగా నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసింది.వాస్తవానికి ఈ మూడు తెగలను ఇతర రాష్ట్రాల్లో ఎస్టీలుగానే పరిగణిస్తారు.అయితే ఈ విషయంలో ప్రభుత్వాలు వాగ్దానాలను భిన్నంగా వ్యవహరించాయి.

# ఇళ్ల స్థలాలు

>> కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ఇళ్ల పథకాలు రాజధాని ప్రాంతంలోని వారికి మాత్రమే పరిమితం కాకుండా ఇతర జిల్లాల్లోని అర్హులకు కుడా కేటాయించేలా కొద్ది నెలల కితం రాష్ట్ర కితం రాష్ట్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసింది.ఈ విషయంలో సంబంధిత పాలకవర్గంతో పాటుగా ప్రత్యేకాధికారి కుడా నిర్ణయం తీసుకునే విధంగా సీఆర్డీఏ చట్టాన్ని సవరించింది.

# ప్రభుత్వ లక్ష్యం

>> తున్నారన్నారు. ఇలాంటి వాళ్ళ నాయకులా అని ఒక్కో సారి బాధ అనిపిస్తోందని సిఎం జగన్ పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై పరోక్షంగా ప్రత్యుత్తరమిచ్చారు. కృష్ణా జిల్లా అవనిగడ్డలో నిషేధిత జాబితానుంచి డీనోటిఫై చేసిన భూముల క్లియరెన్స్ పత్రాలను రైతులకు అందజేసే కార్యక్రమాన్ని కంప్యూటర్ బటన్ నొక్కి సిఎం జగన్ ప్రారంభించారు. దీంతో అవనిగడ్డ నియోజకవర్గంలో 15,791 ఎకరాలు,10,019 మంది రైతన్నలకు ప్రయోజనం కలుగుతుంది.వారందరికి ఈ భూములపై హక్కులు కలుగుతాయి.గత ప్రభుత్వం నిషేదిత జాబితాలో చేరుస్తూ 2016లో చంద్రబాబు జీవోను ప్రభుత్వం జారీ చేసింది.ఈ భూముల డీనోటిఫై చేసి రైతన్నలకు మేలు చేసారు.22ఏ(1) కింద నిషేదిత జాబితా నుంచి డీనోటిఫై చేసిన భూముల క్లియరెన్స్ పత్రాలను స్ధానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగిన బహిరంగ సభలో సిఎం జగన్ స్వయంగా లబ్దిదారులకు అందజేసారు.అనంతరం ఆయన బహిరంగసభలో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లయినా భూములకు కచ్చితంగా రికార్డులు లేవన్నారు.రికార్డుల్లో వివరాలు పక్కాగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వంద ఏళ్ల తరువాత తమ ప్రభుత్వం మహాయజ్ఞంలా భూసర్వే చేయిస్తున్నామన్నారు.15వేల మంది సర్వేయర్లను రిక్రూట్ చేసామన్నారు.అత్యాధికి పరికరాలను భూసర్వేకు ఉపయోగిస్తున్నా మన్నారు. విమానాలు, డ్రోనులు,హెలికాప్టర్లు ఇందుకోసం ఉపయోగిస్తున్నామన్నారు. అత్యాధునిక పరికరాలను భూసర్వేకు ఉపయోగిస్తున్నామన్నారు.భూముల రీసర్వేతో రికార్డులను అప్‌డేట్ చేస్తున్నామన్నారు. చుక్కల భూములని,అనాధీన భూములని ఇటువంటి నిషేది జాబితాలో ఉన్న భూములకు పరిష్కారం చేసామన్నారు.రైతులకు ఏ సమస్య ఉండకూడదని గత ప్రభుత్వాలు ఆలోచించలేదన్నారు.భూములు, స్ధిరాస్తులు యాజమానులకు హక్కు పత్రాలు ఇవ్వబోతున్నామన్నారు.నవంబర్‌లో 1500లకుపైగా గ్రామాల్లో సర్వే పూర్తి చేస్తామన్నారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు గ్రామాల్లోనే ఉండే విధంగా అడుగులు వేస్తున్నామన్నారు.పేదవాడి బాగోగులను పట్టించుకునే ప్రభుత్వం మనదన్నారు.మేనిఫెస్టోలో చేసిన 98శాతం వాగ్దానాలను నేరవేర్చామన్నారు. గ్రామాల రూపు రేఖలను మారుస్తున్న ప్రభుత్వం మనదన్నారు.గ్రామ వాలంటీర్ వ్యవస్థతో నేరుగా ఇంటికి సంక్షేమ పథకాలు,ఆర్బీకెల్లో విత్తనం నుంచి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు.దేశానికి ఆదర్శంగా ఉండేలా రిజిస్ట్రేషన్, రికార్డుల నిర్వహణ చేస్తున్నామన్నారు.మన పాలన, గత ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలు గమనించారు. వెన్నుపోటుదారులంతా ఎవ్వరికీ మంచి చేయలేదన్నారు.వెన్నుపోటుదారులంతా ఎవ్వరికీ మంచి చేయలేదన్నారు. దుష్ట చతుష్టయం మన ప్రభుత్వంపై యుద్ధం చేస్తారట అన్నారు.ఒక్క జగన్‌ను కొట్టడానికి ఇంతమంది ఏకమవుతుండటంతో ఆశ్చర్యమేస్తోందన్నారు.ఇది మంచికి మోసానికి జరుగుతున్న యుద్ధమన్నారు.పేదవానికి పెత్తందారులకు జరుగుతున్న యుద్ధమన్నారు.మనం ఎవ్వరికి అన్యాయం చేయలేదన్నారు.మూడు రాజధానుల వల్ల అందరికి మేలు జరుగుతుందని చెబితే, కాదు మూడు పెళ్లిళ్ల వల్లే మేలు జరుగుతుందంటున్నారు.మీరు చేసుకోండి అంటూ ఏకంగా టీవీల్లో చెబుతున్నారన్నారు.అలా అందరు మూడు, నాలుగు పెళ్లిళ్లు చేసుకుంటే వ్యవస్థ ఏం బతుకుతుందన్నారు.పైగా పెళ్ళి చేసుకుని నాలుగేళ్లో ఏమో కాపురం చేసి నష్ట పరిహారం ఇచ్చి వాళ్లను వదిలేయాలని చెబుతున్నారన్నారు. ఆడవాళ్ల మాన ప్రాణాలు, అక్క చెల్లెమ్మల జీవితాలు ఏం కావాలన్నారు. ఇలాంటి నాయకులా మనకు దిశదశ చూపేదన్నారు. దుష్టచతుష్టయంగా ఏర్పడి కలిసి కూటములు కడతారన్నారు. వాళ్లమాదిరిగా నేను కుట్రలు, మీడియాను నమ్ముకోనన్నారు.దేవుడిని నమ్ముకున్నా,అక్క చెల్లెమ్మలను నమ్ముకున్నానన్నారు. రాష్ట్రంలో మంచికి మోసానికి యుద్ధం జరుగుతుందన్నారు. కుళ్లకుతంత్రాలతో వ్యవహరించే శక్తులను,దత్త తండ్రి,పుత్రులను నమ్మవద్దన్నారు. వారి మీడియాలు చూడొద్దని,మాటలు వినవద్దన్నారు.పేదవాడికి పెత్తందారులకు, సామాజిక న్యాయానికి ప్రస్తుతం యుద్ధం జరుగుతుందన్నారు. సమాజాన్ని ముక్కలు,చెక్కలు చేయాలనుకుంటున్న వారికి మనకు మధ్య యుద్ధం జరుగుతుందన్నారు. ముందుందు ఇలాంటి చాలా చూడాల్సి వుందన్నారు. తనకున్న బలం దేవుని దయ, అక్కచెల్లెలమ్మలు, అన్నదమ్ములు,అవ్వతాతల అండ అన్నారు.తమ ఇంటి బిడ్డగా తనకెప్పుడు వారి సహకారం ఉంటుందన్నారు.ఒక్క జగన్ కొట్టడానికి ఇంతమంది ఏకమవుతున్నారు. రాష్ట్రంతో దత్తపుత్రుడు, దత్త తండ్రి ఏమీ చేస్తున్నారో గమనించాలన్నారు. జగనన్న వలన మంచి జరిగిందనుకుంటే జగన్‌కు తోడుగా ఉండాలన్నారు. సభలో అవనిగడ్డ శాసన సభ్యుడు సింహాద్రి రమేష్ తమ నియోజకవర్గానికి చెందిన పలు సమస్యలను సిఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు.

కోడూరు రహదారులు,ఇతర నిర్మాణాలకు రూ.35 కోట్లు, క్యాజ్‌వే అభివృద్ధి రూ.8.5 కోట్లు కేటాయిస్తామన్నారు.ఇతర అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తామన్నారు.తాడేపల్లి నుంచి హెలికాప్టర్‌లో అవనిగడ్డ చేరుకున్న సీఎం జగన్‌కు అపూర్వస్వాగతం లభించింది.స్థానిక శాసనసభ్యుడు సింహాద్రి రమేష్,పెనమలూరు ఎంఎల్ఎ,మాజీ మంత్రి కొలుసు పార్ధసారధి,మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) తదితరులు సీఎం జగన్‌కు ఘన స్వాగతం పలికారు. సభ వేదిక మీదకు వెళుతూ వివిధ ప్రభుత్వరంగ సంక్షేమ స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు.సభలో రాష్ట్ర మంత్రులు ధర్మాన ప్రసాదరావు,ఆర్‌కె రోజా,జోగి రమేష్‌లు ప్రసంగించారు.

# వారం - వర్జ్యం

**21-10-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తె చిత్త

ఏకాదశి మ.02-38; మఖ ఉ.10-59

వర్జ్యం రా.07-32 ల 09-14

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

# వార్తాఫలం

**మేషం:** సాహితీ మిత్రులను కలుస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా వుంటాయి.

**వృషభం:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మిథునం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు శుభ యోగం.

**కర్కాటకం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. ఆకస్మిక ప్రయాణ సూచన.

**సింహం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు.

**కన్య:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. శుభ కార్య చర్చలు వాయిదా వేస్తారు.

**తుల:** బ్యాంకు రుణాలు తీర్చి ఊరట పొందుతారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**వృశ్చికం:** వివాదాలు సమసిపోతాయి. ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి.

**ధనుస్సు:** వ్యాపారులకు బాగుంటుంది. కళాకారులకు ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుంది.

**మకరం:** సమయస్ఫూర్తితో వ్యవహరించి అందరి మెప్పు పొందుతారు. ధన లాభం.

**కుంభం:** చిరు వ్యాపారులకు సామాన్యం. విద్యార్థులకు శుభ యోగం. ధన ప్రాప్తి.

**మీనం:** చిరకాల కోరిక తీరుతుంది. అనుకోని సంఘటనలు జరుగుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:20/10/22

DAY - SINGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 473251
2nd Prize Rs.7000/- 49872
3rd Prize Rs.3500/-
03661 04720 21518 24835 29686
30755 40360 85579 92204 96862
4th Prize Rs.200/-
0275 1560 2454 2754 3260 3553 5198
6379 7235 9286
5th Prize Rs.100/-
0776 1159 1888 3187 3245 3391 5565
5659 5685 7419
6th Prize Rs.50/-
0046 1164 3083 4476 5602 7545 9004
0162 1386 3091 4514 5715 7593 9144
0171 1460 3112 4571 5897 7713 9225
0174 1477 3142 4582 5908 7957 9232
0235 1723 3323 4630 6295 7966 9344
0291 1788 3510 4696 6357 8317 9392
0549 1946 3641 4784 6528 8380 9562
0573 1950 3673 4819 6574 8443 9739
0587 2056 3701 4829 6692 8669 9879
0686 2095 3727 4961 6695 8681 9881
0701 2129 3850 5197 6782 8789
0759 2212 3930 5211 6963 8813
0786 2526 3931 5373 7001 8927
1091 2957 4059 5474 7029 8968
1144 3041 4458 5586 7179 8979

DAY - KUIL SERIES Dr No:157
1st Prize Rs.100000/- 316238
2nd Prize Rs.7000/- 35622
3rd Prize Rs.3500/-
04600 19255 24215 24711 25431
55612 64653 73733 75507 97334
4th Prize Rs.200/-
2650 2656 3056 5554 6609 6894 7879
8392 9011 9585
5th Prize Rs.100/-
0074 0849 2761 3471 4590 5133 5981
6247 6273 7885
6th Prize Rs.50/-
0152 1575 3048 4660 6163 7747 9273
0164 1638 3074 5043 6441 7799 9310
0409 1852 3195 5084 6458 7830 9414
0447 2086 3217 5175 6483 8157 9430
0632 2090 3297 5271 6696 8218 9543
0806 2340 3300 5362 6791 8239 9686
0870 2344 3454 5377 6834 8270 9795
0882 2363 3460 5461 6852 8371 9913
0909 2392 3551 5521 6880 8564 9924
1021 2398 3581 5536 6976 8640 9946
1037 2411 4063 5604 7202 8710
1260 2586 4344 5804 7330 8882
1339 2622 4390 5889 7555 8968
1379 2767 4507 5891 7577 9200
1428 3008 4555 6155 7707 9207

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:20/10/22

DAY - ROSA SERIES Dr No:157
1st Prize Rs.100000/- 953714
2nd Prize Rs.7000/- 23511
3rd Prize Rs.3500/-
25859 32943 48735 51648 55106
73663 77832 85779 87609 96082
4th Prize Rs.200/-
0663 1691 3052 3360 7474 7831 8577
8894 9119 9399
5th Prize Rs.100/-
0198 0837 1171 1921 2975 4865 5183
6085 8001 8845
6th Prize Rs.50/-
0031 1474 3522 5064 6489 7666 9323
0055 1496 3681 5173 6508 7700 9325
0133 1721 3688 5196 6526 7952 9403
0221 2055 3733 5244 6609 8005 9555
0226 2078 3831 5299 6679 8066 9587
0400 2131 3940 5307 6700 8208 9600
0695 2437 3985 5676 6905 8234 9672
0713 2563 4033 5754 6911 8316 9772
0799 2677 4209 5990 6922 8397 9787
0959 2888 4242 6203 6976 8647 9847
1014 2967 4462 6318 7006 8709
1055 2995 4489 6333 7162 8967
1062 3057 4535 6379 7196 9027
1332 3278 4569 6389 7256 9047
1351 3352 4691 6475 7528 9316

DAY - DEER SERIES Dr No:157
1st Prize Rs.100000/- 265186
2nd Prize Rs.7000/- 78776
3rd Prize Rs.3500/-
14312 16097 16612 16956 38481
48107 56266 72471 86164 96433
4th Prize Rs.200/-
0506 0942 0999 1030 5554 6083 6410
7249 8116 8929
5th Prize Rs.100/-
0239 0981 1223 1574 3445 5058 7487
7629 7857 8744
6th Prize Rs.50/-
0001 2311 4099 5146 6419 7296 8424
0135 2433 4109 5172 6439 7354 8575
0423 2719 4263 5174 6549 7421 8763
0568 2825 4304 5434 6585 7425 8782
0915 2842 4376 5540 6628 7615 9112
0933 2997 4468 5551 6768 7644 9315
0973 3050 4532 5702 6818 7739 9480
1077 3183 4548 5764 6820 7749 9562
1536 3246 4705 5953 6837 7798 9672
1673 3439 4715 6014 6858 7860 9795
1894 3593 4752 6091 6892 7923
2046 3619 4786 6134 6908 7948
2138 3760 4835 6284 7020 8207
2150 3860 4964 6324 7028 8219
2295 3966 4995 6415 7247 8421

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:20/10/22

DAY - THANGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 526327
2nd Prize Rs.7000/- 05320
3rd Prize Rs.3500/-
11460 12720 14916 21533 39508
53671 53902 57925 76204 78991
4th Prize Rs.200/-
2843 3256 4105 4365 4747 4898 6577
6781 7165 7921
5th Prize Rs.100/-
0187 0943 1043 1491 1512 4283 4462
5546 6051 8425
6th Prize Rs.50/-
0027 1535 2839 4376 5716 7576 8760
0043 1561 2939 4523 6063 7649 8829
0193 1666 3038 4619 6147 7664 9183
0443 1729 3241 4639 6226 7714 9260
0457 1840 3263 4816 6247 7735 9299
0793 1898 3313 4829 6352 7923 9487
1028 1917 3321 4889 6406 8016 9494
1093 1954 3326 4925 6411 8239 9673
1150 2128 3330 4953 6663 8310 9807
1236 2303 3384 4955 6796 8313 9918
1267 2352 3407 5032 6839 8368
1359 2367 3451 5141 6871 8427
1363 2447 3473 5181 6900 8499
1500 2460 3698 5216 7001 8530
1526 2657 4205 5323 7151 8746

DAY - VAIRAM SERIES Dr No:16
1st Prize Rs.50000/- 186759
2nd Prize Rs.7000/- 71429
3rd Prize Rs.3500/-
06846 11045 12349 18641 44473
68416 70992 79111 80694 80917
4th Prize Rs.200/-
0157 0361 1011 1593 2557 5835 6688
8045 9017 9768
5th Prize Rs.100/-
2694 2716 3167 3491 4401 4482 5655
5708 7528 9286
6th Prize Rs.50/-
0130 1713 2851 4207 5714 7204 9136
0385 1885 2950 4208 5915 7250 9185
0640 1892 3034 4647 5916 7803 9682
0659 1933 3085 4721 6048 8027 9687
0676 2004 3134 4749 6129 8058 9734
0706 2124 3502 4758 6310 8071 9801
0759 2161 3581 4793 6378 8258 9818
0861 2227 3593 4902 6516 8285 9844
0907 2277 3603 4924 6784 8414 9876
0943 2410 3621 5040 6795 8595 9992
0965 2421 3749 5165 6967 8736
0967 2454 3943 5296 7001 8872
1046 2653 3985 5605 7094 8923
1195 2840 4060 5693 7144 8955
1325 2847 4166 5701 7181 9020

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:20/10/22

DAY - NALLANERAM SERIES Dr No:157
1st Prize Rs.50000/- 461718
2nd Prize Rs.7000/- 92035
3rd Prize Rs.3500/-
13120 19414 23766 26614 41007
45040 51618 56407 73780 87586
4th Prize Rs.200/-
1364 1731 2697 3107 3377 4788 5039
6294 7187 7807
5th Prize Rs.100/-
0555 3582 3962 4028 4969 5499 5791
6064 8363 9195
6th Prize Rs.50/-
0159 1501 2597 4472 5757 7035 8687
0394 1509 2699 4609 5765 7053 8697
0424 1541 2837 4696 5785 7132 8992
0664 1689 2898 4756 6003 7144 9145
0682 1715 2927 5224 6041 7189 9350
0774 1805 2964 5233 6099 7300 9373
0909 1911 3181 5244 6137 7360 9448
0928 1963 3233 5250 6220 7381 9629
0982 2024 3559 5291 6227 7466 9781
1144 2051 3899 5297 6252 7723 9826
1248 2064 4090 5325 6634 7962
1265 2174 4310 5337 6637 8110
1272 2339 4382 5492 6641 8296
1309 2377 4383 5605 6673 8635
1326 2538 4393 5657 6784 8686

DAY - MANI SERIES Dr No:16
1st Prize Rs.50000/- 558634
2nd Prize Rs.7000/- 18702
3rd Prize Rs.3500/-
06888 17454 40618 47544 59549
75471 82596 85040 87134 99033
4th Prize Rs.200/-
0531 1594 1687 2890 2899 3726 4277
7263 7360 9209
5th Prize Rs.100/-
1082 2436 2769 3111 3969 6803 7067
7209 7498 7661
6th Prize Rs.50/-
0123 1928 3838 5250 6579 8109 9233
0490 2079 4038 5302 6607 8169 9287
0642 2096 4264 5382 6810 8327 9374
0808 2179 4336 5529 6857 8337 9414
0827 2264 4364 5707 6893 8407 9459
1040 2411 4441 5743 6971 8421 9544
1296 2716 4542 5790 6982 8541 9573
1422 3003 4702 6194 7195 8653 9637
1478 3078 4751 6198 7237 8770 9847
1499 3079 4801 6224 7274 8774 9958
1540 3203 5031 6236 7286 8820
1678 3276 5109 6359 7441 8961
1767 3331 5115 6382 7700 9056
1892 3667 5190 6507 7976 9096
1921 3721 5222 6515 7988 9168

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:20/10/22

DAY - KUMARAN SERIES Dr No:157
1st Prize Rs.50000/- 764809
2nd Prize Rs.7000/- 43924
3rd Prize Rs.3500/-
01010 01554 25919 32562 45600
51266 61558 83174 86157 87266
4th Prize Rs.200/-
0342 1540 2009 4040 4368 4984 6175
6704 7028 9578
5th Prize Rs.100/-
0840 1116 2831 4076 4453 4493 7003
8608 8903 9503
6th Prize Rs.50/-
0011 1810 2885 4050 5244 6779 8464
0023 1870 2903 4077 5388 6842 8541
0037 1933 2996 4140 5500 6844 9069
0093 1964 3040 4205 5750 6885 9197
0149 2039 3115 4438 5798 7075 9351
0289 2082 3246 4466 5911 7101 9404
0544 2176 3297 4698 6008 7428 9508
0577 2254 3383 4830 6022 7546 9602
0673 2286 3408 4877 6189 7800 9611
0720 2310 3461 4889 6356 7827 9707
0922 2522 3506 4891 6492 7847
1005 2576 3852 4978 6558 7980
1155 2672 3896 5149 6573 7992
1450 2708 3920 5164 6589 7995
1695 2781 3983 5218 6738 8238

DAY - VISHNU SERIES Dr No:157
1st Prize Rs.50000/- 942211
2nd Prize Rs.7000/- 56473
3rd Prize Rs.3500/-
07426 15752 21829 44733 51627
54287 75661 83165 84789 86462
4th Prize Rs.200/-
1180 1702 1858 2303 4960 7019 7354
7659 7979 9971
5th Prize Rs.100/-
1428 1514 1828 1975 2438 3437 4081
6025 8385 9345
6th Prize Rs.50/-
0029 1386 3192 4376 5946 7457 9102
0078 1558 3302 4438 6127 7674 9176
0224 1664 3316 4456 6138 7782 9362
0256 1689 3328 4469 6157 7817 9444
0311 1852 3349 4470 6182 7900 9494
0335 2001 3426 4569 6694 8009 9514
0404 2156 3467 4656 6780 8016 9536
0410 2194 3531 4705 6830 8259 9763
0423 2264 3607 4773 6980 8281 9802
0647 2531 3778 4774 7103 8313 9954
0664 2644 3915 4781 7308 8364
0914 2683 3958 5173 7331 8466
1184 2689 4105 5267 7351 8486
1194 2736 4216 5272 7356 8657
1372 2866 4246 5799 7444 8925

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:20/10/22

SWARNALAXMI SERIES Dr No:157
1st Prize Rs.50000/- 929905
2nd Prize Rs.7000/- 75823
3rd Prize Rs.3500/-
18130 29260 31705 42686 53406
53721 64309 75416 86523 97765
4th Prize Rs.200/-
0494 1181 1919 1978 4403 5019 5379
5835 7219 9948
5th Prize Rs.100/-
0039 1525 2945 3675 3793 4234 4490
6967 7204 8997
6th Prize Rs.50/-
0031 1207 3268 4515 5957 7164 8661
0077 1621 3380 4543 5995 7352 8668
0112 1809 3400 4593 6045 7428 8776
0316 1822 3418 4623 6046 7489 9190
0384 1882 3433 4644 6084 7509 9191
0487 1895 3599 4741 6166 7518 9213
0538 2015 3689 4747 6278 7662 9240
0594 2147 3909 5080 6346 7669 9253
0681 2347 4054 5182 6405 7700 9597
0751 2636 4105 5252 6439 7871 9777
0838 2684 4106 5693 6542 7877
0853 2741 4116 5742 6575 8067
1020 2975 4174 5785 6715 8137
1132 3121 4275 5801 6903 8308
1172 3130 4431 5892 6927 8493

DAY - LION SERIES Dr No:16
1st Prize Rs.50000/- 728725
2nd Prize Rs.7000/- 85902
3rd Prize Rs.3500/-
17554 28431 39107 39678 41562
52722 63832 74417 85210 96637
4th Prize Rs.200/-
1907 2123 3291 3551 4515 4804 6472
7908 8346 8651
5th Prize Rs.100/-
0742 0797 1076 1827 3904 4002 4696
5380 5452 5657
6th Prize Rs.50/-
0066 1269 2552 4052 5652 7449 9105
0092 1288 2612 4148 5757 7506 9270
0097 1476 2746 4256 5993 7579 9333
0174 1507 2766 4337 6024 7708 9470
0512 1519 2771 4385 6109 7943 9531
0600 1560 2893 4394 6215 8096 9687
0603 1671 2908 5050 6260 8233 9830
0776 1754 2911 5155 6380 8544 9837
0811 1811 3264 5241 6422 8644 9872
0816 1959 3267 5257 6662 8658 9945
0848 2105 3468 5353 6671 8667
0980 2168 3582 5397 6846 8746
0989 2400 3694 5473 6900 8812
1005 2514 3846 5478 7306 8908
1161 2526 3942 5628 7349 9082


# ఉద్యోగాలు

>> వివిధ ప్రభుత్వశాఖలు పనిచేస్తున్నాయి. మొత్తం 38 మంత్రిత్వశాఖల్లోని విభాగాల్లో ఇపుడు కొత్తగాచేరుతున్నారు. గ్రూప్ ఎబిగ్రూప్‌బి నాన్‌గెజిటెడ్, గ్రూప్‌సి అనేకేటగిరీల్లో ఈ నియామకాలు జరుగుతున్నాయి. ఉద్యోగాలలో కేంద్ర సాయుధ దళ సిబ్బంది సబ్‌ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్, ఎల్‌డిసి, స్టెనో, పిఎ, ఇన్‌కమ్‌టాక్స్ ఇన్‌స్పెక్టర్‌లు ఎంటిఎస్ తదితర విభాగాలున్నాయి. ఈ నియామకాలు యుపిఎస్‌సి, ఎస్ఎస్‌సి, రైల్వే రిక్రూట్‌మెంట్‌బోర్డు వంటి నియామక సంస్థలతో మిషన్‌మోడ్‌లో చేపడుతున్నట్లు వ్యక్తిత్వ వికాసం మానవవనరుల పెంపువిభాగం ప్రకటించింది.

# ఆత్మహత్య

>> ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలోని వైద్యులు పరిశీలించి అప్పటికే శ్రావణి మృతి చెందినట్టు తెలిపారు. సుమారు 90 శాతం కాలిగాయాలైనట్టు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్ మార్చురీకి పోలీసులు తరలించారు. ఎంవిపి సిఐ కెఎన్‌విఎస్ ప్రసాద్ కేసును దర్యాప్తు చేస్తున్నారు. దీంతో పోలీసులు గుంటూరులోని శ్రావణి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. భర్తను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**మహిళను కాపాడబోయి ఎస్ఐ చేతికి తీవ్రగాయాలు :** భర్త వినయ్‌కు కౌన్సెలింగ్ చేస్తుండగా శ్రావణి నిప్పంటించుకొని కాలిపోతూ ఉండడాన్ని గమనించిన ఎస్ఐ శ్రీనివాస్ వెంటనే మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. ఈ తరుణంలో ఎస్ఐ శ్రీనివాస్ ఎడమ చేయి కాలిపోయి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వైద్యులు అతని చేతికి వైద్యం చేసి కట్టుకట్టారు. ప్రాణాలకు తెగించి మహిళను కాపాడ్డానికి ఎస్ఐ ప్రయత్నించిన ఆమె చనిపోవడం విచారకరం. ఏదిఏమైనా సకాలంలో ఎస్ఐ స్పందించిన తీరును స్థానికులు అభినందిస్తున్నారు.



# కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.16 కోట్లు

మరణాలు-65.77 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 2128

మరణాలు - 7

**తెలంగాణలో**

తాజా కేసులు- 83

మృతులు -0

## ఆన్‌లైన్‌లో నేటి ఉదయం అంగప్రదక్షిణ టోకెన్లు,

# మధ్యాహ్నం ఆర్జితసేవా టిక్కెట్లు విడుదల

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఆపదమొక్కుల వాడు. అనాధరక్షకుడు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనాలకు సంబంధించి రానున్న డిసెంబర్ నెల ఆర్జితసేవా టిక్కెట్లను శుక్రవారం (నేడు) మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. అలాగే నవంబర్‌నెలకోటా అంగప్రదక్షణ టోకెన్లు కూడా నేటి ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్నారు. మరికొన్ని ఆర్జితసేవలను ఆన్‌లైన్ లక్కీడిప్‌లో శనివారం ఉదయం 10గంటల నుంచి అందుబాటులో ఉంచుతున్నారు. సాధారణంగా నెలరోజులకు ముందు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవలను టిటిడి విడుదల చేస్తోంది. రానున్న డిసెంబర్ నెలకోటాకు సంబంధించి కూడా శుక్రవారం విడుదల కానున్నాయి. నవంబర్‌నెలకు



సంబంధించిన అంగప్రదక్షణ టోకెన్లను నేటి ఉదయం విడుదల చేస్తోంది. నెలలో రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే.

తిరుమలలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా, వారాంతపు సేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు రానున్న డిసెంబర్‌నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. సేవా టిక్కెట్లు భక్తులు బుక్‌చేసుకునేందుకు వీలుగా 21వతేదీ శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేసే టిక్కెట్లను భక్తులు "తిరుపతిబాలాజీ.ఎపి.జివోవి.ఇన్"వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి.

**ఆర్జితసేవల టిక్కెట్లు బుకింగ్ ఇలా:**
తిరుమల ఆలయంలో శ్రీవారికి జరిగే సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాదపద్మారాధన, నిజపాదదర్శనం టిక్కెట్లను ఆన్‌లైన్ లక్కీడిప్ విధానంలో కేటాయిస్తారు.
ఈ సేవలను బుక్‌చేసుకునేందుకు 22వతేదీ ఉదయం 10గంటల నుంచి 24వతేదీ ఉదయం 10గంటలవరకు గృహస్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. ఆన్‌లైన్ లక్కీడిప్ విధానంలో గృహస్థులకు టిక్కెట్ల కేటాయింపు జరుగుతుంది. టిక్కెట్లు పొందినవారి జాబితాను వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. అలాగే గృహస్థులకు ఎస్ఎంఎస్, ఈ మెయిల్ ద్వారా తెలియజేస్తారు. టిక్కెట్లు పొందిన భక్తులు రెండు రోజుల్లో నగదు చెల్లించాల్సి వుంటుంది. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకరణసేవ టిక్కెట్లను ముందు వచ్చిన వారికి ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకోవచ్చు.



## ఖర్గేను అభినందించిన సుబ్బరామిరెడ్డి

**విశాఖపట్నం (అల్లిపురం), అక్టోబరు 20, ప్రభాత వార్త :** జాతీయ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లికార్జున ఖర్గెను కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితుడు డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి వారిని గురువారం అభినందించారు. ఖర్గెను కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో వివిధ హోదాలను సమర్ధవంతంగా నిర్వహించిన ఖర్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం తప్పక వస్తుందనే ఆశాభావాన్ని టిఎస్సార్ వ్యక్తం చేశారు. ఘనమైన చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలో ఖర్గే గెలుపొందడం హర్షణీయమన్నారు.

## బకాయి నిధులు విడుదల చేయించండి

### కేంద్రమంత్రిని కోరిన రాష్ట్ర మంత్రి బుగ్గన



**తిరుమల,అక్టోబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో బాటు రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి కూడా దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో స్వామివారి సేవలో పాల్గొని ఆశీస్సులందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి రావలసిన నిధుల విషయంలో కేంద్ర ఆర్థికమంత్రికి గుర్తు చేశారు. ఏపికి చాలా బకాయిలు ఉన్నాయని, త్వరలో ఆ నిధులు విడుదల అయ్యేలా చూడాలని బుగ్గన కోరారు. ఆమె కూడా సానుకూలంగానే స్పందించినట్లు తెలిపారు. శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రమంత్రి బుగ్గనకు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పరిమితుల మేరకే మాట్లాడతా

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు సంచలన వ్యాఖ్యలు

### కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యలపై స్పందించనని స్పష్టీకరణ



**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతాపార్టీ ఎపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు గురువారం విజయవాడలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ సునీల్ థియోదర్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేసారు. తనపై పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ చేసిన విమర్శలపై తాను ఎటువంటి ప్రత్యుత్తరం ఇవ్వనన్నారు. కన్నా లక్ష్మీనారాయణ పెద్దలని సోము వీర్రాజు అన్నారు. ఆయన విషయంలో తాను స్పందించనని పునరుద్ఘాటించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబుకలవడాన్ని తాను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. విశాఖలో పవన్ కల్యాణ్‌ను నిర్బంధించారన్నారు. ఆయన నిర్వహించాల్సిన జనవాణి కార్యక్రమాన్ని అడ్డుకున్నారన్నారు. ఇలాంటి ఘటన సరి కాదనాన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా తనకు కొన్ని పరిమితులున్నాయన్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా ఎంత వరకు మాట్లాడాలో అంతే మాట్లాడతానని చెప్పారు. రోడ్ మ్యాప్ ఇవ్వాలని పవన్ కల్యాణ్ అడుగుతున్నారన్నారు. ఈ విషయం తమ పార్టీ పెద్దలు నిర్ణయిస్తారని తెలిపారు. పవన్‌కు భారతీయ జనతాపార్టీ జాతీయ స్థాయి పార్టీ నేతలతో సన్నిహిత సంబంధాలున్నాయన్నారు. రెండు పార్టీలు కలిసే ముందుకు వెళ్తాయన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలరు తమ పార్టీ పెద్దలకు వివరించామన్నారు.
ప్రధాని నరేంద్ర మోడీ రూపొందించిన రైతు సంబంధిత పథకాలను సొంత పథకాలుగా సిఎం జగన్ ప్రచారం చేసుకుంటున్నారన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసామన్నారు. రాజమహేంద్రవరంలో అమరావతి రైతులపై వైకాంగ్రెస్ పార్టీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలను ఎవ్వరు ప్రోత్సహించకూడదన్నారు. దాడులను ప్రేరేపించింది అధికార పార్టీ నేతలన్నారు. తమ పార్టీ వైకాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలను సమదూరంలో ఉంచుతుందన్నారు. జనసేన, బిజెపికలిసే ప్రయాణి స్తాయని ఆయన పునరుద్ఘాటించారు.

## అభివృద్ధి మరచి వివాదాలు సృష్టిస్తారా!

### రాహుల్ యాత్ర అట్టర్ ఫ్లాప్

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

**ఒంగోలు, అక్టోబరు 20, ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చెబుతున్న పాలన వికేంద్రీకరణ బూటకమని, అభివృద్ధి మరచి వివాదాలు సృష్టిస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒంగోలులోని స్థానిక విష్ణుప్రియ హాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ అమరావతిలో రాజధాని నిర్మాణానికి కేంద్రం సుముఖంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఒంటెద్దు పోకడలు ప్రదర్శిస్తోందన్నారు. రాష్ట్రాన్ని అశాస్త్రీయంగా విభజించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉంటే ఏ ముఖం పెట్టుకొని రాహుల్ గాంధీ యాత్ర చేస్తున్నాడని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు ముంపు మండలాలు తెలంగాణలో ఉంటే కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాగానే ఎపిలో కలపడం జరిగిందన్నారు. రాజధాని నిర్మాణానికి, అనంతపురం-గుంటూరు ఎక్స్‌ప్రెస్‌వే, విజయవాడలో ఫ్లైఓవర్‌లకై నిధులు ఇవ్వడంతో పాటు కేంద్ర విద్యాసంస్థలు, ఎయిమ్స్ ఏర్పాటు చేశామన్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్ కంటే ఎక్కువగా ఇళ్ళు మంజూరు చేస్తే టిడిపి, వైసిపి ప్రభుత్వాలు లబ్ధిదారులకు అందించలేదన్నారు. ఉపాధి హామీ పథకం నిధుల విషయ ంలో రాష్ట్రానికి పెద్దపీట వేశామన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిననాటి నుండి దేవాలయాలు, దేవాదాయ ఆస్తులపై దాడులు పెరిగాయని, హిందువుల మనోభావాలు పట్టించుకోకపోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. కనపర్తి శివాలయంలో నంది విగ్రహాన్ని గుప్త నిధుల కోసం ధ్వంసం చేయడంపై ఉద్యమించిన పార్టీ నేతలపై పోలీసులు వ్యవహరించిన తీరు ఆక్షేపణీయమని, అరెస్టులకు బెదరమని తెలుసుకోవాలన్నారు. విలేకర్ల సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణరాజు, జిల్లా అధ్యక్షులు శిరసనగండ్ల శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు పివి శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌతమ్‌అశోక్, పార్టీ నేతలు చినయోగయ్య, నాగేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అసౌకర్యం కలగకుండా భక్తుల లగేజీ చేరవేత

**తిరుమల,అక్టోబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని పలు ప్రాంతాల నుంచి తిరుమల, తిరుపతికి చేరుకుని, కాలినడకన వచ్చే భక్తుల లగేజీని సేకరించి, తరలించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా లగేజీలను సకాలంలో చేరవేయాలన్నారు. తిరుపతి అలిపిరివద్ద భక్తుల లగేజీ కౌంటర్లను గురువారం మధ్యాహ్నం ఛైర్మన్ సుబ్బారెడ్డి తనిఖీ చేశారు. ఇక్కడ కౌంటర్లలో సిబ్బంది లగేజీలను తీసుకునే విధానం, వాహనాల్లో తిరుమలకు తరలించడం, అక్కడ సకాలంలో భక్తులకు అందజేయడంపై ఛైర్మన్ సుబ్బారెడ్డి ఆరా తీశారు.

## అన్నప్రసాదం ట్రస్టుకు విరాళం

**తిరుమల,అక్టోబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ వస్తున్న భక్తులకు లేదు అనకుండా అక్షయపాత్రలా రుచిగా అన్నప్రసాదాలు అందిస్తున్న ఎస్వీ అన్న ప్రసాద ట్రస్ట్‌కు దాతలు విరాళాలిస్తున్నారు. గురువారం ఉదయం ప్రకాశం జిల్లా అనగర్లపూడికి చెందిన క్రికెట్ క్రీడాకారుడు సిపి వెంకటేశ్ 1.10లక్షలు విరాళమిచ్చాడు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని కలిసి విరాళాల చెక్కును అందజేశారు. హైదరాబాద్‌లో స్థిరపడిన వెంకటేశ్ తెలంగాణా రాష్ట్రం నుంచి అండర్ 19 మ్యాచ్‌ఆడారు. ఇందుకుగాను బిసిసిఐ అతనికి 1.10లక్షల రూపాయలు పారితోషికం అందించింది.

# రూ.16 వేల కోట్లతో ప్రభుత్వ ఆస్పత్రులు ఆధునీకరణ

### కొత్తగా 20 అంబులెన్స్‌లు, 20 మొబైల్ మెడికల్ యూనిట్ వాహనాలను ప్రారంభించిన మంత్రి రజిని

**సచివాలయం. అక్టోబరు 20. ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మారుమూల గిరిజన ప్రాంతాలతో సహా అన్ని ప్రాంతాలకూ మెరుగైన వైద్యసేవలను విస్తరించేందుకు ముఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య , వైద్య విద్యశాఖ మంత్రి విడదల రజని అన్నారు. గురువారం మంగళగిరిలోని ఎపిఐఐసి వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద ప్రభుత్వం కొత్తగా కొనుగోలు చేసిన 20 అంబులెన్స్‌లు (108), 20 మొబైల్ మెడికల్ యూనిట్ (104) వాహనాలను మంత్రి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రజిని మాట్లాడుతూ వైద్య ఆరోగ్య రంగానికి సిఎం జగన్ అధిక ప్రాధాన్యతను కల్పిస్తున్నారన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన గిరిజన ప్రాంతాలలో మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం ఇప్పుడు కొత్తగా 20 అంబులెన్స్‌లు (108), మరో 20 మొబైల్ మెడికల్ యూనిట్ (104) వాహనాలను అందిస్తుందన్నారు. 2020 నాటికి ఉన్న 336 పాత అంబులెన్స్ (108)వాహనాలకు అదనంగా మరో 412వాహనాలతో పాటు రూ.97 కోట్ల వ్యయంతో వైద్య పరికరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 748 అంబులెన్స్ వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటితో రోజుకు దాదాపు 3200 కేసులు అటెండ్ అవుతూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. 2020 నుండి ఇప్పటి వరకూ మొత్తం రూ.110 కోట్ల వ్యయంతో 656 మొబైల్ మెడికల్ వాహనాలకు (104) వైద్య పరికరాలను కొత్తగా కొనుగోలు చేసి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రోజుకు దాదాపు 25 వేల మందికి పైగా ఉచిత వైద్య సేవలతో పాటు ఆరోగ్య పరీక్షలు, మందులు అందిస్తూ ప్రజల ఆరోగ్య ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## నేటి నుంచి దీపావళి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 20 ప్రభాతవార్త:** దీపావళి పండుగ, ప్రయాణికుల డిమండ్‌ను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే తెలుగు రాష్ట్రాల్లో మరికొన్ని పండుగ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**సికింద్రాబాద్-విశాఖపట్నం ప్రత్యేక రైలు :**
శుక్రవారం సికింద్రాబాద్ నుంచి విశాఖ పట్నంకు బయల్దేరే నెంబర్ 07401 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్ నుంచి శుక్రవారం సాయంత్రం 7:50 గంటలకు బయల్దేరి, నల్గొండ రాత్రి 9:39/40, మిర్యాలగూడ 10:00/01, నడికుడి 10:40/41, పిడుగురాళ్ల 10:53/54, సత్తెనపల్లి 11:30/31, గుంటూరు అర్థరాత్రి 12:10/20, విజయవాడ 01:00/10, గుడివాడ 02:00/02, కైకలూరు 02:30/32, ఆకివీడు 02:53/55, భీమవరం టౌన్03:10/12, తణుకు 03:45/47, నిడదవోలు 4:03/05, రాజమండ్రి 04:40/42, సామర్లకోట 05:30/32, అన్నవరం 06:10/12, తుని 06:35/37, అనకాపల్లి 07:40/42, దువ్వాడ 09:00/02, విశాఖ పట్నంకు శనివారం ఉదయం 10:30 గంటలకు చేరుకుంటుంది.

**విశాఖపట్నం-తిరుపతి ప్రత్యేక రైలు :**
విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07402 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 22న శనివారం సాయంత్రం 5:35 గటలకు విశాఖ నుంచి బయల్దేరి. దువ్వాడ 6:00/02, అనకాపల్లి06:23/25, అన్నవరం 07:20/22, సామర్లకోట 7:40/50, ఏలూరు 10:18/20, విజయవాడ 11:35/50, తెనాలి అర్థరాత్రి 12:30/32, బాపట్ల 01:10/12, చీరాల 01:30/32, ఒంగోలు 02:20/22, నెల్లూరు 04:00/02, గూడూరు 05:18/20, రేణిగుంట 06:58/7:00 తిరుపతికి ఆదిఆవరం ఉదయం 8:00 గంటలకు చేరుకుంటుంది.

**తిరుపతి-సికింద్రాబాద్ ప్రత్యేక సూపర్‌ఫాస్ట్ :**
తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 02763 ప్రత్యేక సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 23న ఆదివారం సాయంత్రం 5:00 తిరుపతి నుంచి బయల్దేరి, రేణిగుట 05:18/20, శ్రీకాళహస్తి 05:40/41, వెంకటగిరి 05:54/55, గూడూరు 6:53/55, నెల్లూరు 7:24/25, ఒంగోలు రాత్రి 9:03/05, చీరాల 9:43/45, తెనాలి 10:33/35, విజయవాడ 11:15/20, మధిర అర్థరాత్రి 12:19/20, ఖమ్మం 12:44/45, డోర్నకల్ 01:06/07, మహబూబాబాద్ 01:24/25, వరంగల్ 02:28/30, ఖాజీపేట 02:43/45, జనగాం 03:29/30 సికింద్రాబాద్‌కు సోమవారం తెల్లవారు జామున 5:45 గంటలకు చేరుకుంటుంది.

# మహానందికి 30కిలోల వెండి తొడుగులు బహూకరణ

### చెన్నైకి చెందిన భక్తుల వితరణ



ఆలయంలోని సూక్ష్మనందికి వెండి ఉరువు అందిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, అక్టోబరు20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మహానందికి చెన్నైకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త జై మురుగన్ సుమారు రూ.26లక్షల విలువ కల్గిన వెండి ఉరువును బహూకరించారు. శ్రీకాళహస్తీశ్వరుని నిత్యం పూజించేచెన్నైకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త గత నెల వచ్చినపుడు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇక్కడి ఆలయంలోని సేవలను అలాగే ఇక్కడ అమలు చేస్తున్న కాటేజీల పథకాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆలయానికి స్వామి గర్భగుడికి ఎదురుగా తూర్పు అభిముఖుడై వెలసిన పెద్ద నందిగా పిలుస్తారని వివరించారు. స్థూల నంది విగ్రహానికి జైమురుగన్ కుటుంబసభ్యులతో కలసి గురువారం ఆలయానికి వచ్చారు. వారు ప్రత్యేకంగా తయారు చేసిన 30కిలోల వెండి విలువ సుమారు 25లక్షల 79వేల 350ల విలువ కల్గిన ఉరువును తెచ్చారు. ఈ ఉరువును స్వామి సన్నిధిలో పూజలు జరిపారు. తరువాత గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద పూజలు జరిపారు. తరువాత కవచాన్ని ఊరేగింపు జరిపారు.

**దాతలకు సన్మానం:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి దాతల నుంచి విశేషస్పందన వస్తుంది. ఈ నేపధ్యంలో గురువారం సూక్ష్మనందికి తెచ్చిన వెండి ఉరువుకు పూజలు జరిపిన వారు దానిని అందించిన దాతలు మురుగన్ కుటుంబానికి వేదపండితులచే సత్కరించారు. వారికి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు. దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా దాతలకు కైలాససదన్ అతిథి గృహానికి కాటేజీలకు విరాళం ఇవ్వటానికి సుముఖత వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమాల్లో అంజూరు తారక శ్రీనివాసులుతో పాటు బోర్డు సభ్యులు సాధన మునస్వామి, బుల్లెట్ శ్యాం, ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండు, డెప్యూటీ ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరియాదవ్, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

## అమరావతి కేసులో ప్రభుత్వ ఎస్ఎల్‌పికి నెంబరు కేటాయించిన సుప్రీం కోర్టు

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధానిగా అమరావతిని కొనసాగించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖల చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ)కు సుప్రీం కోర్టు రిజిస్ట్రీట ఎస్ఎల్‌పీ నెంబరును గురువారం కేటాయించింది. అమరావతినే రాజధాని కొనసాగించాలని. ఆరు నెలల్లో అభివృద్ధి చేసి చూపించాలని ఆదేశిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో ఈ తీర్పుపై గత నెలల్లో సుప్రీం కోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. ఇందు సంబంధించి రెండు వేల పేజీలతో కూడిన ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. ప్రభుత్వ పిటిషన్‌పై ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకున్న తరువాత ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు రిజిస్ట్రీ ఎస్ఎల్‌పీ నెంబరును కేటాయించింది. ఈ కేసుపై నేడు విచారించాలని రాష్ట్ర ప్రభుత్వం ధర్మాసనాన్ని కోరింది. కనీసం రేపటికి అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు విజ్ఞప్తి చేసారు.
సిజెఐ ఎదుట ప్రస్తావించే పిటిషన్ల జాబితా పరిధిలో కేసును చేర్చాలని ఎపి ప్రభుత్వ న్యాయవాదులు రిజిస్ట్రీని కోరారు. ఈ కేసుకు సంబంధించి తమ వాదనలను పరిగణనలోకి తీసుకోవాలని ఇప్పటికే అమరావతి రైతులు ఇప్పటికే సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్లు దాఖలు చేసారు. ఈ కేసులో ప్రతివాదులైన రైతులకు రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదులు ఎస్ఎల్‌పీ కాపీని ఆన్‌లైన్‌లో పంపించారు.

# అల్లూరి జిల్లా 54 గ్రామాల్లో సమగ్ర భూసర్వే

### జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్



గురువారం చెరుకుంపాలెంలో పొలాలను పరిశీలిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్

**రాజవొమ్మంగి, అక్టోబరు 20, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 22 మండలాలు ఉండగా వాటిలో 11 మండలాల పరిధిలో 54 గిరిజన గ్రామాల్లో గల భూములను జగనన్న శాశ్వత భూహక్కు భూరక్షపథకంలో సమగ్ర భూసర్వే చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనివాస్ తెలిపారు. బుధవారం రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామంలో భూసర్వే పరిశీలనకు వచ్చిన ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో పాడేరు డివిజన్‌లో 11 మండలాలు, రంపచోడవరం డివిజన్‌లో 7 మండలాల్లో ప్రతీ మండలంలో మూడు గ్రామాలు వంతున భూసర్వే జరుగుతుందన్నారు. సర్వేకు ఒక్కో గ్రామంలో మూడు టీమ్‌లు పనిచేస్తాయన్నారు. టీమ్‌కు నలుగురు ఉంటారన్నారు. సర్వేకు ముందు గ్రామంలో గ్రామసభ నిర్వహించి ప్రజలకు సర్వేపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.
సర్వే పూర్తి అయ్యే నాటికి నాలుగుసార్లు గ్రామ సభలు జరుగుతాయన్నారు. గ్రామమంతా సర్వే, పోరంబోకు భూములు, గయాళి భూములు, గ్రామ కంతాలు సర్వేకు రెండుటీమ్‌లు, సాగు భూములు, జిరాయతీలకు ఒకటీమ్ పనిచేస్తారన్నారు. సర్వే నెంబరు ఉండవని, వాటి స్థానంలో ల్యాండ్ పార్సిల్ నెంబరు వస్తుందన్నారు. ఆర్.ఓ.ఆర్ పబ్లికేషన్ చివరదశలో భూములు తప్పులు సరిచేసుకునే వెసులబాటు, మొబైల్‌నెంబర్, పోటో సర్వే టీమ్‌కు రైతు ఇవ్వాలన్నారు. అల్లూరి జిల్లాలో 56 ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రాల్లో 30 వేల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 57 వేల హెక్టార్లులో 1.56 వేల టన్నుల ధాన్యం దిగుబడి వస్తే వాటిలో 30 వేల టన్నుల దాన్యం కొనుగోలు జరుగుతుందని వివరించారు.
ఈకార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయిస్ డి.యం గణేష్‌కుమార్, తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, సొసైటీ ఛైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, యంపిటిసి మీనవల్లి సుబ్బారావు, డిప్యూటీ తహాశీల్దారు అల్లి సత్యనారాయణ, విఆర్వోలు నాగేశ్వరరావు, నానాజీ, సర్వేయర్లు అప్పన్నరెడ్డి, రాంబాబు, శివప్రసాద్, కోటేశ్వరరావు, షేక్ నాగూర్‌వల్లీ పాల్గొన్నారు.

**22 టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డిరాక**
అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి గ్రామంలో టిటిడి ఆధ్వర్యంలో ఈనెల 22తేదీన జరిగే శ్రీనివాస కల్యాణం కార్యక్రమానికి టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి వస్తున్నారని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు.

## దేశప్రజలపై శ్రీవారి ఆశీస్సులుండాలి

### తిరుమలలో విశ్వేశప్రసన్నతీర్థస్వామి



**తిరుమల, అక్టోబరు 20 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారి ఆశీస్సులతో దేశప్రజలు సంతోషంగా వుండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఉడిపి పెజావర్ మఠం పీఠాధిపతి విశ్వేశప్రసన్నతీర్థస్వామితెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో శిష్యులతో కలసి స్వామి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

21-10Pg4 final:Layout 1 10/21/22 12:04 AM Page 1



వార్త

అర్హతలేని వారే పొగడ్తలంటే అత్యాశ పడతారు.

-ప్లూటార్క్

# మళ్లీ సంక్షోభం..


బ్రిటన్‌లో ఆర్థిక, రాజకీయ సంక్షోభం పతాకస్థాయికి చేరింది. బోరిస్‌జాన్సన్ రాజీనామా తర్వాత సుదీర్ఘ విధానంలో కొనసాగిన ప్రధాని ఎంపిక పూర్తి అయిన ఆరు వారాలకే కొత్తప్రధాని లిజ్‌ట్రస్ రాజీనామాచేసారు. ఆర్థిక సంక్షోభంతో ద్రవ్యోల్బణంపెరగడం, కొత్తప్రధాని వచ్చీరావడంతోనే ఇద్దరు మంత్రులు కేబినెట్‌నుంచి వైదొలగడం ఆమె తీసుకున్న నిర్ణయాలు టోరీ పార్టీకి నచ్చకపోవడం వంటిపరిణామాలు లిజ్‌ట్రస్ రాజీనామాకు దారితీసాయి. దీనితో గురువారం ఆమె తన పదవికి రాజీనామాచేస్తున్నట్లు ప్రకటించేసారు. కన్సర్వేటివ్ పార్టీకి జరిగిన ఎన్నికల్లోరిషి సునాక్‌పై విజయం సాధించిన లిజ్‌ట్రస్ గతనెల ఐదవ తేదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. కేవలం 44 రోజులే ఆమె పదవిలో కొనసాగారు. బ్రిటన్‌చరిత్రలో అత్యంత తక్కువకాలం పాలించిన ప్రధానిగా లిజ్‌ట్రస్ ఇపుడు రికార్డులకెక్కారు. పన్నుకోతలపై సెప్టెంబరులోప్రవేశపెట్టిన మినీ బడ్జెట్‌తో బ్రిటన్ మార్కెట్లు కుదేలయ్యాయి. మార్కెట్లకు కొత్త ప్రధాని నిర్ణయాలు ఎంతమాత్రం రుచించలేదు. అలాగే డాలరుతో పౌండ్ విలువలు కనిష్టస్థాయికి చేరుకోవడం వంటి వాటితో సంక్షోభం అంచునకు దేశ ఆర్థికవ్యవస్థ చేరినట్లయింది. దీనికితోడు విపక్షం లేబర్ పార్టీ లిజ్‌ట్రస్ నిర్ణయాలే బ్రిటన్‌పతనానికి కారణం అయ్యాయని, సంపన్నులకు పన్నులకోత ఎంతమాత్రం మంచి సాంప్రదాయం కాదంటూ విభేదిస్తూ వచ్చారు. ఇప్పటికే బ్రిటన్ హోంమంత్రి సువేల్లా బ్రేవర్‌మాన్ రాజీనామాచేసారు. అలాగే ప్రధానిగా ఆర్థికమంత్రిని కూడా అప్పటికప్పుడు మార్చి కొత్త మంత్రిని నియమించారు. హోంమంత్రి స్థానానికి గ్రాంట్ షాప్స్‌ను నియమించారు. ఆర్థికమంత్రి క్వాజీ క్వార్టెంగ్‌ను తొలగించారు. వివాదాస్పద పన్ను నిర్ణయాలే ఈ పరిస్థితికి దారితీసాయి. ఆయన స్థానంలో జెరేమీ హాంట్‌ను నియమించిన వెనువెంటనే 45శాతం వరకూ ఉన్న పన్నుకోతల హామీలను ఉపసంహారించుకుంటున్నట్లు చెప్పారు. మినిబడ్జెట్‌లోనే సంక్షోభం ఏస్థాయిలో ఉందో లిజ్‌ట్రస్ తెలుసుకుని తన విధానాలను యుటర్న్‌తీసుకున్నారు. దీనితో ఒక్కసారిగా ప్రతిపక్ష లేబర్‌పార్టీకి అవకాశం ఇచ్చినట్లయింది. పార్లమెంటును రద్దుచేసి ఎన్నికలకు రావాలంటూ కన్సర్వేటివ్‌పార్టీకి సవాళ్లు విసరడం ప్రారంభించారు. మరో వారంరోజుల్లో కొత్త ప్రధానిని ఎన్నుకునేందుకు లిజ్‌ట్రస్ రాజీనామా బాటలువేసింది. పన్నుకోతల విధానంపై టోరీపార్టీ ఎంపిల్లోనే అనేకమంది తిరుగుబాటుచేయడంప్రారంభించారు. ఆమె విధానాలు, నిర్ణయాలు ఆర్థిక వ్యవస్థకు చేటుతెస్తున్నాయంటూ విమర్శలు బహిరంగంగానేచేసారు. వెంటనే రాజీనామా చేయాలని కోరారు. అంతటితో ఆగకుండా ఆమెపై ఈనెల 24వ తేదీ అవిశ్వాసం ప్రవేశపెట్టేందుకుసైతం ఎంపిలు సిద్ధం కావడంతో పరిస్థితులు ముందే ఊహించుకున్న లిజ్‌ట్రస్ గౌరవప్రదంగా రాజీనామాకే మొగ్గుచూపించారు. ఈవారం చివరిలోనే బ్రిటన్‌పార్లమెంటులో కొన్ని అనూహ్యపరిణామాలుచోటుచేసుకున్నాయి. డజను మందికిపైగా కన్సర్వేటివ్‌పార్టీ ఎంపిలు ట్రస్‌ను రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. పన్ను తగ్గింపు ప్రణాళికలవల్ల ప్రభుత్వ వ్యయసంక్షోభానికి దారి తీసిందని, అందువల్లనే మార్కెట్లపతనానికి నాంది పలికాయని వారు వాదించారు. లిజ్‌ట్రస్ తన పాలనలో మాంద్యం చక్కదిద్ద లేక పోయారని, ఆర్థిక వ్యవస్థను మరింత గందరగోళానికి గురిచేసారన్న విమ ర్శలు పెరిగాయి. ఇద్దరు మంత్రుల రాజీనామాకూడా ఆమెపై ఒత్తిడిని పెంచింది. ప్రధాని పదవిచేపట్టినప్పటి నుంచి పలు నిర్ణయాలపై ట్రస్ యూటర్న్‌లు తీసుకు న్నారు. మినిబడ్జెట్‌లో సామాన్య ప్రజలతోసమానంగా ధనిక వర్గాలకు ఇంధనరాయితీలు ఇవ్వడం దుమారం రేపింది. దీనితో ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపించింది. అంతేకాకుండా సొంతపార్టీనేతల నుంచే వ్యతిరేకత పెరిగింది. ఈ పరిణామాలను గమనించిన ప్రధాని తాము తీసుకున్న నిర్ణయాలు, తప్పిదాలకు క్షమించాలనికూడా కోరారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల వరకూ కన్సర్వేటివ్‌పార్టీనేతగానే కొనసాగుతానన్న విశ్వాసం కూడా ప్రకటించారు. అయితే ప్రధాని పదవి నుంచి దిగనిపక్షంలో 24వ తేదీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని సొంతపార్టీకే చెందిన 100 మందికిపైగా ఎంపిలు కసరత్తులుచేస్తున్న సమాచారం లీక్ అయిన వెంటనే ప్రధాని ఇక రాజీనామాతో గౌరవప్రదంగా వైదొలగాలని నిర్ణయించుకున్నారు. ఆమె తన రాజీనామా అంశాన్ని బ్రిటన్‌రాజు ఛార్లెస్‌కు కూడా తెలియజేసినట్లు ప్రకటించారు. ప్రధానిగా లిజ్‌ట్రస్ తొలినాళ్ల నిర్ణయాల కారణంగానే ద్రవ్యోల్బణం 10.1శాతానికిపెరిగిందని అంచనావేసారు. ఇపుడు ప్రధాని రాజీనామాచేసారని తెలియగానే ఆర్థికమార్కెట్లు పుంజుకున్నాయి. బూచిప్ సూచీఎఫ్‌టిఎస్‌ఇ100 సూచీ 0.4శాతం లాభపడింది. పౌండు విలువలు 0.3శాతం పెరిగాయి. నిర్ణయం ప్రకటించిన వెంటనే ఒకటిశాతంపెరిగింది ఆ తర్వాత మందగించి చివరకు 0.4శాతం వద్ద ముగిసింది. మొత్తంగాచూస్తే ప్రపంచదేశాలను వాణిజ్యపరంగా ఒకప్పుడు శాసించిన రాజ్యంలో ఇపుడు అస్థిరత రాజ్యమేలుతోంది. ఏడాదికూడా గడవకముందే మళ్లీ ప్రధానిని ఎన్నుకునేపరిస్థితి ఎదురవుతోంది. డేవిడ్ కేమరూన్‌నుంచి బ్రిటన్‌లో రాజకీయ వ్యవస్థ సంక్షోభంలో ఉంది. కేమరూన్, థెరిస్సామే, బోరిస్‌జాన్సన్ ఇపుడు లిజ్‌ట్రస్ ఇలా పదవిలో ఎవ్వరూ పట్టుమని ఏడాదికూడా కొనసాగిన పరిస్థితుల్లేవు. సంక్షోభం అంచున కొట్టుమిట్టాడుతున్న బ్రిటన్‌కు ఇపుడు శక్తివంతమైన ప్రధాని ఒక్కరే దిక్సూచి అవుతారనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

పాటలలో, సూక్తులలో, సందేశాలలో పేదరికం బాగానే ఉంటుంది. కాని ఇంట్లోనూ, నిజ జీవితంలోనూ అది నిజంగా చాలా చెడ్డది.



హెన్రీవార్డ్ బీచర్

పుస్తక పఠనానికి మించిన చౌకైన వినోదం, కలకాలం నిలిచే ఆనందం మరొకటి లేదు.



రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రజావాక్కు



### స్కానింగ్ సెంటర్ల దోపిడీని అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా స్కానింగ్ సెంటర్లు, వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించే ల్యాబ్‌లు అమాయక ప్రజలను నిట్టనిలువునా ముంచుతూ కోట్లాది రూపాయలను సంపాదిస్తూ బహిరంగ దోపిడీ చేస్తూ ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని నగరాల్లో, పట్టణాల్లో వీరి అవినీతికి అడ్డు,అదుపు లేదు. ప్రస్తుతం జ్వరాల సీజన్ కావడంతో ప్రజలు ముఖ్యంగా మలేరియా,డెంగీ, టైఫాయిడ్, తీవ్ర అస్వస్థతకు గురికావడంతో పేరు పొందిన జనరల్ మెడిసిన్ డాక్టర్లను ఆశ్రయించడంతో ప్రతీవైద్యుడు ఆ రోగిని పరీక్షించి అన్నిరకాల పరీక్షలుచేయాలని తమకు అనుకూలంగా ఉన్న ప్రైవేట్‌ల్యాబ్‌లకి పంపుతున్నారు.ఇదే అదనుగా భావించి నిబంధనలకు విరుద్ధంగా అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారు.తెలుగు రాష్ట్రాల్లో ఉన్న స్కానింగ్ సెంటర్లు, ప్రైవేట్ ల్యాబ్‌లలో జరుగుతూ ఉన్న ఈమోసాన్ని ప్రభుత్వం, సంబంధిత అధికారులు దాడులు నిర్వహించి అడ్డుకట్టవేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### చెలరేగిపోతున్న కలియుగ కీచకులు

సదాపూజ్యనీయులైన మహిళలపై, అభంశుభం ఎరుగని చిన్నారులపై లైంగికదాడులు, అత్యాచారాలకు పాల్పడడం నిజంగా సిగ్గుచేటని, ఇటువంటి పైశాచిక దాడులను నిరోధించేందుకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని 2012లో సర్వోన్నత న్యాయస్థానం కేంద్రప్రభుత్వానికి దిశానిర్దేశంచేసింది. ఎన్నిచేసినా ఈ దేశంలో మహిళలపై, చిన్నారులపై లైంగిక దాడులు అప్రతిహతంగా జరుగుతూనే ఉన్నాయి. కామాంధులకు ఈ చట్టాల పట్ల, వాటి అమలుపరిచే సంస్థల పట్ల భయం అసలు లేదు. ఇవన్నీ చూస్తుంటే అసలు మనం సభ్యసమాజంలో ఉన్నామా అన్న సందేహం కలుగుతోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ముమ్మాటికీ కోర్టు ధిక్కారమే!

పరిపాలనా రాజధానిగా విశాఖ అంటూ మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన ప్రకటన కోర్టు ధిక్కారం అవుతుంది. ప్రభుత్వం కోర్టుకు మూడురాజధానులు తీర్మానం ఉపసంహారించుకున్నట్లు సమాచారం ఇవ్వగా, కోర్టు అమరావతి రాజధానిగా అభివృద్ధి చేయాలని విస్పష్టమైన తీర్పు ఇవ్వడం జరిగింది. అందుకు ప్రభుత్వం అయిదు సంవత్సరాలు గడువు కోరింది. ఇప్పుడుఅందుకు భిన్నంగామంత్రులు మూడు రాజధానులంటూ ప్రకటనలు చేయడం కోర్టును తప్పుదారి పట్టిస్తున్నట్లే! ఇంకా చెప్పాలంటే హైకోర్టు తీర్పుని అపహాస్యం చేస్తున్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రభుత్వ పాఠశాలలో తగ్గుతున్న విద్యార్థులు

ఈవిద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్న వార్త ఆందోళన కలిగిస్తున్నది. 5.81 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ బడులకు దూరమయ్యారంటే ప్రభుత్వం కారణాలు లోతుగా విశ్లేషించాలి. చాలా బడులు హేతుబద్ధత లేకుండా మూసివేయడం, ఆంగ్ల మాధ్యమంలో బోధన నిర్బంధం, రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేక పేద ప్రజలు పెద్దఎత్తున వలసలు పోవడం వలన లేక మరేమైనా కారణాలు ఉన్నాయా అన్నదిపాలకులు విచారించాలి. విద్యారంగ నిపుణుల సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షదుందుడుకు నిర్ణయాల వలనే విద్యారంగం సంక్షోభంలోకి వెళ్లింది. దీని ప్రభావం భవిష్యత్తులో చాలా తీవ్రంగా ఉంటుంది..

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు,ఏలూరుజిల్లా

### రాజకీయమే జీవితం

కడుపు నిండగానే చాలనిపిస్తుంది.రుచికరమైన పదార్థాలు ఎన్ని ఉన్నా తినాలనిపించదు. మొహం మొత్తుతుంది. చాలాకాలం నుంచి వివిధ వృత్తుల్లో ఉన్నవారికి ఉద్యోగాల్లో పనిచేస్తున్న వారికి క్రమంగా వీటి మీద ఆసక్తి తగ్గిపోయి విశ్రాంతి తీసుకోవాలనిపిస్తుంటుంది. ఇతరులకు,యువతకు అవకాశాలు వస్తాయనే ఉద్దేశ్యంతో సీనియర్ కళాకారులు, క్రీడాకారులు తమ తమ రంగాలకు గుడ్‌బై చెప్పి వెళిపోతుంటారు. అయితే ఎంత కాలమున్నా ఉండాలనిపించేది ఇతరులకు ఇమ్మన్నా ఇవ్వకుండా పొమ్మన్నా పోకుండా పట్టుకుని వేళాడుతుండేవి రాజకీయాలు మాత్రమే. వాటి ద్వారా వచ్చే పదవులు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### నిరుపయోగంగా స్టేషన్లలోని వసతులు

పలు రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల కోసం వసతులు ఉన్నా అవి అందుబాటులోకి రాకనిరుపయోగంగా ఉంటున్నాయి. లక్షలాది రూపాయలు ఖర్చుచేసి అన్ని వసతులతో నిర్మించిన ప్రయాణికులు వేచి ఉండే గది, మరుగుదొడ్లు 24 గంటలు తాళాలు వేసి ఉండడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. తాము ఎక్కాల్సిన రైలు కొరకు ప్రయాణికులు లగేజీలతో ప్లాట్‌ఫారాలపైనే నిరీక్షించాల్సి వస్తుంది. రైలు ఆలస్యమైతే గంటల కొద్దీ ఎదురుచూసేందుకు వృద్ధులు, మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. ప్లాట్‌ఫారాల మీద ఏర్పాటు చేసిన రాతి బల్లలపైనే ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ కూర్చోవలసి వస్తుంది. అధికారులు స్పందించి ప్రయాణికులకు వసతులు అందుబాటులో ఉండేటట్లు చూడాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి,నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బిజెపికి బిగుసుకుంటున్న 'యాపిల్' ఉచ్చు!

*గతంలో రాష్ట్రంలో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యాపిల్‌సాగుదారులపై ప్రత్యేకదృష్టి కేంద్రీకరిస్తారని చెప్పినా ఇప్పటివరకూ వారి సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే యాపిల్ సాగుదారుల సమస్యల న్నింటినీ పరిష్కరిస్తామని, యాపిల్ సాగుదారుల, ఉద్యానవన సాగుదారుల సంక్షేమం కోసం అధికారికంగా ఒక బ్లూప్రింట్ ప్రణాళికను ఎన్నికల ముందు విడుదల చేస్తామని ఆ పార్టీ చెబుతోంది. ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ తరుణంలో బిజెపి ఈ సమస్య నుండి గట్టెక్కుతుందా లేదా కాంగ్రెస్ ఈ సమస్యను అందిపుచ్చుకొని అందలమెక్కుతుందా వేచిచూడాలి.*



ఐ.వి.మురళీకృష్ణ శర్మ

వైద్యుడు అందుబాటులో లేకున్నా రోగిని ఆపిల్ ఒకరోజైనా కాపాడుతుందని (యాన్ ఆపిల్ కెన్ కీప్ డాక్టర్ ఏ డే అవే) సామెత! అలాంటి ఆపిల్ కాపాడకపోగా హిమాచల్‌ప్రదేశ్‌లో అధికార బిజెపిని ముంచుతుందా? స్థానిక పరిస్థితులు, అక్కడి తాజా పరిణామాలను గమనిస్తే, ఎవరికైనా అనుమానం కలగడం ఖాయం. వచ్చే నెల ఎన్నికలు జరగనున్న హిమాచల్‌ప్రదేశ్‌లో అధికార బిజెపికి 'యాపిల్' ఇబ్బందికర పరిస్థితులను సృష్టిస్తోంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు సెమీ ఫైనల్స్‌గా భావించే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్ కూడా ఒకటి. ఎన్నికల ముందు గుదిబండగా మారిన 'యాపిల్' సమస్య పరిష్కారానికి బిజెపి కడపటిరోజుల్లో ఎటువంటి చర్యలు తీసుకొని గట్టెక్కుతుందో వేచిచూడాలి. వరుసగా రెండో పర్యాయం అధికారపగ్గాలు ఒకే పార్టీకి ఇవ్వని ఆ రాష్ట్ర ప్రజలు ఈ మారు సాంప్రదాయాన్ని కొనసాగిస్తారా? చరిత్ర మారుస్తారా? అని రాజకీయ విశ్లేషకులు ఎదురుచూస్తున్నారు.మూడు వారాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిజెపికి యాపిల్‌సాగుదారుల నుండి వ్యతిరేకత ఎదురవుతుంది. యాపిల్ సాగు భారమవడంతో సాగుదారులు రోడ్లపైకి వస్తున్నారు. ప్యాకేజీ వస్తువులు, ఎరువులపై పన్నులు పెరగడంతోపాటు వ్యాపారస్తులు దోపిడీపై వారు నిరసనలు తెలుపుతున్నారు. చండీఘడ్ ఆపిల్‌సాగుదారులు హిమాచల్ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నారు. వారి ప్రభావం సిమ్లా ప్రాంతంలోని 18-20 నియోజకవర్గాలపై ఉంటుంది. ఇప్పటి వరకూ వీరు అధికారబిజెపికి వెన్నెముకగా ఉన్నారు. పీపుల్స్‌పల్స్ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే యాపిల్ కేంద్రంగా అనేకఅంశాలు వెలుగులోకి వచ్చాయి. యాపిల్ సాగులో ఆదాయం తగ్గడంతోపాటు దళారుల దోపిడీ దీనికి ప్రధానకారణంగా తెలుస్తోంది. అంతేకాక ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలతోపాటు ప్రతికూల వాతావరణంలో యాపిల్ నాణ్యత, సైజుతగ్గి బహిరంగ మార్కెట్లో వాటికి తక్కువ ధర లభించింది. దీంతో యాపిల్ సాగుదారులలో అసంతృప్తి మొదలయింది. సాగుదారుల సంఘాలు 27 కలిసి ఏర్పాటు చేసి 'సంయుక్త్ కిసాన్ మంచ్' ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ సంయుక్త్ కిసాన్ మోర్చాతో జులై 28న సిమ్లాలో సమావేశమై సమస్యల పరిష్కారానికి ఒక కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీని తర్వాత కూడా కీలకమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు5న హిమాచల్ సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టాలని యాపిల్ సాగుదారులు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చర్యలు సంతృప్తికరంగాలేవని, కమిటీతో సాగుదారులకు తక్షణ ఆర్థిక ప్రయోజనం చేకూరదని సాగుదారులు విమర్శిస్తున్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వంలోని ఉద్యానవన శాఖ సాగుదారులకు అనుకూలంగాసరైన నిర్ణయాలు తీసుకోలేదని, ప్రస్తుతకమిటీ తమ సిఫార్సులను అందచేసే సమయానికి ఆపిల్ సీజన్ కూడా ముగుస్తుందని సాగుదారుల సంఘాలు అసంతృప్తిగా ఉన్నాయి. ప్రభుత్వం ముందస్తుగా సానుకూల నిర్ణయాలు తీసుకోకుండా నిరసనలు ప్రారంభమైన తర్వాత మాత్రమే స్పందించిందని వారు ఆరోపిస్తున్నారు. గత రెండేళ్లుగా యాపిల్ సాగు వ్యయం దాదాపు రెండింతలు అయింది. అందుకు తగ్గట్టుగా రాబడి లేదు. దీనికితోడు జిఎస్టీలో ప్యాకింగ్ పన్ను 12శాతం నుండి 18 శాతం పెరగడంతో యాపిల్ పరిశ్రమలో వినియోగించే ప్యాకింగ్ పెట్టెలు,



ట్రేలు, యంత్రాంగ పరికరాలపై ఆ ప్రభావం పడింది. ఎరువులు, పురుగుల మందులపై 18శాతం జిఎస్టీ కూడా భారమైంది. రాష్ట్ర ప్రభుత్వం హిమాచల్‌ప్రదేశ్ హార్టికల్చర్ ప్రొడ్యూస్ మార్కెటింగ్ అండ్ ప్రాసెసింగ్ నుండి కొనుగోలు చేసే ప్యాకింగ్ పెట్టెలపై ఆరుశాతం సబ్సిడీని ప్రకటించింది. అయితే ఈ సబ్సిడీ తర్వాత కూడా ఈ ప్యాకింగ్ పెట్టెల ధరల బహిరంగ మార్కెట్ కంటే ఎక్కువగానే ఉన్నాయనే విమర్శలున్నాయి. యాపిల్‌సాగుదారులకు వారి ఉత్పత్తులపై సరైన ధర రావడం లేదు. ప్రతి యేటా వివిధ రకాల యాపిల్ పండ్లకు మంచి ధరతో ప్రారంభమయ్యే ప్రస్తుత సీజన్,ప్రారంభంలోనే ధరలలో మందగమనం కనిపిస్తుందని సాగుదారులు వాపోతున్నారు. ప్రభుత్వ నియంత్రణ విధానాల లోపమే ఈ సమస్యలకు కారణమని సంయుక్త్ కిసాన్ మంచ్‌ఆరోపిస్తుంది. సేకరణ విధానంలో కనీస మద్దతు ధర లభించడం లేదు. రాష్ట్ర ఏజెన్సీలు జాములు, యాపిల్ జ్యూస్ తయారీ కోసం కిలోకు రూ.10 మాత్రమే చెల్లిస్తూ సి-గ్రేడ్ యాపిల్లను కొంటున్నారు. అయితే సాగుదారులు కిలో యాపిల్ సాగుకు దాదాపు రూ. 30-32 ఖర్చు చేయాల్సివచ్చింది. అంతేకాక రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల నుండి కొనుగోలు చేసే ఎరువులు, వ్యవసాయ పరికరాల ధరలు బహిరంగ మార్కెట్ కంటే అధికంగా ఉంటున్నాయి. రాష్ట్ర మార్కెటింగ్ ఏజెన్సీలు యాపిల్ సాగుదారుల సంక్షేమానికి పనిచేస్తున్నాయా లేదా వ్యాపార సంస్థల కోసం పనిచేస్తున్నాయా అని యాపిల్ సాగుదారుల సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. వారి కీలకమైన డిమాండ్లను నెరవేర్చాలని లేకపోతే ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని వారు హెచ్చరిస్తున్నారు. సంయుక్త్ కిసాన్ మోర్చా 20 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రికి అందచేసింది. చెక్కపెట్టెలు ట్రేలు వంటి ప్యాకేజీ వస్తువులపై జిఎస్టీ రద్దు చేయాలని, మార్కెట్లో ఎ.బి.సి రకాలైన యాపిల్ పండ్లకు మద్దతు ధరను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని వారు కోరుతున్నారు. ఇరాన్‌తోపాటు ఇతర విదేశాల నుంచి దిగుమతి అవుతున్న యాపిల్లతో స్థానిక సాగుదారుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని,యాపిల్లపై దిగుమతిసుంకం పెంచాలని కూడా వారు డిమాండ్ వినిపిస్తోంది. వ్యవసాయ ఉత్పత్తులు, ఎరువులు కొనుగోళ్లపైరాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాలని, ఉద్యానవన సాగుదారుల సంక్షేమం కోసం ప్రభుత్వం హార్టికల్చర్ బోర్డు ఏర్పాటు చేయాలని సంయుక్త్ కిసాన్ మోర్చా కోరుతోంది. వివిధ స్థాయిల్లో యాపిల్ సాగుదారులపై విధిస్తున్న పన్నులు, ఛార్జీలను రద్దు చేయాలని సాగుదారులు కోరుతున్నారు. సాగుదారుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.ఇప్పటివరకూ బిజెపి వెన్నుదన్నుగా ఉన్న యాపిల్ సాగుదారులను సంతృప్తిపరచడం ఆ పార్టీకి ఇప్పుడు చాలాకీలకం. రాష్ట్రంలోని కిన్నార్,సిమ్లా, సిర్‌మౌర్, సోలన్,కుల్లు జిల్లాలతో పాటు చాంబాలోని ప్రాంతాలలో యాపిల్‌సాగుదారుల ప్రభావం అధికంగా ఉంటుంది.దీంతో ఈ నిరసనలు మరింత విస్తరించకుండా సాగుదారులను సంతృప్తిపరచాల్సిన అవసరం బిజెపి ప్రభుత్వానికి ఉంది. ఎందుకంటే హిమాచల్‌ప్రదేశ్‌లో 1985 తర్వాత ఏ రాజకీయపార్టీ వరుసగా రెండోసారి అధికారం చేపట్టలేదనే విషయం ఇక్కడ గమనార్హం.ఠాకూర్ ప్రభుత్వం పనితీరుపై కూడుకున్న వ్యతిరేకత, రాష్ట్రంలో ఫ్యాక్షనిజంతోపాటు వివిధ అంశాలలో ఇప్పటికే అసంతృప్తి ఉంది.దీనికి ఇప్పుడు యాపిల్ సాగుదారుల నిరసనలు కూడా తోడయ్యాయి. ప్రతిపక్షకాంగ్రెస్ ఈ అవకాశాలను అందిపుచ్చుకొని లాభపడడానికి సిద్ధంగాఉంది.బిజెపి ప్రభుత్వం ఐదు సంవత్సరాల నుండి యాపిల్ సాగుదారులను నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ తీవ్రంగా విమర్శిస్తోంది. ప్రభుత్వం యాపిల్ సాగుదారులకు సంక్షేమ పథకాలను అందచేయడంలో విఫలమైందని ప్రతిపక్షనేత ముఖేష్ అగ్నిహోత్రి ఇప్పటికే విమర్శించారు. గతంలో రాష్ట్రంలో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యాపిల్‌సాగుదారులపై ప్రత్యేకదృష్టి కేంద్రీకరిస్తారనిచెప్పినా ఇప్పటివరకూ వారి సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే యాపిల్ సాగుదారుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని, యాపిల్ సాగుదారుల, ఉద్యానవన సాగుదారుల సంక్షేమం కోసం అధికారికంగా ఒక బ్లూప్రింట్ ప్రణాళికను ఎన్నికల ముందు విడుదల చేస్తామని ఆ పార్టీ చెబుతోంది. ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ తరుణంలో బిజెపి ఈ సమస్య నుండి గట్టెక్కుతుందా లేదా కాంగ్రెస్ ఈ సమస్యను అందిపుచ్చు కొని అందలమెక్కుతుందా వేచి చూడాలి. ●

# ప్రకృతితోనే మానవుని మనుగడ


**పిన్నింటి బాలాజీ రావు**

ఈ ప్రకృతిలో ప్రతిజీవి ఇంకో జీవి మీద ఆధారపడి మనుగడ సాగిస్తుంది.ఇదే జీవ వైవిధ్యం. నాగరికత నేర్చిన మానువుడి విచక్షణారాహిత్యం వల్ల ఈ జీవ వైవిధ్యం ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. దీంతో మనుగడ సాగించాల్సిన జీవజాతులు అంతరిస్తున్నాయి. ఇలా ఒకరకమైన జీవులు అంతరిస్తే వాటిమీద ఆధారపడే జీవులూ నశిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అడవుల విధ్వంసం, ప్లాస్టిక్ వినియోగం, రేడియేషన్ పెరిగిపోవటం,రసాయనిక ఎరువుల వినియోగం,సిఎఫ్‌సి లాంటి వాయు ఉద్గారాల విడుదలతో భూతాపం పెరిగి అత్యంత సున్నితమైన, అరుదైన, అవసరమైన కీటక,వృక్ష, మత్స్య, పక్షిజాతులు మనుగడ కష్టంగా మారింది. రేడియేషన్ వల్ల గబ్బిలాలు, మూఢనమ్మకాల వల్ల గుడ్లగూబలు, పట్టణీకరణ వల్ల పిచ్చుకలు తగ్గిపోయాయి. పాలపిట్టలు పెద్దగా కన్పించడం లేదు. పెరుగుతున్న కాంతి కాలుష్యంకూడా పక్షులు చనిపోవడానికి కారణమవుతున్నది. సృష్టిలోని ఏ జాతి మనుగడకైనా జీవ వైవిధ్యం ఎంతో అవసరం. కుందేళ్లు, గేదెలు, జీబ్రాలు వంటివి పచ్చని గడ్డి తింటాయి. ఈ జంతువులను మాంసాహారులైన సింహం, పులి, చిరుతపులులు ఆరగిస్తాయి. గొల్లభామలు గడ్డిని తింటే వాటిని కప్పలు భక్షిస్తాయి. ఈ చక్రంలో ఒక బంధం తెగితే దాని ప్రభావం అనేకరూపాల్లో కనిపిస్తుంది. పాములు నాశనమైతే ఎలుకల సంతతి అనూహ్యంగా పెరిగిపోతుంది. దానితో ఎలుకలు పంటలపై పడితిండి గింజలను తినేస్తాయి. ఎలుకలని పట్టుకోవడానికి బోన్లు పెడితే ఫర్వాలేదు కానీ చంపడానికి విష ప్రయోగాలు చేస్తే వాటితోపాటు అనేక ఇతర జీవులు చనిపోతాయి. మానవుడు తన మనుగడకోసం చుట్టూ ఉన్న పరిసరాలపై ఆధారపడి జీవిస్తాడు. ఆహారం, గాలి, నీరు, రక్షణ, ఆశ్రయం, నిత్యావసర వస్తువులు అన్నీ ప్రకృతి ఉత్పత్తులే. కంటికి కనబడని ఎన్నో జీవులు సైతం పరోక్షంగా ఎంతో మేలు చేస్తాయి. ఇలా ఒక జీవి మనుగడ మరో జీవి మనుగడకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉపయోగపడడం వల్లనే సకల జీవులు మానవాళిలో మనుగడ సాగిస్తున్నాయి. గడచిన వందేళ్లలో ప్రపంచవ్యాప్తంగా యేటా 20వేల జాతుల చొప్పున అంతరించిపోయాయన్నది పర్యావరణవేత్తల ఆందోళన. 75శాతం మేర జన్యు వైవిధ్య పంటలూ కనుమరుగైపోయాయి. 24శాతం మేర క్షీరదాలు, 12శాతం మేర పక్షుల జాతులు అంతరించిపోయే దశలో ఉన్నాయి. ఒక పక్షి తెగ అంతరించిపోయినట్టయితే ఒక వృక్ష జాతి అంతరించిపోతోంది. ఆవుపేడ, అడవి ఆకులు దొరకని వ్యవసాయ భూములు విష రసాయనాలతో నిండిపోతున్నాయి. ఈ రసాయన కాలుష్య వైపరీత్యానికి గురై అనేక పక్షిజాతులు, జలచరాలు అంతరించిపోతున్నట్టు దాదాపు ప్రతిరోజు అధ్యయనాలు ఆవిష్కృతం అవుతుండడం మనం చూస్తున్నాం. ఏటా కీటక జనాభాలో 2.5 శాతం క్షీణత కలుగుతున్నది. ఫలితంగా అనేకచోట్ల పంటలదిగుబడి తగ్గుతున్నదని అధ్యయనాలు తెలియచేస్తున్నాయి.ప్రపంచంలో 2.3 శాతం భూభాగంలో 12 శాతం జీవ వైవిధ్య జాతులకునిలయంగా ఉన్నభారత్‌లో కూడా ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి.60శాతం ఉభయచరాలు, 47 శాతంసరీసృపాలు ప్రమాదపుటంచుకు చేరుకున్నాయి. ప్రపంచంలోని 12మహా జీవవైవిధ్య ప్రాంతాలలో భారతదేశం ఒకటి. సుమారు45వేల వృక్షజాతులు,దాదాపు 77వేల జంతు జాతులు ఈ దేశంలో ఉన్నాయి. కానీ ఇదంతా గతం.నేడు ఆవిస్తారమైన జీవ సంపదలో 10శాతానికిపైగా ప్రమాదంలో ఉంది.వాటిలో చాలాజాతులు అంతరించిపోయే దశలోఉన్నాయి.గత కొన్ని దశాబ్దాలలో 50శాతానికిపైగా అరణ్యాలు, 70శాతాని కిపైగా నీటి వనరులు లుప్తమైపోయాయి.విస్తారంగా ఉన్నపచ్చిక బయళ్లను మన జీవన శైలిలో రూపుమాపేశాం.సముద్రతీరాలకు అతలాకుతలంచేసేశాం.ఇవన్నీ చాలవన్నట్టు అరణ్యాలలోని వన్యప్రాణుల్ని వేటాడి కొందరు అంతమొందిస్తున్నారు. పర్యావరణ సమతుల్యత అంటే ప్రకృతి వనరులనేకాకుండా, అమూల్యమైన జంతుజాలాన్ని కాపాడుకోవడం.జీవ వైవిధ్యం జాతీయసంపదకు సూచిక వంటిది.మానవ వికాసానికి జీవవైవిధ్యం చోదకశక్తిగా పనిచేస్తుంది. నేడుమానవుడు ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలను తుంగలో తొక్కి జీవవైవిధ్యాన్ని హరించివేస్తున్నాడు. ●

# భద్రతకు భరోసా కల్పించేది పోలీసులే!

**పీలి కృష్ణ**

భాశోక చక్రంలోని నాలుగు సింహాల గురించి వివరిస్తూ ఓ హీరో చెప్పిన డైలాగ్ 'నీతికి, న్యాయానికి, ధర్మానికి ప్రతిరూపమైన మూడు సింహాలు అయితే ఆ కనిపించని నాలుగో సింహమే ఈ పోలీసు' అన్నట్టుగా నిజ జీవితంలో పోలీసు పాత్రచాలా గొప్పది. మనదేశ ప్రజలను కంటికి రెప్పల చూసుకుంటూ మరోపక్క తీవ్రవాదాన్ని,ఉగ్రవాదాన్నిసంఘవిద్రోహ చర్యలను,మతతత్వ శక్తులను, వైట్‌కాలర్ క్రిమినల్స్‌ని గుర్తించి ఉక్కుపాదంతో అణచివేస్తున్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న కేటుగాళ్లను నియంత్రించి మాదకద్రవ్యాల రవాణా,పంపిణీని అరికట్టివేసి నిరంతరం 24/7 రోజులు పోలీసు వ్యవస్థ నడుస్తుంది.ఈ పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమైందికాదు. అవసరమైతే 24 గంటలపాటు ఉద్యోగం చేస్తున్న ఏకైక వ్యక్తి ఒక్క పోలీసు మాత్రమే. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం. ప్రతిఒక్కరు ఏ ఆపదవచ్చినా ఆశ్రయించేది పోలీసులనే. ప్రభుత్వాలకు సైతం ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే. అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు. సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు ప్రతిఒక్కరూ ప్రతి అవసరానికి సాయం కోరేది పోలీసులనే. దండెత్తి వచ్చేశత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది. సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు వ్యవస్థ మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తూ శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు. ఎండ, వాన, పగలు,రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగలను కూడా త్యాగం చేసి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకు అందునా ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి యేడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నారు. 1959 అక్టోబరు 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న 10 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి వీర మరణం పొందారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్న ఈ అమరవీరుల సంస్మరణకు నేటితో సరిగ్గా 63 ఏళ్లు. పోలీసుల బాధ్యత మరింత గొప్పగా నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న కొత్త పోలీసులకు విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడం, అమరులైన పోలీసులను స్మరించుకుని వారి కుటుం




నేడు పోలీసు సంస్మరణ దినోత్సవం

బాలకు మేము అండగా ఉన్నాం అని భరోసా, భద్రత కల్పించడం ఈ పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం ముఖ్యఉద్దేశ్యం. అన్ని జిల్లాల పరేడ్‌గ్రౌండ్‌లో పోలీసులు ఈ అమరవీరుల దినోత్సవం జరుపుతారు. నిద్రాహారాలుమాని డ్యూటీలు చేసే పోలీసులంటే అటు అధికారులకు, ఇటు సమాజానికి చిన్నచూపే. దీనికి తోడు సమయపాలన లేనివిధులు, పైఅధికారులతో తిట్లు, జనంతో ఛీత్కారాలు ఇలా ఎన్నోసమస్యలను ఎదుర్కొంటున్నారు. అన్ని సమస్యలతో విధులు నిర్వర్తిస్తున్నా ఎవరూ గుర్తించడం లేదని చాలా మంది పోలీసులు వాపోతున్నారు. పోలీ సులకు విశ్రాంతి కావాలనే విషయాన్ని పాలకులు, అధికారులు విస్మరిస్తున్నారు. పోలీసులకు షిఫ్ట్ డ్యూటీలు అమలు చేయాలంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007లో జీవోజారీ చేసింది. కానీ అది రెండు తెలుగు రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలోఉపయోగంలో లేదు అన్నది వాస్తవం.మారిన పరిస్థితులకు అనుగుణంగా ప్రభు త్వం నుండి కొత్త జీవో అమలు చేయాలని పోలీసు అధికారులు, సంఘాలు కోరుకుంటున్నారు. కొన్నిచోట్ల పోలీసులు ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరం. దురదృష్టకరం. కొంత మంది పోలీసులకు పనిఒత్తిడి కాగా మరికొంతమంది రాజకీయ నాయకుల మధ్య నలిగిపోతున్నారు అనేదివాస్తవం. రాజకీయ నాయకుల మాటలకు తలొగ్గని పోలీసు అధికారులకు బదలీ, బందోబస్తు, కోర్టు కేసులో తిప్పుతూ మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు కూడా చూస్తున్నాం. మరికొందరు అధికార పార్టీ నాయకులకు తలొగ్గి అన్యాయంగా అమాయకుల మీద అక్రమ కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిరుగుతూ మానసిక ఇబ్బందులకు గురవుతున్న పోలీసులు ఉన్నారు. ట్రాఫిక్ పోలీసుల అనారోగ్యం రోజురోజుకీ మరి దారుణంగా ఉంది. ఎండ, చలి, వానలో తడుస్తూ సమయానికి ఆహారం తీసుకోక వాహనాల శబ్ద, వాయు కాలుష్యంతో శ్వాసకోశ, గుండెజబ్బులతో మంచాన పడుతున్నారు. రాష్ట్రసాయుధ దళాలు పోలీసుల పరిస్థితి అత్యంత దారుణంగాఉంది. కొందరు అధికారుల స్వార్థంకోసం తమ ఇంట్లో పనులు, వాహనాల డ్రైవర్లు తోటలో కూలీలు, వంట సామగ్రి తేవడం,వారి పిల్లలబాగోగులు చూడడానికి కిందిస్థాయిపోలీసులను బలి చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు గతంలో ఎక్కువగా ఉన్నప్పటికీ క్రమంగా తగ్గుతుంది. ఇంకాపూర్తిస్థాయిలో తగ్గాల్సి ఉంది. బందోబస్తులో భాగంగా విఐపిల ఇంటి వద్ద టెంట్ల కింద ఉన్నపోలీసులు పరిస్థితిఅత్యంత దారుణంగా ఉంటుంది. ఎన్నికలు, అధికార కార్యక్రమాలు,ప్రారంభోత్సవాలు,గణేష్ ఉత్సవాలు, రంజాన్, క్రిస్మస్ లాంటి కార్యక్రమాల్లో పోలీసుల పాత్ర మహా అద్భుతం.కానీ వసతులు మాత్రం చాలా దారుణంగా ఉంటాయి. ఏదిఏమైనా పోలీసులు రక్షకభటులు అన్న విషయం మర్చిపోవద్దు. ఈ రోజు ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఐదేళ్ల తర్వాత నాయకులు మారుతారు అనే విషయం గ్రహించాలి. పోలీసులు కూడా మన కుటుంబ సభ్యులు అని స్వీకరించి వారికి ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా పూర్తి స్వేచ్ఛ ఇస్తేమరింత దృఢంగా, నిజాయితీగా పనిచేసి ప్రజలకు పూర్తి నమ్మకాన్ని విశ్వాసాన్ని అందిస్తారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అధికారులకు 'పోలీసు సంస్మరణ దినోత్సవం' సందర్భంగా ఇవే ఘననివాళులు. ●



## ఓటు మన భవిష్యత్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంపీ ఎంవివి సత్యనారాయణ

అల్లిపురం, అక్టోబర్ 20, ప్రభాతవార్త

ఓటు మన హక్కే కాదు. మన బాధ్యత కూడా అని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు గాను జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడు డబ్బీరు కుమార్ స్వామి ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందని ప్రతి ఒక్క గాడ్యుయేట్ తప్పనిసరిగా తన ఓటు హక్కును పొందాలని ప్రతి ఒక్క గాడ్యుయేట్ ఓటు వేయాలని ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి క్యాంపేయన్ చేయడం జరిగింది. ఉత్తరాంధ్ర అన్ని జిల్లాల్లో కూడా ఈ క్యాంపెయన్ చేయడం జరుగుతుందని కుమార్‌స్వామి తెలియజేయడం జరిగింది. విశాఖ, ఉత్తరాంధ్ర అన్ని జిల్లాల్లో కూడా క్యాంపెయన్ చేయడం జరుగుతుందన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖపట్నం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజుగౌడ్ మాట్లాడుతూ మనీ మధ్యలకు లొంగిపోకుండా ప్రతిఒక్క గ్రాడ్యుయేట్ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. బీసీ సంఘం రాష్ట్ర నాయకులు వారణాసి అన్నాజీ రావు మాట్లాడుతూ ప్రతి గ్రాడ్యుయేట్ మహిల కూడా ఓటరుగా నమోదు చేసుకొని మహిళలందరూ పూర్తిగా ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏయూ లీడర్ డా.వెంకట్‌నాయుడు నాయకురాలు విజయ వినీత కోణాల, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు నక్క పద్మ, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి, వెంకట్‌లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇ-క్రాప్ నమోదును పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున



ప్రభాతవార్త, విశాఖపట్నం

క్షేత్రస్థాయిలో రైతులు వేసిన పంటలు, ఇ-క్రాప్‌లో నమోదైన వివరాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తనిఖీ చేశారు. గురువారం ఉదయం ఆనందపురం మండలంలోని భోని, సిరసపల్లి గ్రామాల్లో పర్యటించి ఆ గ్రామాలకు చెందిన రైతులతో మాట్లాడి, రికార్డుల్లో నమోదు చేసిన వివరాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ప్రతీ రైతు వివరాలను వ్యక్తిగతంగా పరిశీలించారు. భూముల సర్వే నంబర్లు, పొలాల విస్తీర్ణం, రైతులు ఏరకం పంటను ఎంత విస్తీర్ణంలో వేశారో, విత్తనాలు ఎక్కడ తీసుకున్నారో తదితర వివరాలు తెలుసుకున్నారు. ఆయా భూములకు నీటి సదుపాయంపైనా ఆరా తీశారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీ, స్థానిక తహసీల్దార్ రామారావు గ్రామ సర్పంచ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సింహాద్రినాథునికి స్వర్ణపుష్పార్చన



సింహచలం, ప్రభాతవార్త

శ్రీ వరహలక్ష్మి నృసింహస్వామివారికి 108 బంగారు సంపెంగలతో స్వర్ణపుష్పార్చన, ప్రతి గురువారం, ఆదివారం, ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చన భక్తులు ప్రతివారం పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చన చేయించుకున్నారు. సింహచలం పుణ్యక్షేత్రంలో దేవస్థానం వేదపండితులు వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాలతో శాస్త్రోక్తంగా పలు ఆర్జిత సేవలు వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువజామున స్వామివారిని సుప్రభాతోసవతో మేల్కొలిపి ప్రాతకాలం పూజలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి, సమేత శ్రీగోవిందరాజస్వామి వారిని సర్వాంగసుందరంగా అలంకరించి ఆలయ కల్యాణమండపంలో వేదికపై అధిష్టింప చేసి వేదమంత్రాలు నాదస్వరమంగళ వాయిద్యాలు నడుమ శ్రీస్వామివారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా భక్తులు శ్రీస్వామివారి ఆర్జిత సేవల్లో పాల్గొని తరించారు.

### ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని వుండే

# ఒకేఒక్కడు పోలీస్

### - నేడు పోలీసు అమరవీరుల దినోత్సవం

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)

పోలీసు అమరవీరుల దినోత్సవం.. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగ. పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకు, అందునా ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత, పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని స్ఫూర్తిని నింపడమే పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం. అక్టోబర్ 21, అంటే పోలీసు అమరవీరుల దినం. 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్ధంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో ఎంతోమంది సైనికులు అమరులయ్యారు. ఆ రోజును పురస్కరించుకుంటూ, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్నదే పోలీసుల అమరవీరుల దినోత్సవం. పోలీసు విధి నిర్వహణ చాలాశ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయ్యింది. కాదు. ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీస్ ఉదో ్యగమే. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం. ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే. ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే. అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు. సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతి అవసరానికి సాయం కోరేది పోలీసులనే. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత మిగతా7లో





## క్రిబ్కో చైర్మన్ చంద్రపాల్ సింగ్‌ను ఢిల్లీలో కలిసిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

అల్లిపురం, అక్టోబర్ 20, ప్రభాతవార్త

ఢిల్లీలో క్రిబ్కో చైర్మన్ చంద్రపాల్‌సింగ్‌ను విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ చైర్మన్ నివాసంలో గురువారం కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ విశాఖలో పెట్టుబడులకు అనుకూలతకు సంబంధించిన పలు అంశాలను చైర్మన్ చంద్రపాల్‌సింగ్‌కు వివరించారు. గత వారంలో చంద్రపాల్‌సింగ్ తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సర్వేపల్లిలో ఏర్పాటు కానున్న క్రిబ్కో బయోవిత్తనాలు ప్లాంట్ శంకుస్థాపనకు సీఎంని ఆహ్వానించిన విషయాన్ని గుర్తు చేశారు. విశాఖలో పారిశ్రామిక రంగంగా ఎన్నో అనుకూలమైన వాతావరణం ఏపీ ప్రభుత్వం కల్పినతో పాటు పూర్తి సహాయ సహాకారలు ప్రభుత్వం తరుపున వుంటాయని తెలియజేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో చేపడుతున్న నూతన విధానాలను ఈ సందర్భంగా వివరించారు. క్రిబ్కో చైర్మన్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ తెలిపారు.



## 'బూడి' తనయ 'ఈర్లె'కు జన నీరాజనం

### గడప గడపకూ వెళ్లి 'జగనన్న' అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించిన అనురాధ

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

అనకాపల్లి జిల్లా, వి.మాడుగుల మండలంలోని మాడుగుల గ్రామంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు కుమార్తె కె.కోటపాడు జడ్పీ టీసీ ఈర్లె అనురాధకు జనం బ్రహ్మరథం పట్టా రు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగం గా ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలను గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఈర్లె అను రాధను గ్రామస్తులు అక్కున చేర్చుకున్నారు. పలువుర్ని అప్యాయంగా



పలకరిస్తూ... జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలు అందు తున్నా యా? లేదా? అనేది గ్రామ స్తులతో నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు. అర్హులైన లబ్దిదారు లందరికీ జగనన్న అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను అందుతాయన్నారు. దాదాపు మూడు మిగతా7లో

# విశాఖలో మరో హత్య..!

### - భార్యను హతమార్చిన భర్త - కొబ్బరి బొండాలు నరికే కత్తితో హత్య చేసిన వైనం - కుటుంబ కలహాలే కారణాలు

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)



తాళి కట్టిన భర్తే తన భార్యను అత్యంత దారుణంగా హతమార్చిన సంఘటన విశాఖ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. భార్యను కొబ్బరి బొండాలు నరికే కత్తితో దాడి చేసి హత్య చేశాడు. వివరాలిలా వున్నా యి. విజయనగరం జిల్లా పెద తాడివాడకు చెందిన డి.ఈశ్వరరావు, సత్యవతి (50) భార్యభర్తలు. వీరికి ఇద్దరు కుమారులు సంతానం. పెద్దకుమారుడు విజయనగరంలో ఉంటుండగా, చిన్నకుమారుడు గౌరీ శంకర్ విశాఖలోని అల్లిపురం రైల్వే క్వార్టర్స్‌లో ఏడాదిగా తన భార్యతో ఉంటున్నాడు. గౌరీ శంకర్ ఆర్పీఎఫ్‌లో కానిస్టేబుల్‌గా చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం గౌరీ భార్య ఉమామహేశ్వరి పుట్టినరోజు కావడంతో తల్లిని వేడుకకు హాజరు కావాలని పిలిచాడు. తంతు పూర్తయ్యాక గురువారం గౌరీ తన విధులకు వెళ్లిపోయాడు. సాయంత్రం వేళ ఈశ్వరరావు గౌరీ ఇంటికి వచ్చి భార్య సత్యవతితో గొడవ పడ్డాడు. తనను ఆదరించాలని కోరాడు. ఇదే విషయమై కుటుంబ సభ్యులు గౌరీకి ఫోన్ చేసి చెప్పగా తరువాత చూద్దాంలే వెళ్లిపొమ్మనంటూ చెప్పాడు. ఈ విషయమై కోప్రోదికుతడైన ఈశ్వరరావు బయటకు వెళ్లి కొబ్బరిబొండాల కత్తి తెచ్చి సత్యవతిని హత్య చేశాడు. దీంతో ఉమామహేశ్వరి డయల్ 100కు కాల్ చేసి విషయం చెప్పింది.

**చాన్నళ్లగా గొడవలు :** వృత్తిరీత్యా కార్పొంటర్ అయిన ఈశ్వరరావు కొన్నాళ్లు లారీ డ్రైవర్‌గా పనిచేశాడు. భార్య మిగతా7లో

## ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు బొలిశెట్టి క్షమాపణ



ఎస్.రాయవరం అక్టోబర్ 20 ప్రభాతవార్త

పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావుకు వైకాపా జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందరావు బహిరంగ క్షమాపణ తెలిపారు. గురువారం మధ్యాహ్నం అడ్డురోడ్డులో స్థానిక విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు క్షమాపణ తెలిపారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు, మంత్రులు అమర్‌నాథ్ ముత్యాల నాయుడు సలహా మేరకు పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు మీడియా పరంగా క్షమాపణ చెప్పుతున్నానని వెల్లడిం చారు. గత రెండేళ్లుగా గొల్ల బాబూరా వుకు బొలిశెట్టి గోవిందరావులకు మధ్య వివాదాలు ఏ తారాస్థాయికి చేరాయో అందరికీ తెలిసిన విషయమే. ఈ వివాదాలు వలన పార్టీ ప్రతిష్ట పోతుందని పార్టీ పెద్దల ఆదేశాల మేరకు గొల్ల బాబూరావుకి క్షమాపణ చెప్పానని అన్నారు. పార్టీ కొరకు పనిచేసే సర్పంచులు, ఎంపీటీసీలకు అన్యాయం జరగకుండా చూడాలని ఆయన అన్నారు.






# పోలీసుల ఎదుట విషాదం..!

### - ఎంవిపి పోలీస్ స్టేషన్లో మహిళ ఆత్మహత్య- భార్యాభర్తలకు కౌన్సెలింగ్ చేస్తుండగా పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న భార్య - మహిళను కాపాడబోయి ఎస్ఐ చేతికి తీవ్రగాయాలు



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

పోలీసుల ఎదుట అత్యంత విషాద సంఘటన చోటు చేసుకొంది. విశాఖ నగరంలోని ఎంవిపి పోలీస్ స్టేషన్లో భార్యాభర్తలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న సమయంలో భార్య పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొంది. ఈ సంఘటనలో ఆమె తీవ్రంగా గాయపడి మృతి చెందింది. ఈ విషాద సంఘటన నేపథ్యంలో ఒక్కసారిగా విశాఖ ఉలిక్కి పడింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. గుంటూరు జిల్లా, పిడుగురాళ్ల ప్రాంతానికి చెందిన ఎం.శ్రావణి (22)కి మద్దిలపాలెం చైతన్యనగర్‌లో గల వినయ్‌తో నాలుగు నెలల క్రితం వివాహమైంది. శ్రావణి బిఎ, బిఎల్ఎల్‌బి చదువుతుండగా అదే కళాశాలలో వినయ్ ఆమెకు సీనియర్. ఇదిలా వుండగా గత ఐదు రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతుండడంతో శ్రావణి, భర్తపై స్థానిక ఎంవిపి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు ఇద్దరినీ గురువారం ఉదయం కౌన్సెలింగ్ నిమిత్తం స్టేషన్కు పిలిపించారు. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో భర్తకు పోలీసులు కౌన్సెలింగ్ చేస్తుండగా, అక్కడే ఉన్న భార్య శ్రావణి పోలీస్ స్టేషన్ సెల్లార్ కిందకి వెళ్లి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. ఈ హఠాత్ పరిణామానికి విస్తుపోయిన పోలీసులు ఆమెను కాపాడడానికి ప్రయత్నించారు. వెంటనే మంటలను ఆర్పి అంబులెన్స్ ద్వారా కాలి గాయాలపాలైన శ్రావణిని స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలోని వైద్యులు పరిశీలించి అప్పటికే శ్రావణి మృతి చెందినట్టు తెలిపారు. సుమారు 90 శాతం కాలి గాయాలైనట్టు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్ మార్చురీకి పోలీసులు తరలించారు. ఎంవిపి సిఐ కెఎన్‌విఎస్ ప్రసాద్ కేసును దర్యాప్తు చేస్తున్నారు. దీంతో పోలీసులు గుంటూరులోని శ్రావణి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. భర్తను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**మహిళను కాపాడబోయి ఎస్ఐ చేతికి తీవ్రగాయాలు :**



భర్త వినయ్‌కు కౌన్సెలింగ్ చేస్తుండగా శ్రావణి నిప్పంటించుకొని కాలిపోతూ ఉండడాన్ని గమనించిన ఎస్ఐ శ్రీనివాస్ వెంటనే మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. ఈ తరుణంలో ఎస్ఐ శ్రీనివాస్ ఎడమ చేయి కాలిపోయి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వైద్యులు అతని చేతికి వైద్యం చేసి కట్టుకట్టారు. ప్రాణాలకు తెగించి మహిళను కాపాడ్డానికి ఎస్ఐ ప్రయత్నించిన ఆమె చనిపోవడం విచారకరం. ఏదిఏమైనా సకాలంలో ఎస్ఐ స్పందించిన తీరును స్థానికులు అభినందిస్తున్నారు.




## 30 వివిధ వర్కులకు సంబంధించి 1కోటి 13 లక్షల నిధులు మంజూరు



పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలంలో 30 వివిధ వర్కులకు సంబందించి 1కోటి 13 లక్షల నిధులు మంజూరైనట్టు ఎంపీడీఓ సాంబశివరావు తెలిపారు. ఇటీవల గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గొల్లబాబూరావు ప్రభుత్వశాఖల అధికారులతో గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. ఈ నేపధ్యంలో మండలంలో పెదరామభద్రపురం, శ్రీరామపురం, పాల్తేరు–2, గోపాలపట్నం, రాజవరం పాల్తేరు–1 ఆయాగ్రామాలలో 9రోడ్లు, 19డ్రైన్లు, ఎలక్ట్రికల్1, సివిల్‌వర్కు 1 ఈ విధంగా 30 గుర్తించిన వర్కులకు సంభందించి మంజూరైన 1కోటి 13లక్షల నిదులతో పనులు జరగనున్నట్టు ఎంపీడీఓ సాంబశివరావు తెలియజేశారు.

## శ్రీరామపురంలో పారిశుద్ధ్య పనులు



పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం శ్రీరామపురం గ్రామంలో గొల్లపేట పరిసరప్రాంతంపశువైద్యశాల పరిసరాలను పరిశుభ్రపరచే కార్యక్రమం గురువారం సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్ చేపట్టారు. ఇక్కడ ప్రాంతం వద్ద కాలువలో పేరుకుపోయిన మురికినీటి బురదను సిబ్బందిచే ప్రొక్లెయిన్‌లతో పరిశుభ్రం చేయించారు. నీటిమార్గం సక్రమంగా వెళ్ళేవిధంగా దగ్గరుండి మరీ పనులు పర్యవేక్షించారు. పంచాయితీ పరంగా ప్రజలకు ఏర్పడే సమస్యలపై ప్రధానంగా దృష్టిసారించడం జరిగిందని సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్ తెలియజేశారు.

## గ్యాస్ సిలండర్ పేలిన సంఘటనలో చికిత్సపొందుతూ యువకుడు మృతి



పాయకరావుపేట. అక్టోబర్ 21 ప్రభాతవార్త

గ్యాస్‌సిలిండర్ ప్రేలిన సంఘటనలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ గురువారంమృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పాయకరావుపేట ముస్లింవీది ప్రాంతానికి చెందినఇద్దరు సోదరులు గ్యాస్‌లీకై సిలిండర్ ప్రేలిన సంఘటనలో తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. ఈ నేపధ్యంలో చికిత్స పొందుతూ లక్కరాజు సూర్యవంశీకృష్ణ(24)మృతిచెందినట్లు పోలీసులు తెలియజేశారు.

## ప్రేమసమాజం వృద్ధుల పిల్లల మధ్య అనురాధ జన్మదిన వేడుకలు

చోడవరం, అక్టోబరు 20, ప్రభాతవార్త



చోడవరం ప్రముఖ న్యాయవాది గొర్లి కృష్ణవేణి కుమార్తె అనురాధ జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ప్రేమసమాజంలో పిల్లలకు వృద్ధులకు పండ్లు, పుస్తకాలు ఇచ్చి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనురాధ రష్యాలో డాక్టర్ విద్యను అభ్యసిస్తుంది. ఆమె పేరుమీద వారి కుటుంబ సభ్యులు ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వుంటారు. ఈ కార్యక్రమంలో తాతయ్య అమ్మమ్మ లాయర్ కృష్ణవేణి ప్రేమ సమాజం ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డూరు గ్రామంలో పుల్లి కలకలం

చోడవరం, అక్టోబరు 20, ప్రభాతవార్త





అనకాపల్లి జిల్లా చోడవరం మండలం అడ్డూరు గ్రామంలో పులి కలకలం రేపింది. గత కొన్ని రోజులుగా పెద్దపులి కనివించలేదని అనుకున్న క్రమంలోనే ఈ రోజు అడ్డూరు గ్రామ శివారు నల్లకొండ ప్రాంతంలో యాళ్ల వెంకట అప్పారావు రైతుకు చెందిన ఒక ఆవుపై దాడి చేసి చంపింది. సమాచారం తెలుసుకున్న ఫారెస్టు అధికారులు అక్కడకు చేరుకుని ఆవుపై దాడి చేసిన ఆనవాళ్లను అడుగులను గుర్తించి ఇది బెంగాల్ టైగర్‌గా గుర్తించారు. గత కొన్ని రోజులుగా ఆ ప్రాంతమంతా అనుకువగా వుండటంతో పెద్దపుల్లి ఇక్కడి జీవిస్తుందని మా సిబ్బందికి కలిసి పులిని బోనులో బంధించి ప్రజలకున్న భయభ్రాంతులను తొలగిస్తామని చోడవరం ఫారెస్టు రేంజ్ అధికారి రవివర్మ చెప్పారు. పెద్దపుల్లికి జవా అరణ్యవాసాల్లో అనుకునుగా వుండటంతో ఫారెస్టు అధికారులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న బెంగాల్ టైగర్. ఒక పులి వున్న ప్రాంతంలో మరొక పులిని రాకుండా చూసుకుంటుంది. అందులో భాగంగానే కె.కోటపాడు మండలం నల్లగొండ, చింతపాలెం, అర్లి, చౌడువాడ, చోడవరం మండలం అడ్డూరు, దుబ్బుపాలెం తదితర ప్రాంతాల్లో జంతువులను వేలాడుతూ జీవిస్తుందని ప్రజలను ఎవర్నీ హాని చేయలేదని వీలైనంత త్వరలో పులిని బంధించి ప్రజలకు విముక్తి చేస్తామని ఫారెస్టు రేంజర్ అన్నారు.

## చోడవరం వాకర్స్‌ను సందర్శించిన ఇంటర్నేషనల్ వాకర్స్ సభ్యులు

చోడవరం, అక్టోబరు 20, ప్రభాతవార్త



చోడవరం వాకర్స్ క్లబ్‌ను ఇంటర్నేషనల్ వాకర్ సభ్యులు సందర్శించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ గవర్నర్ ఉప్పల పాటి కోశ్, సెక్రటరీ జ్యోతి, ట్రెజరర్ మహాలక్ష్మీ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో వాకర్స్‌క్లబ్ నిర్మించడం ఆనందంగా వుందని క్లబ్ కార్యక్రమాలు అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు గుప్తా రాధాకృష్ణలను అభినందించారు. మరెన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో క్లబ్‌కు ఎఫిలియేషన్ నిమిత్తం కట్టి ఎనిమిది వందల రూపాయలు రసీదును అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు టీవీరమణ, విశ్రాంత ఎలక్ట్రికల్ అధికారి తోటకూర సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతే జగనన్న లక్ష్యం

విశాఖపట్నం, అక్టోబర్ 20, ప్రభాతవార్త



పేదల అభ్యున్నతే సీఎం జగనన్న లక్ష్యమని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో దాదాపు 97 శాతం హామీలను మూడేళ్ళ కాలంలోనే అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని ఆయన వివరించారు. గురువారం ఉదయం 39వ వార్డు పరిధి కన్వెయర్ బెల్ట్ సచివాలయం పరిధి ప్రాంతాల్లో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్, 39వ వార్డు వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి కొల్లి సింహాచలం, కార్పొరేటర్ సాధిక్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పూలమాలలతో వాసుపల్లిని ముంచెత్తారు. ఈ సందర్భంగా కన్వెయర్‌బెల్ట్ కింద ఉన్న పక్కాగృహాలకు మరమ్మత్తులు చేపట్టాలని, సచివాలయం వున్న భవనానికి రెండవ అంతస్తును నిర్మించాలని, కొత్తగా పెన్షన్లను మంజూరు చేయాలని ఎమ్మెల్యే వాసుపల్లిని స్థానికులు కోరారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు కార్పొరేటర్ బిపిన్‌కుమార్ జైన్, 39వ వార్డు వైఎస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు మాధురి, మాకిన రమణమ్మ, వైఎస్సార్సీపీ నాయకులు ముజీబ్‌ఖాన్, సూరాడ తాతారావు, ఆది, బంగారి, రామోలు సత్య, కొల్లి శ్రీనుకుమార్, సలీమ్, దూడ తాతారావు, కమల్, జీవీఎంసీ జోన్-4 ఈఈ రమణమూర్తి, ఎఈ మహమ్మద్, సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు, అర్బీలు తదితరులు పాల్గొన్నారు.

## పక్షవాతం బాధితులకు మెరుగైన వైద్యం

ముంచంగిపుట్టు, అక్టోబర్ 20 ప్రభాతవార్త



పక్షవాతం బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తామని ఉమ్మడి జిల్లాల జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. మండలంలో గల కుమాడ పంచాయితీ కేంద్రంలో పక్షవాతం వ్యాధితో 8 మంది బాధపడుతున్నారని పత్రికల్లో వచ్చిన కథనానికి జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర స్పందించారు. గురువారం వైద్యాధికారులు సిబ్బందితో కుమాడ గ్రామాన్ని సందర్శించి, పక్షవాతం బాధితులను పరామర్శించారు. బాధితులతో మాట్లాడి వారిలో మనోధైర్యాన్ని నింపారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లా డుతూ పక్షవాతం బాధితులను పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించి, ఆధునిక వైద్యం అందిస్తామని, వారిలో ఉన్న వ్యాధి లక్షణాలను బట్టిఖరీదైన వైద్యం, మందులు అందించడం జరుగుతుందని అన్నారు. కుమాడ గ్రామంలో త్వరలో సదరం శిబిరం ఏర్పాటు చేసి సదరం సర్టిఫికెట్ ఆధారంగా బాధితులకు పింఛన్ అందించడం జరుగుతుందని అన్నారు. కాలం మారు తున్న కొద్ది గిరిజన ప్రాంతంలో ఆహార జీవన విధానంలో మార్పులు వస్తున్నాయని, దీంతోచిన్న వయ స్సులోనేవ్యాధుల బారిన పడడం జరుగుతుందని అన్నారు. నాలుగు పదుల వయసు దాటితేఆహారపు అలవాట్లు తప్పనిసరిగా మార్చుకోవాలని ఆమె కోరారు. వైద్యులు, సిబ్బంది నిరంతరం పక్షవాతం వ్యాధి బాధితుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, బాధితులు సైతం వైద్యుల సూచనలు సలహాలు తప్పక పాటిస్తూ మందులు వాడాలని, నాటు ఆకుపసర మందులు వాడకూడదని ఆమె అన్నారు.

### కుమాడ, కర్రిముఖిపుట్టు సచివాలయాలు తనిఖీ..

కుమాడ, కర్రిముఖిపుట్టు గ్రామ సచివాలయాలను గురువారం జెడ్పీ చైర్ ్సన్ జల్లిపల్లిసుభద్ర తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి, పలువురు సచివాలయ సిబ్బంది గైర్హాజరుపై ఆరా తీశారు. బయటకు విధులపై వెళ్లేటప్పుడు మూమెంట్ రిజిస్టర్‌లో వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని, సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందజేయాలని ముఖ్యంగా పథకాలు అందేందుకు దరఖాస్తులు ఏ విధంగా చేసుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్య సచివాలయ సిబ్బందిపై ఉందని, సక్రమంగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదనపు వైద్యాధి కారి లీలా ప్రసాద్, ఎంపీడీవో కిరణ్‌కుమార్, వైద్యాధికారులు శ్యాంప్రసాద్, అశోక్ నగర్, సర్పంచ్‌లు సూచించారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందజేయాలని, ముఖ్యంగా పథకాలు అందేం దుకు దరఖాస్తులు ఏ విధంగా చేసుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందని, సక్రమంగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని జెడ్పీచైర్ పర్సన్ సుభద్ర ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదనపు వైద్యాధికారి లీలాప్రసాద్, ఎంపీడీవో కిరణ్‌కుమార్, వైద్యాధికారులు శ్యాంప్రసాద్, అశోక్‌సాగర్, సర్పంచ్‌లు ఎం.బంగారమ్మ, ఎన్.భాగ్యవతి, రమేష్, ఎంపీటీసీలు సుబ్బలక్ష్మి, వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, వైసీపీ నేతలు జగబంధు, కొండలరావు, రాంప్రసాద్, తిరుపతిరావు, పులిరాజు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పనులు ఇలా ఉంటే ప్రభుత్వ ఆశయం ఎలా నెరవేరుతుంది...

### ఉమ్మడి జిల్లాల జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర -ముంచంగిపుట్టు ఆశ్రమ బాలుర పాఠశాల-1 ఆకస్మిక తనిఖీ -గతంలో జరిగిన నాడు నేడు పనులపై అసంతృప్తి



ముంచంగిపుట్టు, అక్టోబర్ 20 ప్రభాతవార్త

నాడు నేడు ఇలా ఉంటే ప్రభుత్వ ఆశయం ఎలా నెరవేరుతుందని గతం లో జరిగిన నాడు నేడు పనులపై ఉమ్మడి జిల్లాల జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అసహనం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల–1ను గురువారం జెడ్పీ చైర్ పర్సన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనంను పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం గతంలో జరిగిన నాడు నేడు పనులను చైర్ పర్సన్ పరిశీలించారు. పనులు సక్రమంగా జరగకపోవడం చేసిన పనులు నాసిరకంగా ఉండడం కొన్ని పనులు అసంపూర్తిగా వదిలేయడంపై హెచ్ ఎం మాణిక్యాలరావును చైర్‌పర్సన్ ప్రశ్నించగా కాంట్రాక్టర్, ట్రైబల్ వెల్ఫేర్ ఏఈఈ శ్రీకాంత్‌లు ఎన్నిసార్లు చెప్పినా వినకుండా పనులను ఇలా అసంపూర్తిగా వదిలేశారని బదులివ్వగా దీనికి స్పందించిన చైర్ పర్సన్ సుభద్ర నాడు నేడు పనులు సక్రమంగా నాణ్యతగా జరగాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం పాఠశాల హెచ్‌ఎంలకు పూర్తి బాధ్యత అప్పగిస్తే పనులు ఇంత నాసిరకంగా చేయడం ఏమిటని బిల్లులు మార్చుకుని పనులు ఇలా చేయడం పట్ల హెచ్‌ఎంపై చైర్‌పర్సన్ సుభద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ ఏఈఈలపై జిల్లా కలెక్టర్, ఐటిడిఏలకు దృష్టికి తీసుకువెళ్లి, నాడు నేడు ద్వారా 30 లక్షలకు పైగా నిధులు పాఠశాలకు ఖర్చు పెట్టిన విషయంపై విచారణకుఆదేశిస్తున్నామని దీనికి హెచ్‌ఎం సైతం పూర్తి బాధ్యత వహించాలని ఆమె అన్నారు. అనంతరం పాఠశాల రికార్డులు సుభద్ర నాడు నేడు పనులు సక్రమంగా నాణ్యతగా జరగాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం పాఠశాల హెచ్‌ఎంలకు పూర్తి బాధ్యత అప్పగిస్తే పనులు ఇంత నాసిరకంగా చేయడం ఏమిటని, బిల్లులు మార్చుకుని పనులు ఇలా చేయడం పట్ల హెచ్‌ఎంపై చైర్‌పర్సన్ సుభద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ ఏఈఈలపై జిల్లా కలెక్టర్ ఐటిడిఎలకు దృష్టికి తీసుకువెళ్లి నాడు నేడు ద్వారా 30 లక్షలకు పైగా నిధులు పాఠశాలకు ఖర్చు పెట్టిన విషయంపై విచారణకు ఆదేశిస్తు న్నామని, దీనికి హెచ్‌ఎం సైతం పూర్తి బాధ్యత వహించాలని ఆమె అన్నారు. అనంతరం పాఠశాల రికార్డులు పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి, పాఠశాలలో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకుఅర్థమయ్యే రీతిలో బోధన చేస్తూమంచి నడవడిక నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రమేష్, సర్పంచ్‌లు, నర్సింగరావు, భాగ్యవతి, ఎంపీటీసీ భాగ్యవతి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల పంపిణీపై అధికారులతో 'గ్రేటర్' కమిషనర్ సమీక్ష

విశాఖపట్నం, అక్టోబర్ 20, ప్రభాతవార్త



పేదలకు అందించేందుకు నిర్మించిన టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమాన్ని సాఫీగా నిర్వహించేందుకు కృషిచేయాలని జీవీఎంసీ కమిష నర్ రాజాబాబు పలు విభాగాల అధికారులకు సూచించారు. గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యలయంలో తన ఛాంబర్‌లో అదనపు కమిషనర్లు సన్యాసిరావు, శ్రీనివాసరావు, యూసీడీ పీడీ పాపునాయుడు ఎస్‌ఈలు కెవిఎన్ రవి, జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఏసీపీ హర్షిత, సీఐ రామారావు తదితర అధికారులతో ఆయన సమీక్షిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజాబాబు మాట్లాడుతూ, ఈ నెల 22న టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమం బీచ్‌రోడ్‌లోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతుందని, ఆ కార్యక్రమాన్ని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటున్న నేపథ్యంలో వేదిక వద్ద పార్కింగ్, ప్రోటోకాల్స్, విద్యుత్ సరఫరా, స్టేజ్ అలంకరణ తదితర అంశాలను దృష్టిలో వుంచుకొని... ఎవరికి నిర్దేశించిన పనిని వారు బాధ్యతగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయ ంవంతం చేయాలని కమిషనర్ రాజాబాబు ఆదేశించారు.

## ఫార్మా కాలుష్యంపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

### - జిల్లా సిఐటీయు నాయకులు



పరవాడ, అక్టోబర్ 20, ప్రభాతవార్త

ఫార్మా వ్యర్థ రశాయల కారణంగా చెరువుల నీటిలో ఫార్మా వ్యర్థాలు కలవడంతో పరవాడ ప్రాంతం అంతా కాలుష్య మయంగా మారిందని వీటిని వెంటనే జిల్లా కలెక్టర్ ఆరికట్టడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా సిఐటీయు అధ్యక్షులు రుత్తల శంకర్రావు అన్నారు. గురువారం సిఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు గణిశెట్టి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావులతో కలసి పరవాడ పెద్ద చెరువును పరిశీలించారు. పెద్ద చెరువులో చేపలు మృతికి ఫార్మా వ్యర్థాలే కారణం అని వీటిపై జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని తాము కోరుతున్నామని అన్నారు. ఫార్మా వ్యర్థాలు కారణంగా రైతులు చెరువులో పెంచుకుంటున్న చేపలు మృతి చెందడం భాదాకరమని అన్నారు. ఫార్మా వ్యర్థ జలాలను శుద్ధి చేయకుండా ఇలా చేరువుల్లోను, వాగుల్లోను ఓదిలివేస్తున్న వారిపై ఖటిన చర్యలు తీసుకుంటే ఇ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. ప్రతి ఏడాది వర్షాకాలంలో ఈ ప్రాంత ంలో చెరువులు ఫార్మా వ్యర్థ జలాలతో నిండిపోతున్నా పట్టించుకోకపోవడం దారణమని అన్నారు. ఫార్మా వ్యర్థ జలాలు చెరువుల్లో కలవడానికి కారణాలను కాలుష్య నియంత్రనా మండలి అధికారులు ఎందుకు తెల్సుకోవడం లేదని తాము ప్రశ్నిస్తున్నామని అన్నారు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటే భవిష్యత్‌లోనైనా పరవాడ ప్రాంతంలో ఫార్మా వాయు కాలుష్యం, జలకాలుష్యం నుండి ఇక్కడ ప్రజలను రక్షించుకోవచ్చని అన్నారు. ఈ దిశగా అధికారులు అడుగులు వేయాలని తాము కోరుకుంటున్నామని అన్నారు. అనంతరం పెద్ద చెరువు ఆయకట్టు రైతులతో సిఐటీయు నాయకులు మాట్లాడి వారికి తాము అండగా ఉంటామని బరోసా ఇచ్చారు.

## జాతీయ క్రీడలలో గీతం విద్యార్థులకు పతకాలు

రుషికొండ, అక్టోబర్ 20, ప్రభాతవార్త




గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఇటీవల ముగిసిన 36వ జాతీయ క్రీడా పోటీలలో ఇద్దరు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం క్రీడాకారిణిలు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో పతకాలు సాధించారని గీతం క్రీడా విభాగం డైరెక్టర్ అరుణ్‌కార్తిక్ తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ద్వారా బిఏ సైకాలజీ కోర్సు అభ్యసిస్తున్న ద్వితీయ సంవత్సరం విద్యార్థిని రియాసాబూ ఫ్రీస్టైల్ స్కేటింగ్ (ఆర్టిస్టిక్) లో స్వర్ణపతకం సాధించగా, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థిని భూపతిరాజు అన్మిష కాంస్య పతకం సాధించారని తెలిపారు. జాతీయ స్థాయి క్రీడలలో ప్రతిభ కనబరిచిన గీతం స్కేటర్లను వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం కేంపస్ లైఫ్ ప్రోవైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ గురువారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

## రెవెన్యూ ఉద్యోగులకు వర్క్‌షాప్ నేడు

ప్రభాతవార్త, విశాఖపట్నం

ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయడంలో రెవెన్యూ శాఖ కీలక భూమిక పోషిస్తుందని, ఉద్యోగులకు దశ–దిశ నిర్ధేశించడానికి వీలుగా జిల్లా స్థాయిలో రెవెన్యూ వర్క్ షాపు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సిరిపురం ఉడా చిల్డ్రన్స్ థియేటర్‌లో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ అధికారులందరూ హాజరు కావాలన్నారు. రీ సర్వే జరిగే గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బందికి మినహాయింపు నిస్తున్నామన్నారు. మిగిలిన మండల రెవెన్యూ సిబ్బంది, ఆర్‌ఐలు, అధికారులు మండల సర్వేయర్లు, విలేజ్ సర్వేయర్లు, గ్రేడ్–2 విఆర్‌ఓలు, ఆర్‌ఐలు పాల్గొంటారన్నారు. కొన్ని రోజుల కిందట రెవెన్యూ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, ఈ పర్యాయం దిగువస్థాయి సిబ్బందికి పూర్తి స్థాయి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయడంలో ఈ వర్క్ షాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అదే ప్రాంగణంలో సర్వే/ రీ–సర్వే, రెవెన్యూ బుక్సు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

### రక్తదాన శిబిరం ఏర్పాటు..

శుక్రవారం చిల్డ్రన్స్ ఎరినా ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యోగులు, సిబ్బంది పెద్ద ఎత్తున రక్తదానం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

అల్లిపురం, అక్టోబర్ 20, ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం శుక్రవారం ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కేవీ శాంతిపురం ఫీడర్ విద్యుత్ మరమ్మత్తులు, చెట్లు కొమ్మలు ట్రిమి ్మంగ్ చేయు నిమిత్తం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని శాంతిపురం ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డు బిఎస్ లేఓట్, ఎన్‌ఆర్‌ఐ హాస్పిటల్ ఎదురుగా వున్న ఏరియాలు విద్యుత్ అంతరాయాలు కలుగుతున్నాయని ఈఈ జోన్–1 విశాఖపట్నం జి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## 22న ఎస్సీ లాయర్ల సదస్సు

### -ముఖ్యఅతిధిగా టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి

అల్లిపురం, అక్టోబర్ 20, ప్రభాతవార్త




వైఎస్సార్సీపీ స్టేట్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో విశాఖ ఎస్సీ లాయర్స్ సదస్సు ఈనెల 22న జరగనుందని, జగనన్న ఆలోచనా విధానం వర్ధిల్లాలి కలిసి మాట్లాడుకొందాం రండి అంశంపై ఏయూ స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సు ఎదురుగా గల ఏయూ ప్లాటినం జుబ్లీ గోల్డెన్ జుబ్లీ హాల్లో ఈనెల 22వ తేదీన శనివారం ఉదయం 10 గంటలకు జరగనుందని విశాఖ జిల్లా ప్రముఖ న్యాయవాది బైపా అరుణ్ కుమార్ ఎస్సీ న్యాయవాదుల సంఘం జిల్లా ఉపాధ్ యక్షులు వి చిన్నారావు తెలిపారు. గురువారం జిల్లా కోర్టు ఎదురుగా గల బిఏకె చాంబర్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా టీటీడీ చైర్మన్ వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జి వై.వి.సుబ్బారెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా, రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్, వైసీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు, వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు జూపూడి ప్రభాకరరావు, ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని, ఎంపీ నందిగామ సురేష్, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్‌రావు తదితరులు రానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో వైసీపీ కార్పొరేటర్ కెవిఎన్ శశికళ, వి.చిన్నారావు, దేవుడు తదితరులు పాల్గొన్నారు.

## వాయిస్ వివేకానందరెడ్డి హత్య కేసుల నిందితుల వెంటనే అరెస్ట్ చేయాలి

### టీడీపీ నాయకులు ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్




అనకాపల్లి, ప్రభాతవార్త

వైయస్ వివేకానందరెడ్డి హత్య కేసులోని సాక్షులకు సిబిఐ అధికారులకు ఏపీలో ఎదురవుతున్న బెదిరింపులు దృష్ట్యా నిష్పాక్షక విచారణ, దర్యాప్తు జరుగుతుందని అనిపించడం లేదు అందుచేత కేసు వేరే రాష్ట్రాలకు మార్చాలనుకుంటున్నామని సుప్రీంకోర్టు తన అనుమానాన్ని వ్యక్తపరచడం వల్ల హంతకులతో జగన్‌రెడ్డి కుమ్మక్కై అయినందుకు జగన్‌రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్‌రరావు డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు వివేకానందరెడ్డి హత్య జరిగితే సాక్షి పేపర్లో నారాసుర రక్త చరిత్ర అని పెద్ద ఎడ్డింగులు పెట్టి టీడీపీపై ఆ హత్యను నెట్టే ప్రయత్నం చేశారని జగన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఆటవిక, రాక్షస పాలన, రాజ్యమేలుతుందని వివేకానందరెడ్డి హత్య జరిగి 43 నెలలైనా ఇంతవరకు నిందితులను పట్టుకోలేకపోవడ కేసు విచారణలో రాష్ట్ర ప్రభుత్వం సిబిఐకి సహకరించకపోవడం ముద్దాయిలకు ఏపీ పోలీసు వ్యవస్థ అండగా నిలవడం సిబిఐ విచారణ కోరుకు కోర్టులో వేసిన పిటిషన్‌ను జగన్‌రెడ్డి వెనక్కి తీసుకోవడం వంటి ఘటనలన్నీ కేసులో జగన్‌రెడ్డి ప్రమేయాలను ఎత్తు చూపుతున్నాయని జగదీష్ అన్నారు. వివేకానందరెడ్డిని ఎంపీ అవినాష్‌రెడ్డి తన అనుచరులైన డి.శివశంకర్‌రెడ్డి ద్వారా చంపినట్లు అనుమానాలు ఉన్నాయని సిబిఐ చార్జి షీట్లో స్వయంగా పేర్కొనడం జగన్‌రెడ్డికి ప్రకంపనలు మొదలయ్యాయని 50 కోట్లు సుఫారీ ఇచ్చే స్తోమత ఆనాడు అవినాష్‌రెడ్డికి లేదని జగన్‌రెడ్డి చెల్లెలు వివేకానందరెడ్డి కుమార్తె సునీత సుప్రీంకోర్టులో ఫీల్ దాఖలు చేసిందని సునీత వెలబుచ్చిన అనుమానాలు అన్ని నిజమైనని సాక్షులకు ఇబ్బంది పెట్టడం దర్యాప్తు అధికారులను ఇబ్బంది పెట్టడం బెదిరించడం అప్రూవల్‌గా మారిన దస్తగిరి బెదిరించడం అతను తమ్ముడిని కొట్టి కేసులు పెట్టడం నిజమేనని సిబిఐ అభిప్రాయపడిందని అన్నారు హత్య సూత్రధారులు బయటపడరని న్యాయస్థానం వ్యాఖ్యానించిందంటే ముఖ్యమంత్రి స్థానంలో జగన్‌రెడ్డి కూర్చోవడానికి అర్హత ఉందా అని నాగజగదీష్ ప్రశ్నించారు. ఆర్థిక నేరస్తులు క్రిమినల్ మైండ్‌తో ఉన్నావారు ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదని అన్నారు. పార్లమెంట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో టీడీపీ పట్టణ శాఖ ఉపాధ్యక్షులు బోడి వెంకట్రావు, ప్రదాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ చేతుల మీదుగా సీసీ రోడ్లు, కాలువలకు శంకుస్థాపన

ఆరిలోవ, అక్టోబర్ 20, ప్రభాతవార్త



జీవీయంసీ 11వ వార్డు పరిధిలోగల గాంధీనగర్‌లో గురువారం సీసీ రోడ్లులకు, కాలువలకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నగర్ మేయర్ గొలగాని హరివెంకట కుమారి శ్రీనివాస్ హాజరై పూజ కార్యక్రమాలతో సుమారు రూ.27 లక్షల జీవీయంసీ నిధులతో రోడ్లు, కాలువాలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ త్వరలో పరిపాలనా రాజధాని కాబోతున్న విశాఖ నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు జగనన్న ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఈడబ్ల్యూఐడిసి డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, పతివాడ కనకరాజు, మామిడి కన్నరావు, వార్డు నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా కాలుష్యంపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్న రైతులు

పరవాడ, అక్టోబర్ 20, ప్రభాతవార్త



ఫార్మా పరిశ్రమల రాకతో తమ వారికి ఉపాది లేదు, అభివృద్ధి లేదు కాలుష్యం మాత్రం ఎక్కువగా తెచ్చింది అంటు రైతులు ఫార్మా జల, వాయు కాలుష్యంపై న్యాయ పోరాటంకు సిద్ధమవుతున్నారు. ఈమేరకు ఎన్టీపిసి సింహాద్రిపై చెన్నై గ్రీన్ ట్రిబునల్‌లో కేసులు వేసిన వారి నుండి సలహాలు తీసుకోవడానికి రైతులు పెదగంట్యాడ మండలంలో ఉన్న ఎన్టీపిసి కాలుష్య భాదితుల ను కలవడానికి గురువారం వెళ్లారు. గ్రీన్ ట్రిబునల్‌లో కేసులు వేయడానికి లేదా ఇక్కడి సమాచారం చేరవేయడానికి ఏ రకంగా ముందుకు వెళ్లాలో అనే విషయంపై ఇప్పటికే రైతులు న్యాయపోరాటం కోసం సలహాలు సంప్రదింపులు చేస్తున్నారు. ప్రధానంగా ఫార్మాసిటి కాలుష్యం కారణంగా చెరువుల్లో నీటి కాలుష్యం,తో పాటు తరుచు వాయు కాలుష్యం కూడా పరవాడ ప్రాంతంలో పెరిగిపోవడంతో వీటిపై ఇప్పటికే అనేక ప్రజా సంఘాలు ఆందోళనలు చేస్తున్నాయి. అయితే వీటిపై కొన్ని రాజకీయ పార్టీలనాయకులు ఇన్ని రోజులు నీళ్లు జల్లుతు వస్తు ఉండడంతో ఫార్మా కాలుష్యంపై ప్రజలు భాదపడుతున్నా ముందుకు రాలేదు. ఇటీవలతాణాం గ్రామాన్ని అనుకుని ఫార్మా డవలపర్ రాంకీ సంస్థ వ్యర్థ రశాయనాల నిల్వ ట్యాంకులు నిర్మాణం చేయడానికి సిద్ధపడితే తాణాం గ్రామ ప్రజలు వివిధ రకాలైన ఆందోళనలు చేసి రాంకీ సంస్థ ఫార్మా వ్యర్థ రశాయన నిల్వ ట్యాంకులు తాణాం సమీపంలో ఏర్పాటు చేస్తె తమ గ్రామాన్ని ఇక్కడినుండి తరలించాలని తరువాతే ట్యాంకులు నిర్మించాలంటు నిరసనర వ్యక్తం చేయడంతో రాంకీ సంస్థ పనులను మధ్యలోనే నిలిపివేసింది. ఇక పరవాడ ఊరచెరువు, పెద్ద చెరువు ఫార్మా వ్యర్థాలతో కాలుష్య కారకంగా మారడంతో పెద్ద చెరువులో రైతులు పెంచుకుంటున్న చేపలు సుమారు 20లక్షల రూపాయలు విలువ చేసేవి మృతిచెంది చెరువు నీటిలో తేలియాడాయి. దింతో రైతులు కడుపు మండడంతో వారు ఉద్యమానికి సిద్ధపడ్డారు. అయితే కాలుష్య నియంత్రనామండలి అధికారులు చెరువు వద్దకు వచ్చి చేపలు మృతికి గల కారణాలుకోసం మృతి చెందిన చేపలు, నీటిని తీసుకువెళ్లి పరిక్షలు చేస్తామని తరువాత భాద్యులపై చర్యలుచేపడతామని అనడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 2 సంవత్సరాలు క్రితం కూడా పెద్ద చెరువులో చేపలు మృతి చెందడంతో అప్పుడు కూడా కాలుష్య నియంత్రణా మండలి అధికారులు వివిధ రకాలైన పరిక్షలు జరిపి ఆ రిపోర్టు ఇప్పటి కూడా బహిరంగ పర్చలేకపోవడం, భాద్యులపై చర్యలు తీసుకోకపోవడంతో మరళ ఇంకోసారి మేము మోసపోము అంటు రైతులు రాజకీయాలు పక్కన పెట్టి ఉద్యమానికి సిద్ధమవుతు న్యాయపోరాటం కూడా చేయడానికి సిద్ధపడుతున్నారు.

# 87వ వార్డులో పర్యటించిన జీవీఎంసీ కమిషనర్
## పలు సమస్యలపై వినతి సమర్పించిన నాయకులు

గాజువాక, అక్టోబర్ 20, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డులో జీవీఎంసీ కమిషనర్ రాజబాబు, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డితో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో పలు సమస్యల పై కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. అండర్‌గ్రౌండ్ ఔట్లెట్ ఏర్పాటు కొరకు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కాలువలను అందుబాటులో తీసుకొని రావాలని అలాగే వడ్లపూడి మెయిన్ రోడ్డు నుంచి కణితి గాంధీ బొమ్మ వరకు తారురోడ్డు వేయుటకు, వార్డులో ఉన్న ప్రధాన కాలువకు నిధులు కేటాయించి డ్రైనేజీ వ్యవస్థ



బాగుచేయాలని ఇటీవల ఐటీసీ గ్యాస్ లైన్ కోసం తవ్విన రోడ్డులను వారితోనే బాగుచేయించాలని వినతిలో కోరారు. సంబంధిత అధికారులతో అక్కడ మాట్లాడి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూస్తామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బొండా జగన్, జెడ్సీ సి ంహాచలం, వైసీపీ నాయకులు దుగ్గపు దానప్పలు, బొడ్డ గోవింద్ ప్రగడ వేణుబాబు, ప్రగడ శ్రీనివాస్, ఆడారి శ్రీను, సంతోష్, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవాలకు ముహుర్తపు రాట



పాడేరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త

కార్తీక మాసంలో గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది అత్యంత వైభవోపతంగా నిర్వహించే శ్రీశ్రీశ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్స వాలు గురువారం పాడేరు లో ఘనంగా ప్రారంభం అయ్యాయి. పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఈ ఉత్స వాలు నిర్వహణలో భాగంగా రాట ముహుర్తం వేసే కార్యక్రమానికి రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు ముఖ్య అతిధిగాహాజరై రాటకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డా.నరసింగరావు మాట్లాడుతూ శ్రీ గౌరీ పరమేశ్వరుల ఆశీర్వాదం, చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని డా.నరసింగరావు కోరారు. ఈ కార్యక్రమంలో పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు, వైసిపి నాయకులు అల్లాడ నాగేష్, కొట్టగుల్లి కొండాజీ, కొట్టగుల్లి నాగేంద్ర, గౌరీ సేవా సంఘం సభ్యులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# జంగిల్ క్లియరెన్సు చేయించిన సర్పంచ్, కార్యదర్శి

కొయ్యూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త



మండలంలోని మర్రివాడ పంచాయితీ, మారుమూల నిమ్మలగొంది గ్రామానికివెళ్లే రోడ్డుకిరువైపులా తుప్పలు ఏపుగా పెరిగిపోయి వాహనచోదకులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన పంచాయితీసర్పంచ్ మాదల సత్యవతి, సచివాలయకార్యదర్శి ఆగూరు ఆశోక్‌కుమార్ గురువారం రోడ్డుకిరువైపులా జంగిల్క్లియరెన్సు చేయించారు. దీనితో వాహనచోదకులు హర్షంవ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా నిమ్మల గొంది పాఠశాల భవన నిర్మాణానికి నాడు-నేడు పనుల్లోభాగంగా సర్పంచ్ మాదల సత్యవతి, కార్యదర్శి ఆశోక్‌కుమార్, మాజీసర్పంచ్ మాదలచిన్నారావు తదితర గ్రామపెద్దలు, సచివాలయ సిబ్బంది భూమిపూజ నిర్వహించారు. అటుపై పంచాయితీపరిధి దొడ్డవరంలో సిసిరోడ్ల నిర్మాణాలకు గాను రోడ్డుకొలతలు వేశారు.

# డి.నిమ్మలపాలెం పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

కొయ్యూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త



మండలంలో గతమూడు రోజులుగా గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న పాడేరు ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి అందులోభాగంగా గురువారం కూడా మండలంలోని డౌనూరు సచివాలయపరిధిలో పర్యటించారు. ఇందులోభాగంగా డౌనూరు పంచాయితీ, డి.నిమ్మలపాలెం మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో కాసేపుముచ్చటించి వారికి అందుతున్న విద్యాబోధనతీరును అంచనావేసే ప్రయత్నంచేసారు. ఉపాధ్యాయుడు కుంచెయితోతో మాట్లాడిన ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి పాఠశాల నిర్వహణాతీరుపై ఆరాతీసారు. పాఠశాలకు ఉపాధ్యాయుడు ముదలి కుర్చీలు కొనుగోలుచేయడంపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తంచేసారు. కార్యక్రమంలో మండలానికిచెందిన పలువురు ప్రజాప్రతినిధులు ఎంపిపి బడుగురమేష్, ఎంజ. బోడెనాయుడు, ఎంపిటిసి బిడిజానప్పారావు, సర్పంచ్ పొట్టికభవాని, పలువురు వైసిపినేతలు పాల్గొన్నారు.

# గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

కొయ్యూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త



ఆనిమిక్ గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం సిడిపిఓ విజయకుమారి, డౌనూరుపిహెచ్‌సి వైద్యాధికారిణి ఎంఎస్‌కె లలిత పలుసూచనలు సలహాలు అందించారు. మండలంలోని డౌనూరు పిహెచ్‌సిలో జరిగిన ఈ అవగాహనా కార్యక్రమంలో పిహెచ్‌సిపరిధిలోని పలుగ్రామాలకు చెందిన గర్భిణీలు పాల్గొన్నారు. విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని, క్రమం తప్పకుండా వైద్యులతో పరీక్షలు చేయించుకోవాలని గర్భవతులను సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపినేతల నేతృత్వంలో పట్టభద్రుల ఓటరు నమోదు

కొయ్యూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త



బిజెపి ఓబిసిమోర్చా అరకు జిల్లా అధ్యక్షులు కారకాపల్లి సుబ్రమణ్యం నేతృత్వంలో గురువారం మండలంలో పట్టభద్రుల ఓటర్ల నమోదుచేసే కార్యక్రమం నిర్వహించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బిజెపినేతలు తమపార్టీ అభ్యర్థి పివిఎన్‌మాధవ్‌కు మద్దతుగా ఈ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ గిరిజనమోర్చా ఉపాధ్యక్షుడు కెవివిసత్యనారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయగా, గిరిజనమోర్చా రాష్ట్రకోశాధికారి భారతి, మండలపార్టీ అధ్యక్షుడు మురుకుర్తి అప్పలరాజు, అరిమెలరాజు, రేమెలచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ పోషక ఆహారంపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి
## ఆల్‌ఇండియా ఫుడ్ కమీషన్ రాష్ట్ర నాయకులు పాత్

పాడేరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త



సంపూర్ణ పోషక ఆహారంపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆల్‌ఇండియా ఫుడ్ కమీషన్ రాష్ట్ర నాయకులు పాత్ పిలుపు నిచ్చారు. గిరిజన సహకార సంస్థ పాడేరు డివిజనల్ మేనేజర్ కార్యాలయంలో ఆల్‌ఇండియా ఫుడ్ కమీషన్ ఆధ్వర్యంలో ఫోర్టుఫైడ్ సంపూర్ణ పోషక ఆహారంపై డీలర్లకు, ఎండియు ఆపరేటర్లకు, ఎంఎల్ఎస్ ఇన్‌ఛార్జిలకు గురువారం అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుడ్ కమీషన్ రాష్ట్ర నాయకులు పాత్ మాట్లాడుతూ సంపూర్ణ పోషక ఆహారంపై అందరిలో అవగాహనకల్పించాల్సి బాధ్యత మీపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఎస్ఎసిఐపి జిసిసి ఉమామహేశ్వరి, ఎపిసిసి క్వాలిటీ మేనేజర్ సంతోష్‌కుమార్ ముత్యాలు, జిసిసి పాడేరు డివిజనల్ మేనేజర్ కె.పార్వతమ్మ, పాడేరు జిసిసి గోడౌన్ సూపరింటెండెంట్ రత్నాలమ్మ, జిసిసి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని వుండే ఒకేఒక్కడు పోలీస్

5వపేజీ తరువాయి

శత్రువులనుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది. సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు.

### మీ త్యాగాలు మరువలేం..

పోలీసు అమరవీరుల దినోత్సవం నేపథ్యంలో ఏటా విశాఖ బీచ్లో విధి నిర్వహణలో అమరులైన వారికి శ్రద్ధాంజలి ఘటించే కార్యక్రమం ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. జిల్లా విడిపోయిన తర్వాత తొలిసారి చేస్తున్న ఈ కార్యక్రమానికి ముందస్తు సన్నాహాలు పేరిట రెండ్రోజులుగా పోలీసులు ఇక్కడి రిహార్సల్స్ కవాతు నిర్వహించారు. ఆర్మ్ రిజర్వు బలగాలతో శుక్రవారం ఉదయం నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ సహా ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# 'బూడి' తనయ 'ఈర్లె'కు జన నీరాజనం

5వపేజీ తరువాయి

గంటల పాటు జరిగిన 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న ఈర్లె అనురాధను జనం పూలమాలలతో ముంచేత్తుతూ.. హారతీలిస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖలో మరో హత్య..!

5వపేజీ తరువాయి

సత్యవతితో కొన్నాళ్ల నుంచి తగాదా జరుగుతోంది. దీంతో ఆయన్ను బయటకు పంపించేశారు. గురువారం భార్య విశాఖలోని చిన్న కొడుకు వద్ద ఉందన్న విషయం తెలుసుకొని నగరానికి వచ్చాడని పోలీసులు చెబుతున్నారు. తనను ఆదరించాలని కోరగా, పిల్లలు వద్దన్నట్టు తెలుస్తోంది. అల్లరిచిల్లరగా తిరిగే వ్యక్తిని ఇంట్లోకి ఎలా రానిస్తామని చెప్పినట్టు సమాచారం. ఆర్నెళ్లగా తాను కోరుతున్నా అడ్డుపడుతున్నావంటూ భార్యపై ఈశ్వరరావు మరింత కోపం పెంచుకున్నట్టు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే మద్యం సేవించి సొంత భార్య అని కూడా చూడకుండా సత్యవతిని హత్య చేసినట్టు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. హత్య అనంతరం ఈశ్వరరావు పరారవ్వగా పోలీసులు ఆయన కోసం గాలిస్తున్నారు. సత్యవతి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు కెజిహెచ్‌కు తరలించారు. టూటౌన్ ఇన్‌చార్జి సిఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో ఎస్‌ఐలు చంద్రశేఖర్, విజయ్‌కుమార్ దర్యాప్తు చేపట్టారు.

# ఇంటక్ విజయంతోనే త్రిఫ్ట్ సొసైటీ మరింత ప్రగతి

గాజువాక, అక్టోబర్ 20, ప్రభాతవార్త



విశాక స్టీల్‌ప్లాంట్ త్రిఫ్ట్ సొసైటీ ఎన్నికల్లో ఇంటక్ విజయం సాధిస్తేనే సొసైటీ మరింత అభివృద్ధి చెందు తుందని యూనియన్ అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు అన్నారు. ప్లాంట్‌లో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోట్లాది రుపాయల టర్నోవర్ కలిగిన త్రిఫ్ట్ సొసైటీని మరింత ప్రగతి పథంలో తీసుకెళ్లి ఉద్యోగులకు మెరుగైన సేవలందిస్తామన్నారు. ఇంటక్ ప్యానల్ అభ్యర్దులు బి.అరవిందకుమార్, కొరివిల్ల అప్పారావు, ఉరిటి యల్లారావు, వంగలపూడి ఈశ్వరరావు, కోరాడ వెంకటరావులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యాలయం నుంచి త్రిఫ్ట్ సొసైటీ వరుకు ర్యాలీగా వెళ్లి నామినేషన్‌లు దాఖలు చేశారు. కార్యక్రమంలో కారు రమణ, బిఎంకె నాయక్, బీఎన్‌రాజు, ఎస్ఏనాయుడు, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, మంత్రి గోపినారాయణ, ఎంఎస్‌ఆర్ ప్రసాద్, కొమ్ము ప్రసాద్, సుదర్శనం, జీవీ సుబ్బయ్య, గంట్యాడ గరుమూర్తి, మొల్లి ఈశ్వరరావు, పీవీ రమణమూర్తి, సాహూ, గంగవరం గోపి పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధి బీజెపి వలనే సాధ్యం: ఎమ్మెల్సీ మాదవ్



గాజువాక, అక్టోబర్ 20, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం గాజువాక బీజెపి పార్టీ కార్యాలయం గాజువాక బీజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పీవీఎన్ మాదవ్, బీజెపి రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి మధుకర్, విశాక జిల్లా బీజెపి అధ్యక్షుడు మేడపాటి రవీంద్రరెడ్డి, బీజెపి రాష్ట్ర నాయకులు విజయానందరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పొలిమేర శ్రీను పాల్గొని మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మూడు జిల్లాల్లో ఉన్న గ్రాడ్యుయేట్లు అందరూ తమ ఓటును నమోదు చేసుకోవల్సిందిగా కోరారు. వచ్చే నెల 7వ తేదీతో ఈ నమోదు ప్రక్రియ ముగుస్తుందన్నారు. కార్యక్రమంలో దీనంకొండ కృష్ణంరాజు, సిరసపల్లి నూకరాజు, గోలి శంకర్‌రావు, నాగేశ్వరరావు, బొండా యల్లాజీరావు, డాక్టర శేషు, ప్రసాద్, కిలాని ముసలయ్య, సియాద్రి అప్పలరాజు, వర్రి లలిత, పుష్పలత, గీతాసింగ్, కట్టా పద్మ, జిలకర్ర భువనేశ్వరి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కరాటే విజేతలకు పతకాలు అందజేసిన ఎమ్మెల్సీ మాదవ్

గాజువాక, అక్టోబర్ 20, ప్రభాతవార్త



గాజువాక బిజెపి కార్యాలయంలో అంతర్జాతీయ కరాటేలో గెలుపొందిన క్రీడాకారులను ఎమ్మెల్సీ పీవీఎన్ మాదవ్, గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాదవ్ మాట్లాడుతూ పూణేలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో విశాఖ జిల్లా నుండి పాల్గొన్న 10మంది క్రీడాకారులలో 8మంది క్రీడాకారులు మెడల్స్ గెలుచుకున్నారని తెలిపారు. బంగారు పతకాలు సాధించిన రోహన్‌కుమార్, సాయి, కె.హర్షవర్దన్, కె.సంపత్‌వర్దన్, బి.సింహాచలంలను, సిల్వర్ పతకాలు సాధించిన పి.కీర్తి, వై.ఉపేంద్ర, పి.హేమంత్, సాయి వెంకట్‌లకు మాదవ్ చేతుల మీదుగా సర్టిఫికేట్లు, మెడల్స్ ప్రధానం చేసి అభినందించారు. వీరందరూ విశాఖ జిల్లా నుండి వెళ్లి గెలుపొందడం గర్వకారణమని కెఎన్ఆర్ అన్నారు. కార్యక్రమంలో సీనియర్ కోచ్ కరాటే సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమరపిన్ని రామారావు, రాష్ట్ర అధ్యక్షులు తాజుద్దీన్‌బాబు, కరాటే ప్రతినిధులు లోహిత్‌కుమార్, లేఖజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాయిదాల పద్ధతుల్లో బోనస్ సిగ్గుచేటు
## బోన్ విషయంలో గుర్తింపు యూనియన్ విఫలం

గాజువాక, అక్టోబర్ 20, ప్రభాతవార్త

ఉక్కు ఉద్యోగులకు ఇవ్వనున్న బోనస్ విషయంలో కూడా వాయిదా పద్దతులు పెట్టడం సిగ్గుచేటని, గతంలో ఎన్నడు లేని విధంగా కొత్త సంస్కృతిని తీసుకొచ్చి కార్మికుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తున్నారని ఇంటక్ అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు ఒక ప్రకటనలో ఆరోపించారు. ఎన్‌జెసిఎస్‌లో జరిగిన ఎంవోయూ ప్రకారం ఇవ్వకుండా యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఇందుకు గుర్తింపు యూనియన్ వత్తాసు పలుకుతుందని విమర్శించారు. ఇప్పటికే వేతన సవరణ విషయంలో తీవ్ర అసంతృప్తితో ఉన్న కార్మికులకు ఇప్పుడు బోనస్ కూడా వాయిదాల్లో ఇస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు. దీనిపై ఇంటక్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



స్టీల్ పొదుపు సంఘం ఎన్నికల్లో పోటీ చేస్తున్న సీఐటీయూ సభ్యులు రిటర్నింగ్ అధికారికి తమ నామినేషన్‌లను అందజుస్తున్న నాయకులు (గాజువాక, ప్రభాతవార్త)

# జీవీఎంసీ కమిషనర్ పర్యటన



గాజువాక, అక్టోబర్ 20, ప్రభాతవార్త

జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం, గుడివాడ అప్పన్నకాలనీ, మింది శ్మశానవాటికలను విశాఖ జీవీఎంసీ కమిషనర్ రాజబాబు, జీవీఎంసీ ఏడీసీ సన్యాసిరావు, గాజువాక జోనల్ కమిషనర్ బి.సింహాచలం, వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్ పరిశిలించి వాటి అభివృద్ధికై కోటి 25లక్షలు ఎస్టిమేట్ వేయడం జరిగింది. అలాగే శ్మశానవాటిన ఆధునీకరణ పనులను త్వరితగతిన ప్రారంభించాల్సిందిగా కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు. అనంతరం పలు సమస్యల పై నాయకులు వినతులు సమర్పించారు.

# 58వ వార్డు సమస్యలను పర్యవేక్షించిన కార్పొరేటర్ లావణ్య

గాజువాక, అక్టోబర్ 20, ప్రభాతవార్త



జీవీఎంసీ 58వ వార్డు గుల్లలపాలెం గ్రామంలో వర్షాలకు కూలిపోయిన రిటైనింగ్ వాల్, ప్రధాన గెడ్డ సమస్యను అధికారులతో కలిసి ఆ వార్డు కార్పొరేటర్ గులివిందల లావణ్య గురువారం పర్యవేక్షించారు. త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వార్డు వైసీపీ అధ్యక్షులు గులవిందల కృష్ణ, ఈఈ ప్రసన్నకుమారి, డీఈ ఏడుకొండలు, ఏఈ సత్యనారాయణ, వర్కు ఇన్స్‌స్పెక్టర్ రమేష్, కారాడ రాము, కన్నబాబు పాల్గొన్నారు.

# ఆకతాయిలపై చర్యలు తీసుకోండి
## ఆరిలోవ సీఐ ఇమ్మాన్యుయేల్ రాజుకు వినతి

ఆరిలోవ, అక్టోబర్ 20, ప్రభాతవార్త



తోటగరువు ప్రాంతంలో గత కొంత కాలంగా కొంతమంది యువకులు ఆకతాయిగా తిరుగుతూ.. అల్లర్లు సృష్టిస్తూ అందరిని భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకొవాలని శ్రీ మురళీకృష్ణ యువజన సేవా సంఘం సభ్యులు ఆరిలోవ సీఐ ఇమ్మాన్యుయేల్‌రాజుకు వినతిప్రతం అందజేశారు. తోటగురవు గ్రామంలోనే కాకుండా ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం, రాధాకృష్ణ కళ్యాణమండపం సమీపంలో అదే విధంగా రాత్రివేళల్లో నిర్మానుషంగా ఉన్న ప్రదేశాలలో కొంతమంది యువకులు గుంపు గుంపులుగా చేరి గంజాయి, మద్యం సేవించి మారణాయుధాలతో తిరుగుతూ అటువైపుగా వెళ్ళిన వారిపై తిరుగుబడి భయభ్రాంతులకు గురిచేస్తున్నరని, ఎదురపడి ఎవరైనా ప్రశ్నించే వారిపై దాడులకు పాల్పడుతున్నరని, పాఠశాలకు వెళ్ళే విద్యార్థిని విద్యార్థులను రోడ్లుపై ఈవిటీజింగ్ చేస్తూ అసభ్య పధజాలంతో వారిపై దాడులకు పాల్పడుతున్న వారిపై కఠినంగా శిక్షించి వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీనికి సీఐ ఇమ్మాన్యుయేల్‌రాజు సానుకూలంగా స్పందించి రోడ్లుపై ఎవరైనా అల్లర్లుకు పాల్పడి, పాఠశాలకు వెళ్తున్న విద్యార్థిని విద్యార్థులను ఈవిటీజింగ్ చేసినట్లు కనిపిస్తే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. పోలీసు వారికి సహాయసహాకారాలు అందించాలనే ఆలోచనతో ముందుకు వచ్చిన శ్రీ మురళీకృష్ణ యువజన సేవా సంఘం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పూర్ణామార్కెట్‌లో రోడ్డుపై వ్యాపారాలు చేస్తే ఉపేక్షించేది లేదు
## కేటాయించిన స్థలంలోనే వ్యాపారాలు చేసుకోవాలంటూ మేయర్ గొలగాని వ్యాపారస్తులకు సూచన



విశాఖపట్నం, అక్టోబర్ 20, ప్రభాతవార్త

వన్‌టౌన్, పూర్ణామార్కెట్‌లో రోడ్డుపై వ్యాపారాలు చేస్తే ఉపేక్షించేది లేదని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి హెచ్చరించారు. గురువారం ఆమె జోన్-4 పరిధి, పూర్ణామార్కెట్‌ను కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బుధవారం పూర్ణామార్కెట్‌లోని వ్యాపారస్తులు ఆందోళన చేసిన నేపథ్యంలో పూర్ణామార్కెట్‌ను సందర్శించి... మార్కెట్‌లోని వర్తకుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మేయర్ గొలగాని మాట్లాడుతూ, రోడ్డుపై వ్యాపారాలు చేస్తూ, ట్రాఫిక్, పార్కింగ్‌కు అంతరాయం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జోన్ కమిషనర్‌ను ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసుల సహకారంతో రోడ్డుకి అడ్డంగా వ్యాపారం చేస్తున్న వారిని నిరోధించాలని అధికారులను ఆదేశించారు. పూర్ణామార్కెట్ లోపల వ్యాపారం చేస్తున్న వర్తకులు జీవీఎంసీ పన్నులు చెల్లిస్తూ వ్యాపారాలు చేస్తున్నారని, రోడ్డుపై వ్యాపారం చేస్తున్న వారు.. లోపల వ్యాపారాలు జరగకుండా చేయడంతో పాటు వినియోగదారుల వాహనాలు పార్కింగ్‌నకు ఆటంకం కలిగిస్తుండడం సమంజసం కాదన్నారు. ఇటీవల పూర్ణామార్కెట్‌లో రూ.20లక్షల వెచ్చించి అదనపు అంతస్తు నిర్మించి.. వ్యాపారస్తులకు కేటాయించినా.. రోడ్లపై వ్యాపారం చేయడం హర్షించదగినది కాదని ఆమె స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత గొలగాని శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు.

# ఏయూ, ఐఎస్‌టీడీ సంయుక్త శిక్షణకు శ్రీకారం

విశాఖపట్నం, అక్టోబర్ 20, ప్రభాతవార్త



ఏయూ, ఐఎస్‌టీడీ సంయుక్తంగా అనేక శిక్షణా కార్యక్రమాలు, హెచ్‌ఆర్ సంబంధిత కార్యక్రమాలు నిర్వహణకు శ్రీకారం చుట్టాయి. ఏయూతో ఐఎస్‌టీడీ అనుబంధం చాలా కాలంగా వుంది. చాలా మంది సీనియర్ అధ్యాపకులు ఐఎస్‌టీడీ సభ్యులుగా ఉన్నారు. ఏయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాద్‌రెడ్డి కూడా ఐఎస్‌టీడీ విశాఖపట్నం చాప్టర్ లో సభ్యులుగా వున్నారు. ఇప్పటికే ఏయూతో కలిసి ఐఎస్‌టీడీ కార్యక్రమాలను చేపట్టింది. ఈ నేపథ్యంలో ఐఎస్‌టీడీ విశాఖపట్నం చాప్టర్ ఛైర్మన్ డాక్టర్ ఓఆర్ఎం రావు, కార్యదర్శి డాక్టర్ హేమ యదవల్లి, జాతీయ కౌన్సిల్ సభ్యులు ప్రొఫెసర్ సాంబశివరావుతో పాటు పలువురు సభ్యులు వీసీ ప్రసాద్‌రెడ్డి సమావేశమై రానున్న కాలంలో చేపట్టే కార్యక్రమాల కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. దేశంలో 50కి పైగా అధ్యాయాలు 9 వేలకు పైగా వ్యక్తిగత సభ్యులు, 325కు పైగా సంస్థాగత సభ్యులతో.. ఐఎస్‌టీడీ.. ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్స్(ఐఎఫ్‌టీడీవో), జెనీవాకు అనుబంధంగా వుందని ఐఎస్‌టీడీ విశాఖపట్నం చాప్టర్ ఛైర్మన్ డాక్టర్ ఓఆర్ఎం రావు వివరించారు.

# పరవాడలో 4 గంటలు విద్యుత్ సరఫరాకు అంతరాయం
## - 2లైన్లలో నిర్వాహణ లోపం అంటున్న విద్యుత్ సిబ్బంది

పరవాడ, అక్టోబర్ 20, ప్రభాతవార్త

విద్యుత్ సబ్‌స్టేషన్‌కు, సబ్‌స్టేషన్‌కు దూరం కేవలం 2 కిలోమీటర్లు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా 2 విద్యుత్ లైన్లు ఏర్పాటు. వీటి నిర్వాహణా లోపం కారణంగా పరవాడలో గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయింత్రం 6గంటల వరకు 4గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఎపిఇపిడిసియల్ అధికారుల సమన్వయ లోపంతోనే విద్యుత్ లైన్లు కేవలం 2 కిలోమీటర్లు పరిధిలో నిర్వాహణ గాలికి ఓదిలివేయడంతో పరవాడ సబ్‌స్టేషన్ పరిధిలో వినియెగదారులు అందరు విద్యుత్ సరఫరా లేక పలు ఇబ్బందులు పడ్డారు. నిరంతరం విద్యుత్ లైన్లు పరిశీలించాల్సిన అధికారులు తమ కార్యాలయాలను వదిలి బయటకు రాకపోవడంతోనే ఇటువంటి సమస్య వచ్చిందని స్థానికులు అంటున్నారు. విద్యుత్ లైన్ల లోపం వస్తెనే అధికారులు వచ్చి లైన్లు లోపాలను సరిచేస్తు ఉండడంతో విద్యుత్ సరఫరాకు తరుచు అంతరాయం వస్తుంది. ఇభోనంగి 220కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ ను ండి పరవాడ 33 కెవి సబ్‌స్టేషన్ వరకు 2విద్యుత్ లైన్లు నిర్మించిన విద్యుత్ శాఖ అధికారులు వాటిని నిరంతరం అందుబాటులో ఉంచాల్సి ఉంది. ఒక లైను రిపేరు, దాన్ని పట్టించుకోకపోవడంతో విద్యుత్ సరఫరా జరిగే మరో లైనులో అంతరాయ ం కలిగితే వాటిని సరిచేయడానికి విద్యుత్ శాఖ అధికారులకు 4గంటల సమయం పట్టింది. 2లైన్లు కాని అందుబాటులో ఉండి ఉంటే 1లైను అంతరాయం వచ్చిన 2వ లైనులో విద్యుత్ సరఫరా జరిపగలిగి ఉండేవారని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా సరే విద్యుత్ శాఖ అధికారులు పరవాడ సబ్‌స్టేషన్‌కు నిరంతరం విద్యుత్ అందించెందుకు చర్యలు చేపట్టాలని పలువురు వినియెగదారులు కోరుతున్నారు.

# మత్స్యకారుల నిరసన

నక్కపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త



సముద్రంలోకి వ్యర్ధజలాలను విడిచిపెట్టేందుకు హెటిరో నూతనంగా నెలకొల్పే పైపులైన్ల నిర్మాణానికి వ్యతిరేకంగా మత్స్యకారులు చేపట్టిన శాంతియుత ధర్నా 322వ రోజుకు చేరింది. హెటిరో యాజమాన్యం నిర్లక్ష్యానికి మత్స్యకారులకు ఉపాధి లేకుండా పోతుందని దీనిని నిరసిస్తూ, ముక్కు మూసుకొని నిరసన తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్, మత్స్యకార నాయకులు వాసుపల్లి నూకరాజు, గోసల స్వామి, పిక్కి రమణ, బొందు నూకరాజు, జాన్‌లు ఉన్నారు.

# నేడు అమలాపురంలో ఎమ్మెల్యే పర్యటన

నక్కపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త

గడపగడపకు కార్యక్రమంలో భాగంగా మండలంలోని అమలాపురం పంచాయితీ శివారు పాటిమీద, మూలపర్రి గ్రామాల్లో గురువారం పర్యటించనున్నారు. ఈ గడపగడపకు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.

# రైతులు ఆందోళన - తహశీల్దార్‌కు వినతి

నక్కపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త



డి ఫారం భూములకు, గుల్లబట్టిల భూములకు పరిహారం అందజేయాలని కోరుతూ, మండలంలోని చందనాడకు చెందిన దళితులు గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. 1975 నుంచి ఈ భూములను నమ్ముకొని జీవిస్తున్నామని, దాంతోపాటు



తరతరాలుగా వృత్తిపరంగా ఆభూముల్లోనే గుల్లబట్టీలు నిర్మించుకొని జీవనోపాధి కొనసాగిస్తున్నామని, అటువంటి ఈ భూములు ఏపీఐఐసి సేకరిస్తున్నారని, సాగుదారులమైన మాకు పరిహారం అందజేయాలని, మా పేదరికాన్ని దృష్టిలో ఉంచుకొని న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు. అనంతరం తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రికి రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఎం. అప్పలరాజు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. దళిత నాయకులు ఏడిది సన్యాసి, పెదపూడి రమణ, ఏడిద మంగయ్య, ఏడిద పోతురాజు, పెదపూడి సువర్ణరాజు, ఏడిద పెదబాబు, ఏడిద దేముళ్లు, గోరింట పోతురాజు ఉన్నారు.

## నేడు శివశక్తి నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పిఎం పాలెం, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం 11 కెవి శివశక్తి నగర్ ఫీడర్‌పై నిర్వహణ పనులు 21 అక్టోబర్ నిర్వహించబడుతున్న కారణంగా శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు శివశక్తి నగర్, సద్గురు సాయినాథ్ కాలనీ, గణేష్ నగర్, శ్రీ లక్ష్మి నగర్, అయ్యప్పనగర్, వికలాంగుల కాలనీ, కార్పెంటర్ కాలనీ, వైఎస్సార్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని ఏపిఈపిడిసిఎల్ ఆపరేషన్ ఏఇఇ ఎస్.వి.ఎస్.రామమూర్తి తెలిపారు.

## పట్టభద్రుల ఓటరు నమోదుకు 1859 దరఖాస్తులు

### నమోదుకు తుది గడువు 7 నవంబర్ : డిఆర్ఒ దయానిధి

**పాడేరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

జిల్లాలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఓటరు నమోదుకు ఇప్పటి వరకు 1859 దరఖాస్తులు అందాయని జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి తెలిపారు. ఈ నెల ఒకటవ తేదీ నుండి ప్రారంభమైన ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఆన్‌లైన్లో 1637, ఆఫ్‌లైన్లో 222 దరఖాస్తులు అందాయని వాటి పరిశీలన జరుగుతోందని, పరిశీలన పూర్తి కాగానే ఓటరుగా నమోదు చేయటం జరుగుతుందని డిఆర్ఒ వివరించారు. 2022 నవంబర్ ఒకటవ తేదీ నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై మూడేళ్ళు పూర్తి చేసినవారందరూ (2019 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసినవారు) ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఓటరగా నమోదుకు అర్హులని, అటువంటి వారు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ఫారం 18 పూరించి పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో అతికించి, డిగ్రీ పాసైన ధృవపత్రం జిరాక్స్ ప్రతిని జతపరచి నివాస ఆధారంగా సంబంధిత మండల కార్యాలయంలో అందజేయాలని డిఆర్ఒ వివరించారు. ఫారం 18లో శాసన సభ ఎన్నికల ఓటరు జాబితాలో ఉన్న దరఖాస్తుదారుని వివరాలు పొందుపరచాలని సూచించారు. ఓటరు నమోదు అధికారికి దరఖాస్తు అందజేసిన తరువాత తప్పనిసరిగా రశీదు పొందాలని డిఆర్ఒ సూచించారు.

## ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తున్న నేతలు ఆదివాసి జాతికి ద్రోహులే

### ఆం.ప్ర ఆదివాసి జెఎసి జిల్లా కన్వీనర్ రామారావు దొర

**పాడేరు, అక్టోబర్20, ప్రభాతవార్త**



బోయవాల్మీకి, ఒడిస్సా ప్రాంతం నుండి వలస వచ్చిన బెంతు ఒరియా (ఒడియా బ్రాహ్మణ) కులాలను తమ రాజకీయ అవసరాల కోసం ఎస్టీ జాబితాలో చొప్పించి షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసులకు రిజర్వేషన్ ఫలాలు పూర్తిగా అందకుండా చేయడం తగదని, ఆయా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి ఉద్దేశించిన శ్యామ్యూల్ కమిటి నియామకం ఆదివాసులను మరింత అభద్రతకు నెట్టివేసిందని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ రామారావు దొర ఆవేదన వ్యక్తం చేశారు. బోయవాల్మీకీ, బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చి, షెడ్యూల్డ్ ప్రాంత తెగలు ఇప్పటివరకు కాస్తోకూస్తో పొందుతూ వచ్చిన రిజర్వే షన్ ఫలాలను పూర్తిగా అందకుండా చేయడానికి పాలకులు కంకణం కట్టుకున్నారని, అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వ నిర్ణయం వారికి రాజకీయంగా ఓట్లు తెచ్చిపెట్టే విధంగా ఉంటుంది తప్పితే పారదర్శకంగా ఉండే అవకాశం లేదని దొర అన్నారు. మేకల మందలో తోడేళ్ళ గుంపు చొరబడిన చందాన ఎస్టీ జాబితాలోకి, తెగల కంటే అభివృద్ధి చెందిన చైతన్య వంతమైన కులాలను చొప్పించడం వలన శతాబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యం వలన అన్ని రంగా లలో వెనకబాటుకు గురికాబడిన కొండ ప్రాంతాల తెగలు మరింత నష్టపోయే ప్రమాదముందని ప్రభుత్వం, పాలకులు పునరాలోచించాలని ఆయన కోరారు. అలాగే ఆదివాసి వ్యతిరేక విధా నాలు అవలంబిస్తున్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించని అధికార పార్టీకి చెందిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, కనీస అభ్యంతరం చెప్పని ప్రతిపక్షాలు బాధ్యత వహిం చాలని, లేదంటే ఆదివాసి జాతికి ద్రోహులుగా మిగిలిపోతారని ఆదివాసి ప్రజాప్రతినిదుల తీరుపై దొర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత టిడిపి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చడం కోసం ప్రొఫెసర్ పీడీ సత్యపాల్ నివేదిక ద్వారా వారికి అనుకూలమైన రిపోర్టును రాయిం చుకున్నారని, అలాగే ట్రిమెన్ కమిటి ద్వారా అభిప్రాయ సేకరణ కూడా చేశారని, ఆ నివేదికలో ఏముందో ఇప్పటికి బయట పెట్టలేదన్నారు. రెడ్డి నాయుడు ఆడుతున్న రాజకీయ క్రీడలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసులకు ఏవిధమైన భరోసా కల్పించకపోగా మరింత బలిపశువులుగా మార్చి వేస్తున్నారని, ప్రభుత్వ నిర్ణయం రాజ్యాంగ సూత్రీకరణలకు విరుద్ధంగా ఉన్నాయని రామారావు దొర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ముఖ్య సలహాదారులు సొనాయి గంగరాజు, బుడిదే సుమన్, కిరసని కిషోర్, బుడిదే మాధవరావు, వి.నానిబాబు, కే ప్రభాకర్, మనుగురు ప్రశాంత్, వెంకట్, కె.సూరిబాబు, రవీంద్ర, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన వైసీపీ, ఎం.పి. ఎమ్మెల్యేలు రాజీనామా చెయ్యాలి

**పాడేరు, అక్టోబర్20,ప్రభాతవార్త**

వైసీపీ ప్రభుత్వం బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలనే ప్రతిపాదనతో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శామ్యూల్ ఆనంద్ ఏక సభ్యుడిగా కమీషన్ ఏర్పాటు చేయడాన్ని బిజెపి ఎస్టీ మోర్చా ఆంధ్రప్రదేశ్ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యకులు కురుసా ఉమా మహేశ్వరరావు అన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలనే ప్రతిపాదనతో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శామ్యూల్ ఆనంద్ ఏక సభ్యుడిగా కమీషన్ ఏర్పాటు చేయడాన్ని బిజెపి ఎస్టీమోర్చా ఆంధ్రప్రదేశ్ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రయత్నాన్ని వైసీపీ ప్రభుత్వం విరమించుకొని ప్రతిపాదనను వెనక్కు తీసుకోకపోతే గతంలో టిడిపికి పట్టిన గతే వైసీపీకి పడుతుందని ప్రభుత్వాన్ని కురుస ఉమా మహేశ్వరరావు హెచ్చరించారు. టిడిపి ప్రభుత్వం బోయలను ఎస్టీలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన కారణంగానే టిడిపిని వ్యతిరేకించి గిరిజనులు ముక్త కంఠంతో ఓడించారు. బోయలను ఎస్టీలో చేర్చాలని గత టిడిపి ప్రభుత్వం హయాంలో ఇచ్చిన సత్యపాల్ కమిషన్, ఎస్సి, ఎస్టీ కమిషన్ రిపోర్ట్ ఉండగా నేడు శామ్యూల్ ఆనంద్ కమిషన్‌ను నియమించడం ఎందుకు అని జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలలో బోయలను పావులుగా వాడుకోవాలని చూస్తున్నారన్నారు. ఇది ముమ్మాటికీ బోయలను మోసం చేయడమేనని భారత రాజ్యాంగం, అధికరణ 342 ప్రకారం ఇతర కులాలను ఎస్టీ జాబితాలోకి చేర్చమని సిఫారసు చేసేందుకు కమిషన్ ఏర్పాటు చేసే అధికారం రాష్ట్రప్రభుత్వాలకు, ఆయా రాష్ట్రాల ఎస్టీ కమిషన్‌లకు ఉండదని బోయల అంశంలో గతంలో సత్యపాల్ కమిషన్, ఎస్సి,ఎస్టీ కమిషన్ ఇచ్చిన సిఫార్స్ చెల్లదని నేడు వైసీపీ ప్రభుత్వం నియమించిన శామ్యూల్ ఆనంద్ ఏకసభ్య కమీషన్‌కు చట్టబద్ధత లేదని శామ్యూల్ ఆనంద్ ఇచ్చే సిఫార్స్ కూడా చెల్లుబాటు కాదని ఇదే విషయాన్ని గతంలో స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర దాఖలు చేసిన కేసులో రాష్ట్రాలకు ఇతర కులాలను ఎస్టీలో చేర్చమని సిఫారసు చేసే అధికారం లేదని దానికి సంబంధించి ఎలాంటి కమిషన్ వేసే అధికారం కూడా రాష్ట్రాలకు ఉండదని స్పష్టం చేస్తూ 5 మందితో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తమ తీర్పులో స్పష్టం చేసింది. వైసీపీ ప్రభుత్వం బోయలకు గిరిజనులకు మధ్య గొడవలు సృష్టించి ఎన్నికలలో లబ్ది పొందాలని చూస్తుంది. గిరిజన యువత, ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం చెయ్యటానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్ల రామకృష్ణ, కె రాఘవేంద్ర రావు, బీజేపీ గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జి కురుస రాజారావు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండబాబు, బీజేపీ జిల్లా కోశాధి కారి కొర్ర ఆనంద్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకర చిన్నయ్య, మండల యువ నాయకులు పాంగి నాగ భూషణం తదితరులు పాల్గొన్నారు.


## అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మాధవధార, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

ఏపీఈపీడీసీఎల్ జోన్-2 ఎగ్జిక్యూటివ్ కార్యపాలక ఇంజనీర్ బి.కె.నాయుడు మాట్లాడుతూ 11 కెవి విద్యుత్ ఫీడర్‌లో మరమ్మత్తులు చేపట్టిన కారణంగా శుక్రవారం ఉదయం 9 గం.నుంచి 2గం.ల వరకు అంబేద్కర్ నగర్, సాయి నగర్, జాకిర్ హుస్సేన్ నగర్, పార్వతి నగర్, పాత కరాసా, కొత్త కరాసా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

## నాణ్యతాలోపంతో శిథిలావస్థకు చేరిన రోడ్డు

**చింతపల్లి (నర్సీపట్నం)అక్టోబర్ 20 ప్రభాతవార్త**



2019-2020న ప్రధాన మంత్రి సడక్ యోజన పథ కంలో తమ గ్రామానికి తారు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని జి రాంబాబు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలోని బలపం పంచాయితీ, అతి మారుమూల గుంజి వీధి గ్రామానికి తారురోడ్డు వచ్చిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారని కాని నాణ్యతా లోపంతో తారు రోడ్డు వేసిన యేడాదికి రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరిందని ఆయన ఆరోపించారు. గ్రామానికి ఆటో, అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి నెలకొందని, గర్భవతులను ప్రసూతికి నేటికీ డోలి మోతలో తీసుకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో పండే వాణిజ్య పంటలు విక్రయం చుకోడానికి ద్విచక్ర వాహనంపై కూడా వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రతీ నెలా గుడ్లు, పాలు, పౌష్టికాహారం వస్తాయన్నారు. ప్రక్క గ్రామంలో సరుకులు దించడం వలన వాటిని తీసుకురాలేక ఇబ్బంది పడుతున్నామని ఆయన వాపోయారు. మారుమూల మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో రహదారులు నిర్మించామని చెప్పుకొనే వారికి నిర్మాణ నాణ్యత చూడవలసిన బాధ్యత లేదా? అని ఆయన ప్రశ్నించారు. రహదారి దుస్థితిని జిల్లా కలెక్టర్, క్వాలిటీ కంట్రోల్ వారికి ఫిర్యాదు చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. అధికారులు, ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రహదారి పున నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు. ఈ రహదారి నిర్మించిన కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. అంగన్ వాడీ కార్యకర్త పాంగి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విజయప్రతాప్‌కు మెడిటోరియస్ అవార్డు

**యలమంచిలి, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

యలమంచిలి పట్టణంలో గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్ జి విజయ ప్రతాప్‌కు మాస్టర్ ట్రైనర్‌గా, పౌల్ట్రీ ఫార్మ్ పుస్తక సంపాదకీయం చేసినందుకుగాను కమిషనర్ కళాశాల విద్యాశాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెడిటోరియస్ అవార్డుతో సత్కరించారు. విజయ ప్రతాప్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగాను, ఏఎంసీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌గాను అనేక సేవా కార్యక్రమాల్లో విద్యార్థుల్లో సేవాస్ఫూర్తి నింపుతున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.చంద్రశేఖర్ అన్నారు. అత్యున్నత నైతిక విలువలు సామాజిక స్ఫూర్తిగా కలిగిన వ్యక్తి అని కొనియాడారు. విశ్రాంత అధ్యాపకులు ఎ.పి. జగన్నాథం విజయ ప్రతాప్ మరిన్ని అవార్డులు రావాలని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రామారావు ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ ఫిజికల్ డైరెక్టర్ పోలిరెడ్డి, ఇతర అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**యలమంచిలి, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా యలమంచిలి మండలంలోని షేక్ ఆలీ పాలెం గ్రామపంచాయితీ పరిధిలో తురంగలపాలెం గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యూ.వి. రమణ మూర్తి రాజు, డీసీజీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూ.వి. రమణమూర్తి రాజు, సుకుమార్ వర్మ తురంగలపాలెం గ్రామంలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం నుండి వస్తున్న వివిధ పథకాలను అర్హులైన అందరికీ వస్తున్నాయా? లేదా? అని తెలుసుకున్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే సమస్యకు పరిష్కారం చూపిస్తానని తెలియజేశారు. గ్రామంలో ప్రధానంగా కాలువల సమస్య ఉందని కాలువలను నిర్మించాలని ప్రజలు ఎమ్మెల్యే రమణమూర్తి రాజు వేడుకున్నారు. ఎమ్మెల్యే స్పందిస్తూ తక్షణం గ్రామంలో కాలువలు నిర్మించాలని త్వరలోనే మరలా గ్రామంలో పర్యటిస్తానని తెలిపారు. ఎంపీపీ బోదెపు గోవింద్ ఎమ్మార్వో రాణి అమ్మాజీ, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, వైసీపీ పట్టణ అధ్య క్షుడు దొర, మండల అధ్యక్షుడు జెడ్పిటిసి సంధ్యా రాము, రాజు, మున్సిపల్ కౌన్సి లర్లు వివిధ భాగాలకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు యలమంచిలి పట్టణ ఎస్సై పాపి నాయుడు పాల్గొన్నారు.

## మండల స్థాయి అంతర్ పాఠశాలల పోటీలకు విద్యార్థుల ఎంపిక

**యలమంచిలి, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

యలమంచిలి పట్టణంలో కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గురువారం మండల స్థాయి అంతర్ పాఠశాలల పోటీల ఎంపికలను ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు గుప్తాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోదెపు గోవింద్ మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలు విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని, క్రీడాకారులు తమ పాఠశాలలకు రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తేవాలని తెలిపారు. అనంతరం రెండు రోజులపాటు మండలంలోని వివిధ పాఠశాలల అండర్ 14 అండర్ 17 స్థాయిల్లో 9 క్రీడాంశాల్లో క్రీడాకారులను ఎంపిక చేస్తారని ఎంపిక కాబడిన టీములు నియోజకవర్గ స్థాయిలో సెలక్షన్స్‌లో పాల్గొంటారని తెలిపారు. 9 క్రీడాంశాల్లో కబడ్డీ, కో-కో, వాలీబాల్, త్రోబాల్, షటిల్ బాల్ బ్యాడ్మింటన్ స్పోర్ట్స్ ఈవెంట్లు ఉంటాయని తెలియజేశారు. నియోజకవర్గస్థాయి సెలక్షన్స్ ఈనెల 26 నుండి కొత్తపేట జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జరుగుతాయని నియోజకవర్గ స్థాయిలో మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి, యలమంచిలి మండలాల్లో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయబడతారని బాల బాలికలు వేరువేరుగా ఈ ఎంపికలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి వైసిపి పట్టణ అధ్యక్షుడు ఎర్రయ్య దొర, జెడ్పిటిసి సంధ్యా రాము, కౌన్సిలర్లు, పాఠశాల కమిటీ చైర్మన్‌లు ఎంఈఓ విశ్వనాథం, ప్రధానోపాధ్యాయులు సాయిబాబా, ఎమ్మార్పీ అప్పారావు, ఉపాధ్యాయ యూనియన్ అధ్యక్షుడు విశ్వేశ్వరరావు, వ్యాయామం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రంలో వాలంటీర్ల సేవలు

**పద్మనాభం అక్టోబర్ 20ప్రభాతవార్త**



పద్మనాభం మండలంలో ఉన్న వాలంటీర్లకు అవగాహన శిబిరం ఈనెల 20న పద్మనాభం వ్యవసాయాధికారి ఎన్‌విఎస్ చలం ఆధ్వర్యంలో అవగాహన శిబిరం జరిగింది. మండలంలో ఉన్న 16 రైతు భరోసా కేంద్రంలో ప్రభుత్వం రైతు భరోసా కేంద్రానికి ఒక్కొక్క వాలంటీర్లు నియమించిందని వీరు వాలంటీర్లుగా విధులు నిర్వహిస్తున్న 50 కుటుంబాలకు బాధ్యతలు చూసుకుంటూ నియమించిన రైతు భరోసా కేంద్రాలలో వాలంటీర్లు వివిఏలకు విత్తనాలు సరఫరా సమయంలో ఎరువుల సరఫరా సమయంలో ఈ పంట నమోదులో సహకరిస్తూ ఉంటా రని సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో ఉన్న వారందరూ వాలంటీర్ల సేవలను వినియోగిం చుకోవాలని వ్యవసాయ అధికారి ఎంవిఎస్ చలం చెప్పారు.

## విద్యార్థులకు క్రీడా పోటీలు

**తగరపువలస, అక్టోబర్ 20 ప్రభాతవార్త**



తగరపువలస, బంగ్లామెట్ట జివిఎంసి ప్రాథమిక పాఠశాలలో నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు ఉన్న ఆడపిల్లలకు చేతి రుమాలాట, పరుగు పందెం, ఖోఖో, లాంగ్ జంప్, క్యారమ్, కబడ్డీ తదితర ఆటలు ఆడించారు. గెలిచిన విద్యార్థులకు నవంబరు 1న నాంది ఫౌండేషన్ 25వ వార్షికోత్సవ వేడుకలలో బహుమతులు అందిస్తారని ట్రస్టు టీచర్స్ పందిరి ఉషారాణి, ఉడికల మానసాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్, ఉపాధ్యాయుడు ఎన్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లుకు నియామక పత్రాలు అందజేసిన అవంతి

**భీమునిపట్నం, అక్టోబర్ 20, ప్రభాతవార్త**



జీవీఎంసీ పరిధి 1,2,3 వార్డులలో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులలో గురువారం పార్టీ కార్యాలయంలో 1,2,3 వార్డుకి సంబంధించిన 27 మంది వాలంటీర్లకు విశాఖ జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు పాలనను లబ్దిదారులకు కులం మతం పార్టీలకు అతీతంగా అందేలా పని చేయాలని ప్రభుత్వంకి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్, జోనల్ కమిషనర్ వెంకటరమణ, 1,2,3 వార్డు పార్టీ ఇన్‌చార్జ్‌లు ప్రెసిడెంట్‌లు ఆయా పదవుల్లో ఉన్న వారు నాయకులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గణేష్‌ను పరామర్శించిన జోగంపేట నాయకులు

**గొలుగొండ అక్టోబర్ 20, ప్రభాతవార్త**

మూడు రాజధానులకు అనుకూలంగా గొలుగొండలో చేపట్టిన బైకు ర్యాలీలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేను జోగంపేట, సాలికమల్లవం పంచాయితీల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణతో కలిసి సర్పంచ్ జువ్వల లక్ష్మీ, దేముడు, ఉపసర్పంచ్ లాలం స్వామినాయుడు, సీనియర్ నాయుకులు చిటికెల వహలబాబు తమ పంచాయితీ ముఖ్యకార్యకర్తలు పరామర్శ చేశారు. మల్లంవరం సర్పంచ్ పెదిరెడ్ల నూకరత్నం,అప్పలనాయుడు తమ నాయుకులతో కలిశారు. యెగక్షేమాలను అడిగారు. త్వరగా కోలుకోని మరలా ఏప్పటి లాగే తిరగాలని కాంక్షించారు. ఈ కార్యమ్రంలో గుడివాడ స్వామినాయుడు, లాలం బుజ్జి,నర్జోగి శ్రీనివాసరావు తదితరులు పాల్గోన్నారు.



## విద్యార్థులకు తడిపొడి చెత్తపై అవగాహన

**యలమంచిలి, అక్టోబర్ 20 ప్రభాతవార్త**



పట్టణ మున్సిపాలిటీ పరిధిలో పాఠశాల స్థాయి విద్యార్థులకు గురువారం స్వచ్ఛ భారత్ మెషీన్‌లో భాగంగా తడిపొడి చెత్తను వేరు చేయడంపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ సోర్స్ సెగ్రిగేషన్ క్యాంపెయిన్ 2022ను గవర్నమెంట్ జిల్లా పరిషత్ హైస్కూల్లో ఈ కార్యక్ర మంలో తడి చెత్త పొడి చెత్త ప్రమాదకర చెత్త వేరు చేయటం యొక్క ఆవశ్యకతను వివరించడంతోపాటు ప్లాస్టిక్ నిషేధంపై, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం, టీచర్స్, స్టూడెంట్స్, సచివాలయ శానిటరీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

## తారు రోడ్డుకి బూడి శంకుస్థాపన

**మాడుగుల అక్టోబర్ 20 ప్రభాతవార్త**



మాడుగుల నుంచి సాగరం వరకు నిర్మిచనున్న తారు రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు గురువారం శంకుస్థాపన చేశారు. రూ.6.20 కోట్లతో ఈ రోడ్డు నిర్మించనున్నారు. అనకాపల్లి ఎంపి బివి సత్యవతి పాల్గొన్నారు. మాడుగుల దేవి స్టేడియం నుంచి మోదమాంబ కాలనీ మీదుగా సాగరం ఆర్ అండ్ బి రహదారి వరకు నిర్మించనున్న ఈ రహదారి మధ్యలో తాచేరు నదిపై బ్రిడ్జి కూడా నిర్మిస్తారు. ఎంతో కాలంగా మాడుగుల ప్రజలు ఎదురు చూస్తున్న ఈ రోడ్డుకి బూడి చొరవతో ముక్తి లభించిందని పలువురు అభినందనలు తెలిపారు. అంతే కాకుండా మాడుగుల, సాగరం సురవరం ప్రాంత రైతులు తమ పొలాలకు కూడా వెళ్లేందుకు మార్గం సుగమం అవుతుందని అంటున్నారు. మరోపక్క సురవరం, సాగరం, గోటివాడ, సత్యవరం తదితర గ్రామాలకు చెందిన ప్రజలు మాడుగులకు వచ్చేందుకు మరింత దగ్గర కాగలదని చెపుతున్నారు. మొత్తం మీద మాడుగుల సాగరం రోడ్డు నిర్మాణానికి మోక్షం లభించడం పట్ల గ్రామస్తులు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్ బి కే కేంద్రానికి స్థలం విరాళం

**మాడుగుల అక్టోబర్ 20 ప్రభాతవార్త**



మాడుగుల మండలం తాటిపర్తి పంచాయితీలో నిర్మించ తలపెట్టిన రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి కాశిపురం గ్రామానికి చెందిన మేడిశెట్టి జగన్నాథ స్వామి దంపతులు తమ తల్లిదండ్రులైన సత్యనారాయణ, అక్కమ్మ దంపతులు కుమారుడైన మురళీకృష్ణ జ్ఞాపకార్థం సుమారు 12 లక్షల విలువచేసే నాలుగు సెంట్లు భూమిని విరాళం అందజేశారు. అంతేకాకుండా గురువారం విరాళాధాతలే భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం విశేషం. గ్రామంలో ప్రభుత్వ భవన నిర్మాణానికి స్థలం లేకపోవడంతో జగన్నాథ స్వామి ముందుకు వచ్చి తనకున్న భూములు నాలుగు సెంట్లు గ్రామ అవసరాల కోసం అందజేయగా ఆ స్థలంలో రైతు భరోసా కేంద్రంని 18 లక్షలుతో నిర్మిస్తున్నారు. భూమి ధరలకు రెక్కలు వచ్చి ఒక గజ స్థలం కూడా వదులుకోలేని పరిస్థితుల్లో లక్షల రూపాయలు విలువ చేసే స్థలాన్ని విరాళంగా ఇవ్వడం పట్ల గ్రామస్తులు తలదాతలను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ అల్లంకి గౌరీదేవి సంజీవ్ కార్యదర్శి పి సతీష్ కుమార్ తదితరులు కూడా స్థలదాతలను అభినందించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదుకు ప్రచార కార్యక్రమం

**మాడుగుల, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

మాడుగుల మండలం కింతలి వల్లాపురం గ్రామంలో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదుకు సంబంధించి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పైలా ప్రసాదరావు మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అర్హులైన వారిని తప్పకుండా ఓటు హక్కు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ మేరకు దరఖాస్తులను పంపిణీ చేశారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు తమ బృందం సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. అర్హులైన డిగ్రీ, డిప్లమో ఉత్తీర్ణత సాధించిన అందరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే వీలుగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. తెలుగుదేశం పార్టీ తరుపున ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా చిన్ని కుమారి లక్ష్మి అభ్యర్థిత్వాన్ని చంద్రబాబు ఖరారు చేసిన విషయాన్ని తెలియజేశారు. మాడుగుల నియోజకవర్గంలో అర్హులైన ఓటర్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పైలా కోరారు.

## రాణం ఏసుబాబుకు డయాల్సిస్ చికిత్స

**మాడుగుల, అక్టోబర్ 20 ప్రభాతవార్త**



దేవరాపల్లి మండలం ములకలాపల్లి గ్రామంలో డయాల్సిస్ చికిత్స పొందుతున్న రాణం ఏసుబాబును మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రూ.5 వేల ఆర్థిక సహాయంగా పైలా అందజేశారు. పరామర్శించిన వారిలో చామంతుల రామ్మూర్తి, చామంతుల వెంకన్న దొర, తమడాన ప్రసాదరావు, చామంతుల సంజీవరావు, గండు ముత్యాలరావు, సిరసపల్లి నారాయణరావు, చామంతుల అప్పారావు, చామంతుల ప్రసాదరావు, పైల యువసేన సభ్యుడు బాలు, సూరిబాబు, సాయి, లెక్కల సత్యనారాయణ, కింతాడ మాజీ సర్పంచ్ బండారు నరసింహనాయుడు, కె.త్రినాధ్, ఎం.రవి తదితరులు వున్నారు.

## అస్తవ్యస్తంగా సర్వసభ్య సమావేశం

### హాజరుకాని అధికారుల తీరుపై కలెక్టర్‌కు ఫిర్యాదు : ఎంపీపీ మణికుమారి

**గొలుగొండ అక్టోబర్ 20, ప్రభాతవార్త**



మండలపరిషత్ సర్వసభ్య సమావేశం అస్త వ్యస్థంగా మారింది. అధికారులు హాజరు.. ప్రజా ప్రతినిదు లకు పాలనాపరమైన అంశాల్లో జవాబు తీరును ఇవ్వలేని స్థితిపై ఏంపిపి గజ్జలపు మణికుమారి అసహ నం వ్యక్తం చేశారు. ఇదేతీరు ప్రభుత్వాని ప్రజా ప్రతినిదులకు ఏం సూచనగా భావించాలని అమె అన్నా రు. ఇలా ప్రతీ సమావేశంలో అధికారులు డుమ్మాకొడుతుంటే సమావేశాలు ఏందుకు అంటూ ముఖ్య నాయకులు అవేదన చెందారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి అధ్యక్షతన గురవారం మద్యాహ్నాం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. అనం తరం చర్చా వేదిక ప్రారంభించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధిని వివరించే ప్రమత్నం,మన ప్రభుత్వం,మా సర్పంచ్‌లు అంటూ రాభోవు ఎమ్మెల్సీ ఏన్నికలపై సర్పంచులకు దిశానిర్ధేశం చేసే ప్రయత్నం చేస్తుండగా జెడ్పిటీసి సుర్ల వెంకట గిరిబాబు సమావేశంపై మాట్లాడాలని ఎంపిపికి సూచించారు. అనతరం వ్యవసాయశాఖ అధికారి మాట్లాడుతూ మండలంలో 95శాతం ఈక్రాఫ్ నమోదు పూర్తి చేశామన్నారు. ఆరోగ్య శాఖ తరపున డాక్టర్ అశ్వనీ శైలజ మాట్లాడుతూ గతం కంటే అర్యోగకేంద్రాల్లో శికిత్సలు మెరుగ్గా సేవలుతూన్నాయని తెలిపారు. 104 స్థానంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రారంభిస్తున్టట్లు చెప్పారు. గర్బినీలకు ప్రతేక్య వైద్య పరిక్షలు చేస్తున్నట్లు వివరిం చారు. నుళిపురులు మందులు పూర్తిగా విధ్యార్దులచే మిగంచామన్నారు. అనతరం పంచాయితీ రాజ్, అర్‌డబ్ల్యూఏస్ జెయిలు మాట్లాడుతూ రెండు శాఖలో 64 పనులు చేపట్టాల్సి ఉందన్నారు. త్వరతి గతిని తీర్మానాలు చేసి సిఎస్‌టి కల్గిన వ్యక్తులకు పనులు అప్పగించాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్‌లో కోటి 5లక్షలతో 40 పనులు, పిఆర్‌లో 24 పనులు మంజూరు అయ్యాయన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఎయి సత్యనారాయణ అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. జగన్న కాలనీలకు విధ్యుత్ పూర్తిస్థాయిలో కల్పించామని అన్నారు. ఇలా హజరైన అధికారులు తమ పనితీరును వివరించారు. పంచాయితీలకు 15వ అర్ధిక సంఘం నుంచి 47 లక్షలు నిధులు మంజూరైనట్లు ఇఓపిఆర్‌డి రఘురాం తెలిపారు. వీటిని విద్యుత్ బకాయులకు కోంత మెత్తం చెల్లించి మిగిన డబ్బులు పారిశుధ్య కార్మికుల జీతాలు, పారిశుధ్యం పనులు నిర్వహించేందు ఉపయోగించాలని సర్పంచ్‌లకు తెలిపారు. సంపద కేంద్రాలు నిర్వహించి వాటిపై ఆదాయం సృష్టిస్తేనే అరువేలు ఇవ్వాలి, లేని పక్షంలో మూడు వేలు చెల్లించాన్నారు. ఇప్పడు అరువేలు ఇచ్చనా తరువాత సర్పంచ్‌ల నుండి రికవరీ చేస్తామని తెలిపారు. ఎఎంసి చైర్మెన్ లెక్కల సత్యనారాయణ, వైస్ ఎంపిపిలు సుర్ల అధినారాయణ, జక్కు నాగమణి, శెట్టిబలిజ కార్పోరేషన్ డైరెక్టర్ బొందల రాజు, ఎఓ సత్య నారాయణ, వివిధ శాఖ అధికారులు, ఎంపిటీసిలు, సర్పంచ్‌లు, సూపర్ సర్పంచ్‌లు, సిబ్బంది పాల్గోన్నారు.

## వ్యవసాయాధికారిగా శ్రీదేవి బాధ్యతల స్వీకరణ

ఇచ్ఛాపురం, అక్టోబర్ 20 ప్రభాతవార్త



మండల వ్యవసాయాధికారిగా పిరియా శ్రీదేవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జ్ ఎఓగా పని చేసిన బి.నర్సింహమూర్తి సోంపేటకు బదిలీపై వెళ్లారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వ్యవసాయ సహాయకులు ఎం.మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ క్షేత్రస్థాయి సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు

## టీచర్ అవతారమెత్తిన సబ్‌కలెక్టర్

పాలకొండ, అక్టోబర్ 20 ప్రభాతవార్త



పాలకొండ డివిజన్‌కు కొత్తగా సబ్‌కలెక్టర్‌గా వచ్చిన నూర్ కౌమర్ ఆకస్మిక పర్యటనలతో షాకిస్తున్నారు. మండలంలోని గురువారం సుడిగాలి పర్యటనతో అధికారులకు చెమటలు పట్టించారు. గతంలో రెవెన్యూ డివిజనల్ అధికారి అయినా, కలెక్టర్ అయినా సందర్శనలు, పర్యటనలు చేసేసమయంలో ఇటు అధికారులకు చెప్పి పర్యటించేవారు. కానీ సబ్‌కలెక్టర్ మాత్రం ఆకస్మిక పర్యటనలతో డివిజన్‌లోని సమస్యలను గుర్తించేందుకు కంకణం కట్టుకున్నట్టు కనిపిస్తోంది. ముందుగా మండలంలోని చినమంగళాపురం, సింగన్నవాలస గ్రామాలను సందర్శించారు. అక్కడ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులతో చాలాసేపు ముచ్చటించారు. విద్యార్థుల విద్యా ప్రగతిని పరీక్షించేందుకు టీచర్‌గా అవతారమెత్తారు. చిన్నారులను చూసి దగ్గరకు వెళ్లి బ్యాగ్‌లో పుస్తకాలను స్వయంగా తెరిచి పాఠ్యాంశాలను అడిగి జవాబులను రాబట్టారు. సబ్‌కలెక్టర్ విద్యార్థులతో పాటు నేలపైనే కూర్చుని ప్రశ్నించడం చూసి ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఒక్కసారిగా విస్తుబోయారు. చిన్నారులు మాత్రం సబ్‌కలెక ్టర్‌కు సంతృప్తికరంగా తరగతిలో చెప్పిన పాఠాలు వివరించడంతో కౌమర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆధునిక విధానాల్లో చిన్నారులకు నచ్చే రీతిలో పాఠాలు బోధిస్తే వెంటనే గ్రహించగలిగే సామర్ధ్యం వస్తుందని ఉపాధ్యాయులకు తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ రిజిష్టర్లు, స్టాక్ సంగతి అడిగి తెలుసుకున్నారు. అలాగే పోషకపదార్ధాలు ఏవేవి ఇస్తున్నారో ప్రశ్నించారు. అనంతరం అక్కడ నుండి సింగన్నవలస గ్రామంలో జరుగుతున్న భూ రీసర్వే ప్రక్రియను పరిశీలించారు. అక్కడి రైతులు వారి ఖాతా నెంబర్లు, సర్వేనెంబర్లతో సర్వే మ్యాచ్ అవుతున్నదీ లేనిది గమనించారు. రీసర్వేపై మండల తహశీల్దార్ పి.సోమేశ్వరరావు సబ్‌కలెక్టర్‌కు మా ్యప్‌ద్వారా సంపూర్ణంగా వివరించారు. తరువాత పాలకొండ మండలం అర్దలి గ్రామంలో రీసర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ కౌమర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఎంతో ఉపయోగపడే సర్వే ప్రక్రియను రైతుల ఎదుట నిర్వహించాలని, ఎటువంటి అనుమానాలకు తావివ్వకుండా ప్రభుత్వ నిర్దేశించిన గడువులోగా భూసర్వేను పూర్తి చేయాలని అక్కడి అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహశీల్దార్‌తో పాటు ఆయా గ్రామాల విఆర్ఒలు, సర్వే సిబ్బంది, అర్దలి సర్పంచ్ ప్రతినిధి నెల్లి శివ, రైతులు పాల్గొన్నారు.

## గొర్రె పందాలపై పోలీసుల దాడులు

పాలకొండ, అక్టోబర్ 20 ప్రభాతవార్త

పాలకొండ మండలం బుక్కూరు గ్రామ సమీపంలో మామిడితోటల్లో గొర్రె పందాలు నిర్వహిస్తున్నారన్న విషయం తెలుసుకున్న పాలకొండ పోలీసులు, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు సంయుక్తంగా గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గొర్రె పందాలు కాస్తున్న మొత్తం 18 మందిని అదుపులోకి తీసుకొని సుమారు 33వేల 840 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్టు పాలకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.మురళీధర్ వెల్లడించారు. పాలకొండ ఎస్ఐ బి.శివప్రసాద్ తమ సిబ్బందితో కలసి స్పెషల్ బ్రాంచ్ పోలీస్‌సిబ్బంది చేసిన ఈ దాడుల్లో నగదుతో పాటు 12 సెల్‌ఫోన్‌లు రెండు గొర్రెలను ఆదీనంలోకి తీసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నామని, నిందితులను రిమాండుకు తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.

## నగరపంచాయతీ సిబ్బందితో సమీక్షిస్తున్న సబ్‌కలెక్టర్

పాలకొండ, అక్టోబర్ 20 ప్రభాతవార్త



పాలకొండ నగరపంచాయతీ కార్యాలయాన్ని గురువారం సబ్‌కలెక్టర్ నూర్ కౌమర్ సందర్శించారు. ఇదివరలో ఉన్న కమిషనర్ ఎసిబి అధికారులకు పట్టుబడడం, ఆమదాలవలస కమిషనర్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడంతో పాలకొండ పట్టణం కాస్త మరుగున పడిందన్న వ్యాఖ్యలు, ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో సబ్‌కలెక్టర్ నగరపంచాయతీపై దృష్టిసారించారు. నగరపంచాయతీ పాలనపై ఆరా తీసేందుకు అక్కడి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. సిబ్బంది, పంచాయతీ విధి విధానాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, మంచినీటి సర ఫరా, ప్రస్తుతం నగరపంచాయతీలో పలు వార్డులో జరుగుతున ్న పనులు తదితర అంశాల గూర్చి అడిగి తెలు సుకున్నారు. పట్టణంలోని ఎక్కడ బడితే అక్కడ మురికినీరు కనిపించడం, వర్షంపడితే చిత్తడిగా మారడం గత రెండురోజులుగా గమనిస్తున్న సబ్‌కలెక్టర్ ముఖ్యంగా పారిశుధ్యంపై చర్యలు తీసుకోవాలని సిబ్బంది ఆదేశించారు.

## బోయవాల్మికి, బొంతు ఒరియాలను ఎస్టీలుగా చేసేందుకు కుట్ర

సీతంపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త



ఆర్థికంగా, సామాజికంగా ఇప్పటికే అభివృద్ధి చెందిన బోయ వాల్మికి, బొంతు ఒరియాలను ఎస్టీలకు చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పను ్నతున్నాయని గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా కార్యదర్శులు ఎం.లక్ష్మణరావు, కె.భాస్కరరావులు అన్నారు. గురువారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒట్ల రాజకీయాలు చేస్తున్నాయి తప్ప ఆదివాసీల సంక్షేమం కోసం ఆలోచించడం లేదన్నారు. శామ్యూల్ ఆనంద్ కమిషన్ వేయడం వెనుక ప్రభుత్వ దుర్భుద్ధి వుందన్నారు. ఇప్పటికే ఆదివాసీలు అభివృద్ధికి దూరంగా వున్నారని, ప్రభుత్వం ఆదివాసీ జాబితాలో చేర్చడం కొంటే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో దాదాపు 40 లక్షల మంది వాల్మికి, బోయలు, బెంతు ఒరియాలు ఉన్నట్లు అంచనా వేసిన ప్రభుత్వం వారిని ఎస్టీలుగా చేసేందుకు చూస్తుందని, అదే జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని స్పష్టం చేశారుకార్యక్రమంలో సంఘ నాయకులు శ్రీరాములు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బలద ఎంపియుపి పాఠశాలలో విద్యార్థులకు కంటి తనిఖీలు

కొత్తూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త



మండలంలోని బలద ఎంపియుపి పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు గురువారం ప్రముఖ ఆప్తాలమిక్ వైద్యాధికారి ఇప్పిలి జానకిరామయ్య ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరవి నరసింహమూర్తి పర్యవేక్షణలో 203 మంది విద్యార్థులకు కంటి తనిఖీలు నిర్వహించినట్లు ఆప్తాలమిక్ నిపుణులు ఇప్పిలి జానకిరామయ్య స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ కంటి తనిఖీల్లో 8 మంది విద్యార్థులకు దృష్టి లోపం గుర్తించామన్నారు. 19 మంది విద్యార్థులు సాధారణ కంటి సమస్యలతో బాధ పడుతున్నట్లు పేర్కొన్నారు. వీరితో పాటు మరో తొమ్మిది మంది విటమిన్ ఎ లోపంతో బాధ పడుతున్నట్లు గుర్తించామన్నారు. దృష్టి లోపం కలిగిన 8 మంది విద్యార్థులకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారిచే ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ జరుపుతామన్నారు. అలాగే సాధారణ కంటి సమస్యలతో బాధ పడుతున్న 19 మంది విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ధర్మారావు, ప్రసాద్, రామచంద్రరావు, ఎఎన్ఎం పావని, ఆశా కార్యకర్త, స్వాతితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

గార, అక్టోబర్ 20 ప్రభాతవార్త

మండలంలో జరుగుతున్న ఉర్దు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ ఎ.సోమేశ్వరరావు కోరారు. ఉపాధ్యాయులకు 3, 4, 5 తరగతులకు సంబంధించి గణితము, తెలుగుపై ఇస్తున్న శిక్షణ రెండవ రోజు గార ప్రాథమిక పాఠశాలలో జరుగుతుంది. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని పిల్లలకు ఉపయోగపడే విధంగా బోధించాలని ఆయన కోరారు. ఈ శిక్షణలో డిఆర్పీలు త్రినాథ్, సూర్యారావు, శ్రీనివాసరావు, శివ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యంపై విద్యార్థుల అవగాహన ర్యాలీ

సంతబొమ్మాళి, అక్టోబర్ 20 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, నౌపడలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవం, ధన్వంతరి జయంతి సందర్భంగా గురువారం నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఔషధ మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. అలాగే ఆయుర్వేద వైద్యం, యోగాపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి విద్యార్థులు నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నౌపడ గ్రామ సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి, ఆయుష్ నౌపడ డిస్పెన్సరీ వైద్యాధికారి డాక్టర్ ఫణిమాధవి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాశరథి, విద్యాకమిటీ చైర్మన్ కోలేశ్వరరావు, ఆయుష్ యోగా శిక్షకుడు యోగా చంద్రశేఖర్, సత్తారు ఉపారాణి, పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

గార, అక్టోబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేయించుకోవాలని గార తహశీల్దార్ ఎస్.సుధాసాగర్ అన్నారు. డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు తమ ధృవపత్రాలను స్థానిక తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల్లో అందించాలని కోరారు. పూర్తి వివరాలకు గార తహశీల్దార్ కార్యాలయానికి సంప్రదించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## మధ్యాహ్నా భోజన పథకంపై విచారణ

కోటబొమ్మాళి, అక్టోబర్ 20 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్నా భోజన పథకాన్ని అధికారులు గురువారం విచారణ చేపట్టారు. స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు ఇటీవల పాఠశాలను సందర్శించగా బాలికలు మధ్యాహ్నా భోజనంలో పురుగులు, ఈగలు ఉండడం వలన ఇంటి వద్ద నుంచి భోజనాలు తీసుకు వస్తున్నట్లు బాలికలు సర్పంచ్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన పలువురు ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియజేశారు. ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు నేతృత్వంలో అధికారులు విచారణ చేపట్టారు. గతంలో మూడు సార్లు వంటవారికి హెచ్చరించినప్పటికి పనిలో మార్పు రాలేదని మండల ఉపాధ్యక్షుడు బోయిన నాగేశ్వరరావు అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. అంతకు ముందు ఎంఇఒ సిహెచ్ గోవింద పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థులను విచారించారు. 21 మంది విద్యార్థినిలు ఇంటి వద్ద నుంచి భోజనాలు తీసుకు వస్తున్నట్లు గుర్తించారు. పాఠశాలలోని బియ్యాన్ని అధికారుల సమక్షంలో పరిశీలించారు. ఎక్కడా పురుగులు ఉన్నట్లు గుర్తించలేదు. ఈ పథకంలో పని చేస్తున్న మహిళలకు సంజాయిషీ నోటీసులు ఎంఇఒ అందజేశారు. తహాశీల్దార్ జామి ఈశ్వరమ్మ కూడా ఇంటి వద్ద నుంచి భోజనాలు తీసుకు వస్తున్న విదార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉప విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య విద్యార్థులను వంట వారిని విచారించారు. ఇక నుంచి ప్రభుత్వ మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు అందజేయాలని ప్రభుత్వ ఆదేశాలను తప్పక పాటించాలని ఆయన కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.లావణ్య నుంచి సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ విచారణలో సిఎస్‌డిటి రాము, పంచాయతీ ఇఒ ఆర్.యోగేశ్వరరావు, విద్యాకమిటీ చైర్మన్ టి.గోవిందరావు, చిరంజీవి, తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు

## వాతావారణ పరిరక్షణకై రుషిల్ ఎండిఎఫ్ ప్లాంట్

ఎల్.ఎన్.పేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త

స్మార్ట్ లివింగ్ పరిష్కారాలలో అగ్రగామి సంస్థ రుషిల్ డెకార్ సమకాలీన గృహ వాణిజ్య ప్రాంగణాలను సమూలంగా మారుస్తూ తమ అంతర్జాతీయ కార్యకలాపాలను విస్తరించడంతో పాటు అత్యాధునిక, ప్రపంచ శ్రేణి, మొట్టమొదటి అగ్రో ఫారెస్ట్రీ ఆధారిత నిలకడతో కూడిన పర్యావరణ అనుకూల ఫ్యూచర్ బోర్డులు (మీడియం డెని ్సటీ ఫైబర్ బోర్డ్ లేదా ఎండిఎఫ్) తయారీ ప్లాంట్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని అచ్యుతాపురం వద్ద ఏర్పాటు చేసింది. రుషిల్ డెకార్ లిమిటెడ్ ఇండియా సిఎండి కృపేష్ జి.ఠక్కర్ మాట్లాడుతూ స్మార్ట్ తయారీ పూర్తి ఆటోమేటెడ్ రోబోటిక్ ప్రొడక్షన్‌తో నడుపబడుతున్న ఈ సాంకేతికంగా అత్యాధునికమైన ప్లాంట్‌ను వ్యూహాత్మకంగా ముడి సరుకు అందించే అగ్రో ఫారెస్ట్రీ ప్లాంటేషన్‌కు సమీపంలో ఏర్పాటు చేశామన్నారు. ఈ పెట్టుబడులు రుషిల్ డెకార్ యొక్క సుధీర్ఘకాలపు లక్ష్యంను ప్రతిబింబించడంతో పాటుగా దేశీయంగా ఉత్పత్తి మెరుగుపర్చడం, నిర్వహణ సామర్థ్యం మెరుగుపర్చడం, బలోపేతం చేయడానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.

## గృహనిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలి

పాతపట్నం, అక్టోబర్ 20 ప్రభాతవార్త



నియోజకవర్గంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పిఎంఈవై ఇల్లు నిర్మాణాలు త్వరగా చేయించాలని గృహనిర్మాణ శాఖ డిఈఈ నరసింహరావు అధికారులను ఆదేశించారు. పాతపట్నం మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం గృహనిర్మాణాలపై అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎంఈవై పథకం కింద 1810 ఇళ్ల మంజూరయ్యాయని లబ్ధిదారులచే ఇళ్ల నిర్మాణం చేపడితే ముందుగా 5వేలు రూపాయలు అందజేస్తామని అన్నారు. లబ్ధిదారులు స్పేస్ ఒకటి పూర్తి చేసినట్లయితే సిమెంట్ నగదు అందజేస్తామని అన్నారు. దీనిపై గ్రామాల్లో సచివాలయ ఇంజనీర్లు అసిస్టెంట్లు పని చేయాలని అన్నారు. గ్రౌండ్ లెవెల్‌లో పని పూర్తి చేసినట్లయితే శతశాతం పనులు పూర్తి చేయగలమని అన్నారు. ఆయనతో పాటు ఎంపిడిఓ జయంతి ప్రసాద్ సిబ్బంది ఉన్నారు.

## రైతు శ్రేయస్సే వైఎస్సార్‌సీపీ లక్ష్యం : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మెళియాపుట్టి, అక్టోబర్ 20 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండల కేంద్రంలోని మండల తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెళియాపుట్టి మండలస్థాయి వరుసగా నాల్గవ ఏడాది రెండవ విడత వైఎస్సార్ రైతు భరోసా పిఎం కిసాన్ పథక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాతపట్నం నియోజకవర్గ పరిధిలో మొత్తం 41279 మంది రైతుల బ్యాంకు అకౌంట్లలో 9.77 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగింది. మెళియాపుట్టి మండలంలో 9597 మంది రైతుల బ్యాంకు అకౌంట్‌లలో 2.35 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలాస అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ లింగాల వెంకటమధుబాబు, మెళియాపుట్టి మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు, గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులు, మండల ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

వీరఘట్టం, అక్టోబర్ 20 ప్రభాతవార్త



ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైన పనులను సద్వినియోగం చేసుకుని తద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవాలని జెడ్పీటిసి జంపు కన్నతల్లి ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని కత్తుల కవిటి గ్రామంలో 2023-24 సంవత్సరానికి గుర్తించిన పనులను ప్రజలకు వివరించిన అనంతరం ఆమె మాట్లాడా రు. ప్రభుత్వం పనులు లేక ఖాళీగా ఉండకూడదనే ఉద్దేశ్యంతో ఈ పనులనుచేపట్టడం జరిగిందన్నారు. ఎపిఓ జి.సత్యంనాయుడు మాట్లాడుతూ కత్తులకవిటి పంచాయతీలో 62 పనులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ పనుల కోసం మూడు కోట్ల 42 లక్షల రూపాయలతో అంచనా వేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొత్తవలస పరిమళ, ఉపాధిహామీ పథకం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నేషనల్ స్పోర్ట్స్ 2022లో విద్యార్థుల ప్రతిభ

రాజాం, అక్టోబర్ 20 ప్రభాతవార్త



జిఎంఆర్ డిఎ పబ్లిక్ స్కూల్ రాజాంకు చెందిన విద్యార్థులు ఈ నెల 17, 18 తేదీల్లో హైదరాబాద్ బి.డి.ఎల్.డి ఎ వి పబ్లిక్ స్కూల్ బానూర్‌లో నిర్వహించిన డిఎవి ఇంటర్ స్కూల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ జోనల్ లెవల్‌లో పాఠశాలకు చెందిన 10వ తరగతి చదువుతున్న జి.జశ్వంత్‌కుమార్ డిస్కస్‌త్రో నందు గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ లెవెల్‌కు అర్హత సాధించాడు. ఈ పోటీల్లో తొమ్మిదో తరగతికి చెందిన కె.మాధవి లాంగ్ జంప్ నందు రజిత పతకం సాధించింది. ఈ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చడానికి సహకరించిన, కృషి చేసిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అప్పలనాయుడును, ప్రతిభ కనబర్చిన విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ కెవిఆర్‌కె ప్రసాద్, జిఎంఆర్ మేనేజ్‌మెంట్ అభినందించారు.

## రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు

జలుమూరు/నరసన్నపేట, అక్టోబర్20 ప్రభాతవార్త




రాష్ట్రస్థాయి యోగ ఆసన పోటీలను ఉమ్మడి శ్రీకాకుళం ఆన్‌లైన్ యోగా ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యోగా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గొట్ట యోగ హరి, జిల్లా అధ్యక్షులు గురుగుబెల్లి జీవిత, మహంతి శ్రీకాంత్ తెలిపారు. ఇందులో ఎంపిక కాబడినవారు నవంబర్ 12, 13 తేదీల్లో రంప చోడవరంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో పాల్గొనేవారికి ఎంట్రీ ఫీజు ఉచితం, వయో పరిమితి 8 నుంచి 80 సంవత్సరాలు వరకు పాల్గొనవచ్చునని తెలిపారు. అదే విధంగా రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో గెలుపొందిన విజేతలు పాండిచ్చేరిలో జరగబోయే జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపిక కాగలరి ఎపి యోగ అసోసియేషన్ వారు తెలిపారు. మరిన్ని వివరాలకు మొబైల్ నెంబరు 9493844853కి సంప్రదించాలని తెలిపారు.




## విశాఖ రాజధాని అయితే ఉత్తరాంధ్ర అభివృద్ధి

కోటబొమ్మాళి, అక్టోబర్ 20 ప్రభాతవార్త

విశాఖపట్నం పరిపాలన రాజధాని అయితే ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలు కూడా అభివృద్ధి చెందుతాయని ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. గురువారం తన చాంబర్‌లో కలిసిన విలేకర్లతో ఆయన మాట్లాడారు. విశాఖకు ఇప్పటికే అంతర్జాతీయ నగరంగా గుర్తింపు ఉందన్నారు. తగిన వనరులు కూడా ఉన్నాయని తక్కువ పెట్టుబడులతో అభివృద్ధి చేయవచ్చునని ఆయన అన్నారు. రాజధానికి కావల్సినంత స్థలం ఉందని విమానాశ్రయం, నౌకాశ్రయం, రైలు మార్గం ఉందన్నారు. గుర్తింపు పొందిన ప్రభుత్వ పరిశ్రమలు ఉన్నాయన్నారు. సుదూర సముద్రతీరం తడ నుంచి ఇచ్ఛాపురం వరకు ఉందని, మత్స్యపరిశ్రమ మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు ఇదంతా ఆలోచించకుండా ఒక్క అమరావతినే కోరుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మూడు రాజధానుల ఏర్పాటుకు ప్రతిపక్షాలంతా వ్యతిరేకిస్తుందన్నారు. విశాఖ రాజధాని అయితే ఉత్తరాంధ్ర పేదరికాన్ని జయించవచ్చునని ఆయన అన్నారు. ఈసమావేశంలో ఈయనతో పాటు మండల బూత్ కమిటీ ఇన్‌చార్జ్ ఎస్.వినోద్ కూడా ఉన్నారు.

## మంత్రి సేవలు మరువలేనివి

మందస, అక్టోబర్ 20 ప్రభాతవార్త



మండలం బేతాళపురం పంచాయతీ పరిధిలో గల లక్ష్మీపురం, రట్టి, సిగలాపుట్టుగ, బేతాళపురం గ్రామానికి మంత్రి అప్పలరాజు మరువలేని సేవలు చేశారని ఆ గ్రామాల యువకులు, పెద్దలు కొనియాడారు. పలాస నియోజకవర్గం వైఎస్సా ర్ పార్టీ యూత్ కోఆర్డినేటర్ లక్ష్మణ్, సర్పంచ్ సింహాద్రి మంత్రి చొరవతో మా గ్రామాల్లో 16 కెవి, 120 కెవి ట్రాన్స్‌ఫార్మర్లు రైతుల కోసం నిర్మించారని, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల అభివృద్ధి కొరకు నాడునేడు నిధులు సుమారు కోటి 20లక్షలు మంజూరు చేయించారని సంఘ భవనం రక్షణ గోడ హరిపురం నుంచి బేతాళపురం వరకు తారురోడ్డు మంత్రి చొరవతో పూర్తయ్యాయని గ్రామస్తులు కొనియాడారు. మంత్రి అప్పలరాజుకు మేము ఎల్లవేళలా రుణపడి ఉంటామని సర్పంచ్, కోఆర్డినేటర్ తెలిపారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## ఆయుస్మాన్ భారత్‌పై వైద్యసిబ్బందితో సమావేశం

సంతబొమ్మాళి, అక్టోబర్ 20 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ఆయుస్మాన్ భారత్ పథకాన్ని భారత్ కార్డు అందివ్వనుందని ఎంపీడీఓ ఉమాసుందరి అన్నారు. దీనిపై గురువారం నౌపడ, సంతబొమ్మాళి, బోరుభద్ర, దండుగోపాలపురం పిహెచ్‌సిల పరిధిలోని ఎఎన్‌ఎంలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్డులు అందించేందుకు వాలంటీర్లు సిద్ధం చేసిన జాబితా లబ్ధిదారులతో ఎఎన్ఎం ఇకెవైసి చేయించాలని సూచించారు. వాలంటీర్ల ద్వారా సచివాలయాల్లో కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు. అలాగే ఎఎన్‌ఎంలు, వాలంటీర్లుకు అవగాహన కల్పించి ఈ నెలాఖరులోగా లబ్ధిదారులకు కార్డులు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపిడిఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి శశిభూషణరావు, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## తాళ్లవలస గ్రామాన్ని సందర్శించిన జెడ్పీటిసి

సంతబొమ్మాళి, అక్టోబర్ 20 ప్రభాతవార్త



మండలంలోని తాళ్లవలస గ్రామాన్ని జెడ్పీటిసి పాల వసంతరెడ్డి గురువారం సందర్శించారు. గ్రామంలోని ఎస్‌సి కాలనీలో రోడ్లు, మురికి కాలువ దుస్థితిపై గ్రామానికి చెందిన కొంత మంది యువకులు ఆయన దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన జెడ్పీటిసి స్వయంగా గ్రామాన్ని సందర్శించి కాలనీలో రహదారులు, కాలువలు పరిశీలించారు. రోడ్లు, కాలువలు కోసం జిల్లా పరిషత్ నుంచి సత్వరమే నిధులు మంజూరు చేస్తానని గ్రామస్తులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రతినిధి గున్న ప్రభాకరరావు, కెజివలస సర్పంచ్ ప్రతినిధి అంగ జనార్ధనరావు, తంగి బాబూరావు, పంచాయతీ కార్యదర్శులు, వైసిపి కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లబ్బ, గొట్టిపల్లి గ్రామాలను సందర్శించిన ఐటిడిఎ పిఓ నవ్య

కొత్తూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలైన లబ్బ, గొట్టిపల్లిలో గల గ్రామ సచివాలయాన్ని ఆశ్రమ పాఠశాలల పనితీరును పరిశీలిస్తూ సీతంపేట సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) ప్రాజెక్టు అధికారిణి బి.నవ్య గురువారం ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు తెలిసింది. ఈ మేరకు ఆమె లబ్బ గ్రామ సచివాలయాన్ని సందర్శించి సచివాలయ పరిధిలో సిబ్బంది నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించినట్లు తెలిసింది. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేని యెడల చర్యలు తప్పవని హెచ్చరిస్తూ రికార్డుల నిర్వహణలో ఆమె సిబ్బందికి పలు సూచనలు చేసినట్లు తెలిసింది. అనంతరం గొట్టిపల్లి జిపిఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన పిమ్మట పిఓ నవ్య గొట్టిపల్లి ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో నేరుగా కలిసి వారి చదువుల తీరును ఆరా తీసి అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే విద్యార్థులతో కొంతసేపు ముచ్చటించిన పిమ్మట ఆమెవిద్యార్థుల నోట్ పుస్తకాలను పరిశీలించి తదుపరి పాఠాలను బోధించినట్లు తెలిసింది. కార్యక్రమంలో ఆమె వెంట సచివాలయ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## మంచి మార్గాన్ని ఎంచుకోండి

వంగర, అక్టోబర్ 20 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ మంచి మార్గాన్ని ఎంచుకుని కష్టపడి బ్రతకాలని, దురాలవాట్లుకు లోను కావద్దని ఎస్‌సిబి సిఐ విజయ్‌కుమార్ అన్నారు. గురువారం వంగర మండలం కోదుల గుమ్మడ గ్రామానికి చెందిన పలువురు దళిత వర్గాల కుటుంబీకులకు, పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. వీరితో పాటు క్రీడలకు కూడా ప్రోత్సాహం అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరూ దురాలవాట్లుకు లోను కావద్దని, అలాగే వైన్, నాటుసారా వంటివి విక్రయించి బ్రతకవద్దని, నీతి నిజాయితీతో కష్టపడే తత్వాన్ని అలవర్చుకుని సమాజంలో హుందాగా బ్రతకాలని వారికి సూచించారు. తప్పులు చేసి శిక్షలు అనుభవించే కన్నా నీతి నిజాయితీలతో పేదరికంలో ఉన్న కష్టపడే తత్వాన్ని అలవర్చుకుని జీవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిబి పోలీసులు, గ్రామపెద్దలు, గ్రామ దళిత కుటుంబీకులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా ఎంపికలు

సంతకవిటి, అక్టోబర్ 20 ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మండలస్థాయి ఎస్‌జిఎఫ్ ఎంపికలు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆటల్లో అండర్ 14, అండర్ 17 విభాగాల్లో బాలబాలికల ఎంపికలు నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలల నుంచి సుమారు 300మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మండల విద్యాశాఖాధికారి బి.శాంతకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని క్రీడాఎంపికలు నిర్వహించారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకే చారిత్రక నిర్ణయం

రాజాం, అక్టోబర్ 20 ప్రభాతవార్త



ఏపీలో ప్రజాస్వామ్య పరిరక్షణకే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చారిత్రక నిర్ణయం తీసుకున్నారని విజయనగరం పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ బీసీ సంఘ అధికార ప్రతినిధి మరిపి జగన్మోహనరావు అన్నారు. గురువారం రాజాంలో ఆయన విలేకర్లుతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం పూర్తిగా దెబ్బతిందని అందుకు ఉదాహరణగా దాడులు, అక్రమ కేసులే నిదర్శనమని అన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ విశాఖపట్నం వచ్చే సమయంలో ఎదురైన చేతు అనుభవం రాష్ట్ర ప్రజలే కాకుండా దేశం మొత్తం చూసిందని అన్నారు. ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్న వ్యక్తిగా చంద్రబాబునాయుడు స్వయంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దగ్గరకు వెళ్లి ఓదార్చడంతో పాటు సంఘీభావం ప్రకటించడం రాష్ట్ర ప్రజలందరూ స్వాగతిస్తున్నారని అన్నారు. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ కలయిక రాష్ట్ర రాజకీయ చరిత్రను తిరగరాస్తుందని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్ధతు ఇచ్చేవారు తప్పకుండా విజయం సాధిస్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రైతు సంక్షేమమే జగనన్న లక్ష్యం

ఎల్ఎన్‌పేట,అక్టోబర్20,ప్రభాతవార్త



రైతు సంక్షేమమే జగనన్న లక్ష్యమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైయసా ్సర్ రైతు భరోసా పిఎం కిసాన్ ఆర్ధిక సహాయం చెక్కును రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతన్నల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని, రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు,పరికరాలు అందిస్తున్నామన్నారు. రైతులు పంటలు పండించేందుకు ఆర్ధిక ఇబ్బందులకు కాకుండా ఉండేందుకు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందని వాటిని ప్రతీ ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు వ్యవసాయ శాక ఏడి బి.రాజగోపాల్,ఎంపీపి రెడ్డి జ్యోతిలక్ష్మి, జడ్పీటీసి కిలారి త్రినాధులు,మండల కన్వీనర్ పెనుమజ్జి విష్ణుమండల వ్యవసాయాధికారి శ్రీలత,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, రైతులు తధితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులారా.. ఈ రోడ్లు కానరావా



బొబ్బిలి, అక్టోబర్ 20 ప్రభాతవార్త

నియోజకవర్గంలో ఏ రహదారి చూసిన ఏమిమున్నది ప్రగతి అని బొబ్బిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) అన్నారు. గురువారం మండలంలో గోపాలరాయుడు పేట వద్ద మక్కువ-బొబ్బిలి రోడ్డు చూస్తే పరిపాలన లో ఎంత నాణ్యత ఉందో ప్రజలకు అవగతమవుతుందన్నారు. మక్కువ -బొబ్బిలి రోడ్డు శంబర పండగ వస్తే అధికారులు తూతూ మంత్రంగా మరమ్మతులు చేసి పబ్బం గడుపుకొంటున్నారన్నారు. నిత్యం ఆ రోడ్డున ప్రయాణించే ప్రయాణీకులు నరకయాతన పడుచున్నారన్నారు. సంబందిత నాయకులు, అధికారులు మక్కువకు ఎన్నోసార్లు ప్రయాణం చేస్తున్నా ఈ రోడ్డున చూసి వారిలో చలనం లేకపోవడం విశేషం. బొబ్బిలి నుంచి మక్కువ మండలకేంద్రానికి పదులు సంఖ్యలో ఉద్యోగులు రాకపోకలు సాగిస్తారు. అయినా చాలామంది అనారోగ్యం పాలయ్యారు. ఇక్కడ రోజులకు ఒక ప్రమాదం జరుగుతున్నా ప్రభుత్వానికి తెయరాలేదా అయన విమర్శించారు. ప్రజల ఇబ్బందులను విస్మరించడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా రోడ్ల సమస్యలను గురించి ప్రజలమన్ననలను కోరాలని అని అన్నారు. పలుగ్రామాలకు చెందిన నాయకులు, మండలపార్టీ, పట్టణ పార్టీ అద్యక్షుడు రాంబర్కి శరత్, సత్యనారాయణ, అల్లాడ బాస్కరరావు, రాజుపేట, గోపాలరాయుడుపేట, నారశివునిపేట, దిబ్బగుడ్డివలస గ్రామాలకు చెందిన ప్రజలు. నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ : పిడి



సాలూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో గురువారం ఉదయం జిల్లా పి.డి. జి.వరహాలు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా స్థానిక సాయిబుల వీధి, కొంకి వీధిలో ఉన్న అంగన్వాడీ సెంటర్లకు వెళ్ళి అంగన్వాడీ వర్కర్లు ప్రతిరోజు చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీలకు పోషకాహారం అందిస్తున్నారా లేదా అని ఆరా తీసి రికార్డులను పరిశీలించారు. అక్కడ ఉన్న గర్భిణీలు, బాలింతలు రోజు పౌష్టికాహారం గుడ్లు, పాలు ఇస్తున్నారని, అంతేకాకుండా హెల్త్ చెకప్‌లు, ఐరన్‌కాల్షియం టాబ్లెట్లు వాడుతున్నామని అలాగే అన్ని జాగ్రత్తలు అంగన్వాడీలు చెబుతునారని పిడికి తెలియజేశారు. అనంతరం పి.డి వరహాలు ఇదేవిధంగా అంగన్వాడీ వర్కర్లు విధులు సక్రమంగా నిర్వహించాలని సూచనలు చేశారు. అర్బన్ సిడిపిఒ బి. సత్యవతి, సూపర్‌వైజర్లు దనలక్ష్మి అంగన్వాడీ వర్కర్లు వరలక్ష్మి రాజేశ్వరి, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అలమవుతున్న తీరుపై సమీక్ష



పార్వతీపురం, అక్టోబర్ 20 ప్రభాతవార్త

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లాలో అమలవుతున్న తీరుపై గురువారం జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో వివిధశాఖల ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రీసర్వే, జగనన్న శాశ్వతభూహక్కు, నాడు-నేడు పనులు, రైతుభరోసా కేంద్రాలు, సచివాలయాలు, డిజిటల్ లైబ్రరీలు, వైఎస్సార్ హెల్త్‌క్లినిక్ నిర్మాణం, నిర్మాణాలకు కావాల్సిన సిమెంటు తదితర ముడిసరుకులు జగనన్న స్వచ్ఛ సంకల్పం, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, మార్కెటింగ్, వ్యవసాయం, ప్లాస్టిక్ బ్యానర్లు, ఫ్లెక్సీల నిషేధం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఒ.ఆనంద్, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.డి.వి రమణ, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఒ.ప్రభాకరరావు, పరిశ్రమలశాఖ సహాయ సంచాలకులు పి.సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## 22న అదనపు తరగతి గదులు ప్రారంభోత్సవం



రామభద్రపురం, అక్టోబర్ 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం 22న జరుగుతుందని ఎమ్మెల్యే శంబంగి చినప్పల నాయుడు తెలిపారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, జిల్లాపరిషత్ చైర్మన్ చినశ్రీనులు హాజరవుతారన్నారు. కాగా నియోజకవర్గ పరిదిలోగల నాలుగు మండలాల ఎంపిపిలు, జడ్పీటీసీలు, వార్డు కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు హాజరు కావాలని ఆయన కోరారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత



పాచిపెంట, అక్టోబర్ 20 ప్రభాతవార్త

పి.కోనవలస చెక్‌పోస్టు వద్ద బుధవారం సాయంత్రం పాచిపెంట పోలీసులు కాపు గాసి ఒక వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్నట్లు పార్వతీపురం, మన్యం జిల్లా ఎ.ఎస్.పి దిలిప్‌కిరణ్ విలేకర్లకు తెలిపారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతూ సుమారు 200 కిలోల 93 ప్యాకెట్లు గంజాయితో ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేశామని తెలిపారు. ఒడిసా నుంచి విజయనగరం వెళుతుండా పి.కోనవలస వద్ద పట్టుకుని గంజాయి స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. పట్టుబడిన వారిలో ఒడిసాకు చెందిన విజు రాజ్ముఖి, దేవాశిశు నాయక్ ఉన్నారని తెలిపారు. పట్టుబడిన గంజాయి సుమారు 20 లక్షల రూపాయలు విలువ చేస్తుందని వెల్లడించారు. గంజాయి అక్రమ రవాణా చేసిన ఇద్దరిని సాలూరు రిమాండ్‌కు తరలిస్తున్నామని ఆయన తెలియజేశారు. గంజాయి ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారు. ఎవరు కొంటున్నారు ఈ నేరాన్ని ఏ విధంగా బయటకి తీయాలో పలు రకాలుగా ప్లాన్ చేసి గంజాయి అక్రమ రవాణా అరికట్టడానికి కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. గంజాయి పట్టుకున్న వారిలో పాచిపెంట ఎస్.ఐ ఎం.వి.రమణతో పాటు సిబ్బంది శ్రీరాము, తదితరులు ఉన్నారని తెలిపారు. గంజాయి అక్రమార్కులను పట్టుకున్న పోలీస్ సిబ్బందికి, ముందుండి నడిపించిన ఎస్.ఐ వెంకటరమణ మిగతా సిబ్బందికి జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అబినందలు తెలిపారని ఎఎస్పీ దిలిపకిరణ్ వారందరినీ కొనియాడారు.

### చెక్‌పోస్టులో గట్టి నిఘా

సరిహద్దు చెక్కుపోస్టుల్లో గట్టిగా నిఘా పెట్టామని ఎఎస్పీ దిలిప్‌కుమార్ తెలిపారు. అరుకు ప్రాంతంలో గంజాయి అక్రమాలు జరుగున్నాయని అక్కడ నుంచి సరఫరా జరుగుతున్నట్లు తెలిసిందని ఆయన అన్నారు. సులువైన సంపాదన కోసం అక్రమార్గాలు ఎంచుకుని మీ భవిష్యత్‌ను పాటు చేసుకోవద్దని డిఎస్పీ సుభాష్ యువతకు హితవు పలికారు. గంజాయితో పాటు మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారణకు కోనవలస చెక్‌పోస్టు వద్ద గట్టిభద్రతా చర్యలు చేపడతామని, అక్రమంగా తరలిస్తున్న వారిని పట్టుకుని వారిని పట్టుకుని కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. వారి వెంట పార్వతీపురం డిఎస్పీ సుభాష్, సాలూరు సిఐ శ్రీనివాసరావు, పాచిపెంట ఎస్.ఐ వెంకట్ రమణ, సిబ్బంఇ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభను గుర్తించి అవార్డు



బాడంగి, అక్టోబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ శాంతి చేపడుతున్న హరిత విప్లవం కార్యక్రమంలో భాగంగా ఆమె ప్రతిభను గుర్తించి అవార్డు ఇవ్వడానికి ఇన్విటేషన్ పంపడం జరిగింది. ఈనాటి ఈ కార్యక్రమంలో పలు అంశాలపై ప్రసంగించారు. ఈ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వి.శివప్రసాద్, జె.డి.లక్ష్మీనారాయణ, ఎస్.సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఎపిపిఎస్‌సి పరీక్షలు : జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు



విజయనగరం (ప్రభాతవార్త)

జిల్లాలో బొబ్బిలి, విజయనగరం కేంద్రాల్లో శుక్రవారం జరగనున్న ఎపిపిఎస్‌సి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు కోరారు. హార్టికల్చర్ ఆఫీసర్, అసిస్టెంట్ కమిషనర్, దేవాదాయశాఖ, ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్, సెరీ కల్చర్ ఆఫీసర్, అగ్రికల్చర్ ఆఫీసర్, టెక్నికల్ అసిస్టెంట్ తదితర పోస్టులకు సంబంధించి జనరల్ స్టడీస్ కామన్ పరీక్ష జరగనుంది. ఈ పరీక్ష నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో తన ఛాంబర్‌లో డిఆర్‌ఓ గణపతిరావు గురువారం సమావేశాన్ని నిర్వహించారు. విజయనగరంలోని సీం కళాశాలలో 130 మంది, బొబ్బిలి సమీపంలోని కలువరాయి స్వామి వివేకానంద ఇంజనీరింగ్ కళాశాలలో 90 మంది పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు పరీక్ష జరుగుతుందని చెప్పారు. రెండు పరీక్షా కేంద్రాకలు లైజనింగ్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష కావడంతో ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ సదుపాయానికి అంతరాయం కలగకుండా చూడాలన్నారు. ఎపిపిఎస్‌సి అసిస్టెంట్ సెక్రటరీ మూర్తి, సెక్షన్ ఆఫీసర్ మల్లిఖార్జునరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శ్రీకర్, కలెక్టరేట్ ఏఓ దేవీప్రసాద్, వైద్యారోగ్య, పోలీసు, విద్యుత్ శాఖల అధికారులు, లైనింగ్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన బలోపేతమే ధ్యేయం



గరివిడి, అక్టోబర్ 20 ప్రభాతవార్త

చీపురుపల్లి నియోజకవర్గంలో జనసేన బలోపేతమే ధ్యేయంగా పురోగమిస్తామని ఆ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. చీపురుపల్లిలో జనసేన జెండా ఎగురువేస్తామని వారు పేర్కొన్నారు. జనసేన బలమేమిటో 2024 ఎన్నికల్లో చూపిస్తామని జనసేన నాయకులు జమ్ము ఆదినారాయణ, తుమ్మగుంట సూరినాయుడు, విసినిగిరి శ్రీను, అడ్డాల రామచంద్రరాజు స్పష్టం చేశారు. తుమ్మగుంట సూరినాయుడు, విసినిగిరి శ్రీను అడ్డాల రామచంద్రరాజు జనసేనలో చేరిన నేపథ్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ బూతులు మాట్లాడే వైకాపా నేతల జనసేన అదినేత పవన్‌కల్యాణ్‌ని విమర్శించేదా అన్నారు. మూఉ పెళ్ళిళ్ల చేసుకున్నారని పదే పదే విమర్శించే నాయకులకు పవన్ మీరు పెళ్లిళ్ల చేసుకోండయ్యా అంటే జనమంతా మూడు పెళ్ళిళ్ల చేసుకోవాలని సిఎంకి అర్థమైనట్లుందన్నారు. వైజాగ్‌లో పవన్ కల్యాణ్‌కి లబించిన ఆదరణ చూసి భయంతో వణికిపోయిన వైకాపానేతలు ఆయన్ని నిర్భందించే చర్యలకు పాల్పడటం దారుణమన్నారు. జగన్‌మోహన్ రెడ్డిని ప్రజలు తరిమికొట్టే రోజులు అసన్నమయ్యాయని జమ్ము, తుమ్మగుంట ఆరోపించారు. మూడు రాజదానులు వద్దు అమరావతి రాజదానే ముద్దు అన్నదే తమ అబిమతమన్నారు. విజ్ఞానం లేని బొత్స విద్యాశాఖమంత్రిగా కొనసాగడం దారుణమన్నారు. ఇప్పుడు జగన్ మంత్రివర్గంలో చేరి భజన చేస్తున్నా రని విమర్శించారు. అమరావతి రైతుల పాదయాత్రకు జనసేన సంఘీభావం తెలుపుతుం దన్నా రు. చీపురుపల్లి నియోజకవర్గంలో జనసైనిఉలు పాదయాత్రలో పాల్గొని వారికి అండగా నిలుస్తుందన్నారు. వైకాపాపై యుద్ధం ప్రారంభమైందన్నారు. జనసేనికులకు పార్టీ అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. కులాల విభజనతో వైకాపా పబ్బం గడుపక కుటీల ఆలోచనలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. బూతులు మంత్రాలు నగ్న వీడియోలు ప్రదర్శన నేతలు, అశ్లీల సంబాషణలు పలికే వైకాపా నేతలకు సిఎం జగన్ అండగా నిలవడం దారుణమన్నారు. జగన్ జైలు చరిత్ర ప్రజలకు అందరికీ తెలిసిందేనన్నారు.

## ఈ పంట నమోదు రైతులకు శ్రీరామరక్ష



బొండపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త

ఈ పంట నమోదు రైతులకు శ్రీరామరక్షలాగ కాపాడుతుందని జిల్లా వ్యవసాయశాఖ జె.డి. ఐ.టి.రామారావు పేర్కొన్నారు. మండలంలోని గరుడబిల్లి గ్రామంలో ఆర్.బి.కెలో గురువారం ఈ పంట నమోదు సామాజిక తనిఖీపై గ్రామ సభను రైతులతో నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు నుద్దేశించి మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతిపంటను కూడా ఈ క్రాప్ నమోదు ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇక్రాప్ చేసిన రైతులు అందరికోను అన్ని ఆర .బి.కెల్లో కూడా జాబితాలను ప్రదర్శించడం జరిగిందన్నారు. వాటి జాబితాలను ఆర్‌బికెల్లో రైతులకు అందుబాటులో ఉంచడంతో పాటు సామాజిక తనిఖీ గ్రామసభలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో అర్హత ఉన్న రైతులు పేర్లు లేకుండా వాటిని పరిశీలించి నమోదు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. దీని కోసమే గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇ పంట నమోదు వలన రైతులకు పంటలు బీమాతో పాటు పెట్టుబడి వ్యవసాయం, సున్నా వడ్డీ పంటలను అమ్ముకోవాలనుకునేనా నమోదు ఎంతో అవసరమన్నారు. గజపతినగరం ఎడిఎ కె.మహారాజన్, ఎ.ఒ పి.వి మల్లికార్జునరావు, వైఎస్సార్ సిపి జిల్లా నాయకులు బొద్దల చిన్నం నాయుడు, గ్రామసర్పంచ్ బొద్దల కృష్ణవేణి, ఎంపిటిసి పోలారి జోగమ్మ, ఎజిఇ సంతోష్‌కుమార్ పాల్గొన్నారు. శతశాతం ఇక్రాప్ నమోదు, ఇకెవైసి పూర్తి చేసిన ఆర్‌బికె వ్యవసాయ సహాయకులు అప్పలనాయుడుకు సన్మానించారు.

## చెరుకు అదారిత పరిశ్రమ ఏర్పాటుపై అవగాహన సదస్సు



శృంగవరపుకోట, అక్టోబర్ 20 ప్రభాతవార్త

ఎస్.కోట రైతు కల్లాలు వద్ద ఎస్.ఆర్.కె.కళ్యాణ మండపంలో కిల్లంపాలెం పంచాయతీ చెరుకు రైతులతో చెరుకు అదారిత పరిశ్రమ ఏర్పాటుపై జరిగిన అవగాహన సదస్సులో ఎమ్మెల్సీ రఘురాజు పాల్గొని ప్రసంగించారు. చెరుకు రైతులకు ఊతం అందించే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నదని, అందులో భాగంగానే వెలుగుశాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలకు చెందిన రైతుల గ్రూపులకు 90 నుండి 95శాతం సబ్సిడీ ఇచ్చి, ఐదు నుండి పది శాతం బ్యాంకు రుణం ఇవ్వడం ద్వారా చెరుకు రైతులకు మేలు చేసి ఉద్దేశ్యంతో బెల్లం తయారీ యూనిట్లు నెలకొల్పేందుకు సహాయం చేసి చెరుకు రైతులు నష్టపోకుండా ప్రభుత్వం ఆదుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ కళ్యాణ చక్రవర్తి, వెలుగు ఎస్.కోట ఏరియా కోఆర్డినేటర్ జయశ్రీ ఎంపిపి ఎస్.సోమేశ్వర రావు, కిల్తంపాలెం సుంకరి ఈశ్వరరావు, పెదఖండేపల్లి యాళ్ల రమణ, ఎంపిటిసి బోదల దేముడు, ఎంపిపి ఒంటి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## బ్లైండ్ స్కూల్ విద్యార్థులకు నిత్యావసరాలు పంపిణీ చేసిన విజయనగరం యూత్ ఫౌండేషన్



విజయనగరం (ప్రభాతవార్త)

స్థానిక ఆర్ అండ్ బి రైతు బజారు దగ్గర ఉన్న బ్లైండ్ హాస్టల్‌లో సారధి బ్లైండ్ వెల్ఫేర్ సొసైటీ వారు విజయనగరం యూత్ ఫౌండేషన్‌కు హ్యాండ్ సంస్థ మనోజ్ ద్వారా విద్యార్థులకు సానిటరీ నాప్కిన్స్, నిత్యవసర సరుకులు కోసం ఇబ్బంది పడుతున్నారని దాతలు సహకరించాలని అభ్యర్థించారు. వెంటనే స్పందించిన విజయనగరం యూత్ ఫౌండేషన్ దాతలను సంప్రదించగా స్పందించిన ప్రఫుల్ చందనాల, కువైట్‌లో నివసిస్తున్న రమేష్, మరి కొంత మంది దాతలు సమాయ సహకారాలతో వారికి 2 నెలలకు సంబంధించిన నిత్యవసర సరుకులు అందజేశారు. దీనితో విద్యార్థులు విజయనగరం యూత్ ఫౌండేషన్‌కి అభినందనలు తెలిపారు. అనంతరం దిశ రైట్స్ చంద్రిక దిశ యొక్క హక్కులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ ఇల్లామాష్, సంస్థ సభ్యులు అశోక్, సాయి, రాయల్ క్యాబ్స్ శరత్, వంశి, రాము, కళ్యాణ్, రాజ్‌కుమార్, విజయ్, వినయ్‌వర్మ, సాయి దిలీప్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సిటీ భూమి కబ్జా వ్యవహారంపై రెవిన్యూ అధికారుల సీరియస్

### భూమి పరిరక్షణకు చర్యలు -జేసీ ఆర్‌డిఓ ప్రత్యేక దృష్టి -కబ్జా వ్యవహారంపై జెడ్పి చైర్మన్ ఆరా

వార్త ప్రభావం



విజయనగరం కార్పొరేషన్ (ప్రభాతవార్త)

నగరంలోని ఎన్‌సిఎస్ థియేటర్ వెనుక పంచముఖ ఆంజనేయస్వామి గుడి ఎదురుగా హెల్త్‌సిటీ కోసం కేటాయించిన నాలుగున్నర ఎకరాల స్థలాన్ని పరిరక్షించేందుకు రెవిన్యూ విభా గం నడుం బిగించింది. ఈమేరకు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్‌డిఓ ఎం.వి. సూర్యకళ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ బంగార్రాజు రంగంలోకి దిగారు. ఆ భూమి ఆక్రమణకు గురికాకుండా చుట్టూ ప్రహారీ గోడ నిర్మించేం దుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 'కోట్లు విలువైన హెల్త్ సిటీ స్థలం కబ్జాకు యత్నం' అనే శీర్షికతో వార్తలో వచ్చిన వార్తపై జిల్లా రెవిన్యూ అధికారులు సీరియస్‌గా స్పందించారు. ఈ వార్త నగరంలో తీవ్ర సంచల నం సృష్టించింది. ఈ భూమికి సంబంధించిన సమగ్ర వివరాలను మండల తహశీల్దార్ బంగార్రాజును అడిగి జేసీ మయూర్ అశోక్, ఆర్‌డిఓ సూర్యకళ తెలుసుకున్నారు. అంతేకాకుండా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కూడా ఈ భూమి వ్యవహారంపై ఆరా తీసినట్లు తెలిసింది. ఈ భూమి చుట్టూ ప్రహారీ గోడ నిర్మించాలని ఏపీఐఐసీ అధికారులకు నివేదించారు. హెల్త్ సిటీ కోసం కేటాయించిన ఈ స్థలం చుట్టూ ప్రహారీ కట్టకపోవడం వల్ల కబ్జాదారుల కన్ను విలువైన భూమిపై పడింది. జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి 2022 జనవరి 12వ తేదీన నగరపాలక సంస్థ పరిధిలో సంతపేట సౌత్ వార్డు టిఎస్ నెం.145లో గల నాలుగు ఎకరాల 50 సెంటర్ల ప్రభుత్వ భూమిని ఏపీఐఐసీ శ్రీకాకుళం జోనల్ అధికారులకు హెల్త్ సిటీ నిమిత్తం అడ్వాన్స్‌డ్ పోజీషన్‌తో అప్పగించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఈ స్థలాన్ని అదే సంవత్సరం జనవరి 28వ తేదీన అలియనేషన్ ప్రతిపాదనను జిల్లా కలెక్టర్‌కు సమ ర్పించేందుకు వీలుగా నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానం కావాలని మండల తహశీల్దార్ కోరారు. ఆమేరకు ఫిబ్రవరి 5వ తేదీన మున్సిపల్ కార్పొరేషన్ ఆమోదానికి లోబడి మేయర్ మంజూరు చేసిన ముందస్తు ఆమోదం (రేటఫికేషన్) చేసేందుకు కార్పొరేష్ ముందు ఉంచారు. దీనికి సంబంధించి రిజల్యూషన్ నెం.111/2022 సంబంధిత అంశాన్ని ఏప్రిల్ 12వ తేదీన రేటఫికేషన్ చేస్తూ కౌన్సిల్ ఆమోదం పొందింది. దీనికి సంబంధించి నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసి) కూడా మున్సిపల్ కార్పొరేషన్ సమర్పించింది.

## 17వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



విజయనగరం (ప్రభాతవార్త)

నగరంలోని 17వ డివిజన్ తెలకల వీధి రామ మందిరం నుండి ప్రారంభమైన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలుతీరు, ప్రజాస్పందనను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి పథకాలు పొందలేని వివరాలను పరిష్కరించే దిశగా చొరవ చూపారు. ఈ సందర్భంగా ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పాలన అందించే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల అమలుకు పెద్దపీట వేశారన్నారు. సచివాలయాల ద్వారా అవినీతి రహితంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతున్నాయన్నారు. దీంతో ప్రజలలో అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. నగరంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆదేశాలు, సూచనలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయన్నారు. నగర సుందరీకరణకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనకు కృషి జరుగుతుందన్నారు. వైసీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు మాట్లాడుతూ ప్రతి ఇంట పథకాల పంటగా జగన్మోహన్‌రెడ్డి పాలన సాగుతుందన్నారు. అందువలన ఏ ఇంటికి వెళ్లినా ప్రజల నుండి ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లడంతో తమ ప్రాంతంలో అభిమానం వెల్లివిరిసిందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతీదేవి, జోనల్ ఇన్‌ఛార్జి బోడసింగి ఈశ్వరరావు, కాళ్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం వార్త 25 Glorious years

## నేడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం



విజయనగరం (ప్రభాతవార్త)

శత్రు దేశాల నుండి దేశాన్ని కాపాడే వీర జవానులు, దేశంలో శాంతిభద్రతలను రక్షించే పోలీసు బలగాలు దేశనాఇకి విస్తృతమైన సేవలందిస్తున్నాయి. 1959 అక్టోబర్ 21న హిమాలయాల్లోని ఆక్సాయ్‌చిన్ అనే ప్రాంతంలో గస్తీ తిరుగుతున్న 10 మంది సిఆర్‌పిఎఫ్ జనవానులన శత్రు దేశ సైనికులు హతమార్చారు. అప్పటి నుండి దేశ భద్రతకు ప్రాణ త్యాగాలు చేసిన పోలీస ఉవీరులను స్మరించుకొంటూ ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21న అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకొంటున్నాము. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పో తున్న పోలీసుల సంఖ్య ప్రతీ ఏడాది పెరుగుతూనే ఉంది. అయినప్పటికీ పోలీసులు విధి నిర్వహణలో రాజీ లేని పోరాటాలను జరిపి తీవ్రవాద చర్యలను ఎదిరించడంలోను, శాంతిభద్రతల పరిరక్షణలోను కీలకమైన పాత్రను పోషిస్తూనే ఉన్నారు. విజయనగరం జిల్లా పోలీసుశాఖలో ఇప్పటి వరకు శాంతి భద్రతల పరిరోణలో ఒకరు, తీవ్రవాద ప్రతీకార దాడులలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీసులు నేడు భౌతికంగా మన మధ్య లేకున్నా, పోలీసుశాఖకు వారు చేసిన సేవలు శ్లాఘనీయం.

### ముద్దా గాంధీ

ముద్దాడ గాంధీ 22.6.1962న విశాఖపట్నంలో జన్మించారు. ఆంధ్రా యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసారు. పోలీసుశాఖలో రిజర్వు సబ్ ఇన్‌స్పెక్టర్‌గా 1985లో ఉద్యోగంలో ప్రవేశించారు. అనంతరం ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం అనతి కాలంలోనే 1991లో సివిల్ విభాగానికి కన్వర్షన్‌గా బదిలీ చేసింది. గాంధీ విజయనగరం జిల్లా కొమరాడ పోలీసు స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించే సమయంలో కొమరాడ మండలం కొప్పడంగి అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున మావోయిస్టులు సమావేశమవుతున్నారన్న కీలక సమాచారాన్ని సేకరించి, ఉన్నతాధికారులకు అందించారు. వీరు అందించిన సమాచారంతో 8.8.1998న కూంబింగ్ ఆపరేషన్ చేపట్టిన పోలీసులు మావోయిస్టులు పోలీసు బృందాలపై కాల్పులు జరిపారు. ఆత్మ రక్షణ కోసం పోలీసులు జరిపిన కాల్పుల్లో మావోయిస్టు పార్టీ 9 మంది అగ్ర నాయకులను కోల్పోయింది. ఈ సంఘటన తరువాత మావోయిస్టులు ప్రతీకారం తీర్చుకొనేందుకు ముద్దాడ గాంధీని లక్ష్యంగా ఎంచుకొన్నారు. తరువాత కొద్ది కాలానికి గాంధీ సాలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. 28.9.2001న సాలూరు న్యాయ స్థానంలో ఒక కేసుకు సంబంధించి సాక్ష్యం చెప్పేందుకు వెళ్లిన గాంధీపై, ఆయన అంగరక్షకుడు కానిస్టేబుల్ సి.హెచ్.చిరంజీవిపైన అతి కిరాతకంగా కాల్పులు జరిపారు. మావోయిస్టుల దొంగ దెబ్బతో ఇన్‌స్పెక్టర్ ముద్దాడ గాంధీ, ఆయన అంగరక్షకుడు చిట్టిపంతులు చిరంజీవి సాలూరు న్యాయస్థానంలో ప్రాణాలు కోల్పోయారు. శాంతియుత సమాజ స్థాపన కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన ముద్దా గాంధీ త్యాగానికి మనం ఎన్నిసార్లు శ్రద్ధాంజలి ఘటించినా తక్కువే అవుతుంది.

### షేక్ ఇస్మాయిల్, ఎఆర్ కానిస్టేబుల్

పార్వతీపురంలో కీ.శే.లు షేక్ ఇస్మాయిల్ 1.1.1947న జన్మించారు. 8వ తరగతి వరకు చదువుకొని పోలీసుశాఖలో పని చేయాలనే మక్కువతో పోలీసు సెలక్షన్స్‌కు హాజరై 1966లో ఎఆర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం పొందారు. అనంతరం ఎంటి విభాగంలో సీనియర్ డ్రైవర్‌గా విధులు నిర్వహించారు. 2001 ఫిబ్రవరి 1న మావోయిస్టులు కురుపాం మండలం లోవలక్ష్మీపురం గ్రామ శివారుల్లో ఒక కానిస్టేబుల్‌ని గాయపర్చి, ఆతని వాహనాన్ని దగ్ధం చేశారు. ఈ సంఘటన జరిగిన తరువాత ఉన్నతాధికారుల ఆదేశాలతో సంఘటనా స్థలానికి పోలీసు బృందాన్ని తీసుకొని పోలీసు వాహనంలో బయలుదేరి వెళుతుండగా మావోయిస్టులు మాటు వేసి పోలీసు వాహనాన్ని పేల్చివేశారు. ఈ సంఘటనలో పోలీసు వాహనానికి డ్రైవర్‌గా ఉన్న షేక్ ఇస్మాయిల్‌తో పాటు 1993వ బ్యాచ్ కానిస్టేబుల్ బి.శ్రీరాములు కూడా తీవ్రంగా గాయపడి సంఘటనా స్థలంలోనే ఐరువురు మరణించారు.

### బి.శ్రీరాములు

విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం కొండదేవుపల్లి గ్రామానికి చెందిన శ్రీరాములు 1.7.1967న జన్మించారు. పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన శ్రీరాములు పోలీసుశాఖలో పని చేయాలనే ఆసక్తితో 1993లో నిర్వహించిన పోలీసు సెలక్షన్స్‌కు హాజరై సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు.2001 ఫిబ్రవరి 1న మావోయిస్టులు కురుపాం మండలం లోవలక్ష్మీపురం గ్రామ శివారుల్లో మావోయిస్టులు మందుపాతరను పేల్చి పోలీసు వాహనాన్ని ధ్వంసం చేశారు. ఈ సంఘటనలో పోలీసు బృందంలో సభ్యుడిగా ఉన్న బి.శ్రీరాములుతో పాటు వాహనానికి డ్రైవర్‌గా ఉన్న షేక్ ఇస్మాయిల్ తీవ్రంగా గాయపడి సంఘటనా స్థలంలోనే ఐరువురు మరణించారు.

### చిట్టి పంతుల చిరంజీవి

జిల్లాలోని ఎస్.కోట మండలం చామలపల్లి గ్రామానికి చెందిన చిట్టి పంతుల చిరంజీవి 24.2.1961న జన్మించారు. ఇంటర్మీడియట్ వరకు చదువుకున్న చిరంజీవి పోలీసుశాఖలో పని చేయాలనే సంకల్పంతో 1985లో నిర్వహించిన పోలీసు సెలక్షన్స్‌కు హాజరై సివిల్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం పొందారు. సాలూరు పట్టణ పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఇన్‌స్పెక్టర్ ముద్దాడ గాంధీ అంగరక్షకులుగా వ్యవహరించారు. 28.9.2001న సాలూరు న్యాయస్థానానికి ఒక కేసుకు సంబంధించిన సాక్ష్యం చెప్పేందుకు వెళ్లిన గాంధీతో పాటు ఆయన అంగరక్షకుడిగా వెళ్లిన చిరంజీవిపైన కూడా మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీనితో ముద్దాడ గాంధీ, ఆయనతో పాటు అంగరక్షకుడు చిట్టిపంతుల చిరంజీవి సాలూరు న్యాయస్థానంలోనే ప్రాణాలు కోల్పోయారు.

### ఎస్.సూర్యనారాయణ, సివిల్ కానిస్టేబుల్

జిల్లాలోని భోగాపురం మండలం గుడివాడ గ్రామానికి చెందిన సూర్య నారాయణ 2.7.1973న జన్మించారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన సూర్యనారాయణ పోలీసుశాఖలో ఉద్యోగం చేయాలనే సంకల్పంతో 1993లో నిర్వహించిన పోలీసు సెలక్షన్స్‌కు హాజరై సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. స్పెషల్ పార్టీ పోలీసులతో కలసి 2003 మే 30న మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లో సూర్యనారాయణ కూంబింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు మాటువేసి పెద్దింటిజోల గ్రామం వద్ద మందుపాతరను పేల్చిన సంఘటనలో సూర్యనారాయణ తీవ్రంగా గాయపడి 2003 మే 3న మరణించారు. శాంతియుత సమాజ స్థాపన కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన సూర్యనారాయణ త్యాగానికి మనం ఎన్నిసార్లు శ్రద్ధాంజలి ఘటించినా తక్కువే అవుతుంది. వారి త్యాగ నిరతిని ఎన్నడూ మరువలేము.

## లోక్ అదాలత్‌లో ఎక్కువ ఐపిసి కేసులు డిస్పోజ్ అయ్యేలా చర్యలు చేపట్టాలి

### మాసాంతర నేర సమీక్షా సమవేశంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక



విజయనగరం (ప్రభాతవార్త)

జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ ఎం.దీపిక గురువారం జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో ఎక్కువగా ఐపిసి కేసులు డిస్పోజ్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీసు స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలను కానిస్టేబుళ్లు దత్తత ఇచ్చి ఆయా గ్రామాల్లో తరచూ సందర్శించి గ్రామాల్లో ఏవిధమైన తగాదాలు జరుగుతున్నాయో ముందస్తుగా సమాచారం సేకరించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పాత వివాదాలు శాశ్వతంగా పరిష్కారం అయ్యేవిధంగా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ వారం మహిళా సంరక్షణ కార్యదర్శులతో విధిగా సంబంధిత పోలీసు అధికారులు సమావేశాలు నిర్వహించాలని, ప్రజలను చైతన్యపర్చేవిధంగా లోన్ యాప్‌లు, సైబరు నేరాలు, దిశ యాప్, పోక్సో చట్టం, మహిళల భద్రతకు రక్షణగా నిలిచే చట్టాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. మహిళా సంరక్షణ పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని, బైండోవర్ కేసుల్లో సెక్యూరిటీ బాండ్‌లను తప్పనిసరిగా తీసుకోవాలని, సకాలంలో వారు వాయిదాలకు హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎవరైనా వాయిదాలకు హాజరుకాకుంటే వారంట్లు జారీ అయ్యే విధంగా చూడాలన్నారు. రిఫర్ కేసుల్లో ఫిర్యాదుదారులకు నోటీసులు అమలు చేయాలని, కోర్టుల్లో ఫైనల్ రిపోర్ట్‌లను దాఖలు చేసి ఆర్‌సి నంబర్లు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. దర్యాప్తులో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను జిల్లా ఎస్పీ సమీక్షించి, దర్యాప్తు పెండింగ్‌లో ఉండేందుకు కారణాలను దర్యాప్తు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసుల్లో దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని అభియోగ పత్రాలను కోర్టుల్లో సకాలంలో దాఖలు చేయాలన్నారు. హిస్టరీ షీట్లు కలిగిన యువకులు, చురకైన వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. అసాంఘిక శక్తులు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు, సంఘటనల పట్ల ముందస్తు సమాచారం సేకరించే విధంగా ఎంఎస్‌పిల సేవలను వినియోగించుకోవాలన్నారు. గత మాసంలో నమోదై, దర్యాప్తులో ఉన్న కేసులను జిల్లా ఎస్పీ ఎం.దీపిక సమీక్షించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసేందుకు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### ప్రతిభ కనపర్చిన అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీ :

అక్టోబర్ మాసాంతంకుగాను ప్రతిభ కనబర్చిన వివిధ కేసులను చేధించడంలో విజయనగరం ఉత్సవాలు, శ్రీ పైడితల్లమ్మ పండగలో ట్రాఫిక్ విధులను సమర్థవంతంగా నిర్వహణ, మద్యం అక్రమ రవాణా అరికట్టడంలోను, గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా నియంత్రించిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. నెల్లిమర్ల ఎస్ఐ పి.నారాయణరావు, విజయనగరం 2వ పట్టణ పిఎస్ ఎఎస్ఐ వై.పైడితల్లి, కానిస్టేబుల్ ఆర్.నారాయణరావు, ట్రాఫిక్ ఎస్ఐ ఎల్.దామోదరరావు, కానిస్టేబుల్స్ వై.శంకరరావు, వై.అప్పారావు, ఎల్.శ్రీను, ఎస్.సింహాచలం, చీపురుపల్లి ఎస్ఐ ఎ.సన్యాసినాయుడు, కానిస్టేబుల్ ఎం.భానోజీరావు, ఆంధ్ర హెచ్‌సీ ఎం.మన్మదరావు, పెద మానాపురం కానిస్టేబుల్ ఎం.రమేష్, గజపతినగరం స్పెషల్ బ్రాంచ్ హెచ్‌సి బి.శ్రీనివాసరావులను జిల్లా ఎస్పీ ఎం.దీపిక అభినందించి ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. ఈ నేర సమీక్షా సమావేశంలో బొబ్బిలి డిఎస్పీ బి.మోహనరావు, ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు, ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, న్యాయ సలహాదారులు వై.పరశురాం, డిపిఓ ఎఓ వెంకట రమణ, సిఐలు జె.మురళి, బి.వెంకటరావు, సి.హెచ్.రుద్రశేఖర్, సి.హెచ్.లక్ష్మణరావు, ఎస్.కాంతారావు, విజయనాథ్, జి.సంజీవరావు, ఎం.నాగేశ్వరరావు, ఎస్.తిరుమలరావు, కె.రవికుమార్, సింహాద్రినాయుడు, ఎల్.అప్పలనాయుడు, టి.వి.తిరుపతిరావు, డిపిఓ పర్యవేక్షకులు ప్రభాకరరావు, కామేశ్వరరావు, వివిధ పోలీసు స్టేషన్లలో పని చేస్తున్న ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# సిఎంఆర్‌లో దివ్యాంగుల ప్రమిదల స్టాల్ ప్రారంభం

## -సమాజసేవలోనే మానవ జీవితం పరిపూర్ణం
## -సీఎంఆర్ వ్యవస్థాపకులు చందన మోహన్‌రావు

అల్లిపురం, అక్టోబర్ 20, ప్రభాతవార్త



సమాజ సేవలోనే మానవ జీవితానికి పరిపూర్ణత చేకూరుతుందని సీఎంఆర్ సంస్థల వ్యవస్థాపకులు చందన మోహన్ రావు అన్నారు. జగదాంబ సీఎంఆర్ షాపింగ్ మాల్‌లో గురువారం నగరానికి చెందిన సంపూర్ణ దివ్యాంగుల సంస్థ సభ్యులు తయారు చేసిన ప్రమిదల స్టాల్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహన్‌రావు మాట్లాడుతూ విభిన్న ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. సంపూర్ణ దివ్యాంగుల సంస్థ సభ్యులు తయారు చేసిన ప్రమిదలను గత 20ఏళ్ళుగా సీఎంఆర్‌లో విక్రయాలు జరపడం ఆనవాయితీగా వస్తుందన్నారు. సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ చేతుల మీదుగా ప్రతిఏటా సంపూర్ణ సంస్థ నిర్వాహకురాలు సత్య, ఇతర సభ్యులకు రూ.50వేల రూపాయలు విరాళంగా అందజేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్‌లో కూడా తమ సంస్థ తరుపున తగిన సహకారం అందిస్తామన్నారు. సంపూర్ణ సంస్థ సభ్యులు ఎంతో కష్టపడి అందంగా తయారు చేసిన ప్రమిదలను వినియోగదారులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయన్నారు. ఈ సందర్భంగా వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు కూడా జర్నలిస్టుల తరపున 10వేల రూపాయల మొత్తాన్ని సంపూర్ణ సంస్థ సభ్యులకు అందజేశారు. గత 20 సంవత్సరాలుగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. జర్నలిస్టుల తరుపున ప్రతీ ఏటా కొంత మొత్తం అందజేస్తున్నామన్నారు. సదరు సంస్థ సభ్యులు తయారుచేసిన ప్రమిదలను తాము కొనుగోలు చేస్తున్నట్టు శ్రీనుబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ మేనేజర్ ఆర్‌విఎస్‌వి ప్రసాద్ మాట్లాడుతూ సీఎంఆర్ సంస్థ చేపట్టిన సేవా కార్యక్రమాలు ఎంతోమంది మన్ననలు పొందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సంపూర్ణ సంస్థ సభ్యులు టి వల్లీదేవి, ప్రతి భాటియా, చల్లా మహాలక్ష్మి తదితరులు మావూరి వెంకటరమణకు ధన్యవాదాలు తెలిపారు.



# సోమలింగపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నబాబురాజు

యలమంచిలి, అక్టోబర్ 20, ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గం గురువారం ఉదయం 7గంటల నుంచి యలమంచిలి మండల సోమలింగపాలెం సచివాలయం తురంగలపాలెం గ్రామంలో యలమంచిలి శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమారవర్మ (తేజ) గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ళ పాలనలో వారి కుటుంబాలకు అందిన లబ్ధి గురించి వివరించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల ద్వారా సంతృప్తిగా ఉన్నామని తెలియజేశారు. గ్రామంలో కొంతమంది ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి యువ నాయకుడు తేజ చేతుల మీదుగా పూల మాలలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మాడుగులలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి, అనకాపల్లి ఎంపీ సత్యవతి

అనకాపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త



సచివాలయంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు, అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి పాల్గొన్నారు. 6.20 కోట్లు రూపాయలతో తారు నిర్మాణం మాడుగుల దేవి గుడి నుంచి వడ్డాది పాడేరు. ఆర్ బి రోడ్డు వరకు నిర్మాణం చేయనున్న తారు రోడ్డుకు 6.20 కోట్ల రూపాయల మంజూరు చేయగ ఎంపీ సత్యవతి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు శిలాఫలకం ఆవిష్కరించారు. గడప గడపకు వెళ్లి ఎంపీ, డిప్యూటీ సీఎం పారదర్శక పద్దతిలో వేస్తూ ప్రభుత్వం సేవలు ప్రజల ముంగిట్లోకి తెచ్చిన వైఎస్ జగన్‌పాలన విప్లవాత్మకమైన మార్పులు శ్రీకారం చుట్టిందని ప్రతి ప్రజాప్రతినిధి తన నియోజకవర్గంలో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అమలుపై ఆరా తీయడంతో పాటు ప్రజా సమస్యల క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించే విధంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాని నిర్వహిస్తున్నామని, ఎంపీ సత్యవతి అన్నారు అనంతరం ప్రజా ప్రతినిధులు ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ వెంటనే పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్నారు.





**అడుగడుగున బ్రహ్మరథం :**

గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఎంపీ, డిప్యూటీ సీఎం పర్యటనలో మహిళలు ఎదురెళ్ళి హారతలు పట్టారు. వారు ప్రజలను అడుగగా ప్రజలు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సర్కార్ చేసిన మేలు గతంలో ఏ ప్రభుత్వం చేయలేదని తాతలు, అక్కా చెల్లెలు, అన్నదమ్ములు, అంద రూ ముక్తకంఠంతో ఆనందంగా చెప్పారు. అనంతరం అధికా రులతో కలిసి వెళుతున్న సమయంలో సమస్యల గుర్తించి వాటికి అక్కడే పరిష్కారం చెప్పడంతో పాటు అర్హత ఉండి పథకం అందుకోలేని వారికి అప్పటికప్పుడే మంజూరు చేయిస్తు ఒడంతో జనం హర్షం వ్యక్తం చేశారు.

# సుశీల చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

## మేయర్, వుడా చైర్‌పర్సన్ ప్రశంసలు

అల్లిపురం, అక్టోబర్ 20, ప్రభాతవార్త



సేవారంగంలో సుశీల చారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, వుడా చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల అన్నారు. గడచిన ఐదేళ్ళుగా విశాఖ నగరంలో సుశీల చారిటబుల్ ట్రస్ట్ పలు సేవా కార్యక్రమాలు చేపట్టాయని పేర్కొన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన చారిటబుల్ ట్రస్ట్ 5వ వార్షికోత్సవ వేడుకల్లో వీరిద్దరూ పాల్గొన్నారు. చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు శీలా పనితీరును అభినందించారు. పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ వృద్ధులకు దుస్తులు అనాధలకు భోజనాలు అందించడం వంటి కార్యక్రమాలు అందరికీ ఆదర్శప్రాయమని అభిప్రాయపడ్డారు.

# 22న స్వర కళానిధి చిత్ర గీతాలు

## పోస్టర్ విడుదల చేసిన మేయర్

అల్లిపురం, అక్టోబర్ 20, ప్రభాతవార్త



స్వర్ణ కళానిధి సాంస్కృతిక సినీ సంగీత సేవాసంస్థ ఆధ్వర్యంలో ఈనెల 22న మంచుకురిస్తే వేళలో శీర్షిక సినీ సంగీత విభావరి జయప్రదం కావాలని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి కోరారు. గురువారం పెదగదిలిలో గల మేయర్ క్యాంపు కార్యాలయంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వర్ణ కళానిధి అద్యక్షుడు రైల్వే ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 22న సాయంత్రం 6 గంటలకు డాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరగనున్న సినీ సంగీత విభావరిలో ప్రముఖ గాయినీ గాయకులు పలు చిత్రగీతాలు ఆలపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు, గాయకులు విశ్వనాథ ఫణింద్రలు తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తిని రగిలించే చదువే నీ ఆయుధం

## వేడుకగా ప్రీమియర్ షో ప్రదర్శన

అల్లిపురం, అక్టోబర్ 20, ప్రభాతవార్త



మనిషి మనుగడకు చదువు చుక్కాని వంటిదని చదువే నీ ఆయుధం చిత్రం నిరూపించింది. ఇప్పటికే సమాజంలో అనేకమంది చదువుకు దూరంగా ఉన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో చదువు అందని ద్రాక్షగా ఉందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఇదే ఇతివృత్తాన్ని కథ బాగా తీసుకొని నిలిచిన చిత్రమే చదువే నీ ఆయుధం, శ్రీ దత్తాత్రేయ ఎంటర్ ప్రైజెస్ బ్యానర్‌పై టూటుకుర్తి త్రినాధరావు, కథా, మాటలు స్క్రీన్ ప్లే దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి నిర్మాత సొన్నాతిరామ నరసింహాలు చదువే నీ ఆయుధం.. చేరుకో గమ్యం చిత్ర డిఓపి ప్రీమియర్ షో గురువారం డాబాగార్డెన్స్‌లో అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ప్రదర్శించారు. ఏజెన్సీ ఏరియాలో మద్యానికి బానిసైన ఓ వ్యక్తి బిడ్డడ్ని భార్యని ఇంటిని కూడా పట్టించుకోకుండా తాగుడే ధ్యేయంగా ఉంటాడు భార్య ఇంట్లో లేని సమయంలో బిడ్డని పట్నం పెద్ద చదువు చదివిస్తానని పట్టుకెళ్లి ఓ వ్యక్తికి ఇంటి పనోడిగా విక్రయిస్తాడు అనంతరం విడిపించుకుంటుంది. ఆ తర్వాత ఆ ఏజెన్సీ యువకుడు అంతరిక్షానికి సంబందిన సైన్స్ టెక్నాలజీస్ బాధ్యతల్ని నిర్వర్తించే యుఎస్ ప్రభుత్వ సంస్థ నాసాకు ఎంపికవుతాడు, ఉన్నత శిఖరాలను చేరుకొని తన పుట్టిన ఏజెన్సీ ప్రాంతానికి గర్వకారణంగా నిలువడంతో చిత్రం ముగుస్తుంది. ఈ చిత్రంలో తండ్రిగా రవినాగ్, తల్లిగా శ్రావణసంధ్య, విలన్‌గా నాగరాజు, ఇతర తారాగణంలో ఉమాశంకర్, దీపాగుప్తీ, రమా కదిరి నటించారు. సాంకేతి వర్గం బోలే శావలి బొల్లా విజయ్ సంగీతం డిఓపీ తిరుమల రొడ్రీ గజ ఎడిటర్ శ్రీధర్ పట్నాయక్, అసోసియేట్ డైరెక్టర్స్ రవి వెంకటకృష్ణ కిరణ్, ప్రసాద్, ఏటూరి సినిమాలో చక్కని నైపుణ్యాన్ని ప్రదర్శించార. సినీ దర్శకులు రాఖేష్‌రెడ్డి, రమేష్, సినీ హీరో దర్శక నిర్మాత, ఆర్ యాదకుమార్, విశాఖ సంగీత కళాకారుల ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడ్ని ఘనంగా సత్కరించిన పంచాయతీరాజ్ (జేఏసి) సభ్యులు

మాడుగుల, అక్టోబర్ 20,ప్రభాతవార్త



ఉపముఖ్యమంత్రి పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడుని మాడుగులలోని మండలపరిషత్ కార్యాల యంలో గురువారం పంచాయితీరాజ్ (జేఏసి) సభ్యులు ఘనంగా సత్కరించారు. శాఖపరమైన పలు సమస్యలను మంత్రి ముత్యాలనాయుడు బాధ్యతలు చేపట్టిన తరువాత త్వరితగతిన పరిష్కరించారని, స్టేట్ జేఏసి ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా ప్రెసిడెంట్ టి రమణ, జగదీష్‌బాబు, పలువురు సభ్యులు, సచివాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు.

# అన్నదానమే మహాదానమని ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ వెల్లడి

కె కోటపాడు, అక్టోబర్ 20, ప్రభాతవార్త



అన్నదానమే మహాదానమని కె.కోటపాడు ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ అన్నారు. గురువారం స్థానిక శ్రీ షిరిడి సాయి ఆలయంలో ప్రతి గురువారం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఈ వారం స్థానిక ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ పాల్గొని, వారి చేతుల మీదుగా పేదలకు బాబా ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంకు కుబిరెడ్డి సన్నిబాబు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా పేద వృద్ధ మహిలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ రెడ్డి జగన్మోహన్‌తో పాటుగా లంకవానిపాలెం సర్పంచ్ వేలపు దొరబాబు, వైఎస్సార్సీపీ మండల యూత్ ప్రెసిడెంట్ గోర్రుపోటు వెంకట్రావు, కె.కోటపాడు ఫ్యాషన్ టెక్నాలజీ అధినేత నగిరెడ్డి శ్రీనివాసరావు, శ్రీ షిరిడిసాయి ఆలయ కమిటీ అధ్యక్షులు వేగి రామారావు, సెక్రటరీ యాళ్ళ సాయి, మహిళా సేవకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో సహస్ర తులసి పూజ



అల్లిపురం, అక్టోబర్ 20, ప్రభాతవార్త

బురుజుపేటలో వేంచేసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రతి గురువారం నిర్వహించు సహస్ర తులసి పూజ గురువారం ఉదయం 8 గంటలకు నిర్వహించబడింది. ఈ పూజలో ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజ రుసుము రూ.1500 ఈ ప్రత్యేక పూజను పరోక్ష పద్ధతిలో చేసుకొనుటకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తరోడ్డు అకౌంట్ నెంబర్ 060810011006691, ఐఎఫ్ఎస్ కోడ్ యుబిఐఎన్ఓ 806081లో చెల్లించవచ్చునని దేవాలయ కార్యనిర్వాహణాధికారిణి కె శిరీష ఒక ప్రకటనలో తెలిపారు.


బ్యాంక్ ఆఫ్ బరోడా

Bank of Baroda

యంవిపి కాలనీ బ్రాంచ్, డి.నెం.1-68-1, ప్లాటు నెం.86, సెక్టార్-2, ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్నం-530017.
మొబైల్: 79955 65147; ఫోన్: 0891-2530002, 2711825.

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

**ఋణగ్రహీతలు:** 1) శ్రీ మూగి మోహన కుమార్ (ఋణగ్రహీత), తండ్రి: మూగి సత్యనారాయణ, డి.నెం.9-61/2, "వసంత్ విహార్", ఫ్లాట్ నెం.507, డి.బ్లాక్, కొమ్మాది, మధురవాడ, జివిఎంసి పరిధి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530048. 2) శ్రీ మూగి కృష్ణారావు (సహ-ఋణగ్రహీత), తండ్రి: మూగి సత్యనారాయణ, డి.నెం.9-61/2, "వసంత్ విహార్", ఫ్లాట్ నెం.507, డి.బ్లాక్, కొమ్మాది, మధురవాడ, జివిఎంసి పరిధి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530048. **హామీదారు:** శ్రీ మూగి సత్యనారాయణ, తండ్రి: శ్రీ మూగి శివనారాయణ, డి.నెం.9-61/2, "వసంత్ విహార్", ఫ్లాట్ నెం.507, డి.బ్లాక్, కొమ్మాది, మధురవాడ, జివిఎంసి పరిధి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530048.

**విషయము:** బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎంవిపి కాలనీ బ్రాంచి, విశాఖపట్నం, మీకు మంజూరు చేసిన ఆర్థిక సహాయం - (హౌసింగ్ లోన్ అకౌంట్ నెం.26170600019524; హౌసింగ్ టాప్ అప్‌లోన్ అకౌంట్ నెం.26170600021641; పర్సనల్ లోన్ అకౌంట్ నెం.26170600022095) యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.11-10-2022**న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.04-07-2022** నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం **తేది.12-06-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.29,71,995.11 పై.** (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఒక వేల తొమ్మిది వందల తొంభై అయిదు రూపాయల పదకొండు పైసలు మాత్రమే) + **తేది: 13-06-2022** నుండి వడ్డీ మరియు **రూ.68,100/-** ఈ రోజు వరకు చెల్లించినది తీసివేయబడును మరియు ఏవైన ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తులు వివరములు:**

ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం-530048, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మధురవాడ, కొమ్మాది, సర్వే నెం.19/1 & 19/2లోని "వసంత్‌విహార్", డి-బ్లాకు, అయిదవ అంతస్తులో డోర్ నెం.9-61/2తో గల ఫ్లాట్ నెం.507. **ఫ్లాట్‌కు హద్దులు: ఉత్తరం:** వెడల్పు కారిడార్, **తూర్పు:** ఓపెన్ స్పేస్, **దక్షిణం:** ఫ్లాట్ నెం.508, **పడమర:** ఫ్లాట్ నెం.506. **అపార్ట్‌మెంట్‌కు హద్దులు: ఉత్తరం:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **తూర్పు:** శ్రీమతి రఘుపాత్రుని సరోజిని గారి భూమి, **దక్షిణం:** సర్వే నెం.19/4లోని భూమి, **పడమర:** గెడ్డ.

తేది : 20-10-2022
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా



బ్యాంక్ ఆఫ్ బరోడా

Bank of Baroda

యంవిపి కాలనీ బ్రాంచ్, డి.నెం.1-68-1, ప్లాటు నెం.86, సెక్టార్-2, ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్నం-530017.
మొబైల్: 79955 65147; ఫోన్: 0891-2530002, 2711825.

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

**ఋణగ్రహీతలు:** శ్రీ డబ్బీరు వెంకటేశ్వరరావు తండ్రి: డి.గజపతిరావు, డి.నెం.57-4-41, దుర్గానగర్, కంచరపాలెం, విశాఖపట్నం-530 008. **హామీదారులు:** 1). శ్రీమతి డబ్బీరు దేవిక భర్త: డి.వెంకటేశ్వరరావు, డి.నెం.57-4-41, దుర్గా నగర్, కంచరపాలెం, విశాఖపట్నం-530 008. 2) శ్రీ దొడ్డి వెంకట భాస్కరరావు, తండ్రి: డి.ఆదినారాయణ, డి.నెం.38-33-34/4, 2 ఎఫ్-1, ఆంధ్రకేసరి నగర్, మర్రిపాలెం, విశాఖపట్నం

**విషయము:** బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎంవిపి కాలనీ బ్రాంచి, విశాఖపట్నం, మీకు మంజూరు చేసిన ఆర్థిక సహాయం - (హౌసింగ్ లోన్:26170600023023) యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా మీకు తిరుగురసీదులతో **తేది: 27-07-2022తో** కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.31-05-2022** నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం **తేది.05-05-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.25,69,466.04పై.** (అక్షరాల ఇరవై అయిదు లక్షల అరవై తొమ్మిది వేల నాలుగు వందల అరవై ఆరు రూపాయిల నాలుగు పైసలు మాత్రమే) + **తేది: 06-05-2022** నుండి వడ్డీ మరియు ఏవైన ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తులు వివరములు:**

విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ,విశాఖపట్నం విశాఖపట్నం జాయింట్ సబ్ రిజిస్ట్రార్, కంచరపాలెం గ్రామం, దుర్గానగర్ ఏరియా పట్టా నెం.16, పాత సర్వే నెం.30 మరియు కొత్త సర్వేనెం.13/1 (విశాఖపట్నం (అర్బన్) తహసీల్దార్ ఎస్.ఆర్.నెం.403/2012/ఎటి/ తేది: 23-05-2012 ఎండోర్స్‌మెంట్ సర్టిఫికెట్ ప్రకారం)లోని 108.75 చ॥గ॥లు లేదా 90.915 చ॥మీ॥లలో 1/3 వంతు 36.25 చ॥గ॥లు లేదా 30.309 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటా మరియు 12 చ॥గ॥లలో 1/3వ వంతు 4 చ॥గ॥లు లేదా 3.344 చ॥మీ॥లు అవిభాజ్య మరియు అనిర్దేశపు ఉమ్మడి రాస్తా, మొత్తం 120.75 చ॥గ॥ల 1/3 వంతు 40.25 చ॥గ॥లు లేదా 33.654 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ఆర్.సి.సి భవనంలో 1035 చ॥అ॥ల పరిధిలో డి.నెం.57-4-37, అసెస్‌మెంట్ నెం. 66820, నీటి పన్ను అసెస్‌మెంట్ నెం.14565, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం‌లు.104612 & 104613తో గల మొదటి అంతస్తు యావత్తు. **హద్దులు: తూర్పు:** పల్ల అక్కులు గారి ఆస్తి, **దక్షిణం:** శ్రీ అదారి సత్యరావు గారి ఆస్తి, **పడమర:** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** సమందు భద్రకమ్మ గారి ఆస్తి తరువాత 87×2.6 అ॥లు వెడల్పు ఉమ్మడి రాస్తా. **కొలతలు: తూర్పు:** 11".3' అ॥లు లేదా 03.42 మీ॥లు, **దక్షిణం:** 87".0' అ॥లు లేదా 26.51 మీ॥లు, **పడమర:** 11".3' అ॥లు లేదా 03.42 మీ॥లు, **ఉత్తరం:** 87".0' అ॥లు లేదా 26.51 మీ॥లు.

తేది : 20-10-2022
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా


# ఎస్‌జీఎఫ్ మండల స్థాయి స్కూల్ క్రీడల పోటీలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం బూడి

అనకాపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త

మాడుగులలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎస్‌జీఎఫ్ మండల స్థాయి స్కూల్ క్రీడల పోటీలు రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని తద్వారా అన్నివిధాల వారి శారీరక మానసిక పెరుగుదలకు తోడ్పడతాయని, క్రీడల ద్వారా జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకోవాలని విద్యార్థులకు సూచన చేశారు. 9 రకాల అండర్-14, 17 బాల బాలికల ఆటలు పోటీలను మండల స్థాయిలో నిర్వహిస్తున్నామని పిటి టీచర్ డిఎన్ మూర్తి అన్నారు.










# అయ్యప్ప దీక్షా స్వాములకు అన్నప్రసాద వితరణ చేసిన కె కె రాజు

అల్లిపురం, అక్టోబర్ 20, ప్రభాతవార్త

యెరిమేలి అయ్యప్ప అన్నసమారాధన సేవా ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం ఎన్‌హెచ్-16, పోర్టు గోల్డన్ జూబ్లీ ఆస్పత్రి ఎదురుగా అయ్యప్ప దీక్షా స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు చేతుల మీదుగా చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్య క్రమంలో కెకె రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివా సరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్, 45వ వార్డు అధ్యక్షులు పైడి రమణ, గంట్ల శ్రీనుబాబు, మాస్టర్ దేముడుబాబు, హీబీబ్, బాబు రావు, నాయుడు, యెరిమేలి అయ్యప్ప అన్నసమారాధన సేవా ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.











## సీసీ రోడ్డు పనులు



**జి.మాడుగుల, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

అల్లూరి సీత రామరాజు జిల్లా జి.మాడుగుల మేజర్ పంచాయితీ లోసెక్కరాయ్ గ్రామంలో సర్పంచ్ కిముడు రాంబాబు ఆధ్వరంలో సీసీ రోడ్డు పనులకు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. అలాగే సీసీ రోడ్ అంచనా విలువ 19లక్షలు 330మీటర్లు అలాగే ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్‌పర్సన్ ఎం. గాయిత్రీ స్థానిక ఎంపీటీసీ ఎం.విజయకుమారి ఏపీ టిప్ రాష్ట్ర కార్యదర్శి ఎం. మత్యరాజు ఎఎంసి ట్రేడర్ ఆడప బాబురావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పర్యాటకాన్ని వ్యాపార ధృక్పధంతో చూడొద్దు : డిఎల్‌పిఓ పిఎస్ కుమార్

**అరకులోయ అక్టోబర్ 20 ప్రభాతవార్త**



పర్యాటకాన్ని వ్యాపార దృక్పధంతో చూడొద్దని, పర్యాటకుల వలన పర్యావరణానికి, స్థానిక ప్రజల జీవనానికి ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు తగుచర్యలు చేపట్టాలని పాడేరు డివిజనల్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో టూరిజం, పారిశుధ్య నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఎల్.పి.ఓ మాట్లాడుతూ రిసార్టులు, టెంట్ల నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు పొందాలని, రిసార్ట్‌లు, టెంట్లలోనికి ప్లాస్టిక్ ఉత్పత్తులు, మద్యం సీసాలతో పర్యాటకులను అనుమతించరాదని, సౌండ్ బాక్సుల ద్వారా శబ్ద కాలుష్యం చేయకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. రెవిన్యూ, పంచాయతీరాజ్, పోలీస్ శాఖలు సంయుక్తంగా పనిచేయాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, రోడ్ల మీద చెత్త వేసేవారికి జరిమానాలు విధించాలని, ప్లాస్టిక్ నిషేధాన్ని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేముడుబాబు మాట్లాడుతూ పర్యాటకులకు ఏవిధమైన అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని, గంజాయి రవాణా నియంత్రించేందుకు, ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ శాఖకు సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది సహకరించాలని కోరారు. తహశీల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో టెంట్‌లు వేయరాదని, రిసార్టులు, టెంట్లలో రిజిష్టర్లు నిర్వహించాలని సూచించారు. ఎంపీడీఓ వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీల తీర్మానం మేరకు టెంట్ల నిర్వాకుల నుండి రుసుములు వసూలు చేయాలని, పారిశుధ్య లోపం లేకుండా పర్యాటక ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సబ్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ పలు సూచనలు చేశారు. ఎంపీపీ ఉషారాణి, పెదలబుడు సర్పంచ్ పెట్టేలి దాసుబాబు,పద్మాపురం సర్పంచ్ సుస్మిత, కొత్తభల్లుగూడ, మాడగడ సుంకరమెట్ట సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, మహిళా పోలీస్‌లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## బోయాలను ఎస్టీలో చేరిస్తే గిరిజనులు తీవ్రంగా నష్టపోతారు : దారెల సర్పంచ్

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 20 ప్రభాతవార్త**



వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం బోయవాల్మీకిలను బెంతు ఒరియలను ఎస్టీలో చేర్చు అంశంపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శామ్యూల్ ఆనంద్ సభ్యుడిగా కమిషన్ ఏర్పాటును ఖండిస్తున్నామని దారెల సర్పంచ్ పాండు రంగస్వామి అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాండు రంగస్వామి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించాలని బోయలను ఎస్టీ జాబితాలో చేరిస్తే గిరిజనులు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గిరిజను ప్రాంతంలో ఉన్న కొండ కుమ్మరులను ఎస్టీ జాబితాలో చేర్పించాలని ప్రజలలో విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రభుత్వ తీరు ఉందని దీనిపై అధికార వైసీపీ ప్రభుత్వం స్పందించాలని బొయాలను ఎస్టీలో చేర్పించే ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని లేదంటే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజా తిరుగుబాటు తప్పదని వైసీపీ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే జీవో నెం.3పై కనీసం రివ్యూ పిటిషన్ దాఖలు చైయలేకపోయిందని బోయాలను ఎస్టీలో చేరిస్తే 3 నెలలో నివేదిక ఇవ్వాలని వేసిన జీఓ నెం.52ను తక్షణమే రద్దుకు అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు డిమాండ్ చేయాలని దారెల సర్పంచ్ పాంగీ పాండు రంగస్వామి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట బుద్రలోలిత్ సొమ్రా సింగోటి తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటులో పశువుల మృతి

**ముంచంగిపుట్టు, అక్టోబర్20 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలంలో బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పిడుగుపాటుతో 3 పశువులు మృత్యువాత పడ్డాయి. దీనికి సంబంధించిన బాధిత రైతులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండలంలోని బాబుసాల పంచాయితీ, బాబుసాల గ్రామానికి చెందిన కొందరు పశువుల కాపరులు పశువులను మేత కోసం సమీప అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. ఇంతలో సాయంత్రం సమయంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయి మెరుపులతో కూడిన భారీ వర్షంతో పాటు పిడుగులు పడ్డాయి. దీంతో పశువులు మంద ఒక్కసారిగా చెల్లాచెదురుగా అయ్యి సమీప గ్రామానికి పరుగులు తీశాయి. అదే సమయంలో బైరాగి విజయ్ కుమార్ అనే గిరిజన రైతుకు చెందిన రెండు పశువులు, కిల్లో మాణిక్యంకు చెందిన ఒక పశువు పిడుగుపాటు ఘటనతో మృత్యువాత పడ్డాయి. మిగతా పశువులు గ్రామానికి చేరుకున్నాయి. పశువులు రాకపోవడం గమనించిన బాధిత రైతులు గురువారం ఉదయం అటవీ ప్రాంతానికి చేరుకుని పరిశీలించగా మూడు పశువులు మృతువాత చెందినట్లు రైతులు గుర్తించారు. ఈ సందర్భంగా పశువులు కోల్పోయిన బాధిత యజమానులు గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తమకు జీవనాధారమైన పశువులు మృత్యువాత పడడంతో ఆర్థికంగా దెబ్బ తిన్నామని, అధికారులు స్పందించి ప్రభుత్వం తరుపున తమకు నష్టపరిహారం అందజేయాలని కోరారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటలు ప్రారంభం

**నక్కపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త**



ప్రభుత్వం వారి ఆదేశాలు ప్రకారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నక్కపల్లి క్రీడా మైదానం నందు మండలస్థాయి కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ సెలెక్షన్స్ శుక్రవారం ఉదయం ప్రారంభం కానున్నట్లు మండల సమన్వయకర్త, పి.డి. కుందూరు రాజు తెలియజేశారు. అండర్-14, అండర్-17 విభాగాలలో బాలబాలికలకు ఈ ఎంపికలు జరుగుతాయని, ఈ పోటీలలో ఎంపిక చేసిన క్రీడాజట్టు నియోజకవర్గ స్థాయి క్రీడలలో పాల్గొంటాయని పి.డి.రాజు తెలియజేశారు. హెచ్ఎం రాణి లలిత అధ్యక్షతన పి.డి. కుందూరు రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సమావేశంలో వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, కుందూరు రాజు, దేముళ్ళు, రాంకుమార్, చిరంజీవి, శ్యామ్, నారాయణమ్మ, శ్రీదేవి, శశి తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సలెన్స్ అవార్డ్స్ విన్నర్ కోడాచిన్నాలమ్మ

**పాడేరు, అక్టోబర్20,ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి సంవత్సరం వివిధ సేవా రంగాలలో విశిష్ట కృషి చేసిన ప్రముఖులకు భారతి సిమెంట్, సాక్షి మీడియా గ్రూప్ ద్వారా సాక్షి ఎక్సలెన్స్ అవార్డ్స్ విన్నర్స్‌కు సంస్థ ద్వారా అవార్డ్స్ అందజేస్తుంది. 2021 సంవత్సరంలో ఎంపిక కాబడిన విన్నర్లలో అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం, కిముడుపల్లి గ్రామానికి చెందిన కోడ చిన్నాలమ్మ (75) ఆదివాసీ రైతు ఎంపిక కావడం సంతోషించదగ్గ విషయం. కోడచిన్నాలమ్మ ఆదివాసీ వృద్ధురాలు. తన స్వంత నిధులు 20లక్షలు వెచ్చించి తన గ్రామానికి రైతుల కోసం చెక్ డ్యామ్ నిర్మించి ఆదర్శంగా నిలిచారు. గతంలో పలుమార్లు ప్రభుత్వం దృష్టికి అర్జీలు ఇచ్చిన సమస్య పరిష్కారం కాలేదు. వ్యవసాయం మీద మక్కువతో సంవత్సరాలుగా బీడు బడిన తన భూమితో పాటుగా మిగతా రైతుల భూములకు సాగులోకి తీసుకొని రావాలనే బలమైన సకల్పంతో పట్టుదలతో ఎంత వ్యయం ప్రయాసలకు ఒర్చుకొని రైతుల కోసం తన స్వంత నిధులతో చెక్ డ్యామ్ నిర్మించారు. చిన్నాలమ్మ సంకల్పాన్ని, కృషిని, పట్టుదలకు, సామాజిక సేవా దృక్పథాన్ని గుర్తించిన సాక్షి మీడియా యాజమాన్యం ఈ సంవత్సరం సాక్షి ఎక్సలెన్స్ అవార్డ్స్ విన్నర్లలో ఒకరిగా ఆదివాసీ రైతు కోడ చిన్నాలమ్మ తన పట్ల కష్టాన్ని గుర్తించి అవార్డుకు ఎంపిక చేయడం ఎంతో గౌరవంగా ఉందని కుటుంబ సభ్యులు కోడ వరహాసంతం, కోడ సింహాద్రి, కాంతమ్మ, సుహాసిని, సత్యలమ్మ, లక్ష్మి, గ్రామస్తులు కిముడు శివలింగం నాయుడు, బోడసెట్టి రాంబాబు నాయుడు,కోడ శివన్న దొర, కటారి బంగారు నాయుడు, శ్రీను, గుంట సన్యాసి నాయుడు కోడ రామకృష్ణ బోడసెట్టి విశ్వనాధం నాయుడు పాత్రికేయులకు తెలియ జేశారు.

## కుమడలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర పర్యటన

**జిల్లా వైద్యాధికారులతో పెరాలసిస్ బాధితుల ఇళ్లకు వెళ్లి పరామర్శ -ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి జిల్లా ఆస్పత్రికి బాధితులను తీసుకొచ్చి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి -సదరన్ క్యాంపు ద్వారా సర్టిఫికెట్లు ఇప్పించి వైఎస్సార్ పెన్షన్ కానుక మంజూరు చేస్తామని వెల్లడించిన సుభద్ర -క్రమం తప్పకుండా మందులు వాడకపోవడం వల్లే సమస్య పెద్దదైందన్న జెడ్పీ చైర్పర్సన్**

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 20 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలం మారుమూల గ్రామం కుమడాలో పక్షవాతంతో ఇప్పటివరకు 8 మంది మృతి చెందారన్న అన్న వార్త విన్న వెంటనే జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర హుటాహుటిన ఆ గ్రామంలో పర్యటించారు. జిల్లా వైద్యాధికారి లీలా ప్రసాద్, ఇతర వైద్యాధికారులను వెంటబెట్టుకొని ఆ గ్రామంలో పక్షవాతానికి గురైన బాధితులు ఇళ్లకు వెళ్ళి గురువారం పరామర్శించారు. ఏయే వయసు వాళ్లకు పక్షవాతం వస్తుంది? ఎలాంటి సమయంలో వచ్చింది? అన్న విషయాలన్నింటి పైనా నేరుగా బాధితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుభద్రలి మీడియాతో మాట్లాడుతూ పక్షవాతం అనేది ఈ గ్రామంలో ఇప్పటికీ ఇప్పుడు ఉత్పన్నమైంది కాదని, చాలా కాలం నుంచి ఇక్కడ గ్రామస్తులు ఎదుర్కొంటున్నారని ఆ విషయం డాక్టర్ ద్వారా తనకు తెలిసిందని తెలిపారు. మందులు క్రమం తప్పకుండా వాడకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని సుభద్ర అన్నారు. ప్రస్తుత పరిస్థితులు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ గ్రామంలో పక్షవాతానికి గురైన వారిలో 40 ఏళ్ల పైబడిన వాళ్ళందరూ ఉన్నారని అందులో 40 ఏళ్లు పైబడిన వాళ్ళిద్దరూ, మిగతా వాళ్లంతా 58 నుంచి 60 ఏళ్ల పైబడిన వాళ్లే ఉన్నారని స్పష్టం చేశారు. ఒకరు మాత్రం 23 ఏళ్ల అమ్మాయి ఉందని ఆమె పక్షవాతానికి గురికావడానికి కారణాలను డాక్టర్లు అధ్యయనం చేస్తున్నారని వెల్లడించారు. ఈ గ్రామంలో పక్షవాతానికి గురైనటువంటి బాధితులను మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక డ్రైవర్ నిర్వహిస్తున్నట్లు వారికి ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్లి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సుభద్రలి వెల్లడించారు. జిల్లా ఆస్పత్రి పాడేరులో వీరికి వైద్యం అందించిన తర్వాత తదుపరి అవసరమనుకుంటే విశాఖ కేజీహెచ్ తరలిస్తామని జెడ్పీ చైర్‌పర్సన్ వెల్లడించారు. వీరందరికీ కూడా సదరన్ సర్టిఫికెట్లు చేయించి వైఎస్సార్ పెన్షన్ కానుక కింద ప్రతి ఒక్కరికీ పెన్షన్ సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తామని సుభద్రలి వెల్లడించారు. పత్రికల్లోనూ, సోషల్ మీడియాలోనూ జరుగుతున్నటువంటి ప్రచారం అంతా అబద్ధమని ఈ గ్రామాన్ని ప్రభుత్వం పట్టించుకోలేదన్నమాట వాస్తవం కాదని ప్రతివారం ఈ గ్రామానికి 104 వాహనం, ఒక వైద్యులు వచ్చి వైద్య సేవలు అందిస్తున్నారని రేపటి నుంచి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో భాగంగా ప్రతి సచివాలయంలో ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉంటారని ఒక వైద్యులు ఓపి చూస్తారని, మరొక వైద్యులు గ్రామాల్లో పర్యవేక్షిస్తారని తెలిపారు. కుమడ సర్పంచ్ కిముడు ముత్తమ్మ, ఎంపిటిసి మటన్ మచ్చమ్మ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్, బాబసాల సర్పంచ్ మఠం బంగారమ్మ, జర్రెల సర్పంచు మైకం భాగ్యవతి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరబీరు జగబంధు, జడ్జుల సర్పంచు పూర్ణిమ, బాబసాల ఎంపిటిసి మినుముల పార్వతమ్మ, సోషల్ మీడియా రాంప్రసాద్, పులి రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు, జి.మాడుగుల మండలాల్లో ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబు పర్యటన

**పట్టభద్రులు ఎమ్మెల్సీగా సీతంరాజుని గెలిపించుకుందాం -పిలుపునిచ్చిన ఎస్టీ కమిషన్ చైర్మన్‌తో పాటు రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్.నరసింగరావు**

**పాడేరు, అక్టోబర్20, ప్రభాతవార్త**



పట్టభద్రుల శాసనమండలి సభ్యులుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ని గెలిపించుకుందామని ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్భ నర్సింగ రావు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.కుంభారవి బాబుతో కలిసి ఆయన తొలుత పాడేరు ఐటీడీయే పిఎమ్ఆర్సీ వద్ద ఉద్యోగ సంఘాలతో సమావేశమయ్యారు. అనంతరం జిమాడుగుల పాఠశాల బంధ వీధిలోని ఏపీఆర్ఎస్ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ నరసింగరావు మాట్లాడుతూ పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకొని బాధ్యతగా ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు. ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం తరపున, ప్రజా సంక్షేమ పాలనందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన వైఎస్ఆర్సిపి పట్టభద్రుల శాసన మండల అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత మనందరి పైనా ఉందని ఆయన తెలిపారు. అనంతరం జి.మాడుగుల మండలం బందవీధి ఏపీ ఆర్ పాఠశాలను సందర్శించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుల కృషి చేయాలని కోరారు. నాడు నేడుతో విద్యా విప్లవం తీసుకొచ్చిన ముఖ్యమంత్రి జగన్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యులు మత్యరాస విశ్వేశ్వర రాజు, జంపరంగి లిల్లీ సురేష్. రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దామందులకు 53వ ర్యాంకు

**మాధవధార, అక్టోబర్ 20 ప్రభాతవార్త**



సత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థి దామందుల వంశీ బీఎస్సీ ఎంపీసీ గ్రూపులో డిగ్రీ కోర్సు పూర్తి చేసుకుని ఏపీ పీజీ సెట్‌లో కెమిస్ట్రీ సబ్జెక్టులో 53వ ర్యాంకును సంపాదించాడు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో సంచాలకులు డాక్టర్ ఎం.శశిభూషణ్ రావు వంశీని అభినందిస్తూ డిగ్రీతో పాటుగా పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవడం, ఉన్నత చదువుల కోసం ఇటువంటి కామన్ ఎంట్రన్స్ టెస్టులకు ప్రిపేర్ అవడం మంచి ర్యాంకులను సంపాదించడం చాలా అవసరం అని అప్పుడే విద్యార్థి భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం.వి.సాయి దేవమణి కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ అధ్యాపకులు ఎన్సిసి ఆఫీసర్లు కెప్టెన్ ఎం.సత్యవేణి, ఎం.ఉదయ్ కిరణ్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.సూరపు నాయుడు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రవాణాశాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రత అవగాహన కార్యక్రమం

**మాధవధార, అక్టోబర్ 20 ప్రభాతవార్త**



గురువారం ఆర్ అండ్ బి జంక్షన్ దగ్గర రహదారి భద్రత కార్యక్రమం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో ఆర్టీవో ఆర్.సి.హెచ్ శ్రీనివాసు మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారుడు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా డ్రైవర్‌తో పాటుగా హెల్మెట్ ధరించాలని, అంతే కాకుండా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని అధిక వేగంతో వాహనం నడపరాదని, రహదారి భద్రతకు సంబంధించిన అన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. అనంతరం ద్విచక్ర వాహన దారులకు అవగా హన కల్పించడం కోసం ద్విచక్ర వాహనలపై హెల్మెట్ ధరించి ర్యాలీని నిర్వహించారు. ఈనెల 20వ తేదీ నుంచి ద్విచక్ర వాహనం నడిపే వారితో పాటుగా వెనక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించే నిబంధనను అమలు చేయడం జరుగుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుకున్నారు. ఆర్టీవో ఆసియా శ్రీనివాస్ మోటార్ వాహన తనిఖీదారులు బుచ్చి రాజ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు గణేష్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సైన్సు ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం

**మాధవధార, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా విద్యాశాఖ అధికారి వారి ఆదేశాల మేరకు గురువారం జ్ఞానాపురంలో జూబ్లీ హై స్కూల్ నందు జిల్లా సైన్సు ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం జరిగింది. 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ నిర్వహణ కార్యక్రమాల్లో భాగంగా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపవిద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ జిల్లా కోఆర్డినేటర్ రాజారావు, పూర్వ ప్రధానోపాధ్యాయులు, పూర్వ జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఏఎస్ నాయుడు పాల్గొన్నారు. ఆరోగ్యం, జీవన మనుగడ కోసం పరిసరాల పరిరక్షణపై ఈ సంవత్సరం ప్రాజెక్ట్‌ని తయారు చేయాలని ఆ వైపుగా తమ పాఠశాలలో విద్యార్థులని సైన్స్ పట్ల జిజ్ఞాసను కలిగించాలని తద్వారా అబ్దుల్ కలాం ఆశయాలతో ప్రవేశపెట్టిన సైన్స్ కాంగ్రెస్ ఈవెంట్‌ను దిగ్విజయంగా నడిపించాలని వక్తలు ఉపాధ్యాయులకు తెలియజేశారు. తమ విద్యార్థులను శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు కావలసిన అన్ని మెళకువలను బాల శాస్త్రవేత్త స్థాయిలోనే నేర్పడం ద్వారా భవిష్యత్తు మానవాళికి ఉపకరించే వాళ్ళు అవుతారని ఆ వైపుగా ప్రయత్నం చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఫోకల్ థీమ్, ఉప అంశాలపై ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.

## హెల్మెట్ ధారణకు అవగాహన కార్యక్రమం

**మాధవధార, అక్టోబర్ 20 ప్రభాతవార్త**



రవాణా శాఖ, పోలీసుశాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు వెనుక కూర్చున్న వ్యక్తికి హెల్మెట్ ధారణ కొరకు ఎన్.ఏ.డి. వద్ద అవగాహన కార్యక్రమం జరిగింది. నేడు రవాణా శాఖ, పోలీసుశాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన దారులకు ఎన్.ఏ.డి కొత్త రోడ్డు వద్ద ప్లే కార్డులు ప్రదర్శన చేస్తూ ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులు, వెనుక కూర్చున్న వ్యక్తులు కూడా హెల్మెట్ ధరించాలని అంతేకాకుండా మద్యం సేవించి వాహనాలు. నడపరాదని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడపరాదని అధిక వేగంతో వాహనం నడపరాదని, రహదారి భద్రతకు సంబంధించిన అన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో ఆర్టీవో ఆర్‌సి.ఎ. శ్రీనివాస్, మోటార్ మాటార్ వాహన తనిఖీదారులు రాంకుమార్, బుచ్చి రాజు, గణేష్ రెడ్డి, రోలీమున్నిసా, మన్మోహన్, పోలీసు.. సిబ్బంది పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం కొనసాగుతుందని కనుక ద్వి చక్ర వాహనదారులు, వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సహకరించాలని కోరడమైనది.

## పెద్దఅగ్రహారం పాఠశాలకు టార్పిన్లు సహాయం

**గూడెంకొత్తవీధి అక్టోబర్ 20 ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలంలో పెద్ద అగ్రహారం గ్రామంలో పాఠశాల భవనం లేకపోవడంతో పిల్లలు చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శ్రమ దానంతో గ్రామస్తుల ప్రోత్సాహంతో చిన్న పూరి గుడిసె నిర్మించుకున్నారు. ఎవరైనా దాతలు సహాయం చేసి టార్పిండ్లు సహా యం చేయవలసిందిగా కోరారు. వార్తా పత్రికలో నిన్నటి రోజున ప్రచూరితమైన పాఠశాల భవనం ఎక్కడ? పిల్లల శ్రమ దానంతో పూరిగుడిసెలో చదువులు అనే శీర్షికను గమనించిన కొందరు యువకులు వెంటనే స్పందించి మిత్రుల సహాయంతో కొంత నగదును ఏర్పాటు చేసుకొని రూ.5000తో టార్పిన్ కవరు పిల్లలకు అందించడం జరిగింది. పాఠశాల భవనం లేక ఇబ్బంది పడుతున్న ఆ పిల్లల పరిస్థితిని గమనించి సహాయం చేసిన వారికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 27 సచివాలయాలకు 5 కోట్ల 40 లక్షల నిధులు మంజూరు

**ఎమ్మెల్యే గణేష్ వెల్లడి**

**నర్సీపట్నం, అక్టోబర్ 20 ప్రభాతవార్త**



నర్సీపట్నం నిజయోకవర్గం పరిధిలో గల 27 సచివాలయాల్లో వివిధ అభివృద్ధి పనులకు 5 కోట్ల 40 లక్షలు నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. గురువారం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాలు, మున్సిపాలిటీలో గల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని 27 సచివాలయాలకు ఒక్కొక్క సచివాలయానికి 20 లక్షల చొప్పున నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఈ నిధులతో సచివాలయాల్లో పలు అభివృద్ధి పనులు చేపడ్డటం జరుగుతుందన్నారు. అలాగే పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికకు సంబంధించి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు.

## ప్రజల గుండెల్లో చిరస్మరనీయుడుగా స్వర్గీయ ప్రసాద్‌బాబు

**చింతపల్లి(నర్సీపట్నం)అక్టోబర్ 20 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ చత్తీస్‌ఘడ్ సరిహద్దు సమీపంలో మావోయిస్టులకు వ్యతిరేక కార్యక్రమాల్లో భాగంగ గ్రేహౌండ్ పార్టీకి నాయకత్వం వహించిన స్వర్గీయ ఎస్ఐ కే ప్రసాద్ బాబు ప్రజల గుండెల్లో చిరస్మయుడుగా ఉండిపోతారని సీతారామరాజు జిల్లా కాపు సంక్షేమ అధ్యక్షులు, కంజుమర్ రైట్స్ కన్వీనర్ దూనబోయిన రమణ అన్నారు. పోలీస్ సంస్కరణ దినోత్సవ సందర్భంగా తూర్పు గోదావరి తుని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2013లో దేశంలోనే అత్యంత ఉత్తమమైన శౌర్య పథకం అశోక చక్ర పురస్కారం ఆయన మరణానంతరం కేటాయించారని, ఇది మనందరికీ గర్వకారణం అని తెలిపారు. విధుల్లో నిబద్ధత పాటిస్తూ మావోయిస్టులపై పోరాటంలో అనిర్వచ నీయమైన నాయకత్వంతో త్యాగనిరతిని చాటుకొన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వివిధ హెూదాలో ఉన్న ఆ యొక్క కుటుంబానికి ప్రత్యేకత ఉందని ఆయన తెలిపారు.

## రైల్వే ప్లై ఓవర్‌ను సందర్శించిన ఎస్ఈ జాన్ సుధాకర్

**యలమంచిలి, అక్టోబర్ 20 ప్రభాతవార్త**



యలమంచిలి పట్టణం కొక్కిరాపల్లి రైల్వే గేటు వద్ద సుమారు రూ. 35 కోట్ల వ్యయంతో ప్లై ఓవర్ వంతెన నిర్మాణ పనులను 2009 ఫిబ్రవరి 15న అప్పటి రాష్ట్ర మంత్రి కొణతాల రామకృష్ణ శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ఎన్నికలు రావడం, భూసేకరణ పనులలో జాప్యం తదితర కారణాలతో నిర్మాణ పనులు మందగించాయి. ఆ తర్వాత 2014లో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చొరవ తీసుకుని మరలా నిర్మాణ పనులు పునఃప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టారు. అనంతరం రైల్వే ట్రాక్ వద్ద వంతెనపై సిమెంట్ కాంక్రీట్ బ్లాకుల ఏర్పాటు పనులను రైల్వే అధికారులు పూర్తి చేయగా ఆర్ అండ్ బి అధికారులు 2019 జూన్ నాటికి ప్లై ఓవర్ నిర్మాణ పనులు పూర్తవుతాయన్నారు. తర్వాత 2019లో ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మెల్యే కన్నబాబు రైల్వే ప్లై ఓవర్ వంతెన నిర్మాణ పనులలో జాప్యాన్ని యలమంచిలి పట్టణ ముఖ్య సమస్యగా తీసుకుని అనేకసార్లు ప్రభుత్వంతో, అలాగే ఆర్ అండ్ బి ఉన్నతాధికారులతో చర్చించారు. అయితే ఎట్టకేలకు గురువారం ఎస్ఈ జాన్ సుధాకర్ రైల్వే ప్లై ఓవర్‌ను సందర్శించిన అనంతరం కాంట్రాక్టర్‌తో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి తర్వాత నుంచి వంతెన నిర్మాణ పనులు పునఃప్రారంభిస్తున్నామని తెలియజేశారు. ఈఈ రమేష్, డిఈ విద్యాసాగర్, జెఈ సత్యవాణి, కాంట్రాక్టర్ ఉన్నారు.

## గాంధీ, వైఎస్ఆర్‌లకు నివాళులు అర్పించిన బూడి

**మాడుగుల అక్టోబర్ 20 ప్రభాతవార్త**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు గురువారం మాడుగుల గ్రామంలో సుడిగాలి పర్యటన చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మూడో రోజైన గురువారం కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత గాంధీ పార్కులో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాడుగుల బస్టాండ్‌లో గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పురవీధుల్లో గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి మాడుగుల దుర్గాదేవి అమ్మవారిని, సత్య సాయిబాబా వారిని, అభయాంజ నేయ స్వామివారిని దర్శించుకుని పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ బివి సత్యవతి కూడా పాల్గొన్నారు. గడపగడపకు వెళ్ళినప్పుడు ప్రజలు వారికి నీరాజనాలు అంద జేశారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు తమ కడపకు వచ్చిన ఉప ముఖ్యమంత్రిని సాదరంగా ఆహ్వానించి అభినందించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా సమస్యలు తెలుసుకోవడానికి అధికార పార్టీ ప్రజాప్రతినిధులు గడపగడపకు రావడం ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వి రామ ధర్మజ, ఉపాధ్యక్షుడు టివి రాజారాం గ్రామ సర్పంచ్ కళావతి, ఉపసర్పంచ్ ఎస్.శ్రీనివాసరావు స్థానిక ఎంపీటీసీలు వార్డు సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిని పూజించని ముస్లింలలో బిలియనీర్లు లేరా?

## లలన్‌పాశ్వాన్ వాఖ్యలతో మరోసారి భాగల్పూర్‌లో చిచ్చు

**పాట్నా, అక్టోబరు 20:** బీహార్ బిజెపి ఎమ్మెల్యే లలన్‌పాశ్వాన్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఇపుడు రెండు మతాలమధ్య చిచ్చుపెట్టేవిగా ఉన్నాయి. హిందూ దేవుళ్లకు సంబంధించి ఆయన చేసిన వ్యాఖ్యలు మరింత అగ్గిని రాజేస్తున్నాయి. పిర్‌పైంతి అసెంబ్లీనియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న పాశ్వాన్ హిందూ దేవుళ్లను కొలవడం తద్వారా మతవిశ్వాసాలకు పునాదులు వేయడంపై ఆయన ఆధారాలతోసహా ప్రశ్నలు గుప్పించారు.



భాగల్పూర్‌లోని షేర్‌మారి బజార్‌లో ఆయన వ్యాఖ్యలకు తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ ఆయన దిష్టిబొమ్మను కూడా దగ్ధంచేసారు. దీపావళి సందర్భంగా లక్ష్మీదేవిని పూజించడానికి సంబంధించి ఈ వ్యాఖ్యలుచేసారు. లక్ష్మీదేవిని పూజించడంద్వారా మనకు సంపద వస్తుందనుకుంటే మరి ముస్లింలలో లక్షాధికారులు, కోటీశ్వరులు ఎంతోమంది ఉన్నారు. వారంతా లక్ష్మీదేవిని పూజించరు కదా మరి వారు సంపన్నులు కాలేదా. అలాగేముస్లింలు సరస్వతీ దేవిని పూజించరు మరి వారిలో అంటే ముస్లింలలో పండితులు లేరా అని ప్రశ్నించారు. వారిలో ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు కాలేదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ ఆత్మ పరమాత్మ అనేది కేవలం ప్రజల విశ్వాసాలు మాత్రమేనన్నారు. మీరు దేవతను నమ్మినట్లయితే అది మీ విశ్వాసం అన్నారు. మనం శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని సూచించారు. మీరు ఇలాంటి మతవిశ్వాసాలను వీడితే మీలో మేధోసంపత్తి సామర్థ్యం మరింతపెరుగుతాయన్నారు. భజరంగ్‌బలి శక్తి, పటిష్టతకు నిదర్శనంగా కొలుస్తామని, ముస్లింలు, క్రైస్తవులు భజరంగబలిని పూజించరని వారంతా శక్తిమంతులు కాదా, ఇలాంటి నమ్మకాలను మీరు వదిలేసినప్పుడే సమాజానికి మంచి మరింతజరుగుతుందని పాశ్వాన్‌పేర్కొన్నారు. గతంలో కూడా ఆర్జెడి నేత లాలూప్రసాద్‌యాదవ్‌తోజరిగిన చర్చలను లీక్‌చేసినకేసులు తీవ్ర స్థాయిలో వివాదాస్పదం అయ్యారు.

# ఒక్కరు మినహా జి23 నేతల్లో ఎవరూ మద్దతివ్వలేదు



ఎఐసిసి నాయకుడు కేరళ ఎంపి శశిథరూర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** పార్టీలో సంస్కరణలు రావాలని, సంస్థాగత ఎన్నికలు జరగాలని గాంధీయేతర కుటుంబంనుంచే అధ్యక్షుడు కావాలని తమ అసమ్మతి గళాన్ని వినిపించి అధినేత్రిసోనియాకు లేఖరాసిన 23 మంది నాయకుల్లో ఏ ఒక్కరూ తనవైపునకు ఎందుకు రాలేదో వారే స్పష్టంచేయాలని కేరళ ఎంపి సీనియర్ కాంగ్రెస్‌నేత శశిథరూర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ అధ్యక్షపదవికి పోటీచేసి ఓటమి చెందిన థరూర్ ఇపుడు జి23 నేతలపై చిక్కుప్రశ్నలు వేసారు. బహుశా వారినుంచి సమాధానం రాకపోవచ్చేమోకాని ఇప్పటికీ అసమ్మతిని లేఖద్వారా వినిపించి ఆ తర్వాత లీక్‌చేసి ఇపుడు అదే లేఖపై సంతకం చేసిన తనపక్షాన ఎందుకు నిలబడలేదో వారే స్పష్టం చేయాల్సి ఉంటుందన్నారు. తాను ఏ వేదికపైన అయినాసరే ఇలాగే నిరంతరం ప్రశ్నిస్తూ ఉంటానన్నారు. జి23 నేతలు తనను వదిలేసారా, తనకు మద్దతుగా ప్రచారంలో ఎందుకు కలిసి రాలేదన్న ప్రశ్నలపై ఆయన వాటికి జి23నేతలే సమాధానం చెప్పాల్సి ఉంటుందని, మీరు వారినే అడగండి అని పేర్కొన్నారు. జి23 నేతలు ఆనాడు సంధించిన ప్రశ్నలను తనకు అందుబాటులో ఉన్న ఏ వేదికపైనా అయినా సరే పార్టీ అధిష్ఠానంముందు లేవనెత్తుతూనే ఉంటానన్నారు. ఎవరైతే ఈ లేఖపై సంతకాలుచేసారు వారిలో ఒక్కరు మాత్రమే తనతో ఉన్నారని, లేఖలో తామురాసిన అంశాలకు కట్టుబడిపనిచేసారన్నారు. అయితే వీటినుంచి తాను బయటకు వెళ్లడం అనేది సిగ్గుపడాల్సిన అంశమని తానలాంటి పనులుచేయలేనని అన్నారు. అయితే తామేమీ అసమ్మతి వాదుల కూటమి కాదని, పటిష్ట మయిన,శక్తివంతమైన కాంగ్రెస్‌ను కోరుకుంటున్న కొందరు నాయకులు కూడా ఉన్నారని థరూర్ పేర్కొన్నారు. ఎన్నికల్లో తాను పోటీచేయడం ద్వారా మంచి కాంగ్రెస్ వస్తుందనే భావించానన్నారు. పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు మధ్య ఉన్న గ్యాప్‌ను కొత్త అధ్యక్షుడు భర్తీ చేయాలని ఆయన సూచించారు. హైకమాండ్ లేదా సీనియర్లనుంచి ఎన్నో ఆదేశాలు వచ్చినా తనకు మద్దతుగా నిలిచి ప్రచారంచేసిన అందరికీ ఆయన ధన్యవాదాలుతెలిపారు. ఖర్గే విజయం కూడా పార్టీ విజయమేనని మేం ఇద్దరం సహచరులమేనని భవిష్యత్తులోకూడా కలిసి పనిచేస్తామన్నారు. అసమ్మతికి దాను దూరంగా ఉంటానని మార్పుకోసం మాత్రమే పనిచేస్తానన్నారు. అయితే పార్టీ ఉన్నతస్థాయి వర్గం కార్యకర్తలతో చేరువగా ఉండాలన్న అవసరం ఉందని దీనివల్ల మరింతగా చర్చలుజరిపే అవకాశాలు వస్తాయన్నారు. గడచిన కొన్నేళ్లుగా పార్టీలోని కొందరుసీనియర్ నాయకులను తాను తరచూ కలుస్తూనే ఉన్నానని పార్టీ పనితీరుపై వారివద్ద ఆందోళన వారుకూడా ఆందోళన వ్యక్తంచేయడంజరిగిందన్నారు. ఎన్నికల విధానంపై శశిథరూర్ మరోసారి ప్రశ్నలు లేవనెత్తారు. అనేకమంది పిసిసి అధ్యక్షులు బహిరంగంగానే తనకు వ్యతిరేకంగా ప్రచారంచేసారని, 24ఏళ్ల తర్వాత జరిగిన ఎన్నికలు సంస్థాగత ప్రక్షాళనను సూచించినా పార్టీ మరింతగా పటిష్టం అయ్యేందుకు సంస్థాగత కృషి అవసరమని పేర్కొన్నారు. తనకు వ్యతిరేకంగా ప్రచారంచేసిన పిసిసి అధ్యక్షులపై సంస్థాగతంగా చర్యలు తీసుకున్నారా అనేది హైకమాండ్ చూసుకుంటుందని, కనీసం వారు ప్రాథమిక విచా రణ చేసారా ఆరా తీసారా అన్నది కూడా వెలుగు లోకి రాలేదన్నారు. అలాగే జి23 నేతలపరంగా రాసిన లేఖల సారాంశంలో ఏ ఒక్కటి అయినా అమలులోకి వచ్చిందా లేక సవరణలు జరిగాయా అన్నది చెప్పలేనని శశిథరూర్ నర్మగర్భంగా చెప్పారు.

## స్మార్ట్‌ఫోన్ కోసం తన రక్తాన్ని అమ్మకానికి పెట్టిన 16యేళ్ల అమ్మాయి

**కోల్‌కతా, అక్టోబరు 20:** మనలో చాలా మంది మంచి ఫీచర్స్ ఉన్న, ఖరీదైన స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉండాలని కోరుకుంటారు. కొంచెం కష్టపడి అయినా మంచి ఫోన్ కొనాలనుకుంటాం. అయితే బెంగాల్‌లోని దినాజ్‌పూర్‌కు చెందిన 16యేళ్ల అమ్మాయి స్మార్ట్‌ఫోన్ కొనేందుకు ఏకంగా తన రక్తాన్ని విక్రయించాలని ప్రయత్నించింది. 12వ తరగతి చదువుతున్న సదరు యువతి ఆన్‌లైన్లఓ రూ.9వేల విలువైన స్మార్ట్‌ఫోన్‌ను ఆర్డర్ చేసింది. నాలుగు రోజుల్లో ఫోన్ డెలివరీ అవ్వాల్సి ఉండగా, అంత డబ్బు ఏర్పాటు చేయడం తనకు కష్టమైంది. దీంతో ఆ యువతి బలూర్‌ఘాట్‌లోని జిల్లా ఆసుపత్రిలో డబ్బుకు బదులుగా తన రక్తాన్ని విక్రయించాలని నిర్ణయించుకుంది. ట్యూషన్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి ఆసుపత్రికి చేరుకుంది. అక్కడి బ్లడ్ సెంటర్‌కి వెళ్లి రక్తం ఇస్తాను డబ్బులు కావాలని చెప్పడంతో సిబ్బంది షాకయ్యారు. అనుమానం వచ్చిన బ్లడ్ సెంటర్ సిబ్బంది శిశు సంక్షేమ అధికారులకు సమాచారం ఇచ్చారు. మొదట్లో తన సోదరుడి చికిత్స కోసం తన రక్తాన్ని విక్రయించాల నుకుంటున్నట్లు చెప్పిన సదరు యువతి కౌన్సెలింగ్ తర్వాత అసలు విషయం వెల్లడించింది. ఆమెను మందలించిన సిబ్బంది, జిల్లా శిశు సంక్షేమ కమిటీ సహకారంతో యువతిని తల్లిదండ్రులకు అప్ప గించారు.

# 75వేల మంది యువతకు మోడీ దీపావళి గిఫ్ట్



**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** దేశవ్యాప్తంగా వేలాది మంది యువతకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ దీపావళి కానుకలు అందించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ శనివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వేల మది యువతతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందచేయనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. పలు మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ విభాగాలకు ఎంపికైన యువతకు ఈ అపాయింట్‌మెంట్ లెటర్లను అందించనున్నట్లు తెలుస్తోంది. రక్షణ, రైల్వే, హోం, కార్మిక–ఉపాధి శాఖలు, తపాలా శాఖ, సిఐఎస్ఎఫ్, సిబిఐ, కస్టమ్స్, బ్యాంకింగ్ తదితర రంగాల్లో ఉద్యోగాలకు ఎంపికైన యువతతో మోడీ మాట్లాడనున్నారు. దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు, బిజెపి ఎంపీలు కూడా పాల్గొననున్నారు. విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఒడిశా నుంచి, ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండవీయ గుజరాత్ నుంచి, సమాచార –ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ చండీగఢ్ నుంచి, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ మహారాష్ట్ర నుంచి, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. దేశంలో నిరుద్యోగంపై విపక్షాల నుంచి పెద్దఎత్తున విమర్శలు ఎదురవుతున్న నేపథ్యంలో ఈయేడాది జూన్‌లో ప్రధాని మోడీ కీలక ప్రకటన చేసిన విషయం విదితమే. రానున్న 18 నెలల్లో 10 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే పలు ప్రభుత్వ విభాగాల్లో ఇటీవల ఉద్యోగాల భర్తీ చేపట్టారు.

## ఢిల్లీ సిటీ కమిషనర్‌కు ఎన్‌ఎస్‌ఎ అధికారాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు ప్రత్యేక అధికారాలు దఖలుపడ్డాయి. ఎవ్వరినైనాసరే దేశభద్రతకు ముప్పుగా ఉన్నట్లు అనుమానిస్తే జాతీయ భద్రతా చట్టం కింద వారిని అదుపులోకి తీసుకునే అధికారాలు కల్పించారు. లెఫ్టినెట్ గవర్నర్ వికె సక్సేనా ఈమేరకు ఆదేశాలు జారీచేసారు. ముందురోజునుంచే ఈ ఉత్తర్వులు అమలులోకి వచ్చాయి. వచ్చే ఏడాదిజనవరి 18వ తేదీవరకూ అమలులో ఉంటాయి. దేశరాజధానిలో ముప్పుకలించేందుకు యత్నించే ఎవ్వరినైనాసరే ముందుగా అదుపులోకి తీసుకోవచ్చని తెలిపారు. జాతీయభద్రతా చట్టం సెక్షన్ మూడు,



సబ్‌సెక్షన్‌రెండుప్రకారం కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం రెండింటిలో ప్రభుత్వ సంస్థ ఏదైనా సరే ఏ వ్యక్తి అయినా సరే భద్రతకు ముప్పుగా ఉన్నట్లు అనుమానిస్తే వెంటనే ముందస్తు చర్యలకింద అదుపులోనికి తీసుకోవచ్చు. జాతీయ భద్రతదృష్ట్యా ఇంటిలిజెన్స్ అధికారులు ఇస్తున్న నివేదికల ఆధారంగాచర్యలు తీసుకుంటున్నట్లు లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలు స్పష్టంచేస్తున్నాయి.

# ప్రపంచదేశాల్లో 63.16 కోట్ల మందికి కరోనా

## 65.77 లక్షల మంది మృతి

**జెనీవా, అక్టోబరు 20:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు క్రమేపీ పెరుగుతున్నాయి. గురువారం నాటికి మొత్తం 63.16 కోట్లమందికి కరోనాసోకి 65.77 లక్షలమంది చనిపోయారు. మరో 38, 585 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.25 కోట్లమందికి కరోనాసోకి 19.33 లక్షలమంది చనిపోయారు. మరో 9934 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.47 కోట్లకు పైగా నమోదుకాగా మరో 58.81 లక్షల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.73 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.48 లక్షలమంది చనిపోయారు. మరో 7908 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.45 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.23 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.85 లక్షలమంది చనిపోయారు. మరో 9514 మంది పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది. రికవరీలు 18.62 కోట్లకుపైగా నమోదుకాగా 46.06 లక్షల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో చికిత్సపొందుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.43 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 13.31 లక్షల మంది చనిపోయారు. 10,139 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 6.26 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 3,27,016 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,57,749 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ నమోదుకాగా మరో 4,05,475 మంది ఇప్పటికీ విషమపరిస్థితుల్లో కొట్టు మిట్టాడుతున్నారు. 19 ద్వీపకల్ప దేశాల పరంగా చూస్తే మొత్తం 1.25 కోట్లమందికిపైగా బాధితులు ఉంటే వారిలో 21,361 మంది చనిపోయారు. రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,81,619 మందిపరిస్థితి మరింత విషమించిందని తెలుస్తోంది. రికవరీలకు సమాంతరంగా కేసులు వస్తున్నట్లు కనిపిస్తోంది.

## ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు 58 శాతం పెరిగిన బిజెపి ఖర్చులు

### బిజెపి రూ.344 కోట్లు, కాంగ్రెస్ రూ.195 కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు20:** వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సెమీ ఫైనల్స్‌గా భావించే ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి భారీ మొత్తంలో ఖర్చు చేసింది. ఈ ఏడాది ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్,మణిపూర్, పంజాబ్, గోవా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మిగతా రాజకీయ పార్టీల కంటే బిజెపి అత్యధికంగా ఖర్చు చేసింది. కేంద్ర ఎన్నికల కమిషన్‌కు బిజెపి సమర్పించిన లెక్కల ప్రకారం ఈ ఐదు రాష్ట్రాల్లో రూ.344.27 కోట్లు ఎన్నికల కోసం ఖర్చు చేసింది. ఈ రాష్ట్రాల్లో 2017లో చేసిన ఖర్చుకన్నా ఇది 58 శాతం అధికం. అప్పుడు బిజెపి చేసిన ఖర్చు రూ.218.26 కోట్లుగా ఎన్నికల కమిషన్‌కు లెక్క చూపింది. ఈ రాష్ట్రాల్లో కాంగ్రెస్ కూడా గతంతో పోలిస్తే 80 శాతం అధికంగా ఖర్చు చేసింది. కాంగ్రెస్ ఈ ఐదు రాష్ట్రాల్లో 2017లో రూ.108.14 కోట్లు, 2022లో రూ.194.80 కోట్లు ఖర్చు చేసింది. ఆయా రాష్ట్రాల్లో బిజెపి ఖర్చుల వివరాలు ఇలా ఉన్నాయి.. ఉత్తర్‌ప్రదేశ్‌లో 2017లో రూ.175.10 కోట్లు, 2022లో రూ.221.32 కోట్లు,ఉత్తరాఖండ్‌లో 2017లో రూ.23.48 కోట్లు, 2022లో రూ.43.67 కోట్లు ,మణిపూర్‌లో 2017లో రూ.7.86 కోట్లు, 2022లో రూ.23.52 కోట్లు , పంజాబ్‌లో 2017లో రూ.7.43 కోట్లు, 2022లో రూ.36.70 కోట్లు, గోవాలో 2017లో రూ.4.37 కోట్లు, 2022లో రూ.19.07 కోట్లు ఎన్నికల కోసం ఖర్చు చేసింది.

## మరణానికి ముందు డాక్టర్లపై జయలలిత ఆగ్రహం

# సంచలనంగా మారిన ఆడియో

**చెన్నై, అక్టోబరు 20:** తమిళనాడు మాజీ సిఎం దివంగత జయలలిత మరణ రహస్యంపై ఆర్ముగస్వామి కమిటీ రిపోర్టు సంచలనంగా మారింది. నివేదికలోని సంచలన విషయాలను డిఎంకె ప్రభుత్వం అసెంబ్లీలో వెల్లడించింది. దీంతో తమిళనాడు జయలలిత మృతి, ఆమె అనారోగ్యంగా ఉన్న సమయంలో శశికళ సహా పలువురు వ్యవహరించిన తీరుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ తరుణంలో జయలలిత మరణానికి ముందు మాట్లాడిన ఆడియో ఒకటి కలకలం రేపుతోంది. ఆర్ముగం కమిషన్ విచారణ నేపథ్యంలో వెలుగులోకి వచ్చిన జయలలిత ఆడియో, ప్రస్తుతం వైరల్‌గా మారింది. 2015లో చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో బెడ్‌పై ఉన్నప్పుడు జయలలిత మాట్లాడారు. నేను పిలిచినప్పుడు మీరెందుకు రాలేదంటూ డాక్టర్లపై జయలలిత మండిపడుతున్నట్లు స్పష్టమవుతోంది.



చికిత్స సమయంలో తీవ్రంగా దగ్గుతూ, జయలలిత డాక్టర్లపై అసహనం వ్యక్తం చేశారు. "నేను ఇంతలా బాధపడుతుంటే మీరు పట్టించుకోవడం లేదు" అంటూ డాక్టర్లను ప్రశ్నించిన జయలలిత, వారిపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఆసుపత్రి స్టాఫ్ ఆడియోను రికార్డ్ చేసినట్లు తెలుస్తోంది. అదేవిధంగా చెన్నైలో తన ప్రెస్‌మీట్ తర్వాత డాక్టర్ రిచర్డ్ బీల్ మాట్లాడారు. జయలలిత విదేశాలకు వెళ్లాల్సిన అవసరం ఉందా అని శశికళ ప్రశ్నించగా, ఆమె తప్పక వెళ్లాలని డాక్టర్ చెప్పడంతో వారు అంగీకరించారు. కానీ ఆ తర్వాత జయలలిత చికిత్స కోసం విదేశాలకు వెళ్లేందుకు ఇష్టపడలేదని అప్పట్లో వార్తలొచ్చాయి. అయితే ఆర్ముగం కమిషన్ రిపోర్ట్ సమర్పించిన నేపథ్యంలో జయలలిత మరణానికి సంబంధించిన విడియోలు, ఆడియోలు ఒక్కొక్కటిగా వైరల్ అవుతున్నాయి. దీంతో తమిళనాడులో రాజకీయాలు వేడెక్కాయి. ఆర్ముగస్వామీ కమీషన్, జయలలిత సన్నిహితురాలు శశికళ, ఆమె బంధువు, వైద్యుడు అశివ కుమార్, ఆరోగ్య శాఖ మాజీ మంత్రి సి విజయభాస్కర్, ఆరోగ్య శాఖ మాజీ కార్యదర్శి రాధాకృష్ణన్‌లను తప్పుపట్టింది.

## రెండు నాల్కల ధోరణి సరికాదు- శశిథరూర్‌పై భగ్గుమన్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 20**: కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచి ఓటమిపాలైన ఆ పార్టీ ఎంపి శశిథరూర్‌పై పార్టీ ఎన్నికల కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ ముందు ఒకలా, మీడియా ముందు మరోలా వ్యవహరించడం ఏమిటని ఆయనను నిలదీసింది. ఈ తరహా రెండు నాల్కల ధోరణి సరికాదని కూడా చీవాట్లు పెట్టింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ మధుసూదన్ మిస్త్రీ ఆయనపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ఈ నెల 17న జరగగా ఓట్ల లెక్కింపు ఈ నెల 19న జరిగింది. ఫలితాల్లో మల్లికార్జున ఖర్గే చేతిలో శశిథరూర్ భారీ తేడాతో ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఫలితాలలపై అనుమానం వ్యక్తం చేస్తూ థరూర్ పోలింగ్‌లో రిగ్గింగ్ జరిగిందని ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున రిగ్గింగ్ జరిగిందని కూడా ఆయన అన్నారు. ఇదే విషయాన్ని తెలియచేస్తూ మిస్త్రీకి ఆయన ఓ లేఖ రాశారు. ఆ లేఖ మీడియాకు చేరేలా థరూరే వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై థరూర్‌ను గురువారం పార్టీ కార్యాలయానికి పిలిపించిన మిస్త్రీ ఆయనకు క్లాస్ తీసుకున్నారు.

## 23వ అంతస్తు నుంచి దూకి రియల్టర్ ఆత్మహత్య

**ముంబయి: అక్టోబరు 20:** నగరంలో ప్రముఖ రియాల్టర్, డెవలపర్ పరాస్ పోర్వాల్ ముంబయిలోని ఒక భవనం 23వ అంతస్తునుంచి కిందకి దూకి ఆత్మహత్యచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. 57 ఏళ్ల బిల్డర్ జిమ్ 23వ అంతస్తులో ఉంది. జిమ్‌లోనే ఆయన తన ఆత్మహత్యకు గల కారణాలను కూడా వెల్లడించారు. అలాగే తన మరణానికి సంబంధించి ఎవ్వరినీ ఎలాంటి విచారణలుచేయవద్దని కూడా సూచించారు. ఉదయం ఆరు గంటలకు ఈసంఘటన చోటుచేసుకుంది. 23వ అంతస్తులో ఉన్న జిమ్‌లోని బాల్కనీనుంచి ఆయన కిందకు దూకేసినట్లు తేలింది. శాంతికమల్ హౌసింగ్ సొసైటీలో ఈభవనం ఉంది. ముంబయిలో నిచిప్‌పోక్లి రైల్వేస్టేషన్‌కు సమీపంలోనే ఈ సొసైటీ కాంప్లెక్స్ ఉంది. ఈసంఘటన చూసిన అటుగా వెళుతున్నవారు స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో వెనువెంటనే వారు ఆ ప్రాంతానికిచేరుకున్నారు. మృతదేహాన్ని ఫోరెన్సిక్ పరీక్షలకోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం దర్యాప్తుకొనసాగుతోంది. ఆత్మహత్యకు దారితీసేటంతటి తీవ్రస్థాయి సమస్యలు పరాస్‌కు ఏమున్నాయన్న అంశంపై వారు దర్యాప్తును ప్రారంభించారు. మరిన్ని వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

## గుజరాత్‌లో మిషన్ లైఫ్‌ను ఆవిష్కరించిన ప్రధాని మోడీ

**గాంధీనగర్, అక్టోబరు 20:** ప్రపంచవ్యాప్తంగా ప్రమాదకరంగా మారుతున్న వాతావరణ మార్పుల నుండి రక్షణ పొందే దిశగా మిషన్ లైఫ్‌ను ఐక్యరాజ్యసమితి అధ్యక్షుడు అంటోనియో గుటెరస్‌తో పాటు ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. మిషన్ లైఫ్‌ను గురువారం గుజరాత్‌లో వీరిద్దరు కలిసి ఆరంభించారు. వచ్చే నెల ఈజిప్ట్‌లో వాతావరణంపై ఐక్యరాజ్యసమితి చేపట్టే సమావేశానికి ముందుగానే ఈ ఆవిష్కరణ చేసారు. జీవన వైవిధ్యానికి వాతావరణ మార్పులను అనుకూలంగా మార్పుచేసుకునేలా ఉండేలా మిషన్ లైఫ్ తోడ్పడేలా మోడీ, గుటెరస్‌లు ప్రారంభించిన మిషన్ లైఫ్ ఉంటుందన్నారు. మిషన్ లైఫ్ గురించి మోడీ మాట్లాడుతూ మారుతున్న ప్రజల అవసరాలు, జీవన శైలికిఅనుగుణంగా స్థిరత్వంతో మూడు రకాలుగా ఉంటుందన్నారు. పరిశ్రమలు, మార్కెట్‌లు, ఉత్పత్తులకు మార్పులకు అనుగుణంగా జరిగే మార్పులకు తోడ్పాటుగా ఉంటుందన్నారు. ప్రభుత్వంపై ప్రభావం చూపుతున్న పరిశ్రమల విధానం, ఉత్పత్తి, వినియోగం, మారుతున్న డిమాండ్లలకు అనుకూలంగా ఉండేలా ఈ విధానం ఉంటుందన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2128, మృతులు 7

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,36.517

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2128 కేసులు నమోదయ్యాయి. ఏడుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,36,517కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,82,064 మంది కోలుకోగా 25,510మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,943కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,28,676కి చేరగా,79,77,611మంది వరకు కోలుకున్నారు.1,48,377మంది ప్రాణాలు కోల్పోయారు.

కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,18,246కి చేరింది.అందులో 67,42,473మంది కోలుకున్నారు.71,334మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,67,306కి చేరింది.అందులో 40,23,924మంది కోలుకున్నారు.40,295మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,89,781కి చేరింది.అందులో 35,47,868మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

# హిమాచల్ అసెంబ్లీ ఎన్నికలు

## బిజెపి అభ్యర్థుల తుది జాబితా విడుదల



**సిమ్లా, అక్టోబరు 20:** హిమాచల్ ప్రదేశ్‌లో వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఎన్నికల కమిషన్ షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేయడంతో రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల్ని ఒక్కొక్కరిగా ప్రకటిస్తున్నారు. ఇదే క్రమంలో బిజెపి గురువారం తమ అభ్యర్థుల రెండో జాబితా విడుదల చేసింది. ఇప్పటికే బిజెపి హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే తమ అభ్యర్థుల తొలి జాబితాలను విడుదల చేసింది. మొత్తం 68 సీట్లున్న తొలి జాబితాలోనే అభ్యర్థుల్ని ప్రక టించింది. గురువారం మిగిలిన ఆరుగురు అభ్యర్థుల్ని రెండో జాబితాలో ప్రకటించింది. దీంతో బిజెపి అభ్యర్థుల ప్రకటన పూర్తయి నట్లయింది. రెండో దశలో విడుదల చేసిన అభ్య ర్థుల జాబితాలోని డేరా, జ్వాలాముః, కుల్లూ, బర్సార్, హరోలీ, రాంపూర్ సీట్లున్నాయి. డెహ్రా నుంచి బిజెపి రమేష్ ధావాలా, జవాలాముః నుంచి రవీందర్ సింగ్ రవి, కులు నుంచి మహేశ్వర్ సింగ్, బర్సార్ నుంచి మాయా శర్మ, బరోలి నుంచి రామ్‌కుమార్, రాంపూర్ నుంచి కౌల్ నేగి బరిలోకి దిగారు. తొలి జాబితాలో పేరున్న హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి జై రామ్ ఠాకూర్ తన నియోజకవర్గం సెరాజ్ నుంచి పోటీ చేస్తుండగా, రాష్ట్ర ఆర్థిక సంఘం చీఫ్ సత్పాల్ సింగ్ సత్తి ఉనా నుంచి పోటీ చేయనున్నారు. తొలి జాబితాలో హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కోసం బిజెపి 19 మంది కొత్త ముఖాలను ప్రకటించింది. తొలి జాబితాలో ప్రకటించిన 62 మంది అభ్యర్థుల్లో 19 మంది కొత్త ముఖాలు, తొలిసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సురేష్ కశ్యప్ ప్రకటించారు. బిజెపి తరపున టికెట్లు దక్కించుకున్నవారిలో ఐదుగురు డాక్టర్లు, ఓ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఉన్నారు. సిమ్లాలోని ఐజిఎంసి ఆసుపత్రి సీనియర్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జనక్ రాజ్‌కు భర్మౌర్ నుంచి టిక్కెట్ ఇచ్చారు. ఇద్దరు అల్లోపతి వైద్యులు రాజేష్ కశ్యప్, అనిల్ ధిమాన్ సోలన్, భోరంజ్ నుంచి రంగంలోకి దిగారు. ఆయుర్వేద వైద్యులు రాజీవ్ సైజల్, రాజీవ్ బిందాల్‌లకు కూడా టిక్కెట్లు ఇచ్చారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బేఆర్ కత్వాల్ ఝుండుటా స్థానం నుంచి తన అదృష్టాన్ని మళ్లీ పరీక్షించుకుంటున్నారు. బిజెపి అభ్యర్థుల తొలి జాబితాలో ఐదుగురు మహిళ లున్నా రు. చంబా నుంచి తొలిసారిగా ఇందిరా కపూ ర్ కు టిక్కెట్లు ఇచ్చారు. కేబినెట్ మంత్రి సర్వీ న్ చౌదరి షాపూర్ స్థానం నుంచి పచాడ్ నుం చి ఎమ్మెల్యే రీసా కశ్యప్, ఇండోరా స్థానం నుంచి రీటా ధీమాన్ తన అదృష్టాన్ని మళ్లీ పరీ క్షిం చుకుంటున్నారు. ఈ సారి కూడా రోహ్రు నుం చి మాజీ అభ్యర్థి శశిబాలకు టిక్కెట్టు ఇచ్చారు.


## బాణాసంచా నిషేధంపై అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు21:** ఢిల్లీలో బాణాసంచాపై గంపగుత్తగా విధించిన నిషేధాన్ని సవాల్ చేస్తూ వేసిన పిటిషన్‌పై అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రజల్ని ఊపిరిపీల్చుకోనివ్వండి, పండుగను జరుపుకోవడానికి అనేక మార్గాలున్నాయి, మిఠాయిల కోసం ఆ డబ్బులు ఖర్చు చేయండి అంటూ సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఢిల్లీలో దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చకుండా ఆప్ ప్రభుత్వం విధించిన నిషేధాన్ని సవాల్ చేస్తూ బిజెపి ఎంపి మనోజ్‌తివారీ వేసిన పిటిషన్ విషయంలో సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఇదే అంశంపై దాఖలైన మరో పిటిషన్‌ను విచారణకు స్వీకరించేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. అన్ని రకాల బాణాసంచా తయారీ,అమ్మకాలు, వినియోగంపై ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ(డిపిసిసి) గంపగుత్తగా నిషేధం విధించడాన్ని ఈ పిటిషన్ సవాల్ చేసింది. సుప్రీంకోర్టులో ఇదే అంశంపై పలు వ్యాజ్యాలు పెండింగ్‌లో ఉన్నందున విచారణ జరపబోమని హైకోర్టు స్పష్టం చేసింది. డిపిసిసి సెప్టెంబర్ 14న బాణాసంచాపై నిషేధం విధిస్తూ ప్రకటన చేసింది. నిషేధాజ్ఞలు 2023 జనవరి 1 వరకు అమలులో ఉంటాయని తెలిపింది. బాణాసంచా నిషేధాన్ని అమలు జరిగేలా చూడడానికి 408 బృందాలను ఏర్పాటు చేసింది. నిబంధనలు ఉల్లంఘించినవారిపై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి.

## ఎవరి మాటా వినం.. మమ్మల్ని ఎవరూ డిక్టేట్ చేయలేరు..

### వన్డే ప్రపంచ కప్‌పై కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** వచ్చే ఏడాది జరిగే ఆసియా కప్, వన్డే ప్రపంచ కప్ విషయంలో భారత్, పాకిస్థాన్ క్రికెట్ సంఘాల మధ్య మాటల యుద్ధానికి తనదైన రీతిలో కేంద్ర క్రీడలశాఖమంత్రి అనురాగ్ ఠాకూర్ కౌంటరిచ్చారు. క్రికెట్ విషయంలోనేగాక, ఏ విషయంలోనూ మమ్మల్ని ఎవరూ డిక్టేట్ చేయలేరని ఠాకూర్ అన్నారు. ఎవరి మాటా వినాల్సిన అవసరం కూడా భారత్‌కు లేదన్నారు. వచ్చే ఏడాది ఆసియా కప్ పాకిస్థాన్‌లో జరగాల్సి ఉంది. అయితే,



అక్కడ క్రీడాకారులకు సరైన భద్రత కల్పించలేరన్న దృష్టితో ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఎసిసి) అధ్యక్షుడు, బిసిసిఐ కార్యదర్శి జయ్‌షా చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి. పాక్‌లో కాకుండా తటస్థ వేదికపై అయితేనే ఆసియా కప్ ఆడ్తామని జయ్‌షా అన్నారు. జయ్‌షా కామెంట్స్‌పై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పిసిబి) స్పందించింది. అలా అయితే, తాము కూడా భారత్‌లో జరిగే 2023 వన్డే ప్రపంచకప్‌లో పాల్గొనబోమని, ఎసిసి నుంచి వైదొలుగుతామని పిసిబి తెలిపింది. ఈ క్రమంలోనే అనురాగ్ ఠాకూర్ పై వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో జరిగే వన్డే ప్రపంచ కప్‌లో పాక్‌సహా అన్ని పెద్ద జట్లూ పాల్గొంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వన్డే ప్రపంచ కప్‌ను నిర్వహించే బాధ్యత బిసిసిఐదే. ఈ అంశంలో బిసిసిఐ స్పందిస్తుందన్నారు. భారత్ క్రీడలకు కేంద్రంలాంటిది. చాలా ప్రపంచ కప్‌లు ఇక్కడ నిర్వహించామని ఠాకూర్ గుర్తు చేశారు. ఇదిలా ఉండగా..అక్టోబర్ 23న ఆస్ట్రేలియాలో జరిగే టి 20 ప్రపంచ కప్‌లో పాక్‌తో భారత్ తలపడనుంది. సూపర్ 12లో భాగంగా రెండు జట్ల మధ్యా జరిగే మ్యాచ్ ఇరు దేశాల క్రీడాభిమానుల్లో ఆసక్తి నెలకొంది. గతేడాది దుబాయ్‌వేదికగా జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ చేతిలో భారత్ ఓడిపోయింది.

# 'ఐక్యూ' గీతాలు

కాయగూరల సాయిచరణ్, పల్లవి, ట్రాన్సీ హీరో, హీరోయిన్లుగా, దర్శకుడు జి ఎల్‌బి శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న వైవిధ్యభరితమైన



చిత్రం ఐక్యూ..కెఎల్పీ మూవీస్ బ్యానర్ పై కాయ గూరల లక్ష్మీపతి నిర్మిస్తు న్నారు. ఈసినిమాలో కాయ గూరల లక్ష్మీపతి, పల్లె రఘునాథ్‌రెడ్డి ప్రత్యేక పాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రంలో సుమన్,సూర్య, బెనర్జీ, సత్య ప్రకాష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆడియో రిలీజ్ వేడుకను ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు.

# చిత్తూరు యాసకోసం చాలా కష్టపడ్డా



విష్ణు మంచు టైటిల్ పాత్రలోనటిస్తున్న చిత్రం జిన్నా. తెలుగు, హిందీ, మలయాళ భాషల్లో రూపొందుతున్న ఈచిత్రాన్ని అవా ఎంటర్‌టైన్ మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నాయి. ఈషాన్ సూర్య దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 21న విడుదల కానుంది. ఈనేపథ్యంలో విష్ణు మంచు మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..ఇప్పటి వరకు ఈసినిమాను రెండు షోలు వేసి ప్రివ్యూ చూపించాం.. అందరూ విపరీతంగా ఎంజాయ్ చేశారు. ఇంటర్వెల్‌కు అందరూ షాక్ అవుతారు. నాకు యాక్షన్ కామెడీ జానర్ కలిసి వచ్చింది.. నాకు వచ్చిన హిట్లన్నీ కూడ ఆ జానర్‌లో చేసినవే.. నా క్యారెక్టర్ పేరు జి.నాగేశ్వరరావు జీనా అని పిలిస్తేబాగోదు అందుకే జిన్నా అని టైటిల్ పెట్టాం.ఈ సినిమా కోసం చిత్తూరుయాస మాట్లాడాల్సి వచ్చింది.. ఆ యాస కోసం కష్టపడ్డాను.. మూల కథ జి.నాగేశ్వరరెడ్డిగారిదే.. కోన వెంకట్‌గారు పూర్తిగా రెడీ చేశారు. నా కెరీర్ బెస్ట్ ఆల్బమ్ అవుతుంది.. జిన్నా అనేది నలుగురు స్నేహితుల కథ.. యాక్షన్ కామెడీ జానర్‌లో సినిమాను చేయాలని అను కుంటున్నారు. త్వరలో శ్రీను వైట్ల గారితో మూవీ కచ్చితంగా ఉంటుంది.


# చాలా గర్వంగా ఉంది:

టాలీవుడ్ స్టార్ హీరో కార్తీ తాజా చిత్రం 'సర్దార్'. ఈనెల 21న రిలీజ్‌కు రెడీ అయిన సంగతి తెలిసిందే.. ఈచిత్రంలో రాశీఖన్నా, రజీషా విజయన్ హీరోయిన్లుగా నటించారు. ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్.లక్ష్మణ్‌కుమార్ భారీస్థాయిలో నిర్మించారు.. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. యాక్షన్ థ్రిల్లింగ్ మూవీగా తెరకెక్కింది.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా ఇర్వహించారు.. అన్నపూర్ణ స్టూడియోస్ ఈచిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తోంది.. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అక్కినేని నాగార్జున మాటా ్లడుతూ, కార్తీతో కలిసి ఊపిరి సినిమా చేసిన ఎక్స్‌పీరియన్స్ నేను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. అన్నయ్య సూర్య ఒక పెద్ద సూపర్‌స్టార్



## 'సర్దార్' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అక్కినేని నాగార్జున

అయినప్పటికీ కూడ బయటకు వచ్చి తనను తాను నటుడిగా ప్రూవ్ చేసుకున్నాడని అన్నారు. అదేవిధంగా తెలుగులో చిరంజీవిగారి తమ్ముడు పవన్‌కల్యాణ్, కన్నడలో పునీత్‌రాజ్‌కుమార్ వంటివారుకూడ అదే తరహాలో గొప్ప పేరు అందుకున్నారని చెప్పారు. సర్దార్ మూవీ గురించి చెప్పాలంటే పిఎస్ మిత్రన్ ఎంతో అద్భుతంగా తీశారన్నారు. ట్రైలర్ అయితే అదిరిపోయిందనాౖను. తప్పకుండా అక్టోబర్ 21న రిలీజ్ కానున్న ఈచిత్రం సూపర్‌హిట్ అందుకుని అనందాన్నిస్తుందనే నమ్మకం ఉంద న్నారు. ఇలాంటి మంచి కంటెంట్ ఉన్న మూవీ తెలుగులో రిలీజ్ చేస్తుండటం గర్వంగా ఉందన్నారు.. హీరో కార్తీ మాట్లాడుతూ, తనకెంతో ఇష్టమైన నాగార్జునగారు ఈ ఈవెంట్‌కు గెస్ట్‌గా రావటం ఆనందంగా ఉందన్నారు. తొలిసారిగా ఇందులో తండ్రి, కొడుకులుగా నటిస్తున్నానని, గతంలో మిత్రన్‌గారు అభిమన్యుడు మూవీలో డిజిటల్ క్రైమ్‌కు సంబం ధించిన అంశాన్ని చూపించి ఏ విధంగా ఆడియెన్స్ మెప్పు పొందారో, అదేవిధంగా ఇందులో కూడ మన కళ్ల ముందు ఉండి మనం పట్టించుకోని ఒక ముఖ్యఅంశాన్ని తీసుకుని గ్రాండ్‌గా తెరకెక్కించారని అన్నారు. టీం మొత్తం కూడ పాన్‌ఇండియా మూవీ తరహాలో ఎంతో కష్టపడిందని అన్నారు. తప్పకుండా నేను ఎంతో ప్రేమించే తెలుగు ఆడియెన్స్ ఈ మూవీని ఆదరిస్తారని అనుకుంటున్నానని అన్నారు. హీరోయిన్ రజీషా విజయన్ మాట్లాడుతూ, గీతాంజలి మూవీ చూసి నాగార్జునగారి ఫ్యాన్ అయ్యానని చెప్పారు.. ఆలాంటి స్టార్ నేడు మా మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌కు గెస్ట్‌గా రావటం ఆనందంగా ఉందన్నారు. ఈ చిత్రంలో ఇందిరా పాత్రలో నటించానని, తప్పకుండా ఆ పాత్ర ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటుందని అన్నారు.. నటి లైలా మాట్లాడుతూ, చాలా గ్యాప్ తర్వాత సర్దార్ మూవీ చేసినట్టు తెలిపారు.. ఇందులో కార్తీ ఎంతో అద్భుతంగా పెర్ఫార్మ్‌చేశారని అన్నారు.




# 'కేజీఎఫ్' తాతయ్య మెయిన్‌రోల్

కేజీఎఫ్ తాతయ్య కృష్ణోజీరావు ప్రధానపాత్రలో కేసరిఫిలిం కాప్చర్ బ్యానర్‌పై నిర్మిస్తున్న చిత్రం 'ఒక సెక్సెంట్ కథ'.. తాజాగా ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశా రు. ట్రైలర్ లో ఈచిత్రం కథా నేప థ్యాన్ని చూపిం చారు. సినీ జూనియర్ ఆర్టిస్టుగా పని చేసిన నారా



యణ ఆలియాస్ నానో నారా యణ కేజీ ఎఫ్ సినిమా తర్వాత చాలా పాపులర్ అయ్యారు. ట్రైలర్‌లో కామెడీ, లవ్, డ్రామా ఎమోషన్స్ అన్నీ ఉటాయి. అరవ్ రిషిక్ నేపథ్యం సంగీతం డీసెంట్‌గా ఉంది.. త్వరలోనే ఈచిత్రం విడుదల తేదీని మేకర్స్ ప్రకటించ నున్నారు.

# 'తోడేలు'గా రాబోతున్న 'బేడియా'



బాలీవుడ్ యంగ్‌స్టార్ వరుణ్‌ధావ్ కొత్త చిత్రం బేడియా ఈచిత్రం ట్రైలర్ వచ్చేసింది.. హారర్ కామెడీ ఎలిమెంట్స్‌తో సాగిన ఈట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది.. ఇండియన్ స్క్రీన్‌పై తొలి క్రియేచర్‌కామెడీ జానర్ మూవీ గా ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు దర్శకుడు అమర్ కౌశిక్.. ఈ సినిమాను తెలుగులో 'తోడేలు' పేరుతో విడుదల చేస్తున్నారు. కృతిసనన్ హీరో యిన్‌గా నటిస్తోంది.. జియో స్టూడియోస్ సమర్పణలో మ్యాదాక్ ఫిలింస్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది. దినేష్ విజాన్ నిర్మాతగా వ్యవహరి స్తున్నారు. హీరో వరుణ్ ధావన్ ఇండస్ట్రీలో అడుగుపెట్టి పదేళ్లవుతున్న సందర్భగా తోడేలు ట్రైలర్‌ను విడుదల చేశారు..కాగా బేడియా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో నవంబర్ 25న విడుదల కానుంది. అరుణాచల్ అడవుల నేపథ్యంలో బేడియా కథ సాగుతుంది.. ట్రైలర్ విడుదల సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ, ఈ కథను ఫైనల్ చేసినపుడే ఈచిత్రాన్ని ఇంత భారీ స్కేల్‌లో నిర్మించాలని నిర్ణయించామని, దేశ, విదేశాల్లో పేరున్న విఎఫ్ఎక్స్ కంపెనీలు మా చిత్రానికి పనిచేశాయని తెలిపారు. కుటుంబ సమేతంగా ప్రేక్షకులు థియేటర్లలో ఎంజాయ్ చేసేలా ఉంటుందన్నారు. త్రీడీ ఫార్మాట్‌లోనూ ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుండటం విశేషం.

## పక్కా పైసా వసూల్ అయ్యే మూవీ..



అందాల భామ పాయల్‌రాజ్‌పుత్.. తాజా గా డైనమిక్ హీరో మంచువిష్ణుతో కలిసి 'జిన్నా' చిత్రంలో నటిస్తోంది.. ఈచిత్రంలో సన్నీలియోన్ కూడ నటిం చటం విశేషం.. అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై ఈ చిత్రం రూపొందు తోంది.. ఈషాన్ సూర్య దర్శకత్వం వ హించారు.. జి.నాగేశ్వరరెడ్డి కథ అందిం చిన ఈచిత్రానికి కోన వెంకట్ స్క్రిప్టు అందించటమే కాకుండా క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరి స్తున్నారు.. అనూప్ రూబెన్స్ సంగీతం అందించిన ఈచిత్రం ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసంద్భంగా హీరోయిన్ పాయల్‌రాజ్‌పుత్ మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. లాక్‌డౌన్ సమయంలో చాలా స్ట్రగుల్ ఫేస్ చేశాను. నాకు దగ్గరైన వ్యక్తిని కోల్పోయాను..లైఫ్ అంటే ఏంటి అనేది దాని నుంచి చాలా నేర్చుకున్నాను.జిన్నా సినిమా విషయానికొస్తే.. నాకు మోహన్‌బాబుసార్ ఫోన్‌చేసి అనగనగా ఓ అతిథి సినిమాలో చాలా బాగా నటించావు అని అనటం చాలా గ్రేట్‌గా ఫీలయ్యా.. నిజం చెప్పాలంటే ఆ సినిమా నాకు ఒక యాక్ట్రెస్‌గా చాలా సంతృప్తి నిచ్చింది.. ఆ తర్వాత రెండు నెలలకు జిన్నా ప్రాజెక్టులో వర్క్‌చేసే అవకాశం వచ్చిం ది. జిన్నా మూవీలో నటించే అవకాశం రావటానికి ప్రధానకారణమైన మోహన్‌బాబుగారికి బిగ్ థాంక్స్‌చెప్పు కుంటున్నాను.. నా క్యారెక్టర్ వెరీ యూనిక్‌గా ఉంటుంది. విలేజ్ గర్ల్‌గా స్వాతి అనే పాత్రలో పికిల్స్ అమ్మే అమ్మాయిగా నటించా.. ఇది పక్కా పైసా వసూల్ అయ్యే మాస్ రొమాంటిక్, యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీ.




# 'స్లమ్ డాగ్ హజ్బెండ్'

సంజయ్‌రావు హీరోగా మైక్ మూవీస్ నిర్మిస్తున్న కామికల్ ఎంటర్‌టైనర్ 'స్లమ్ డాగ్ హజ్బెండ్', ప్రణవి మానుకొండ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రంతో ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ శిష్యుడు డాక్టర్ ఎఆర్ శ్రీధర్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి నిర్మాతలు. ఈచిత్రంలో బ్రహ్మాజీ,సప్తగిరి కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. చిత్రీకరణ తుదిదశల్లో ఉంది.. తాజాగా ఈచిత్రం నుంచి ఫ్రస్టేషన్ సాంగ్‌ను ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి విడుదల చేశారు. పాట కాన్సెప్ట్ బాగుందని, టీంకు ఆల్‌ది బెస్ట్ తెలిపారు. చమ్మక్ చంద్ర, గుండు సుదర్శన్ , ఫిష్ వెంకట్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

# టోక్యోలో ఆర్‌ఆర్‌ఆర్ టీం

మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్, దర్శక దిగ్గజం రాజమౌళి కలిసి చేసిన భారీ పాన్‌ఇండియా మూవీ ఆర్‌ఆర్‌ఆర్ అనే విషయం అందరికీ విదితమే.. ఈచిత్రం మొదటి నుంచి సెన్సేషన్ హైప్‌ను క్రియేట్ చేసింది..వీరి ముగ్గురి కాంబినేషన్ ఇండ్రస్టీలో నెవర్‌బిఫోర్



కాంబినేషన్‌గా చరిత్రలో నిలిచింది.. ఈచిత్రం ఇప్పటికే ఇండియాతోపాటు యుఎస్‌లో భారీ రికార్డులు క్రియేట్ చేసింది.. ఈ చిత్రం రిలీజ్ అయిన చాన్నాళ్ల తర్వాత మళ్లీ ఈ ముగ్గురూ ఒకే ఫ్రేమ్‌లోకన్పించారు..తాజాగా జపాన్ ఈచిత్రం విడుదల కాబోతోంది. ప్రమోషన్లలో భాగంగా జపాన్ వెళ్లిన వీరు అక్కడ మీడియాతో కాసేపు ముచ్చటించారు. దీనికి సంబం ధించిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి..

## ఓటిటి కబుర్లు: 'ఒకే ఒక జీవితం'..



టాలీవుడ్‌లో తాజాగా విడుదలై హిట్ అందుకున్న చిత్రం 'ఒకే ఒక జీవితం'.. ఈచిత్రాన్ని శ్రీకార్తీక్ తెరకెక్కించారు.. ఈచిత్రంలో యంగ్ హీరో శర్వా నంద్, ప్రియదర్శి హీరో హీరోయిన్లుగా నటిం చారు. ఇపుడు ఓటిటిలోకి వచ్చేసింది.. సోనీలివ్ ఈచిత్రం ఓటిటి హక్కులను సొంతం చేసుకుంది. తాజాగా ఈచిత్రం స్ట్రీమింగ్ అవుతోంది.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మించిన ఈచిత్రంలో అక్కినేని అమల కీలకపాత్రలో ప్రేక్షకులను మెప్పించిన సంగతి తెలిసిందే.






# వాణిజ్య, వ్యాపార సమస్యల పరిష్కారానికే ట్రేడ్ అడ్వైజరీ కమిటీ

## – రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**తిరుపతిరూరల్, అక్టోబర్20 ప్రభాతవార్త:** వాణిజ్య, వ్యాపార సమస్యల పరిష్కారికో ట్రేడ్ అడ్వజరీ కమిటీ' ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. దేశంలోనే మన రాష్ట్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో గత నాలుగు సంవత్సరాలుగా మొదటి స్థానంలో ఉందని, ఎగుమతులలో 2019లో 7వ స్థానంలో ఉంటే, నేడు 4వ స్థానంలో ఉందని




మంత్రి బుగ్గన అన్నారు. గురువారం స్థానిక ఎస్వీ యూనివర్శిటీ సెనెట్ హాలులో' ట్రేడ్ అడ్వజరీ కమిటీ' సమావేశం' రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ' ట్రేడ్ అడ్వజరీ కమిటీ' సమావేశంలో ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి మాట్లాడుతూ మంత్రి బుగ్గన ఆర్థిక అవగాహన కలిగిన మంత్రిగా, జగనన్నకు తోడుగా ఉండి నవరత్నాలను సమర్థవతంగా అమలు చేస్తున్నారని కొనియాడారు. ఆర్థిక మంత్రి బుగ్గన లండన్‌లో విద్యనభ్యసించిన, పేదల హృదయాలలో స్థానం సంపాదించారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నవరత్నాలు అమలు వల్ల ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న పారిశుధ్య కార్మికులకు జీతాలు పెంచాలని అడిగినప్పుడు మీరు, నేను చేయలేని పనులు చేస్తున్న వీరికి న్యాయమైన కోరికలు తీర్చాలని మాతో అన్నారని, ఒంటరి మహిళా వితంతువుకు కూడా పథకాలు అందాలని సూచించిన గొప్ప వ్యక్తి సి.యం.జగనన్న అన్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ సామాన్య మానవుని సంక్షేమం చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వానికి ఆధాయం వాణిజ్య పన్నుల ద్వారానే వస్తుందన్నారు. పూర్వం రాజులు పాలనకు భూమి శిస్తు లాంటివి వసూలు చేసే వాళ్ళని, ప్రజాస్వామ్యంలో క్రమంగా ప్రపంచమంతటా వాణిజ్య పన్నులపైనే ప్రభుత్వాలు ఆధార పడుతున్న విషయం తెల్సిందే అన్నారు. వ్యాపారస్తులంటే ఏదో కొట్టేసే వాళ్ళని అనుకునేవారని, వాస్తవంగా కష్టపడి, అప్పులు చేసి, ఆస్తులు తాకట్టు పెట్టి వ్యాపారం కొనసాగిస్తారన్నారు. అందుకే ముఖ్యమంత్రి వ్యాపారస్తులను స్నేహ పూర్వకంగా భావించి ఇబ్బంది పెట్టకుండా పన్నుల రాబడి చూడాలని ట్రేడ్ అడ్వజరీ కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారన్నారు. ఆ మేరకు మొదట అనంతపురంలో నేడు రెండోవది తిరుపతిలో కమిటీ సమావేశం నిర్వహించామని తెలిపారు. కోవిడ్ కారణంగా ప్రపంచ వ్యాపారాలు స్తంభించి, అతలాకుతలం అయిందని, అయినా సామాన్యుడిని కాపాడాల్సిన బాధ్యత, భరోసా ప్రభుత్వంపై ఉందని, ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. చిత్తశుద్ధితో పనిచేస్తుంటే ప్రతి పక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వం 2వేల కోట్లు ఖర్చుపెట్టి రోడ్లు బాగు చేయలేదని, వైకాపా ప్రభుత్వమే ప్రజా సంక్షేమం కోరి కోట్లు ఖర్చు చేసి రోడ్లు బాగు చేసినట్లు తెలిపారు. ఫ్రెండ్లీ బిజినెస్ నిర్వహిస్తున్నందుకే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో వరుసగా మొదటి స్థానంలో నిలుస్తున్నామని తెలిపారు. ఎగుమతులలో 2019లో 7వ స్థానంలో నేడు 4వ స్థానంలో ఉందన్నారు. ఎగుమతు అవకాశాలలో రాష్ట్రానికి 2వ స్థానం ఉందని, అందుకే విశాఖ -చెన్నై, చెన్నై - బెంగళూరు ఇండస్ట్రీయల్ కారిడార్లు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. పరిశ్రమలకు కావాలల్సిన నైపుణ్యత కలిగిన ఉద్యోగాల శిక్షణ కొరకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను 176 ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే అందులో 66 కేంద్రాలు పని చేస్తున్నాయన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం సేవ చేయాలనే చిత్తశుద్దితో పని చేస్తున్నామన్నారు. మామిడి, చింతపండులపై జీఎస్టీ తొలగించాలని, గోవాలో జరిగిన 35వ జీఎస్టీ మీట్‌లో వీటి ప్రాధాన్యత సూచించి వెంటనే చర్యలు చేపట్టేలా చేయగలిగామన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన 34వ జీఎస్టీ మీట్‌లో ఏ ఒక్కటీ సాధించలేదని వివరించారు. ప్రతి మూడు మాసాలకు ట్రేడ్ అడ్వజరీ మీటింగ్‌లలో నిర్వహించిన వ్యాపారస్తులు, పారిశ్రామిక వేత్తలు సూచించే సమస్యలు, సూచనలను కేంద్ర జీఎస్టీ మీట్‌లో పరిష్కారానికి మా వంతు సహకారం ఉంటుందని వివరించారు. రెస్టారెంట్స్, హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ సమస్యలపై రజిత దిగుమతుల సుంకంపై త్వరగా అందేలా చూడాలన్నారు. ఫుడ్ ఐటమ్స్‌పై టాక్స్ తగ్గించాలరన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మంజునాధ్ మాట్లాడుతూ ఇటుకలపై టాక్స్ తగ్గించాలన్నారు. నిత్యవసర వస్తువులపై 25 కేజీల వరకు టాక్స్ తగ్గించాలన్నారు. ఈ సమావేశంలో తిరుపతి ఎం.పి. డాక్టర్ గురుమూర్తి, రాష్ట్ర ఉన్నతాధికారులు, వ్యాపార వేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్స్, టాక్స్ చీఫ్ కమిషనర్ గిరిజా శంకర్, సెక్రటరీ గుల్జార్, స్పెషల్ సి.ఎస్ ఎస్ రావత్, కమిషనర్ రవి శంకర్, అడిషనల్ కమిషనర్ నాగేంద్ర, బాలాజీ, జాయింట్ కమిషనర్ స్టీఫెన్ సన్, రాష్ట్ర ఉన్నతాధికారులు, వ్యాపార వేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్స్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



టిడిపి నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్.

# బాబాయ్ హత్య కేసులో సిఎం జగన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి

## – టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన బాబాయ్ హత్య నేరంలో హంతకులతో కుమ్మక్కయ్యారని ఆరోపిస్తూ సిఎం స్థానంలో ఉండే అర్హతలేదని, తక్షణమే సిఎం పదవికి రాజీనామా చెయ్యాలని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) డిమాండ్ చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగి 43 నెలలైనా ఇంతవరకు నిందితులను పట్టుకోలేకపోవటం వెనుక ఏమి జరుగుతుందో అర్థం అవుతుందన్నారు. కేసు విచారణలో రాష్ట్ర ప్రభుత్వం సిబిఐకి సహకరించకపోవటం, నిందితులకు ఏపి పోలీసు వ్యవస్థ అండగా నిలవడం, సిబిఐ విచారణ కోరుతూ కోర్టులో వేసిన పిటీషన్‌ను జగన్మోహనరెడ్డి వెనక్కు తీసుకోవటం వంటి ఘటనలన్నీ ఈనేరంలో జగన్మోమనరెడ్డి ప్రమేయం ఉన్నట్లు ఎత్తిచూపుతున్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఆటవిక రాక్షస పరిపాలన రాజ్యమేలుతోందని, హత్యకేసులో నిందితులను పట్టుకోవాలనే ఆలోచన ఏపి ప్రభుత్వానికి లేదన్నారు. జగన్మోహనరెడ్డి చెల్లెలు వివేకానందరెడ్డి కుమార్తె సునీత సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేయటం జరిగిందన్నారు. హత్యకేసు విచారణ ఏపిలో కొనసాగితే కేసు కొలిక్కిరాదని, హత్య సూత్రదారులు బయటపడరని న్యాయస్థానం వ్యాఖ్యానించిందంటే సిఎం స్థానంలో కూర్చోవడానికి జగన్మోహనరెడ్డికి అసలు అర్హత ఎక్కడుందని ప్రశ్నించారు. ఏమాత్రం నైతిక విలువలు ఉన్నా జగన్మోహనరెడ్డి వెంటనే సిఎం పదవి నుండి తప్పుకోవాలని అన్నారు. వివేక హత్య జరిగిన రోజు ఘటనా స్థలానికి వెళ్ళిన సిఐ శంకరయ్య సాక్షా ్యలు దొరకకుండా చేయడానికి సహకరించితానే నిందితునిగా మారాడన్నారు. కేసు విచారణలో తప్పుడు అడుగులువేసిన సిఎం డిజిపిని శంకరయ్య వద్దకు రాయబారిగా పంపలేదా, శంకరయ్యకు పోస్టింగ్ ఇస్తామని ప్రలోభపెట్టింది నిజం కాదా అంటూ ప్రశ్నించారు. అప్రూవర్‌గా మారిన దస్తగిరిపై కుట్ర జరుగుతోందని, అతనిగన్‌మెన్‌లను మార్చటం, అతడి ట్రాక్టర్ చోరీచేయటం, ఐస్ ఫ్యాక్టరీకి కరెంటు కట్ చేయటం, అతడి తమ్ముడి కొట్టి అతడిపై కేసు పెట్టించటం వంటి చర్యలను ఏమంటారని నిగ్గదీశారు. నాకు ప్రాణహాని ఉందని దస్తగిరి ఎస్‌పి దగ్గర వేడుకుంటే ఎగతాళిగా మాట్లాడారని ఆరోపించారు. వివేకా హత్య కుసులో ఏ-5గావున్న శివశంకర్‌రెడ్డి అత్యంత ఖరీదైన, ఒక వాదనకు రూ.50 లక్షలు తీసుకునేంత న్యాయవాదిని పెట్టుకోవటం ఎలా జరిగిందని, అంత డబ్బు ఎక్కడి నుండి వస్తుందని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. ఈ నేరంలో సిఎంను విచారించాల్సిందేనని తద్వారా తగిన సమాచారం రాబడితేనే కేసు ముగుస్తుందని రాజగోపాల్ అభిప్రాయపడ్డారు. కాగా సమావేశంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, గట్టిడి దుర్గాప్రసాదు, అన్వర్, కన్నెబోయిన రామలక్ష్మి ్మ, పేరం సైదేశ్వరరావు, ఇర్రి నరసింహారావు, గొట్టే నాగరాజు, వేదులాపురి సైదా అలేఖ్య, బొల్లా వెంకటేశ్వరరావు, చావా నాగేశ్వరరావు, గోంగూర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటన్ ప్రధాని రాజీనామా

≫ కొట్టాయని, ఆపరిణామాలు అతివేగంగా చాలాదూరం వెళ్లాయని, అందుకు నేనే బాధ్యత తీసుకుంటున్నానని చెప్పారు. అందుకు కొంత సమయం ఇస్తే అన్నీ చక్కబెడతానని చెప్పారు. అయితే అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ట్రస్‌ను ఎంపికచేసి తప్పుచేసామన్న భావనకు కన్సర్వేటివ్‌పార్టీ నాయకత్వం వచ్చేసింది. అవిశ్వాసం ద్వారా ఆమెను గద్దెదించేందుకు సుమారు వందమందికిపైగా ఆపార్టీ ఎంపిలే కసరత్తులుచేస్తున్నారన్న వార్తలు కూడా లిజ్‌ట్రస్‌పై ఒత్తిడినిపెంచాయి. అలాంటివాటికి అవకాశం ఇవ్వకుండానే ఇపుడు ట్రస్ రాజీనామాచేసారు. బడ్జెట్‌తర్వాత ఊహించిన పరిణామాలతో ఆర్థికమంత్రి క్వాసీ క్వార్టెంగ్‌ను తప్పించి ఆర్థిక మంత్రిగా జెరెమీ హంట్‌ను నియమించారు. దీనితో కన్సర్వేటివ్‌పార్టీలో 62శాతంమంది నేతలు తాము సరైన అభ్యర్థిని ఎన్నుకోలేదన్న భావనకు వచ్చినట్లు ఒక సర్వేలో తేలింది.

**కొంపముంచిన మినీ బడ్జెట్**

రాజీనామాకు ఇటీవల ప్రవేశపెట్టినమినీ బడ్జెట్‌కారణమయింది. అంతేకాకుండా తన ఆర్థిక ప్రణాళికల్లో సామాన్యులతోపాటు సంపన్నులకు కూడా పన్నుల్లో కోతను అన్వయింపచేయడం విమర్శలకు తావిచ్చింది. దీనివల్ల ప్రభుత్వానికి వ్యయసంక్షోభం పెరుగుతుందని సొంతపార్టీనుంచే విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఇంధన ధరల కట్టడికి ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేకపోవడం వంటివి ఆమె రాజీనామావరకూ తీసుకువచ్చాయి. డాలరుతోపోలిస్తే పౌండ్ కనిష్టస్థాయికి పడిపోయింది మార్కెట్లు కనీవినీ ఎరుగని నష్టాలుమూటగట్టుకున్నాయి. ద్రవ్యోల్బణం 10.1శాతానికి పెరిగిందన్న విమర్శలు కూడా లిజ్‌ట్రస్‌ను తాకాయి. ఈపరిణామాలనేపథ్యంలో ఆమె తప్పు జరిగిందని పశ్చాత్తాపం వ్యక్తంచేసినా పార్లమెంటు సభ్యులనుంచి నిరసనలే ఎదురయ్యాయి. ఎంపిల ప్రశ్నలకు జవాబిచ్చేందుకు పార్లమెంటుకు వచ్చిన లిజ్‌ట్రస్‌కు రాజీనామాచేయాలంటూ నిరసన నినాదాలు ఎదురయ్యాయి. ప్రతిపక్ష లేబర్‌పార్టీ నేత కెయిర్ స్టార్మెర్ అయితే అమె ఇంకా పదవిలో ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. ఎదురొడ్డిపోరాడే నాయకురాలినని, కఠిన నిర్ణయాలు తీసుకోడానికి తానెప్పుడూ సిద్ధమేనని బరినుంచి పారిపోయే పిరికిదాన్ని కాదని ఆమె సమాధానం ఇచ్చిన 24 గంటలకే రాజీనామాచేసారు.

**బ్రిటన్‌రాజుకు రాజీనామా లేఖ**

తన రాజీనామా లేఖను బ్రిటన్‌రాజు ఛార్లెస్‌కు పంపించామని, రాజీనామాకు దారితీసి అంశాలు కూడా లేఖలో వివరించినట్లు లిజ్‌ట్రస్ తెలిపారు. ఆర్థికవ్యవస్థ మరింత గందరగోళానికి గురైన స్థితిలో ఇద్దరు మంత్రులు వైదొలిగారు. హోంమంత్రి, ఆర్థికమంత్రులిద్దరూ రాజీనామాలుచేసారు. మరోపక్క బ్రిటన్‌లో మాంద్యంపరిస్థితులు తీవ్రతరం అవుతున్నాయి. తదుపరి ప్రధాని ఎన్నికయ్యేంతవరకూ మాత్రమే తాను పదవిలో ఉంటానని లిజ్‌ట్రస్ స్పష్టంచేసారు. తీవ్ర ఆర్థిక, అంతర్జాతీయ అస్థిరత కొనసాగుతున్న సమయంలో తానుప్రధానిపదవిని చేపట్టానని, ఉక్రెయిన్‌పై పుతిన్‌యుద్ధం, యూరప్‌తోపాటుబ్రిటన్‌కు ముప్పుగా మారిందని, ఈపరిస్థితి దేశ ఆర్థికపరిస్థితిని మరింత క్షీణింపచేసిందని లిజ్‌ట్రస్ వెల్లడించారు.

**రిషిసునక్‌కు మళ్లీ ఛాన్స్**

బ్రిటన్‌ప్రధానిరేసులో ముందునుంచి వినిపించిన రిషిసునక్ పేరు మళ్లీ ఇపుడు తెరపైకి వచ్చింది. లిజ్‌ట్రస్‌తో పోటీపడిన రిషిసునక్ ఓటమి పాలయిన సంగతి తెలిసిందే. బోరిస్‌జాన్సన్‌రాజీనామా తర్వాత దశలవారీగాజరిగిన ప్రధాని ఎంపిక ప్రక్రియలో అన్నింటా విజయం సాధిస్తూ వచ్చిన రిషిసునక్ చివరి దశలో లిజ్‌ట్రస్‌పైచేయి సాధించి ప్రధాని పదవికి ఎంపికయ్యారు. ఇపుడు మళ్లీ రిషిసునక్‌పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఇపుడు రిషిసునక్‌తోపాటు బెన్ వాలెస్, పెన్నీ మోర్డాంట్‌పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిలో ఒక్కొక్కరిపైనా ఒక్కోరకమైన ఆరోపణలున్నాయి.

రిషిసునక్‌ను నాయకునిగా ఎన్నుకుంటే పార్టీ చీలిపోతుందని కొందరు హెచ్చరిస్తు బోరిస్‌జాన్సన్ రాజీనామాకు ఆయనే కారణమని కొంతమంది ఎంపిల వాదనగా ఉంది. ఆర్థికవ్యవస్థను నడిపించే సత్తా పెన్నీకి లేదని కొందరు చెపుతుంటే బెన్‌వాలెస్ ఇప్పటికిప్పుడు లిజ్‌ట్రస్ దిగిపోవడాన్ని కూడకోరుకోవడంలేదు ప్రస్తుతం స్థిరత్వంపై దృష్టిపెట్టాలని, ప్రధానికి మరికొంత సమయం ఇవ్వాలని ఆయనభావించారు.

ఇక మొత్తంగాచూస్తే రిషిసునక్, పెన్నీ మోర్డాంట్‌లమధ్యనే ప్రధానపోటీ ఉంది. వందమంది ఎంపిలున్న టోరీపార్టీలోమెజార్టీ ఎంపిలు రిషివైపే మొగ్గుచూపిస్తున్నారు.

# బిజెపి, టిఆర్ఎస్ ప్రవర్తనతో మునుగోడులో ప్రజాస్వామ్యం అపహాస్యం

## ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యేలా బిజెపి, టిఆర్ఎస్ ప్రవర్తిస్తున్నారని ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎంపి మధుయాష్కిగౌడ్, ఏఐసిసి కార్యదర్శి నదీమ్ జావిద్, వినోద్‌కుమార్‌లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రెండు పార్టీ నాయకులు దారుణంగా మాట్లాడుతున్నారన్నారు. మద్యం, డబ్బు ప్రభావంతో గెలవాలని బిజెపి, టిఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారన్నారు. మునుగోడు ్రరజలు చాలా చైతన్యం ఉన్నవారని, బిజెపి, టిఆర్ఎస్ ప్రలోభాలకు లొంగరన్నారు. మునుగోడు ప్రజలు కాంగ్రెస్ వైపు మద్దతుగా నిలుస్తారన్న నమ్మకం ఉందన్నారు. కెసిఆర్ ఫానలలో ఎన్నికల సంఘం చాలా అధ్వాన్నంగా పనిచేస్తుందన్నారు. ఎన్నికల ప్రక్రియలో నవన్ని అవకతవకలు జరిగినా ఎన్నికల సంఘం పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. రాజకీయాలు ఇంత దిగజారుడుతనానికి కెసిఆర్ కారణం అన్నారు. మునుగోడులో బిజెపి, టిఆర్ఎస్ పంపిణీ చేస్తున్న డబ్బు ప్రజలను దోచుకున్న సొమ్మే అన్నారు. ఏఐసిసి అధ్యక్షుడిగా ఖర్గే గెలవడం కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యానికి నిదర్శనం అన్నారు. ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ మరింత బలోపేం అవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్ గెలుస్తుందన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో దేశ చరిత్రలో నిలిచిపోయే ఘట్టం అన్నారు. రాహుల్ పాదయాత్ర చరిత్రంలో నభూతో న భవిష్యత్తు అన్నట్లుగా ఉందన్నారు. రాష్ట్రంలో అనేక వర్గాలో రాహుల్ కలుస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్నారు.

# బిజెపికి, నడ్డాకు అబద్ధాలు చెప్పడం అలవాటే

## ట్విట్టర్‌లో మంత్రి కె.తారకరామారావు

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** బిజెపి అంటేనే జుమ్లాలు, అబద్దాలు అంటూ మంత్రి కె.తారకరామారావు విమర్శించారు. బిజెపికి, జెపి నడ్డాకు అబద్దాలు మాట్లాడటం అలావాటే అన్నారు. మర్రిగూడకు బిజెపికి ఇచ్చిన హామీలు ఏమయ్యాయంటూ ప్రశ్నించారు. 2016లో అప్పటి కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డా మునుగోడు నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా చౌటప్పల్‌లో ఫ్లోరైడ్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని, ఫ్లోరైడ్ బాధితులకు సాయం చేస్తామని మర్రిగూడలో 300 పడకల దవాఖాన ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారన్నారు.

ఆహామీల్లో ఎన్‌డిఏ ప్రభుత్వం ఒక్కటైనా నెరవేర్చిందా అంటూ ట్విట్టర్ వేదికగా నిలదీశారు.

# దేశ చరిత్రలో మైలురాయి కానున్న రాహుల్ పాదయాత్ర



- తెలంగాణలో 375 కిలోమీటర్ల పాదయాత్ర చేయబోతున్నారు
- ఎఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి
- భారత్ జోడో యాత్రపై సమావేశంలో పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మాణికంఠాగూర్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** దేశంలో ఎవరూ చేయలేదని ఒక సాహసోపేత యాత్రను ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ చేస్తున్నారని ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్, భారత్ జోడో యాత్ర మొబిలైజేషన్ కమిటీ చైర్మన్ ఏలేటీ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏఐసిసి సెక్రటరీ, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్, ఏఐసిసి సెక్రటరీ నదీమ్ జావిద్‌తో పాటు మహేశ్వర్‌రెడ్డిల అధ్యక్షతన భారత్ జోడో యాత్ర, జన సమీకరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర కోసం తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. 60 సంవత్సరాల తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన మహానేతకు నప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. భారతదేశ రాజకీయ చరిత్రంలో ఏ నేత చేయలేని సుదీర్ఘ పాదయాత్రను రాహుల్‌గాంధీ చేస్తున్నారన్నారు. రాహుల్‌గాంధీ యాత్రకి ప్రజలు స్వచ్చందంగా తరలివస్తున్నారని, దేశ చరిత్రలో రాహుల్‌గాంధీ యాత్ర నిలిచి పోతుందన్నారు.

తెలంగాణాలో రాహుల్‌గాంధీ 375 కిలోమీటర్లు పాదయాత్ర చేయబోతున్నారన్నారు. భారత్ జోడోనయాత్రలో మొబిలైజేషన్ కమిటీ కమిటీ కీలక పాత్ర పోషించబోతుందన్నారు. దేశంలో ఎవరూ చేయలేని ఒక సాహసోపేత యాత్రను రాహుల్‌గాంధీ చేస్తున్నారన్నారు. దేశ చరిత్రంలో రాహుల్‌గాంధీ పాదయాత్ర [illegible] మిగలబోతుందన్నారు. మక్తల్ నుంచి జుక్కల వరకు చార్మినార్ గుండా రాహుల్‌గాంధీ పాదయాత్ర సాగబోతుందన్నారు.

నవంబరు 1న నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద రాహుల్‌గాంధీ నివాళులు అర్పిస్తారన్నారు. ఉదయం 6గంటలకే పాదయాత్ర ప్రారంభం అవుతుందన్నారు.

ఉదయం 5గంటల నుంచి రాహుల్‌గాంధీ పాదయాత్రలో ప్రజలు పాల్గొనేందుకు సిద్దంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నామన్నారు. ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక రిసీవింగ్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. రేవంత్‌రెడ్డి మునుగోడు బాధ్యతలు తీసుకుని పనిచేస్తున్నారన్నారు. మేము జోడో యాత్రను బాధ్యత తీసుకుని పనిచేస్తున్నామన్నారు. ప్రతిరోజు రాహుల్‌గాంధీ కార్నర్ మీటింగ్‌లో లక్ష మంది పాల్గొంటారన్నారు.

# నిథమ్ భూకుంభకోణంలో చర్యలు ఏవి?

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చర్యలెందుకు తీసుకోవడం లేదు?: ఎఐసిసి సభ్యుడు బక్క జడ్సన్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటి(నిథమ్) మేనేజ్‌మెంట్ కేంద్ర పర్యాటక శాఖకు సంబంధించినదని, అయితే ఈ నిథమ్‌కు సంబంధించిన మూడు ఎకరాల భూమిని ఒక ప్రైవేటు సంస్థ తనఖా పెట్టి రూ.159 కోట్ల రుణం తీసుకుని ఏఐసిసి సభ్యులు బక్క జడ్సన్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నిథమ్ జరిగిన ఈ భూకుంభకోణం విషయంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారన్నారు.

అప్పటి టూరిజం సెక్రటరీ జయేష్‌రంజన్ మూడు ఎకరాల భూమికి సప్తరిషి హోటల్స్‌కి సింగిల్ బిడ్డర్‌కి పిపిపి పద్దతిలో ఇచ్చారన్నారు. ఫోర్ స్టార్ హోటల్ నిర్మాణం కోసం లీజుకు స్థలాన్ని ఇచ్చారన్నారు. అయితే టెండర్ల కోసం ఒకే బిడ్‌ను పరిగణలోకి తీసుకోవడం సెంట్రల్ విజిలెన్స్ మార్గదర్శకాలకు విరుద్ధం అన్నారు. వాస్తవాలను విస్మరించి ఇది అందజేసిందన్నారు. డబ్బులు పెట్టడానికి బదులుగా సప్తరుషి హోటల్స్ ఊడు ఎకరాల భూమిని పంజాబ్ నేషనల్ బ్యాంకులో తనఖా పెట్టి రూ.159కోట్ల రుణం తీసుకుందన్నారు.

# సేంద్రియ వ్యవసాయానికి 14 మిలియన్ హెక్టార్ల భూమి

## ఐకార్ డైరెక్టర్ మల్హోత్రా

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** సేంద్రీయ ఉత్పత్తులకు రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆ సాగును ప్రోత్సహిస్తోందని ఐకార్ డైరక్టర్, కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ మాజీ కమిషనర్ ఎస్‌కె మల్హోత్రా అన్నారు. ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా 2025 సంవత్సరం వరకూ 14 మిలియన్ హెక్టర్ల భూమిని సేంద్రీయ వ్యవసాయం కిందకు తీసుకురావాలని కేంద్రం యోచిస్తోందని చెప్పారు. హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో బయో అగ్రి 2022 నిర్వహించిన 'ది గ్లోబల్ గేట్ వే ఫర్ బయో ఆగ్ సొల్యూషన్స్' కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల పాటు సేంద్రీయ వ్యవసాయం, బయో ఎరువులు, ఉత్పత్తులు తదితర అంశాలపై ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ వ్యవసాయానికి నేల, విత్తనాలు, ఎరువులు మూడు స్తంభాలుగా ఉండగా, ఇప్పుడు నాలుగో స్తంభం వచ్చి చేరిందన్నారు. ప్రస్తుతం దేశంలో 537 బయో ఎరువుల యూనిట్లు ఉన్నాయని చెప్పారు. భవిష్యత్‌లో మరిన్ని బయో ఎరువులను ప్రాచుర్యంలోకి తీసుకురావాల్సి ఉందని పేర్కొన్నారు. అలాగే 34 నాణ్యతా పరీక్ష ప్రయోగశాలలు ఉన్నాయని తెలిపారు. మరోపక్క బయో ఫెస్టిసైడ్స్‌పై (బయో క్రిమిసంహారిక పురుగుమందులు) ప్రస్తుతం ఉన్న జీఎస్టీని 18 శాతం నుండి 5 శాతానికి తగ్గించాలనే డిమాండ్‌కు తాను మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ అండ్ నేచురల్ ఫార్మింగ్ డైరక్టర్ డాక్టర్ గగ్నేష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాల్సిందే

## ఢిల్లీలోని ఎపి, తెలంగాణ భవన్‌ల వద్ద బిసి సంఘాల ఆందోళన

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టాలని బిసిల జనగణన చేపట్టాలని జాతీయ బిసి సంక్షేమసంఘం ఆధ్వర్యంలో గురువారం ఢిల్లీలోని ఏపీ,తెలంగాణ భవన్‌లవద్ద ఆందోళన నిర్వహించారు. జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం బిసిలను ప్రోత్సహించాలని మొక్కుబడి రిజర్వేషన్లు వద్దంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో అమలవుతున్న పథకాలను ...తెలుగు రాష్ట్రాలల్లో ప్రజలకు అందించకపోతే.. రాష్ట్రాల పర్యటనకు వచ్చినప్పుడు కేంద్రమంత్రులు అడ్డుకంటామని హెచ్చరించారు. అప్పుల్లో బిసిలకు వాటా పంచుతున్నారని కానీ నిధులు మాత్రం ఇవ్వడం లేదని కృష్ణయ్య ఆరోపించారు. తమవాటా తమకు ఇవ్వకపోతే తిరుగుబాటు తప్పదని కేంద్రాన్ని హెచ్చరించారు.

# నెదర్లాండ్స్‌పై శ్రీలంక విక్టరీ




## 16 పరుగుల తేడాతో విజయం

**గీలార్డ్:** టి20 ప్రపంచకప్‌లో క్వాలిఫయర్‌మ్యాచ్‌లు ఆడుతున్నశ్రీలంక జట్టు ఎట్టకేలకు సూపర్12 దశకు అర్హత సాధించింది. నెదర్లాండ్స్‌తోజరిగిన మ్యాచ్‌లో 16 పరుగుల తేడాతో విజయం సాధించిన లంక మిగతా సమీకరణాలతో సంబంధంలేకుండా గ్రూప్‌ఎనుంచి తదుపరి దశకు చేరుకుంది. ఈ మ్యాచ్‌లోముందుగా బ్యాటింగ్‌చేసిన శ్రీలంక ఆరు వికెట్ల నష్టానికి 162 పరుగులుచేసింది. నెదర్లాండ్స్ 9 వికెట్లు నష్టపోయి 146 పరుగులకేపరిమితం అయింది. శ్రీలంక బ్యాటర్లలో ఓపెనర్ కుశాల్ మెండిస్ 44 బంతుల్లో 79 పరుగులతోమెరిశాడు. అసలంక 30 బంతుల్లో 31పరుగులు, రాజపక్ష 13 బంతుల్లో 19 ఆతడికి సహకరించారు. 163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్ జట్టులో ఓపెనర్ మ్యాక్స్ ఓడౌడ్ 53 బంతుల్లో 71 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. మిగిలిన బ్యాటర్లనుంచి ఆతడికి సహకారం అందలేదు. ఓదశలో నాలుగు వికెట్ల నష్టానికి 100 పరుగులతో ఉనన నెదర్లాండ్స్ పది పరుగుల వ్యవధిలో నాలుగు వికెట్లు నష్టపోయింది. నెదర్లాండ్స్‌పై విజయం సాధించిన శ్రీలంక సూపర్12రౌండ్‌కు అర్హత సాధించింది. క్వాలిఫయర్‌మ్యాచ్‌లు ఆడుతున్న మిగిలిన జట్లకంటే పటిష్టమైన శ్రీలంక అనూహ్యంగా తొలిమ్యాచ్‌లో నమీబియా చేతిలో 56 పరుగులుతేడాతో ఓడించింది. తర్వాతయుఎఇతోజరిగినమ్యాచ్‌లో 79 పరుగుల తేడాతో విజయం సాధించిన లంక సూపర్12 రేసులోకి వచ్చింది. శ్రీలంకచేతిలో ఓడినా నెదర్లాండ్స్ సూపర్12కు చేరేఛాన్స్ ఉంది. యుఎఇతో జరిగే మ్యాచ్‌లో నమీబియా విజయం సాధిస్తే ఇప్పటికే రెండుసార్లు విక్టరీనమోదుచేసిన నెదర్లాండ్స్ ఇక సూపర్12రౌండ్‌కు చేరుతుంది. యుఎఇపై నమీబియా గెలిస్తే మెరుగైన రన్‌రేట్ ఉన్న నమీబియానే ముందుకువెళుతుంది.

# ఆఫ్రిది బంతికి గుర్బాజ్ విలవిల




**బ్రిస్బేన్:** మోకాలు గాయంతో కొన్నిరోజులు ఆటకు దూరమైన పాకిస్థాన్ కీలకపేసర్ షహీన్ ఆఫ్రిది తిరిగి జట్టులోచేరాడు ప్రపంచటోర్నీల్లో భాగంగా ఇంగ్లండ్‌తోజరిగిన తొలి వార్మప్‌మ్యాచ్‌లో బరిలోకి దిగాడు. రెండు ఓవర్లు వేసిన ఆఫ్రిది ఒక వికెట్‌కూడా తీయలేకపోయాడు. తాజాగా అఫ్ఘనిస్తాన్‌తో జరిగిన రెండోవార్మప్‌మ్యాచ్‌లో షహీన్ రెండు వికెట్లు తీసాడు. అఫ్ఘన్ ఓపెనర్లు రహ్మనుల్లా గుర్బాజ్, హజ్రతుల్లా జజాయ్‌ను ఔట్‌చేసాడు. ఆఫ్రిది వేసిన ఓ బలమైన యార్కర్‌కు అఫ్ఘన్ బ్యాటర్ గుర్బాజ్ ఎల్బీగా ఔట్ అయ్యాడు. షహీన్‌వేసిన బంతిని ఆడే క్రమంలో గుర్బాజ్ ఎడమపాదానికి గాయం అయింది. గుర్బాజ్ గాయంతో కొంతసేపు విలవిల్లాడాడు. వెంటనే ఆతడిని వైద్యపరీక్షలనిమిత్తం ఆసుపత్రికి తరలించారు. తొలుత బ్యాటింగ్‌చేసిన అఫ్ఘన్ 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 154పరుగులుచేసింది. అనంతరం బ్యాటింగ్‌చేసిన పాక్ 2.2 ఓవర్లలో 19 పరుగులుచేసింది. ఈసమయంలో వర్షం రావడంతో ఆటను నిలిపివేసారు.




# పోరాడి ఓడిన నమీబియా

## యుఎఇపై ఏడు పరుగుల తేడాతో ఓటమి

**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్ సూపర్12 పోరుకు అర్హత సాధించేనాలుగుజట్లలోరెండు టీమ్‌లు స్పష్టంగా తెలిసిపోయాయి. గ్రూప్‌ఎనుంచి శ్రీలంక, నెదర్లాండ్స్ సూపర్12లోకి దూసుకుపోగా చివరిమ్యాచ్‌లో నమీబియాపైయుఎఇ గెలవడంతో నెదర్లాండ్స్‌కు అదృష్టం కలిసొచ్చింది. ఇక మరో రెండు జట్లు తేలాలంటే శుక్రవారం వరకూ వేచి చూడాలి. గ్రూప్‌బినుంచి స్కాట్లాండ్, జింబాబ్వే, వెస్టిండీస్, ఐర్లాండ్‌లు పోటీపడుతున్నాయి. సూపర్12కు అర్హతకోసం తప్పక గెలిచే మ్యాచ్‌లో నమీబియా చివరి వరకూ పోరాడి ఓడింది. యుఎఇతో జరిగిన మ్యాచ్‌లో 149 పరుగుల లక్ష్యఛేదనలో నమీబియా 141/8 స్కోరుకే పరిమితం అయింది దీంతో యుఎఇ ఏడుపరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన యుఎఇ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లనష్టానికి 148 పరుగులుచేసింది. మహ్మద్ వసీమ్ 50 అర్ధశతకం సాధించగా, చుండంగపోయిల్ రిజ్వాన్ 43 రాణించాడు. అర్వింద్ 21, బసిల్ అహ్మద్ 25 పర్వాలేదనిపించారు. నమీబియా బౌలర్లలో బెన్ వీజ్ స్కాల్జ్ తలో వికెట్‌తీసారు. 149 పరుగుల లక్ష్యఛేదనలో నమీబియాకు బోణీ రాలేదు. యుఎఇ బౌలర్లు ధీటుగా బౌలింగ్‌చేయడంతో 70 పరుగులకే ఏడు వికెట్లు నష్టపోయింది. చివరి రెండు ఓవర్లలో 20 పరుగులు అవసరమైన వేళ యుఎఇ బౌలర్ జహూర్‌ఖాన్ కేవలం ఆరుపరుగులే ఇచ్చాడు. దీనితో చివరి ఓవర్‌లో 14 కొడితే నమీబియాదే విజయం. కానీ మహ్మద్ వసీమ్ బౌలింగ్‌లోక్రీజులో పాతుకుపోయిన వీజ్‌భారీషాట్‌కోసం ప్రయత్నించి బౌండరీ లైన్‌వద్ద షరాపుచేతికి చిక్కాడు. దీనితో నమీబియా ఓటమి ఖరారైంది.

# ఈ ముగ్గురూ పాక్ మ్యాచ్‌కు డౌటే!




## రిషబ్‌పంత్, హర్షల్‌పటేల్, చాహల్‌పై సందేహాలు

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ సన్నాహక మ్యాచ్‌లు పూర్తిచేసిన టీమిండియా పాకిస్థాన్‌తోప్రధానపోరుకు సిద్ధం అవుతోంది. ఆదివారంమెల్‌బోర్న్ వేదికగాజరిగే తొలిమ్యాచ్‌తో ఇరుజట్లు పోటీపడతాయి. గత ఏడాది దుబాయ్‌వేదికగాజరిగిన టి20 ప్రపంచకప్‌లో తొలి మ్యాచ్‌లోనే దాయాదిదేశాలు తలపడితే భారత్ ఓటమి చవిచూసింది. ప్రతీకారంతో ఉన్న టీమిండియా ఆ ఓటమికి బదులు తీర్చుకునే లక్ష్యంతోఉంది. అయితేఈ హై ఓల్టేజి మ్యాచ్లఓ టీమిండియా బరిలోకి దిగే కాంబినేషన్‌పై సర్వత్రా ఆసక్తినెలకొంది. రోహిత్‌శర్మ కెఎల్‌రాహుల్‌లు ఓపెన ర్లుగా వస్తారని అంచనా.
ప్రాక్టీస్‌మ్యాచ్‌లో రాహుల్‌ధాటిగా ఆడి అర్ధసెంచరీతో సూపం ఫామ్‌లోకి వచ్చాడు. కెప్టెన్ రోహిత్‌శర్మ మాత్రం టచ్‌లోకి రావాల్సి ఉంది. ఇప్పటివరకూ ఆడిన మూడు సన్నాహక మ్యాచ్‌ల్లో రోహిత్‌ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. పాకిస్థాన్తఓజరిగే మ్యాచ్‌లో రోహిత్‌శర్మ కెప్టెన్‌గా సత్తాచాటాల్సిన అవసరం ఉంది. ఈ మెగాపోరుతో భారత్ విజయం సాధించాలంటే ఓపెనర్లు రానించాలి. ఫస్ట్‌డౌన్‌లో విరాట్‌కోహ్లీ బరిలోకి వస్తాడు. ఆసియా కప్ 2022లో సెంచరీబాదిన విరాట్ ఆదేజోరు కొనసాగిస్తాడు. ఇక నాలుగోస్థానంలో మిడిలార్డర్‌ప్లేయర్ సూర్యకుమా ర్‌యాదవ్ వస్తాడని అంచనా. సూర్య ప్రస్తుతం సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. ఆస్ట్రేలియా గడ్డపై జరిగినమూడు సన్నాహక మ్యాచ్‌ల్లోనూ దంచికొట్టాడు. ఇదే జోరును పాక్‌తోపోరులో కొనసాగిస్తే భారత్‌కు తిరుగుండదు. ఐదోస్థానంలో పేస్ ఆల్‌రౌండర్ హార్ధిక్‌పాండ్యా ఆరోస్థానంలో అక్షర్‌పటేల్ ఉన్నాడు. హార్ధిక్‌ఫినిషర్‌గా మంచి పరుగులుచేయాలి. బౌలింగ్‌లోనూ అదనపు బౌలర్‌గా బౌలర్లకు అండగా ఉండాల్సిందే. ఇక అక్షర్‌పటేల్, జడేజాలేని లోటు భర్తీచేయాలి. వికెట్‌కీపర్‌గా ఉన్న పంత్‌కు బదులు దినేశ్‌కార్తీక్ ఆడే అవకాశాలే ఎక్కువ ఉన్నాయి. గత ప్రాక్టీస్‌మ్యాచ్‌ల్లో పంత్ దారుణంగా విఫలం అయ్యాడు. బంగారంలాంటి అవకాశాలను చేజార్చుకున్నాడు. మరోవైపు ఫినిషర్‌గా దినేష్ కార్తీక్‌సత్తాచాటాడు. క్రీజులోకి వచ్చినవెంటనే కార్తీక్ ఆడిన తొలిబంతినే సిక్సర్‌గా బాదగలడు. పైగా గత కొన్ని మ్యాచ్‌ల్లో ఫినిషర్గఆ అదరగొట్టాడు. డెత్ ఓవర్లలో తనదైన బ్యాటింగ్‌టో బౌలర్లను ఆడుకున్నాడు.
స్పెషలిస్టు స్పిన్నర్‌గా చాహల్, అశ్విన్‌లలో ఒకరు బరిలోకి దిగనున్నారు. ప్రత్యర్థి టీమ్ కాంబినేషన్ పిచ్‌కండిషన్స్ ఆధారంగా ఈ ఇద్దరి విషయం లోనిర్ణయం తీసుకుంటారు. బ్యాటింగ్ డెప్త్ కావాలంటే ప్రత్యర్థిజట్టులో ఎడమ చేతివాటం ఎక్కువ ఉన్నా అశ్విన్‌ను దించుతారు. పేసర్లుగా భువనేశ్వర్‌కుమార్, మహ్మద్‌షమీ, అర్ష్‌దీప్‌సింగ్‌లు తుదిజట్టులో ఆడే ఛాన్స్ ఉంది. పిచ్‌కండిషన్ ఆధారంగా హర్షల్‌పటేల్‌కు ఛాన్స్‌వస్తుంది. నెమ్మదయిన పిచ్‌లుంటే హర్షల్ పటేల్‌ను జట్టులోకి తీసుకుంటారు. పాక్‌తోపోరుకు ఆతడు బెంచ్‌కే పరిమితం అయ్యే చాన్స్ ఉంది. ఇక తుదిజట్టుపరంగా రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, హార్ధిక్‌పాండ్యా, అక్షర్‌పటేల్, దినేశ్‌కార్తీక్, రవిచంద్రన్ అశ్విన్ యుజ్వేంద్రచాహల్, భువనేశ్వర్‌కుమార్, మహ్మద్‌షమీ, అర్ష్‌దీప్ సింగ్, హర్షల్‌పటేల్‌లున్నారు.

# భారత్‌జట్టు పాక్‌పర్యటన ప్రభుత్వ పరిధిలో ఉంది

## బిసిసిఐ కొత్తబాస్ రోజర్‌బిన్నీ



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ వేదికగా వచ్చే ఏడాది సెప్టెంబరులోజరిగే ఆసియాకప్ వన్డే టోర్నీలో భారత పాల్గొనేదిలేదంటూ బిసిసిఐ కార్యదర్శి జైషా చేసిన వ్యాఖ్యలుదుమారం రేపాయి. ఈ వివాదాస్పద అంశంపై బిసిసిఐ కొత్తబాస్ రోజర్‌బిన్నీ స్పందించాడు. జైషా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బిన్నీ ఒక ప్రకటనచేసాడు. భారత్‌జట్టు పాకిస్థాన్‌లో పర్యటించాలా వద్దా అనేది భారత ప్రభుత్వం పరిధిలోని అంశమని, కేంద్రం నిర్ణయాన్ని బిసిసిఐ అనుసరిస్తుందే తప్ప సొంత నిర్ణయాలు తీసుకునే హక్కు బిసిసిఐకి లేదని అధ్యక్ష హోదాలో రోజర్‌బిన్నీ ప్రకటించాడు. ప్రస్తుతం బిసిసిఐ కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించలేదని, ఒకవేళ కేంద్రంనుంచి ఏవైనా కీలక ఆదేశాలు వస్తే మీడియాకు ప్రకటిస్తామన్నారు. ఇదే అంశంపై క్రీడలమంత్రి అనురాగ్‌ఠాకూర్‌కూడా స్పందించారు. భారత జట్టు పాకిస్థాన్‌లోపర్యటించాలంటే కేంద్ర హోంశాఖనుంచి క్లియరెన్స్ తీసుకోవాల్సి ఉంటుందని,ప్రస్తుతం ఈ అంశం ప్రభుత్వ పరిశీలనలోకి రాలేదన్నారు. జైషాచేసినప్రకటనపై ఉలిక్కిపడిన పాక్‌బోర్డు ఆసియాకప్ ఆడేందుకు భారత్ పాక్‌కు రాకపోతే భారత్‌లోజరిగే వన్డే వరల్డ్‌కప్‌లో పాక్‌కూడా పాల్గొనబోదని బెదిరించింది.

# 40శాతం తగ్గిన స్టీల్ ధరలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** గత ఆరు నెలల్లో దేశీయ మార్కెట్‌లో స్టీల్ ధర 40శాతం తగ్గి టన్ను రూ.57వేలకు చేరినట్లు స్టీల్‌మింట్ తెలిపింది. ఎగుమతులపై 15 శాతం సుంకం విధించడంతో విదేశీ ఆర్డర్లు తగ్గాయని పేర్కొంది. అందువల్లే దేశీయంగా ధరలు దిగొచ్చాయని వెల్లడించింది. 2022 ఆరంభంలో హాట్ రోల్డ్ కాయిల్ ధరలు పెరగడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమైన విషయం విదితమే. స్థిరాస్తి, నిర్మాణం, మౌలిక వసతులు, ఆటోమొబైల్, వినియోగవస్తువులు, నివాస రంగాలన్నింటిపై స్టీల్ ధరల ప్రభావం నేరుగా ఉంటుంది. ఏప్రిల్‌లో స్టీల్ టన్ను ధర రూ.78,800గా నమోదైంది. 18 శాతం జిఎస్‌టితో ధర రూ.93వేలు వద్ద గరిష్టానికి చేరింది. ఏప్రిల్ చివరి నుంచి ధరలు తగ్గుముఖం పడుతూ వచ్చాయి. జూన్ చివరి నాటికి టన్ను ధర రూ.60,200కు దిగొచ్చింది. సెప్టెంబర్ కల్లా అది మరింత తగ్గి రూ.57వేలకు చేరింది. స్టీల్ ఉత్పత్తులపై ప్రభుత్వం విధించిన పన్నులు, విదేశీ ఆర్డర్లు తగ్గడం, అధిక ద్రవ్యోల్బణం, ఇంధన ఖర్చులు పెరగగడమే ధరలు దిగిరావడానికి ప్రధాన కారణాలుగా స్టీల్‌మింట్ పేర్కొంది. వచ్చే త్రైమాసికంలోనూ ధరలు పరిమిత శ్రేణిలోనే కదలాడే అవకాశం ఉందని స్టీల్‌మింట్ అంచనా వేసింది. విదేశీ ఆర్డర్లు మరో రెండు నెలల పాటు పెద్దగా పుంజుకోకపోవచ్చునని తెలిపింది.

# బులియన్ మార్కెట్ కళకళ



**ముంబై, అక్టోబరు 20:** బులియన్ మార్కెట్లో గత కొన్ని రోజుల నుంచి బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్న విషయం విదితమే. తాజాగా బంగారం ధరలు పెరగ్గా, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. గురువారం 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ. 130 పెరిగి రూ.46,550గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.140 మేర పెరిగి రూ.50,780గా ఉంది. కిలో వెండి ధర రూ.200 మేర తగ్గి రూ.56,400లుగా కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.46,700, 24 క్యారెట్ల ధర రూ.50,950గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర 10 గ్రాములకు రూ.46,550, 24 క్యారెట్లు రూ.50,780గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.47వేలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,270గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.46,550గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,780గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.46,600లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,840గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల ధర రూ.46,550గా ఉండగా, 24క్యారెట్ల ధర రూ.50,780గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,550లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,780 లుగా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.46,550 లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,780గా ఉంది. విశాఖపట్నంలో 22క్యారెట్ల ధర రూ.46,550గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,780గా ఉంది. కిలో వెండి ధర ఢిల్లీలో రూ.56,400లుగా ఉండగా, ముంబైలో రూ.56,400, చెన్నైలో రూ.61,500, బెంగళూరులో రూ.61,500, హైదరాబాద్‌లో రూ.61,500, విజయవాడలో రూ.61,500, విశాఖపట్నంలో రూ.61,500లుగా కొనసాగుతోంది.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, అక్టోబరు 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో రోజూ లాభాలను నమోదు చేశాయి. ఉదయం నుంచి నష్టాల్లో ట్రేడయిన మార్కెట్లకు ఆఖర్లో లభించిన కొనుగోళ్ల మద్దతు అండగా నిలిచింది. ఆరంభంలో స్పష్టమైన నష్టాలను నమోదు చేసిన సూచీలు మధ్యాహ్నానికి ఫ్లాట్‌గా మారాయి. చివరి అరగంట వరకు దాదాపు అదే దారిలో పయనించాయి. సూచీలకు కలవరపెట్టిన రూపాయి విలువ కొంత మేర కోలుకోవడం మార్కెట్లకు కలిసొచ్చింది. ఉదయం సెన్సెక్స్ 58,824.48 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమై చివరికి 95.71 పాయింట్లు



పెరిగి 59,202.90వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 51.70 పాయింట్లు పెరిగి 17,563.95 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా, ఐటిసి, టిసిఎస్, ఇన్ఫోసిస్, టాటా స్టీల్ వంటి షేర్లు పుంజుకున్నాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్ కంపెనీ, యాక్సిస్ బ్యాంకు, మారుతి సుజుకి, హెచ్‌డిఎఫ్‌సి నష్టాల్లో ముగిసాయి. కెనరా బ్యాంకు రెండవ త్రైమాసికం లాభాలు 89శాతం పెరిగి రూ.2,525 కోట్లకు చేరాయి. దీంతో బ్యాంకు షేరు గురువారం 16.58శాతం పెరిగి రూ.93.25 వద్ద నిలిచింది. బృహత్ ముంబై విద్యుత్తు సరఫరా, పంపిణీ నుంచి అదానీ ట్రాన్స్‌మిషన్ రూ.1300 కోట్లు విలువ చేసే ఆర్డర్‌ను దక్కించుకుంది. ఇందులో భాగంగా ముంబైలో 10 లక్షల స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసి కొన్నేళ్లపాటు వాటిని నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ఆర్డరు నేపథ్యంలో కంపెనీ షేరు గురువారం రూ.4.09 శాతం పెరిగి 3,270.05 రూపాయల వద్ద నిలిచింది.

# నిబంధనల్ని ఉల్లంఘిస్తే క్షమించం: విప్రో చైర్మన్





**ముంబై, అక్టోబరు 20:** మూన్‌లైటింగ్‌పై విప్రో కఠినంగా వ్యవహరిస్తోంది. గత నెలలో ఏకంగా 300 మంది ఉద్యోగులను తొలగించిన విప్రో, తాజాగా కంపెనీ టాప్ 20 పొజిషన్లలో ఉన్న ఒక వ్యక్తిని నిర్ధాక్షిణ్యంగా తొలగించింది. పైగా నిబంధనల్ని అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేంది లేదని హెచ్చరికలు జారీచేసింది. ఈ విషయంలో సీనియర్ ఎంప్లాయీస్‌కి కూడా ఎటువంటి మినహాయింపులు ఉండబోవని నాస్కమ్ ప్రొడక్ట్ కాన్‌క్లేవ్ బెంగళూరులో నిర్వహించిన కార్యక్రమంలో విప్రో చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ ఈ మేరకు తెలిపారు. పెద్ద హోదాలో ఉన్న ఓ అధికారి నైతిక అతిక్రమణకు పాల్పడినందుకు తొలగించామన్నారు. కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని తెలిసిన 10 నిముషాల్లోనే నిర్ణయం తీసుకు న్నట్లు తెలిపారు. నిజానికి కంపెనీ వ్యవహారాల్లో అతను కీలక రోల్ పోషిస్తున్నాడు. కంపెనీ నిబంధనలను అతిక్రమించడం వల్ల అతన్ని తొలగించామని రిషద్ పేర్కొన్నారు. మూన్‌లైటింగ్ అనేది పూర్తిగా నైతిక అతిక్రమణ కిందకి వస్తుందని చెప్పిన రిషద్ సదరు వ్యక్తి మూన్‌లైటింగ్‌కు పాల్పడ్డారా, లేదా ఇతర నిబంధనలను ఉల్లంఘించారా అనే విషయం మాత్రం వెల్లడించలేదు. దేశంలోని స్టార్టప్ కంపెనీలు వాల్యుయేషన్‌కు బదులుగా విలువైన వ్యాపారాలను నిర్మించడంపై దృష్టిపెట్టాలని రిషద్ వ్యాఖ్యానించారు. కంపెనీలకు నిర్మించడం అనేది సుదీర్ఘమైనదన్నారు. సంక్లిష్టమైన ఈ ప్రయాణం కొన్ని సార్లు నెమ్మదిగా ఉంటుందని, డబ్బు సంపాదించాలని అనుకుంటున్నట్లయితే కంపెనీ భిన్నంగా ఉంటుందన్నారు. సరైన వ్యక్తులను నియమించుకోవడం చాలా కీలకమైనదని రిషద్ అన్నారు. అత్యంత ప్రమాదకరమైన వ్యక్తులు చాలా విజయవంతమైన వ్యక్తులుగా ఉంటారన్నారు.

# మైక్రోసాఫ్ట్ సిఇఒకు 'పద్మ భూషణ్'




**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** భారత దేశ మూడవ అత్యున్నత పౌర పురస్కారం పద్మభూషన్ అవార్డును అందుకోవడం తనకు గౌరవంగా భావిస్తున్నానని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల పేర్కొన్నారు. సాంకేతిక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు, వృద్ధి ప్రమాణాలను పెంచేందుకు భారతదేశ ప్రజలతో కలిసి పనిచేయడం కోసం ఎదురుచూస్తున్నానని సత్య నాదెళ్ల తెలిపారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ డాక్టర్ టివి నాగేంద్ర ప్రసాద్ నుంచి విశిష్ట సేవలకుగాను భారత ప్రభుత్వం అందించిన పద్మభూషణ్ పురస్కారాన్ని సత్య నాదెళ్ల అందుకున్నారు. ఈ యేడాది గణతంత్ర వేడుకల సందర్భంగా భారత ప్రభుత్వం మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్లకు 'పద్మ భూషణ్' అవార్డును ప్రకటించిన విషయం విదితమే. 17 మంది అవార్డు గ్రహీతలలో ఆయన ఒకరిగా ఎంపికయ్యారు. అయితే రాష్ట్రపతి అందించే ఈ అవార్డును స్వీకరించడానికి సత్యనాదెళ్ల అనివార్య కారణాల వల్ల భారత్‌కు రాలేకపోయారు. దీంతో ఆయనకు అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ ఈ అవార్డును బహూకరించారు. పద్మభూషణ్ అవార్డు అందుకున్న తర్వాత సత్య నాదెళ్ల మాట్లాడుతూ పద్మభూషణ్ అవార్డును అందుకోవడం, ఎంతో మంది అసాధారణ వ్యక్తులతో గుర్తించి పొందడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, భారత ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సాంకేతికతతో కూడుకున్న అభివృద్ధిని సాధించడంలో సహాయ పడడానికి, భారతదేశ ప్రజలతో కలిసి పనిచేయడం కోసం తాము ఎదరుచేస్తున్నట్లు తెలిపారు. వచ్చే యేడాది జనవరిలో భారతదేశాన్ని సందర్శించడానికి యోచిస్తున్నట్లు సత్య నాదెళ్ల తెలిపారు. హైదరాబాద్‌లో జన్మించిన నాదెళ్ల ఫిబ్రవరి 2014లో మైక్రోసాఫ్ట్ సిఇఒగా నియమితులయ్యారు. జూన్ 2021లో ఆయన కంపెనీ చైర్మన్‌గా కూడా నియమితులయ్యారు. బోర్డుకు ఎజెండాను రూపొందించే పనిలో ఆయన నాయకత్వం వహిస్తున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా యేటా ప్రకటించే భారతదేశ అత్యున్నత పౌర పురస్కారాలలో పద్మ అవార్డులు ఒకటి. అవార్డులు మూడు విభాగాలలో ఇస్తారు.

# ఓయో, మేక్‌మై ట్రిప్‌లకు సిసిఐ భారీ షాక్




**ముంబై, అక్టోబరు 20:** ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెన్సీ సంస్థలు మేక్‌మై ట్రిప్, గోఐబిబో, ఓయోలకు భారీ షాక్ తగిలింది. యాంటీ కాంపిటీటివ్, అక్రమ విధానాలకు పాల్పడుతున్నారంటూ కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) భారీ జరిమానా విధించింది. ఏకంగా రూ.392 కోట్ల మేర ఫైన్ విధిస్తూ సిసిఐ ప్రకటించిన నిర్ణయం వ్యాపార వర్గాల్లో కలకలం రేపింది. హోటల్ విభాగంలో అన్యాయమైన వ్యాపార విధానాలకు పాల్పడినందుకు మేక్ మై ట్రిప్-గోఇబిబో రూ.223.48 కోట్లు, ఓయోకురూ.168.88 కోట్ల నగదు జరిమానాలు విధించింది. ఈ మేరకు సిసిఐ 131 పేజీల ఆర్డర్‌ను జారీ చేసింది. పలు హోటళ్లు, రెస్టారెంట్లతో ఈ ఏజెన్సీల అక్రమ ఒప్పందాలు మార్కెట్లో పోటీని దెబ్బతీసేలా ఉన్నాయని వ్యాఖ్యానించింది. ఈ ధోరణి వినియోగదారుల హక్కుల్ని దెబ్బతీయడంతో పాటు, గుత్తాధిపత్యానికి తెర తీస్తుందని సిసిఐ చురక లేసింది. అంతేకాకుండా తమ ద్వారా బుక్ చేసుకున్న ధర కంటే తక్కువకు ఇతరులకు గదులను కేటాయించకుండా ఆంక్షలు విధించడంపై మండిపడింది. తక్షణమే దీన్ని సవరించుకోవాలని, ముఖ్యంగా ధర, గది లభ్యతపై హోటళ్లు, గొలుసు హోటళ్లతో ఉన్న ఒప్పందాలను రద్దు చేసుకోవాలని కూడా ఆదేశించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.